UNIVERSAL
LIBRARY
OU_204993
LIBRARY
UNIVERSAL

బ్రహ్మశ్రీ దేవులపల్లి సుబ్బరాయశాస్త్రిులవారు.

శ్రీహయగ్రీవాయనమోనమః.

శ్రీమహేంద్రవిజయము.

బ్రహ్మశ్రీ

దేవులపల్లి సుబ్బరాయశాస్త్రులవారిచేఁ బ్రణీతము.

ఇది

శ్రీమత్తోఁటలంక, వీరవరము, లోనగు తాలూకాల జమీందారులైన

మహారాజ రాజశ్రీ

శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావు బహద్దరువారిచే

గౌరవవశంబునఁ బ్రకటితము.

మద్రాసు:

లారెన్సు అసైలమ్ స్టీమ్ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

1907.

All Rights Reserved.

శ్రీరామ.

క వి జీ వి త ము.

ఈ ప్రబంధమును రచియించిన వారు లఘునాతనులును గవిరత్నంబుల శాకరంబైన దేవులపల్లి వంశమునకు ముక్తామణులు నగు బ్రహ్మశ్రీ సుబ్బరాయ శాస్త్రిగారు 1853-వ సంవత్సరము జనవరి నెల గ 21-వ తేదికి సరియగు పరీధావినామ సంవత్సర పుష్యశుద్ధ ౧౩ స్థిరవాసరమున జన్మించిరి.- వీరి నివాసము శ్రీ పీఠికాపుర సంస్థానములోఁ జేరి యారాజధానికి శాఖానగరంబై, కూచిమంచి తిమ్మకవీంద్రునకుం గడపటి కాఁపురంబైన రావువారి చంద్రమపాలెము. వీరు వైదిక బ్రాహ్మణులలోఁ ద్రైలింగ్య శాఖలోనివారు. (తెలుఁగునాటువారు—తెలగాణ్యులు). వీరిది కౌండిన్యస గోత్రము. వీరి తండ్రిగారు వేంకటకృష్ణశాస్త్రి వారు. తల్లిగారు వెంకమాంబ. సోదరులు తమ్మనశాస్త్రి యను నామాంతరముగల వేంకటకృష్ణశాస్త్రులవారు. ఇప్పటికి వీరి వయసు రమారమి యేఁబది మూఁడు వత్సరంబులు. పండితసార్వభౌములును, గవీంద్రులు నైన వీరి పూర్వీయులు క్రీస్తుశకము 1598-వ సంవత్సరమున శ్రీ పీఠికాపురరాజ్యసంస్థాపకులయిన శ్రీరావు తెనుంగు రాయని గారి యాదరణాతిరేకంబున నప్పటి నుండియు నిచ్చట నివసించి యున్నారు. చిరకాలముగ శ్రీ పీఠికాపురాస్థాన విద్వాంసులై విశేషగౌరవసత్కారముల నందుచు నప్పుడప్పుడు తమ ప్రభువుల యనుమతి చొప్పున నితరసంస్థానములఁ జేరి తదధీశ్వరులవలన విశేష సమ్మానముల నందుచు, విజయనగరసంస్థానాధీశ్వరులయిన శ్రీవిజయరామ మహారాజు గారి వలన నగ్రహారపారితోషికము నంది నట్టుల సంతానతారక ప్రస్థానములోని యీక్రింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది.

చం. అతనికిఁ బూసపాటికుల•జాగ్రణియుం గవితారసజ్ఞుఁడుఁ
బ్రథితయశుండు నౌ విజయ•రామనృపాలవరుండు గౌరవాం
చితమతి రాజధానివరి•సీమ నొసంగెను సర్వసస్యశా
ద్వలఫలసారమౌ వెలగ•వాడ సమాఖ్య మహాగ్రహారముఁ.

ఈ యగ్రహారపారితోషికము నందినవారు రామశాస్త్రులవారు. వీరు సంస్కృతాంధ్రములయందు నిరాఘాటమయిన కవితాధాటి గలవారు. వీరి కవితాశైలి దెలియుటకై నిందు రెండు పద్యముల నుదాహరించుచున్నాఁడను:—

చం. భువి నిద్ద్వయద్భుతం బొకటి ♦ భూరికృపాపరిపూర్ణ పూసపా
టివిజయరామభూరమణ!♦ శివిని నీకరవాలధారచే
నవయవహానియుం గుపల♦యాహితభేదము లేక మత్స్యభూ
మివిభుఁడు సాంగుఁడై చనియె ♦ మీఁదికి దేవపురాధిగామియై.

మ. మహి నానంద నృపాలు శ్రీవిజయరా♦మస్వామి వా లొల్సెఁకె నూ
ర్ద్రిహుసేన్ ఖానుని మస్తకం బని మొనన్♦రెండయ్యె రెండయ్యె భ
వ్యహారిస్ఫోటకమండలం బపుడు గం♦భాకంచుక గ్రంథియున్
రహి రెండయ్యె జనానులాపమునకున్♦రవ్వేది వేటాఁరనన్.

వీరి వంశీయులలో బ్రహ్మనశాస్త్రి యను వారు శ్రీమహీపతిరాయనిగారిపై సంస్కృతంబునఁ దారావళి రచియించి పీఠికాపురంబునకు ననతిదూరమున నున్న పగర్దీనుపాలె మను గ్రామములో మాన్య క్షేత్రసత్కారము నందినట్లు వంశావతారవర్ణనములోని,

కం. "తారావళి కృతిగొని యా, స్కారమునాం దతని కొసఁగె♦మాన్య క్షేత్రం
బారూఢి భక్తి మదిఁ జెలు, వారఁ బగర్దీనుపాలె మను♦గ్రామమునన్."

అనుపద్యములవలనఁ దెలియవచ్చుచున్నది. తత్కవిత్వశైలి దెలియుటకై తారావళిలోని కొన్నిశ్లోకముల నిందు వ్రాయుచున్నాఁడను:—

శ్లో॥ శ్రీయుక్తో శ్వనిభప్రభ శ్శుభకర స్సత్యవ్రతః కృత్యవి
ద్ధీరో ధర్మివరో నదోదశరథాల్లబ్ధోదయ స్సానుజః
దుష్టానాం పరిశిక్షణాయ సుకృతి శ్శిష్టావనాయాచ్యుతో
రేజే రాజవిరాజదాస్యకలిత శ్శ్రీరామనామాంకితః. ౧.

శ్లో॥ గుణోత్తర శ్శ్రీరఘురామభద్రో, భద్రాశ్రయో రుద్రశరాసభేత్తా
విత్రాసవద్భ్యస్స్వవధేమునిభ్య, స్త్రాతనో త్వ్రిత్యయమాశరాణామ్

పైనఁ బేర్కొనఁబడిన రామశాస్త్రుల వారి మనుమఁడగు రామశాస్త్రి సంస్కృతమునందు రామచంద్రోదయచంపువు, సాహితీదర్పణ మను నలంకారశాస్త్రము, బాలభాగవతమునకు వ్యాఖ్యానము, మఱియు ననేక నాటకాదుల రచియించి యిప్పటి

"మైనరు" మహారాజుగారగు శ్రీవేంకట కుమార మహీపతి సూర్యారావు బహద్దరు వారికిం బ్రపితామహులగు శ్రీవేంకట నీలాద్రిరాయ ప్రభువువారి వలన సాహిత్య చక్రవర్తి యను బిరుదము నందినటుల వంశావతార వర్ణనములోని యీక్రింది పద్యము వలన విశద మగుచున్నది:—

సీ. రచియించె నెవ్వాఁడు • రమ్యచంపూప్రబం, ధము రామచంద్రోద • యము నుదాని
ఘటియించె నెవ్వాఁడు • కనదలంకారశా, స్త్రము పరసాహితీ • దర్పణంబు
పఠియించె నెవ్వాఁడు • బాలభాగవతాఖ్య, దనరు యువ్వుదు కావ్య • మునకు వ్యాఖ్య
నొనరించె నెవ్వాఁడు • ఘనతరధ్వనిభావ, నవరసంబులఁ బెర్వు • నాటకముల.

గీ. నాతని నుతింపఁ దరమె రా • జాధిరాజ, రావు వేంకట నీలాద్రి • రాయలబ్ధ
సరసతరసాహితీసార • చక్రవర్తి, బిరుదపరికరుఁడల రామ • విబుధ వరుఁడు.

ఈ సాహిత్య చక్రవర్తికిం దమ్ముని కొమరుండగు కృష్ణశాస్త్రి విశ్వగుణాదర్శమునకు వాఖ్యానము, తర్క-సార మను న్యాయశాస్త్రగ్రంథము, సాహితీసార మను నలంకారశాస్త్రము, రచియించి యధీతిబోధాచరణప్రచారణంబులఁ దనకీర్తి నెల్లెడల వెల్లడించె ననుటకు వంశావతారవర్ణనములోని యీపద్యము నిదర్శనమైయున్నది:—

సీ. తనదు వ్యాఖ్యాక్రియా • దక్షత విశ్వగు, ణాదర్శకావ్యస • ద్వ్యాఖ్య వలుకఁ
దనఘనపాండితీ • దార్ఢ్యంబు, దర్క-సారంబునాఁ దనరు గ్రంథంబు నుడువఁ
దనసరసప్రబం • ధనిబంధనంబు సా, హితిసార మనుమహా • కృతియె తెలుపఁ
దనసర్వవిద్యాప్ర • దానైకతానత. శిష్యప్రశిష్యగో • ష్ఠియె వచింప

గీ. నలరె శ్రీరామచంద్రపా • దారవింద, యుగళసంసేవనప్రాప్త • నిగమశాస్త్ర
సారసారస్యసరణిప్ర • శస్తమహిమ, మృదువచనపాళి కృష్ణశా • స్త్రీంద్రమౌళి.

ఈయన కవనరీతి దెలియ నొకశ్లోకమునిందుఁ జేర్చుచున్నాఁడను:—

శ్లో॥ కాచిల్లతా తరుః కశ్చి, త్ప్రతికాయాం సదమ్భృతం
అపర్ణా సా స తు స్థాణు, ర్దదాతే కాంక్షితం ఫలమ్.

వీరి కూటస్థులు చేసినపుణ్యవిశేషం బేమియొ గాని యేతద్వంశోద్భవు లందఱు సుగుణ గరిష్ఠులై సద్వృత్తాదులతో నలరి, రాజోపకంఠంబుల విరాజిల్లుచున్నారు. వీరి వంశీయు లందఱు శ్రీరామపదభక్తులును, నంతర్వాణివరేణ్యులును, శ్రీపీఠికాపురా

స్థాన విద్వాంసులు నైయున్నారు. ఈ విషయ మీగ్రంథములోని వంశావతారవర్ణనము నందిటు లభివర్ణింపఁబడినది:—

ఉ. వేలుపు రాఘవుండు పదివేలపురాణము లన్యు లెన్న నీ
యేలిక లన్నరావుకులు లెప్పటివారల కప్పు డొప్పు భూ
పాలి నిజంబుగాఁ దన కటంచును దేవులపల్లివంశభూ
పాళిదలంచు చుండుఁ దనపాలిటి కీయుభయంబె ప్రాపుగన్.

ఏతద్వంశీయు లందఱుం బ్రబంధనిర్మాతలును, బండితసార్వభౌములు నగుటకు వీరి కూటస్థుఁ డొనరించిన తపోవిశేషంబె కారణంబు. ఇట్టిమహనీయగోత్రసంభవుం డగు నిక్కవికుంజరునకు బాల్యంబున వీరిపితామహు లగు సీతారామశాస్త్రులవారు వీరి కక్షరాభ్యాస మొనర్చి, యప్పటి సాంప్రదాయానుసారముగ సంస్కృతంబునఁ గాళిదాస త్రయము వఱకుఁ జెప్పిరి. పిమ్మటఁ దండ్రిగారి యొద్దఁ గావ్యద్వయము, నైషధము మఱియుం గొన్ని చంపువులు, నలంకారశాస్త్రముఁ, బెక్కులు నాటకంబులు, సిద్ధాంతకౌముదియుఁ, దర్కప్రకరణములు, నించుక జ్యోతిశ్శాస్త్రగ్రంథపఠనమును గావించిరి. కావ్యపరిచయముగలిగిన నాఁటనుండియు వీరి బుద్ధి కవితాగోష్ఠియం దభినివేశము నొందుటం జేసి శాస్త్రాంతరములయందుఁ జొరనీయక కవితారసంబున వీరి నోల లాడించినది. పిమ్మట నాంధ్రప్రబంధావలోకనము వీరి కవితాశక్తికి మఱి యంత ప్రోత్సాహ మొనరించినది. వీరి పుణ్యవిశేష మేమియొ గాని వీరికవిత్వము ప్రప్రథమము నుండియు నాశువునందును బ్రబంధశైలిగనె యలవడినది. వీరు కావ్యపాఠములఁ జింతన చేయుతఱి నొకనాఁడు వీరికి నాంధ్రలక్షణోపదేశకులును, శ్రీగంగాధర రామరాయ మహారాజ సంలబ్ధలాక్షణికచక్రవర్తిబిరుదాంకితులు నగు కూచిమంచి వేంకట రాయ కవిగారు, తమ ప్రపితామహుఁ డగుతిమ్మకవిచే రచియింపఁబడిన రసికజనమనోభిరామములోని

కం. నదమా పొక్కిలి జాంబ్వా,నదమా మైనాయ కోక•నదమా పదమా
పదమా జడ నడుము వియ,త్పదమా నూగారు గూఢ•పదమా చెలికిన్.

అనుపద్యము ప్రసంగవశంబునఁ జదివి యిప్పటివార లీసరణిని మృదుమధుర శైలిం గవిత రచియింప నోపుదురే!!! యన నంతట తత్క్షణంబ యీప్రతిభాశాలి

కం. రసమా తనురుచి జితసా,రసమా వదనంబు వనధి•రసమాహితసా
రసమా, నమాకచము సా,రసమా నడ నుడువు లమృత•రసమా చెలికిన్.

అని చదువ నాశువున నింతసరసముగాఁ జెప్పిన నీయొప్పిదంబునకు మెప్పు లీయఁ దగు నని కౌఁగలించుకొని దేవులపల్లివారింటఁ బుట్టిన నీ కిట్టి ప్రజ్ఞాపాటవం బలవడుట వింతయే యని సంతసంబునఁ బ్రశంసించి యప్పు డప్పు డిట్టి గోష్ఠీవశం బుల వీరిని గవితాగోష్ఠిం బ్రౌఢుఁ జేసిరి. అప్పటి నుండియుఁ జాటువున వీరు శ్లోకం బులు రచియించు చున్నారు. అప్పటివానిలోఁ బ్రధాన మగునది శ్రీరామపంచాశత్తను రామస్తవ మొక్కటియే. ఇది సంస్కృతంబున నేఁబదిశ్లోకములు గలిగి కృష్ణకర్ణామృత మువలె నమృతప్రాయమై యున్నది.

వీరు మొదటి నుండియు గీర్వాణగ్రంథంబులు చదువుచు, గీర్వాణభాషాపరిశ్ర మము చేసిన వారగుటం జేసి, వీరి కవనంబు సంస్కృతపదభూయిష్ఠంబై యున్నయది. వీరి కమరము కాండత్రయము కంఠస్థంబు. విశ్వ నానార్థరత్నమా లాది నిఘంటువులు వశోవిధేయంబులు. వీరు పరిశీలించిన సంస్కృతాంధ్రకావ్యనాటకప్రబంధంబు లనే కంబులు. వీరి నెద్దియేని నొక యుదాహరణంబు గోరఁ బుస్తకభాండాగారం బనఁ దగు వీరి రసనాంగణంబువలన నుండి వేనవేలు పద్యంబులు, శ్లోకంబులు, ప్రసరించు. వీరి గ్రహణధారణాశక్తి యత్యద్భుతంబు. 1879 - వ సంవత్సరము నవంబరు నెల యందు భరతాభ్యుదయప్రబంధకర్తలును, శతావధాన ధురీణులు, నగు శ్రీవిద్యా స్థాద భూషి వేంకటాచార్యులవారు దమ యవధాన నైపుణ్యంబుఁ జూపఁ బీఠికాపురంబు న కేతెంచి, దాన కర్తలును విద్యాభోజులును నగు శ్రీగంగాధర రామ రాయ మహా రాజు గారి కారుణ్యపాత్రతం బడసి, వారి కొల్వుకూటంబునఁ దమ యవధాన విశే షంబు ప్రదర్శించిన, రసికావతంసం బగు నారాజచూడామణి తదవధానవైచిత్ర్యం బునకును నసాధారణధారణాసామర్థ్యంబునకు నెంతయు సంతసించి తగుపారితో షికంబుల వారల సంతుష్టులఁ గావించి యిట్లనిరి:— సభ్యులారా! మనయాస్థానం బున నేతాదృక్ష విచక్షణు లెవ్వరేని నివ్వటిల్లుదురే! యని ప్రశంసించిన పిమ్మట నాసభాస దులలో నొకరు లేచి దేవా! దేవరసాంస్థానిక విద్వాంసులగు దేవులపల్లి కృష్ణశాస్త్రుల వారిపుత్రులగు సుబ్బరాయశాస్త్రులవారుఁ దమ్మన శాస్త్రులవారు, నీయవధానంబునకు సమర్థు లని విన్నవించిరి. ఇటు లాచెప్పినవార లింతకుఁ దొల్లి యిక్కవీంద్రుని మేధా

విశేషంబును, నాశుకవితాకౌశలంబును, మాత్రమెఱింగిన వారలె కాని యిమ్మహనీయుని ధారణాశక్తి గాని యవధాన వైశద్యంబునుగాని కనియు వినియు నెఱింగిన వారలు గారు. తత్క్షణంబ యమ్మహారాజాగారు చంద్రమపాలెమునుంశి వీరల రావించి మనప్రబంధకర్త కీగోష్ఠి విశదీకరించిన, నీశతావధాని దానింతకుఁ బూర్వము నెన్నఁడేనియు నిట్టి శతావధానము నొనరింపని వాఁడ నయ్యు నభినవభోజులైన దేవర సముఖ విశేషంబున నిందులకు సాహసింపఁ గల నని విన్నవించి యమ్మఱునాఁడు సావధానంబుగ శతావధానం బొనరించె. "విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమ" మ్మనునటు లాయాచార్యులవారు నాయవధానంబున విరచింపఁ బడిన పద్యంబు లన్నియు సాకల్యంబుగ నాకర్ణించి యిది యొక సావధానవిరచితం బగు ప్రబంధంబు భాతి రసబంధురంబై యున్నది గాని ఛందోమాత్రప్రధానంబు లైనసాధారణులయవధానంబులవలె నున్నది గాదని విస్మేరచిత్తంబుతో నారాజహంసోత్తముతోఁ గొనియాడుచు విన్నవించి, దానం దనివి తీరక యాయవధానంబులోని యాక్రిందిప ద్యము గూర్చి యిటు ప్రశంసించిరి:— "ఈపృచ్ఛకులలో నొకరిచే

శ్లో॥ ద్రౌపద్యాః పాండుతనయాః, పతి దేవర భావుకాః
న దేవరో ధర్మరాజ, స్సహదేవో న భావుకః.

అను శ్లోకంబునకు నచ్చతెనుంగున నాంధ్రీకరణం బొనరింప వలయు నని కోరఁబడినది. ఇట్టి యవధానంబుల నిట్టివి యనుచితంబు లని నాచేఁ దెలుపఁబడినను నది పాటిసేయక పరిభవవృత్తితో నిది యడుగఁబడినది. అయిన నిమ్మహాకవీంద్రుచే ననాలోచితంబుగ నెంత సరసముగా నాంధ్రీకరింపఁబడినది. హాహా!!! వీరి కూర్పు నేర్పు:—

చం. జముకొడు కీదుపట్టియును ♦ జన్నపుటారెపు కేనికందు దూ
ర్పుమనియగాని వెజ్జులకుఁ ♦ బుట్టినవారును బావగార్లు కేం
డ్లు మఱఁదు లౌదు రైదుగురి ♦ లోఁ గడుఁ జిన్నతఁ డెన్న బావగాఁ
డు మఱఁది గాఁడు పెద్దయతఁ ♦ డుం దగఁ ద్రోవది కెంచిచూచినన్

ఇట్టి యవధానంబుల శతథావ్యాప్త మైయున్నమనంబుతో నిట్టిభాషాంతరీకరణం బసాధ్యంబు. ఎవ్వఁడేని నిశ్చలచిత్తంబుతో నిట్టివి రచియింపవలయును. అప్పు

డైన నిట్టి యక్లిష్టపాకంబున రుచియింప రచియించుట యబ్బురంబు గాదే!" యని యాపద్యంబుల నన్నియుఁ దా వ్రాయించికొనిరి. అప్పు డమ్మహారాజు గారు మన యాస్థానంబున కెంత విఖ్యాతి దెచ్చిరని కొనియాడుచు విశేషసత్కారంబుల నిమ్మహాత్ముని గౌరవించిరి. పదంపడి వీరిచేఁ బలుమాఱులు పలుతావుల యందష్టావధానంబులు చేయఁబడినవి. 1903-వ సంవత్సరంబున శ్రీయెడ్వర్డుగారి పట్టాభిషేకోత్సవ సమయంబునఁ బీఠికాపురంబునఁ జేయఁబడిన యష్టావధానం బిప్పటికిఁ గడపటిది. ఈయవధానముం గూర్చి శశిలేఖాపత్రికలోఁ బ్రశంసింపఁబడినది. దాని నిందుఁ బొందుపఱచు చున్నాఁడను.

"1903 సం॥ ఫిబ్రవరి 24-వ తేది.

శ్రీ పీఠికాపురాష్టావధానాభినందనశ్లోకాః

శ్రీ పీఠికాపురీశసురాస్థాన కవిమహార్ఘ్యవాగ్వైభవౌ

శ్రీ సుబ్బరాయశాస్త్రి శ్రీవేంకటకృష్ణశాస్త్రి ణౌజయతాం

భోకవికులావతంసౌ!

శ్లో॥ అద్రాక్షుం పద్యరత్నై రమృతరసఝురీవర్షుకై ర్గద్యదాత్రీం
స్పృష్టాం మష్టావధానప్రమితతరరచనే ప్యద్భుతాకారజుష్టాం
యామస్మాకీం విశ్వహృద్యాం శుభతరకవితా మభ్యవిందం చ తస్మా
దానందాశ్చర్యసింధువ్యతికరవివశీభూతచేతస్కభావమ్.

శ్లో॥ ఆశుకవితాపి భవతో ర్విలంబవిరచితకవిత్వసధ్రీచీ
వితనోతి హృది బుధానాం ప్రమోదపారంపరీసుధాపూరమ్.

శ్లో॥ వివిధావధానసమయే ప్యేవంవిధకవనశాలినో ర్భవతోః
యదిదీయేత విలంబ స్తథాకథంస్యా త్కవిత్వసంరంభః.

శ్లో॥ రసదృక్ప్రతిభాసీమ్నో, ర్మేమ్నో భూపాలప్రదానమతనుతయా
సౌసుగుణపక్షపాతి న్యాచంద్రార్కం సమేధతాం రాజ్ఞీ.

ఇత్యభినందతి శ్రీమదమరచింతాత్మకూరు సంస్థానాస్థానవిద్వాన్ ఘంటాశత ప్రబంధరచనాధురంధర శ్రీబాలసరస్వతీ తర్కతీర్థ శ్రీనివాసాచార్యాః.

ఇప్పు డాత్మకూరుసంస్థానంబు నలంకరించి యుండు బాలసరస్వతీత్యాది బిరుదాంకితు లగుశ్రీమాన్ శ్రీనివాసాచార్యులవారు మాపత్రికలో ముద్రింపఁ బడిన యవధానవిషయమును జూచి మిగుల సంతోషించి యీశ్లోకముల వ్రాసి పంపిరి. విద్వాంసుల పరిశ్రమము విద్వాంసులకే వేద్య మనుట వ్యక్తమే కదా. పత్రికాధిపతి”

అస్ఖలితరసవర్ణకంబు లగుమీపద్యంబులఁ జూచి మిగుల సంతసించితి. నాకు కవిత్వమునందు నింత సరసముగాఁ జెప్పుటకు నానందరసమగ్నుఁడనైతిని. ఓ కొంత విలంబ మొసఁగిన పిమ్మట మీకవిత యెట్లుండునో. ఇట్టి ప్రతిభాశాలులకు బంగారు పతకము (మెడల్), సాలుజోడును బారితోషిక మొసఁగిన మ-రా-రా-శ్రీ. శ్రీరాజా రావు చెల్లయమ్మారావు బహదరు కోలంక వీరవరము వగయిరా జమీందారిణీ వార లాచంద్రార్క మభ్యుదయపరంపరాభివృద్ధుల నలరారుఁ గాత మని పైశ్లోకముల కర్థము. ఈయవధానము వీరన్నదమ్ము లిరువురుం గలసి యే యొనర్చిరి.

శతావధాన మొనరించిన యామహానాఁటి నుండియు శ్రీగంగాధర రామ రాయ మహారాజావారు సర్వదా తమసాన్నిధ్యంబున సముచితసత్కారంబులఁ గౌరవించుచుఁ బ్రతిదినంబును వీరితోఁ గవితాగోష్ఠి వినోదించుచు వీరి కవితా రుచి యందు విశేష ప్రీతి గలిగి తమతోపాటు వీరికి శాశ్వతకీర్తి సమకూర్పఁ దలఁచి పరంపరాగతమై వ్రాయఁబడి తమదుర్గంబున భద్రంబుగ నున్న 'ఆశీఖత్తు'(వంశచారిత్రమును.) సంస్కృతంబునఁ జంపూప్రబంధంబుగ నిక్కవీంద్రులచేతను దెనుంగున వీరిసోదరుల చేతను రచియింపఁజేసిరి. సంస్కృతంబున “రాజవంశముక్తావళి” యను పేరిట విలసిల్లు తమవంశచారిత్రమును 1882-వ సంవత్సరమునందుఁ గృతినంది, సాకల్యంబుగ గ్రంథం బంతయుఁ జిత్తగించి, తమపూర్వరాజన్యుల మాన్యచారిత్రాకర్ణనంబువలనను, ననల్పకల్పనాశిల్పనంబులం దనరినకవితామాధుర్యంబునకును, నానందపరవశులై యిందులకుం దగిన సత్కారం బేఁ జేయఁగలనే యని నారాజ్యంబ మీ కిచ్చితి నని యీ కవిసార్వభౌముని సింహాసనాసీనుం గావించి, తమయభినవభోజబిరుదాంకము నవ్వ

ర్థంబుగ నొసరించిరి. పిమ్మట నిక్కవితాపట్టభద్రుండు దేవా! యీరాజ్యభారంబు వహియింప దేవర భుజాదండంబె సమర్థంబుగాని నేవహింప సమర్థుండనే యని తత్క్షణంబ వారి రాజ్యంబు వారికి సమర్పించి "సుకవితాయద్యస్తి రాజ్యేనకి" మ్మను దానికిం దార్కాణ చూపిరి. పిమ్మట శ్రీగంగాధర రామరాయ మహారాజ ప్రతిష్ఠాపితంబైన పీఠికాపురాంగ్లేయప్రధానపాఠశాలయందుఁ దమ ప్రభువుల యానతిని సంస్కృతోపాధ్యాయపదవి నధిగమించిరి. పాఠశాలయందు వీరలుండినది మిక్కిలి స్వల్పకాలము. 1890-వ సంవత్సరమునందు మహాకవిమల్హణకృతంబైన శివస్తవము నాంధ్రీకరించిరి. సంస్కృతంబునంగల శబ్దార్థపదగుంఫనం బంతయు గలిగి యా యాంధ్రీకరణం బెంతయు సమంజసముగ నున్నది. ఆసంవత్సరంబుననె శ్రీగంగాధర రామారాయ మహారాజుగారు దేవతాకవితారీతిం బరీక్షింప స్వర్గరాజ్యసింహాసనాలంకృతులైరి. అప్పు డిక్కవిశిరోమణికిం గల పరితాపమునకు మేరయుండునే! తొల్లి కృష్ణరాయనిర్యాణమునందు పెద్దనకవీంద్రుండు తనపరితాపసూచకంబుగ రచియించిన సీ॥ ఎదురైనచోఁ దనమదకరీంద్రము నిల్పి......... ...అనుపద్యమురీతిని రాజవిశ్వాసదీక్షాదీక్షితులయిన యిక్కవీంద్రశిఖామణులచేఁ దమనిర్వేదద్యోతకంబగు నీ సీసపద్యము విరచింపఁబడియె.

సీ. శతలేఖినీపద్యసంధాన మరసి, మాయల్లుఁ డటంచు నెయ్యమునఁ బలికె
నెలమి వంశావళీకృతి గాంచి వంశంబు,చిగిరించె ననుచు హర్షించి పొగడెఁ
బృథులసింహాసనం బెక్కించి రాజ్యంబు, మీదే యటంచు నర్మిలి నొసంగెఁ
గొమరువిద్యాభ్యాసగోష్ఠిఁ జిరంజీవి, మీశిష్యుఁ డంచుఁ బేర్కొని వచించెఁ
బ్రథితదేవులపలిసుబ్బరాయశాస్త్రి, యస్మదాస్థానవిద్వాంసుఁ డనుచుఁ బిలిచె
నట్టిశ్రీరావురామరాయాధినాథు, నాకమున కన్పె దైవ మేమందు నకట.

అందులకె గుందుచు సంస్కృతోపాధ్యాయత్వము విడనాడి కింకర్తవ్యతానభిజ్ఞులై యుండిరి. మఱియు నాసమయంబుననె దత్తతరాజుగారికిని శ్రీమైనరు రాజుగారికిని దటస్థించిన యుభయోగవివాదములు వీరి కిసుమంతైన మనస్థైర్యము గలిగింప వయ్యె. వారియాశ్రితులకు నెంతయుం బరితాపము గలుగఁ బతివ్రతాగ్రగణ్యయు, సాధుజనశరణ్యయు, సుగుణమణిగణావలంబయు నగు శ్రీమంగయాంబ యను శ్రీవారిపట్టంపుదేవేరికింగల నిర్వేద మింతయని వచింపఁ దరమె. తా మిట్టిదుఃఖసముద్రంబున

నీఁదులాడుచుండినను గృపాలవాలయైన యాసాధ్వీరత్నంబు పరితాపదోధూయమానమానసు లగునీకవీంద్రుల కిట్లుహితోపదేశ మొనరించిరఁట:— విపశ్చిద్వరేణ్యులారా! యిట్టి యిక్కట్టులనె కదా ధైర్యం బవలంబింప వలయు నని మిముఁ బోంట్లు పెద్దలు చెప్పుదురు. ఈచిన్నికుమారుని మన కప్పగించి యమ్మహారాజుగారు నాకలోకాధిపత్యము వహించిరి. మనమీ చిరంజీవినిజూచికొని యాదుఃఖము మఱవవలయు నను మొదలగుధైర్యోక్తుల వీనల నూరడించిరి. ఆమెను జూచియైన మనము ధైర్యముఁ బూనవలయు నని యెట్టివేలకు ధైర్యవంతులైరి. పదంపడి యమ్మహాసాధ్వి యిక్కవీంద్రులనుఁతనిర్విశేషంబుగ నాదరించిరి. కటకటా! దైవ మెంత పాపియో గాని యమ్మహాసాధ్వినైనఁ దనచిన్నికుమారుని ముద్దుముచ్చటలఁ జూడ నీయకయ త్వరలో నమ్మహారాజు సాన్నిధ్యమున కనిపె. ఆమె చరమావసరంబున మనకవీంద్రుల బుత్రప్రాయులుగఁ జూచి పోషింపఁ దమ సోదరికిం జెప్పిరఁట. నాసమయంబున శ్రీభర్తృదారకులకుఁ బినతల్లియు, సకలసాధ్వీమతల్లియు, నౌదార్యకల్పవల్లియు, నగు మహారాజ రాజశ్రీ శ్రీరాజారావు చెల్లయమ్మారావు బహదరువారగు కోలంక వీరవరము వగయిరా జమీన్దారిణీవారు సముచిత గౌరవంబులతో వీరిం గారవింపకుండిరేనియు, దేవబ్రాహ్మణ భక్తియుక్తులును, స్వామికార్యధురంధరులును, నీతియుగంధరులును, సదాచారసంపన్నులు నగు శ్రీచెలికాని జగన్నాథరాయనింగారు తదభియోగముఖ్యసహాయులుగాఁ జేర్చుకొని, వీరికి ధైర్యోత్సాహములు గలుగఁ జేయకుండిరేనియు, రాజవిశ్వాసప్రథమగణ్యులగు వీరి ధారణాదిశక్తు లేమగునో నేనూహింపఁ జాలను. అట్టి సమయంబున నయ్యభియోగ విజయార్థంబు శ్రీజగన్నాథరాయనింగారు చెన్నపురికి వీరింగూడఁ దోడ్కొని యేగినప్పు డచ్చటఁ బ్రకటంబైన వీరిప్రజ్ఞావిశేషాదికము గొంత 1895-వ సంవత్సరము ఫిబ్రవరి 9-వ తేది గల యాంధ్రప్రకాశికయం దిట్లభివర్ణింపఁబడినది.

“ A Telugu Pundit.”

‟మైలాపూరిలో నిపు డొక కవిగారు విచ్చేసి యున్నారు. వారి పేరు దేవులపల్లి సుబ్బరాయశాస్త్రులవారు. వీరి నివాసము గోదావరిజిల్లా పీఠికాపురము. వీరాంధ్రగీర్వాణములయం దతిమనోహరముగఁ గవితఁ జేయఁ గలరు. అష్టావధానమును జరిపెదరు. వీరు కొన్నిరోజుల క్రిందట ఫిబ్రవరి ౧-వ తేది సుమారు మూఁడు జాముల వేళకు తిరువలిక్కేణి పార్థసారథిస్వామివారి దేవాలయమునకు వెళ్లగా నపు డకాల

మగుటచే తలుపులు మూయఁబడియుండెను. కొందఱు వైష్ణవులు వెలుపలి మంటప మునఁ గూర్చుండి యేవో గ్రంథములఁ జూచుచుండిరి. ఇమ్మహాకవి వారలం దగ్గఱి అయ్యా గర్భమందిరము మూయఁబడియున్నదే! స్వామిదర్శన మెప్పుడు కాఁగల దని పృచ్ఛజేసిరి. స్థలమాహాత్మ్య మెద్ది యేనియున్నఁ దెలుపవలయు ననిరి. వార లందుల కిడిన యుత్తరమునఁ దనివి చాలక నాకవీశ్వరుండు భగవంతు నుద్దేశించి:—

శ్లో॥ స్వామిన్! పార్థతురంగచోదనకళాక్లిష్టక్రియాలజ్జయా
లీనస్త్వం కిము గర్భమందిరతలే బద్ధ్వాకవాటద్వయం
అస్తు త్వచ్చరితం జగత్సువిదితం కో వా న వేత్తి స్ఫుటం
సాంప్రత్యస్తవ పార్థసారథి విభో భక్తానురక్త్యైఖిలు॥

అను శ్లోకముం జదివిన నచ్చటి వైష్ణవులు నివ్వెఱపాటు జెంది స్వామీ! మీరాంధ్రులు, యీశ్లోకమం దుండినది, తమ రాశువుగ వచించినట్లు దోఁచెడిని, అట్లేని దీని యర్థము మీముఖతః విన వలతు మనిన దాని న్వారు తేటతెనుంగున వివరించిరి, ఎట్లనిన:—ఓ స్వామీ! పార్థసారథి విభో! మున్ను పార్థుని గుఱ్ఱములఁ దోలిన నీచకృత్యమునకై లజ్జనొంది యీ రెండు తలుపులను బిగియ మూసి గర్భమందిరమునఁ డాఁగినా రా! ఉండుఁగాక తమచరిత్రము జగద్విదితమే! అది యెవ రెఱుంగరు. ఆపని తాము పూనినది భక్తులను రంజింపఁ జేయుకొఱకే కదా! యని నుడివిరి. పిదప నాదేవాలయ మునం దుండువారలు వారిని మిగుల గౌరవించి, రథసప్తమి దినమున మంచియుత్సవ ము జరగఁగలదు. ఆదినమున స్వామి దర్శనమునకు విచ్చేయవలయు నని కోరిరి. అప్ర కారము కవిగారు రథసప్తమిని స్వామిని దర్శించి యీ క్రింది పద్యముల నుడివిరి:—

శా. స్వామీ! నీకరుణాకటాక్ష గరిమన్ వర్ణింపఁగా శక్యమే!
యేమో డాఁగితివంచు మేలముగ నిన్నేఁబల్కితిం గావునన్
నా మీఁదం బొరపూనఁగాఁ దగదు నానాప్రపంచావన
ప్రేమాకల్పకపార్థసారథి హరీ శ్రీకృష్ణ రక్షింపుమీ.

మ. నొగలందు న్నివసించి పార్థునకు సంతోషంబునం గెల్పుగూ
ర్చు గతి న్నామదిఁ గోరుకార్యమునకున్ ఘోషంబుగాగం జయం

బగురీతిం ఘటియింపు చెన్నపుర వాసా వాసవస్తవ్య భ
వ్యగుణాలంకృతపార్థసారథి ముకుందా భక్త బృందప్రియా.

వీరు మఱియొకసమయమున మైలాపూరులో చిత్రనుంగలి నుండఁగా 32 యిండ్లు గల చక్రములు మూఁడు వ్రాసి యందు ముగ్గురు కొన్ని నియమముల మేరకు నడుగుచు రాఁగా నక్షరములు చెప్పుచు నొకశ్లోకము పృచ్ఛకుని యిష్టదైవస్తుతి గలదిగా నుడివిరి. వ్యస్తాక్షరి నొకటిని వారికిఁ దెలియని భాషలోని వర్గముల పృచ్ఛకు లియ్యఁగా దానిని క్రమముఁ జెప్పుటయే కాక తలక్రిందుగ నొప్పఁ జెప్పిరి. అడిగిన సంఖ్యగల యక్షరమును జెప్పిరి. వాని వివర మేమనిన:— ఒక చక్రము దత్తాత్రేయనుతి. ఇందుఁ బృచ్ఛకుఁడు 32 యిండ్లగల చక్రమునఁ గోరినయింటి కక్షరముఁ జెప్పుచు రాఁగా 32 యిండ్లను నిండిన వెనుకఁ గ్రమముగఁ జదువ నీశ్లోక మేర్పడియె:—

శ్లో॥ సమస్తసద్గుణాధారం, యోగిసంఘాతశేఖరం
కార్తవీర్యార్జునగురుం, దత్తాత్రేయమహంభజే.

మఱియొక చక్రమున నిట్లే యాంజనేయ స్తుతి నిమిడ్చిరి. ఇందుఁ బృచ్ఛకులు మహారాజశ్రీ గురుజాడ అప్పారావు పంతులుగారు బి. యే. అదెట్లనిన:—

శ్లో॥ సీతాశోకాపహర్తారం వారాశితరణక్షమం
శ్రీరామపాదభక్తంతమాంజనేయంభజామ్యహమ్॥

దీని పేరుద్దిష్టాక్షరి. ఇఁక మూఁడవయది నిర్దిష్టాక్షరి. ఇందుకు 32 యిండ్లుగల చక్రమును వ్రాసి యందు బేసి సంఖ్యగల యిండ్ల నెల్లఁ బృచ్ఛకుని యిష్టమువచ్చినట్లు హల్లులను వ్రాసియుంచఁగాఁ గవి యాహల్లుల పయిన యుక్తములైన యచ్చులను సరి సంఖ్యగల యిండ్ల నేదేని యక్షరముల నిమిడ్చి పృచ్ఛకు నిష్టదేవతను స్తుతియించుట. దీనికై రచియించిన శ్లోక మెద్దియనిన:—

శ్లో॥ కాళీపతే నమో గంగా, జటామాలే సితాభ తే
చంచత్తేజో యతీడ్గేయ, రమేట్ప్రాతేషు సుందర.

ఇది శంకరస్తుతి. వ్యస్తాక్షరికిచ్చినది యిందుక్రింద నుదాహరింపఁబడుచున్నది.

శ్లో॥ టోల్ ఫర్ ది బ్రేవ్, ది బ్రేవ్ దటార్ నో మోర్
ఆల్ సంక్ బినీత్ ది వేవ్, క్లోస్ బై దేర్ నేటివ్ షోర్

ఇందులోని వ్యస్తాక్షరియు నుద్దిష్టాక్షరియు నేకకాలముననే జరుపఁబడినవి. అష్టావధానము చేయఁగలవారికి నివి రెండు నేకకాలమునఁ జేయుట గొప్పపనిగాకున్నను నాసమయమున నచట నుండిన నాకు మాత్ర మచ్చెరువుగఁ దోఁచెను. దీని యందలి యక్షరముల వేర్వేర చీటీల పయి వ్రాసి వరుస తప్పించి యప్పు డప్పు డొకటిగ నిచ్చినఁ గడపటఁ గ్రమముగ నడిగినఁ గ్రమముగ నొప్పఁ జెప్పిరి. తల్లక్రిందుగను జదివిరి. ఇన్నవ యక్షరమేదియన్నం దక్షణము బదు లొసంగిరి. ఇట్టిధీయుక్తులఁ గల్పించు నప్పరమేశ్వరుని నేర్పు నేమని కొనియాడుదుము. ఇట్టికవులం దగురీతి సన్మానింపఁ గల భోజుఁడుఁ, గృష్ణదేవరాయలు నెందున్నవారో కదా.

కడచినవారమునందుఁ దమ పత్రికలో మైలాపూరిలో జరిగిన యొక యష్టావధానముం గూర్చి కొంత వ్రాయఁబడి యుండె నాయవధానముఁ జేసినవారి ప్రజ్ఞావిశేషంబుల విశదీకరించినది చాలదని వగచి తద్వృత్తాంతము వివరంబుగ నీక్రిందఁ బొందుపఱచెద. సభజరిగినది గత ఫిబ్రవరిమాసము 19-తేది రాత్రి 9-గంటలు మొదలు 11-గంటలవఱకును; స్థలము శ్రీశివస్వామయ్యర్ బి. ఏ. బి. యెల్ గారి గృహము; సభ్యులు బ్రహ్మశ్రీ వేదమూర్తులయిన యజ్ఞేశ్వరదీక్షితులవారు, మ-రా-శ్రీ-హైకోర్టు వకీలు రామకృష్ణయ్యర్, వి. సి. దేశికాచారియార్, వి. సి. శేషాచారియార్, పి. యస్ శివస్వామయ్యర్, యస్, గోపాలస్వామయ్యంగారు, ఆర్. కుప్పుస్వామయ్యర్, జీవాజీగోపాలగండెకర్, పోలీసుఆఫీస్ మేనేజర్ ఎ. కృష్ణస్వామయ్యర్, ఎమ్. కృష్ణరావుగారు, ఎస్. విశ్వనాథయ్యర్, మొదలగు ననేకులు. అవధానిగా రేకకాలమున గమనించినవిషయము లెవ్వియనిన:—1 వి. సి. దేశికాచారియారుతోఁ జతురంగము నాడుచుండిరి. 2. ఒకటొకటి సంబంధములేని మూఁడు శ్లోకములయందుండి ప్రతిశ్లోకమునందు నొకపాదము తీరున మూఁడుపాదములు మువ్వురు సదస్యులు చదివిన, నవధానిగారు స్వకపోలకల్పితముగా నాల్గవపాద మొకటి రచియించి, యానాల్గుపాదములతో నైన నీశ్లోకమున కన్వయమును నర్థమును జెప్పిరి:—

శ్లో॥ అయంస తేతిష్ఠతిసంగమోత్సుకో, విభావరీభాతిసదంబుజేన
మద్ధుద్వయంకుండలపండితానాం, సుగ్రేసరోదాతుమనాస్పృగాక్షి.

ఇందు మొదటిపాదము కుప్పుస్వామయ్యరు గారును, రెండవ పాదము శివస్వామయ్యరు గారును, తృతీయపాదము శేషాచార్యులవారును, నిచ్చిరి. 3 వ్యస్తాక్షరి. ఇందు శ్రీదేశికాచార్యులవారు "పశుమయియైనప్పుడు పదియాదేనికి కెళమెయ్యెక్కిరిందానల్పు" అను నఱువపద్యమునందలి యక్షరముల వేర్వేరు చీట్లపై లిఖియించి వానివరుస దప్పించి యపుడపుడొక్కొక యక్షరము నిచ్చుచు రాఁగా నవధానాంతమున శాస్త్రులవారు దానిం గ్రమంబుగఁ జదివిరి. 4 నిర్దిష్టాక్షరి. ఇందు శ్రీదేశికాచార్యులవారొకశ్లోకమున పరిసంఖ్యగల స్థానములయం దుండు నక్షరము లివియై యుండవలయు నని నిర్దేశించి శ్రీరామనుతి వచ్చునటుల నొకశ్లోకము రచింపుఁడన్న నవధానిగారిట్లు రచియించి చదివిరి:—

శ్లో॥ సీతేశ్లోకైకనాథావభృశంరామాళిగోశుభ,
ద్వటయూథప్రియోదారశ్రీలస్వచ్ఛభుజాయుధ.

5. ఆశుధార. ఇందు శ్రీవస్వామయ్యరుగారకస్మాత్తుగా నవధానకాలమున నారికేళతరువు వర్ణింపుఁడన్న నవధానిగారీశ్లోకము నుడివిరి:—

శ్లో॥ నారికేళతరురేష శోభతే, వారియంత్రపృథునాళవత్పురః
ఆత్మనోగ్రఫలనిర్గళత్పయఃపూరబిందుపరిపూర్ణచత్వరః ॥

6. అవధానకాలమం దవధానిగారి పయి శ్రీశేషాచార్యులవారపుడపుడొక పుష్పము వైచుచుండ వారు వాని లెక్కించి 143 అని చెప్పిరి. 7 అట్టికాలమున శ్రీవిశ్వనాథయ్యరుగారు కొన్నిరాగములు శుద్ధముగాను మఱికొన్ని మిశ్రమముగాను బాడిన వానిం గమనించుచుండి యవధానిగారవధానాంతమున వాని నామములను వరుసయుఁ దెల్పిరి. దీనికు లగు నీ శాస్త్రులవారా కాలమునజరిగిన విశేషగడిబిడి నెంతయుం జలింపక నీవివిధక్రియలంగావించుటయ గాక, మఱికొంద ఱున్నచో వారుకోరిన వర్ణనలం బొందుపఱచి యేవృత్తముల నయినం గవిత్వముం జెప్పెద మనిరి కాని, యాకస్మికముగ నాఁరేయిం గూడినయాసభయందు సభ్యులుకొద్దిగ నుండినందువలనను గాలవిళంబన మగునని వెఱచియు నింకొకదినమునఁ బగటిపూఁట నింకొక గొప్పసభ గూర్పఁ దలంచి యప్పటి కాసభం జాలించిరి. ఆశుకవిత్వములును నష్టావధానములయందలి కవిత్వములును రసవంతము లైయుండఁ జాలవు. ఈయవధానిగారి కవిత్వ మటు గాక యెల్లప్పుడు సగసమై మెలఁగుట మిగుల నాశ్చర్యము. ఇది యాయవధాన వృత్తాంతము. ఇఁక వీరి

యాశుకవిత్వమునకు రెండు దృష్టాంతములఁ జెప్పెద. ఫిబ్రవరి 24 వ తేది యమావాస్య నాఁ డీయవధానిగారును నేనును, మఱికొందఱుమిత్రులతో సముద్రస్నాన మపేక్షించి యుదధితీరంబునఁ బోవు చుంటిమి. అపుడు పయిఁబయిఁ గ్రమ్ముకొని మ్రోయుచు వచ్చుచుండెడు కెరటముల నీక్షించి శ్రీశాస్త్రులవా రీశ్లోకముల నుడివిరి:—

శ్లో॥ అపారోహమితివ్యర్థంగర్జసిత్వంపయోనిధే
త్వత్తుల్యోవాధికోవానుసంసారోస్మాభిరీక్ష్యతే.

శ్లో॥ గోత్రత్రాణధురీణపావనధునీశ్లిష్టాకృతేబాడబా
ధారత్వన్మహిమానభిజ్ఞమనసాస్యబ్ధైవయాగర్వితః
క్షుంతవ్యంభవతాసకల్బిషతనుర్యత్త్వజ్జలే మజ్జతి
ద్రాగున్మజ్జతిసోప్యపంకవిషయస్సంసారతోసారతః.

ఒకరేయి నీయవధానిగారును, పైనజెప్పఁబడిన దీక్షితులవారును, శ్రీశివస్వామయ్యరుగారి యింట నుండఁగా వారు పను యెదుటనున్న "మూన్లైటుషెడ్డు" దీపమును వర్ణింపుఁడన శాస్త్రులవా రీశ్లోకము నాక్షణమే చదివిరి:—

శ్లో॥ దీపచంద్రమసోర్మధ్యేదీపపవహిందీప్తిమాన్
బిభేతితమసశ్చంద్రస్తమోదీపాద్బిభేతియత్.

వీరు శ్రీరామభక్తులు గావున రాతినాతిగఁజేయు రాముని మహిమంబు చేతనంబుల నిట్లుజేయు టరుదే?

మఱియు నీకవిగారు తను భర్తృదారకుని యభియోగవాద విజయ సమయమున నిక్కడకు వచ్చియుండి 1896 సం। నవంబరు నెల 2-వ తేదిని సాయంకాలమున శ్రీ పార్థసారథిస్వామివారి కోవెల కేగ నపుడును దలుపులు మూయఁబడి యున్నందున నీ క్రింది పద్యమును నుడివిరి:—

ఉ. వచ్చినవేళ నెప్పుడుఁ గవాటము జాటుగ మాటుకొందువో
లచ్చిమగండ! నీకుఁగల లజ్జ తెఱంగు నెఱుఁగలేక వి
వ్వచ్చునినాఁటిలోటు దలఁపంబడి కోపకడన్నయంబు మా
కచ్చుపడంగఁ దెచ్చియిడునంతకుఁ గావలెఁ బార్థసారథీ!

ఆ మఱునాఁడు పగలు 11 ఘంటలకు స్వప్రభుపక్షంబుగాఁ దపభియోగవాదము స్థిరపఱుపఁబడిన తీర్మానముతో జయంబుగలిగె”

ఇట్లు,

విద్యాభిమాని.

వీరి జ్ఞాపకశక్తిం గూర్చి వీరి యవధానములం దిలకించిన చెన్నపట్టనవాస్తవ్యులచే నొసఁగఁబడిన యోగ్యతా పత్త్రికలను, మఱిగొందఱు తగుమనుష్యులచే నీయఁబడిన నిర్ణయపత్త్రికలను నిందు వ్రాసి తదనంతరోదంతము విశదీకరించుచున్నాఁడ.

MYLAPORE
8th November, 1896.

Devulapally Subbaraya Sastri Garu, a Pundit attached to the palace of the minor Rajah of Pittapur, gave a performance of Ashtavadhanam before a large audience at Mylapore. His remarkable powers of memory in repeating in their proper order, over fifty letters in Tamil and Hindustani (languages with which he is unacquainted), given out to him at random and at long intervals and his ready versification in Telugu and Sanskrit on specified subjects in spite of numerous restrictions, were greatly admired and every one present was immensely pleased with the whole performance.

(Sd.) P. R. SUNDARA AIYER,
High Court Vakil.

„ T. GEEVAJI,
High Court Vakil.

„ V. C. SESHACHARI,
High Court Vakil.

„ K. KRISTNAMACHARI,
High Court Vakil.

„ R. ANANTAKRISTNA SASTRI,
Pandit, Adyar Library.

„ A. KRISTNASWAMY AIYER,
Manager, Office of the Inspector General of Police, Madras.

(Sd.) R. SWAMINADHA AIYER,
Ag. Professor of Mathematics Presidency College, Madras.

„ S. KUPPUSWAMI AIYER,
1st Assistant, Revenue Board.

„ V. KRISTNASWAMI AIYER,
High Court Vakil.

„ V. KALYANARAMA AIYER,
High Court Vakil.

మైలాపురి

8-తేది నవంబరు 1896.

శ్రీ పీఠికాపురము మైనరురాజుగారి యాస్థానవిద్వాంసు లగు దేవులపల్లి సుబ్బరాయశాస్త్రులవారిచే మైలాపురంబున నొక గొప్పసభయం దష్టావధానము జరుపఁబడినది. వీరికిఁ దెలియని హిందూస్థాని ద్రావిడభాషలలో వరుస క్రమమును దప్పించి మిశ్రిలి వ్యవధికాలములయందు నీయఁబడిన యేఁబదియక్షరములకు నధికముగ పద్యమును యుక్తక్రమమున మరల నప్పగింపఁగలిగిన వీరి ప్రసిద్ధికర మగుజ్ఞాపకశక్తియు, నెన్ని యభ్యంతరములు గలుగఁజేసినను గోరిన విషయములలోఁ దెనుఁగునను సంస్కృతమునందును నాశుకవిత్వముఁ జెప్పనేర్పును, మిశ్రిలియు నాశ్చర్యమును గలిగించినవి. సభాసదు లందఱు వీర లొనరించిన యవధానమునకు మిగుల నానందము నొందిరి.

పి. ఆర్. సుందరయ్యరు,
హైకోర్టు వకీలు.

టి. జీవాజి,
హైకోర్టు వకీలు.

వి. సి. శేషాచారి,
హైకోర్టు వకీలు,

కె. కృష్ణమాచారి,
హైకోర్టు వకీలు.

ఆర్. అనంతకృష్ణశాస్త్రి,
అడయారు లైబ్రరీపండితుఁడు.

ఏ. కృష్ణస్వామి అయ్యర్,
ఇనస్పెక్టరు జనరల్ ఆఫీసు మానేజరు

ఆర్. స్వామినాథ అయ్యర్.
ఆక్టింగు ప్రొఫెసరు.

యస్. కుప్పుస్వామి అయ్యర్,
ఫస్టు అసిస్టెంటు రివిన్యూబోర్డు.

పి. కృష్ణస్వామి అయ్యర్,
హైకోర్టు వకీలు.

వి. కల్యాణరామయ్యర్,
హైకోర్టు వకీలు.

మఱియు నీ నెల 8-వ తేదిని జరిగిన యీ యవధాన సమయమున మ-రా-రా-శ్రీ వి. కృష్ణస్వామి అయ్యరుగారు రీకవిగారి కొక సమస్యనొసఁగిరది యెద్దియనిన:—

"శ్లో. చంద్రజ్యోత్స్నా స్ఫురతిగగనే పశ్యనీలోత్పలశ్రీః."

ఇందువకుం గవిగా రయిదు నిమిషములలో నిట్లు రూపకాతిశయోక్త్యలంకారముగా విస్ఫూర్తిఁ జేసిరి:—

శ్లో. జీమూతాళిర్వ్యహాతి మహతీస్త్వార కాశ్చంచరీకా
శ్శ్యాంపేయాగ్రే దధతి వలనోల్లాస లీలామిదానీం
చిత్రంమందక్రమ మపసరత్యద్రి శృంగాగ్రతోసౌ
చంద్రజ్యోత్స్నాన్వస్ఫుర తిగగనే పశ్యనీలోత్పలశ్రీః.

Devulapalli Subbaraya Sastri and Venkatakrishna Sastri have very kindly shown Mrs. Andrew and myself some wonderful feats of memory which have greatly pleased us. We have never seen any thing so good before.

PITTAPUR, 16-12-03. (Sd.) J. ANDREW,
(Member Board of Revenue).

దేవులపల్లి సుబ్బరాయశాస్త్రిగారును నీ వెంకట కృష్ణశాస్త్రిగారును విశేష దయతో మాదొరసానిగారికిని నాకును జ్ఞాపకశక్తిని గనఁబఱచెడు నద్భుత వినోదములను జూపిరి. ఇందువల్ల మేము విశేషానందము నొందితిమి. ఇంతబాగుగ నున్న దానిని మే మెన్నడును గని యుండలేదు.

పిఠాపురం, 16-12-1903. జే. ఆన్డ్రు
(రివిన్యూ బోర్డు మెంబరు),

Pandits D. Subbaraya Sastry and D. V. Krishna Sastry gave an excellent performance in Indian Mnemonics at Pittapur on the 13th Instant. I was very much pleased with the wonderful feats of memory performed by the highly talented brothers.

PITTAPUR, 14-4-1904. (Sd.) L. C. WILLIAMS,
Inspector of Schools,
Northern Circle.

పండితులగు దేవులపల్లి సుబ్బరాయశాస్త్రిగారును నీ వేంకటక్రిష్ణ శాస్త్రిగారును పిఠాపురమందు నీ నెల పదమూఁడవ తేదిని జ్ఞాపకశక్తిని దెలిపెడి యద్భుతమైనహిందూదేశసాంప్రదాయపు వినోదమును జూపించిరి. ఇట్టి యతిశయమైనప్రతిభగల యీ యన్నదమ్ములచేత కనఁబఱుపఁబడిన పై వినోదములకు నేను మిగుల నానందించితిని.

యల్. సి. విలియంస్,

పిఠాపురం
14-4-1940.

ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు,
నార్తరన్ సర్కిల్.

శ్రీమైనరు రాజావారి యభియోగవిజయవార్త నాకర్ణించి యమితానంద రసమగ్నులై యత్యుత్సాహముగల తద్విజయోత్సవ వాసరంబులనిక్కవి గారిమ్మహేంద్రవిజయప్రబంధము విరచింప నారంభించి ముగియించిరి. పిమ్మట 1903 సంవత్సరమున శ్రీరాజా చెల్లయమ్మారావుబహదరు జమీన్‌దారిణీ వారిచేఁ బ్రతిష్ఠాపితంబైన పిఠాపురము హైస్కూలులో మరల వీరు సంస్కృతోపాధ్యాయత్వమునందిరి. ప్రస్తుతము వీరలు బాల్యకవితాప్రసంగ శీలాభిలాషులును, సకలసుగుణగణవిరాజమానులును, దినదినప్రవర్ధమానులును, శ్రీమద్రావువంశపయఃపారావార రాకాసుధాకరులును, శ్రీగంగాధర రామారాయ మహారాజతనూభవులును, తత్పట్టమహిషీమంగయాంబికాగర్భశుక్తిముక్తామణులును, బాల్యావసానపరిలబ్ధహూణభాషాప్రథమపరీక్షాసాఫల్యులును, సకలహూణప్రభుజనాదిశ్లాఘనీయచారిత్రులు నగు శ్రీమద్రావు వేంకట కుమార మహీపతి సూర్యరాయప్రభువరేణ్యులకు నుపాధ్యాయులుగ నున్నారు. మొన్నటి విజయదశమి నాఁడు జరిగింపఁబడిన దర్బారు మహోత్సవమునందు "రామరాయవిలాస" మను మఱియొకప్రబంధమును విరచించి శ్రీమైనరు మహారాజుగారికిం గృతి నొసంగిరి. అప్పుడిక్కవీంద్రుల యెడలఁ గనపఱుపఁబడిన గౌరవసత్కారంబులు తమ తండ్రిగారిచే జరిగింపఁబడినగౌరవంబులతోఁ దుల్యంబు లనుటకంటె నిప్పటి సమయములో నది యెక్కుడనియే చెప్పవచ్చును. ఈరాజశిఖామణులు నిట్టికవీంద్రులచే నేఁటేఁట బ్రబంధంబులఁ గృతులఁగైకొనుచుఁ దాముం బ్రబంధకర్తలై భోజరాజ కృష్ణదేవరాయులవలె నిజకీర్తినెల్లెడలఁజల్లి యితోధికరాజ్యసమృద్ధితోఁ జిరకాలము ప్రజారంజనముఁ జేయుచుఁ బరిపాలింప రక్షింపఁ బరమేశ్వరుని బ్రార్థించుచున్నాఁడను.

ఇకట్టి మీంద్రమునిచే రచియింపఁబడిన గ్రంథములు.

౧. శ్రీరామపంచాశత్తు. సంస్కృతము. శ్రీరామస్తవము. 1875 సంవత్సరమున రచియింపఁబడినది. అముద్రితము.

౨. మందేశ్వరశతకము. తెనుఁగు. నీతిప్రధానము. 1879. అముద్రితము.

౩. శ్రీరావువంశముక్తావళి. స్వప్రభువంశచారిత్రమును దెలుపు సంస్కృతగ్రంథము. ఇది ౧౦ సరములు గలిగి విచిత్రగాథలు గలిగి నవరసాకరమై చదువరులకెంతో దంబులను విందు గల్గించుచున్నది. అముద్రితము.

౪. మల్హణస్తవము. ఆంధ్రీకరణము. 1882. ముద్రితము.

౫. కుమారశతకము. రాజనీతి దెల్పునది. ఆంధ్రీకరణము. ముద్రితము.

౬. కుమారశతకమునకు వ్యాఖ్యానము.

౭. మహేంద్రవిజయము. ప్రబంధము. ఆంధ్రము. ముద్రితము.

౮. రామరాయవిలాసము. అముద్రితము.

పై గ్రంథములలో కొన్నిటి నుండి కొన్ని శ్లోకంబులను గొన్ని పద్యంబులను నిందుదాహరించుచున్నాఁడను.

శ్రీరామపంచాశత్.

శ్లో॥ వదనే మృదుమందహాసలీలం వచనే సత్యకథాప్రసంగలోలం
నయనే సదయారసం పుమాంసం చరణే చేతనితాశ్మచూర్ణమీడే.

శ్లో॥ సహిత స్సహజన్మభి స్త్రిభి,ర్యస్సహితస్సైరపి హారకేళిభుర్యః
సమయానరయాతటం పిసీల,స్సమయాన్సప్నగతోవ్యలోకి బాలః

మందేశ్వర శతకము.

శా. రాజు ల్భోజులువంటివా రొదవ నౌరా కాళిదాసోపమ
శ్రీజాగ్రత్కవిరాజులుం గలరిలన్ శ్రీరామచంద్రోపముల్
క్ష్మాజాను ల్గలరేని వాయుజనిభుల్ దాసు ల్గలా రేల యీ
యోజల్ పిండి కొలంది నిప్పటియుఁగా నూహింప మందేశ్వరా.

మ. వినయంబే సుగుణం బగుం బరులకుం బ్రేమంబు పుట్టించి లా
లనముం జెందును మెప్పు చేర్చు బహుధా లాభంబునుం బొందు భ
క్తిని సంధించి సమర్చ్యఁ గొనును బ్రీతి న్నించి మేలంద నో
పు నటు ల్గాన జగానఁ దాదృశగుణంబుం గాన మందేశ్వరా.

శ్రీరామవంశముక్తావళి.

శ్లో॥ జ్ఞాతార శ్శ్రోతార స్స్తోతారః కాంక్షితార్థదాతారః
నేతార స్సంతి యది ఖ్యాతా రచయింతి సత్కృతీః కవయః.

శ్లో॥ మాతా స్తే దదృశుః కిలా త్తవిస్మయా మాపాండుగండద్వయీం
సాధ్వీం గర్భభరాలసాం నృపకులస్త్రీలక్షణైర్లక్షితాం
చింతావిక్లబమానసా మనితరప్రేక్ష్యామపీదృక్తయా
సందృష్టా మిహ మైథిలీం భగవతః ప్రాచేతస స్యాశ్రమే.

మల్హాణస్తవము.

శ్లో॥ కాంతాకచప్రయచపుష్పసుగంధిగంధ,
లుబ్ధభ్రమద్భ్రమరకర్బురకంధరాయ
గంధర్వయక్షసురసిద్ధకిరీటకోటి, సం
ఘట్టఘృష్టచరణాయ నమ శ్శివాయ

ఉ. శ్రీకరకామినీకచపరీతసుమప్రచయోరుసౌరభ
స్వీకరణభ్రమద్భ్రమరవిభ్రమకర్బురకంఠకాంతికిన్
నాకసదుత్తమాంగమకుటాగ్రవిఘట్టనఘట్టితాంఘ్రిపీ
ఠికమనీయమూర్తికి ఘటించెద వందన మిందుమౌళికిన్.

శ్లో॥ అన్యైరరవిందమకరందహృతాళిబృంద,
మందారకుందదళదామభి రిందుమౌళే
పూజాం విధాయ భవతో విలసంతి దేవ
దేవేంద్రమందిరవరై స్సహ సుందరీభిః.

ఉ. కొండ అమందభక్తిఁ దమ♦కుం దులకింప మరందబిందుని
ష్యందమిళిందబృందహరి♦చందనకుందనవారవిందకో
టిం దగ నీదుపూజల ఘ♦టించి పురందరమందిరంబులం
దుందురు సుందరీకలన♦ మొందుచు నందుల నిందుశేఖరా.

కుమారశతకము.

శ్లో॥ మంత్రకాలంవినా సర్వ, జనసేవ్యస్థలే వస
యతః కుమార త్వాంద్రష్టు, మాయాం త్యర్థార్థినో జనాః,

గీ. మంతన మొనర్చునప్పుడు♦మాని యితర, వేళలం దెల్ల జనులు సే♦వించుచోటఁ
గొలువొనర్పుము కర్జముల్ ♦దెలిపికొనఁగ, జనము నినుఁజూడ వచ్చుఁగావునఁగుమార.

శ్లో॥ మా మానం భజ మాలస్యం మా లక్ష్యం మా ప్రఃగావితాం
త్వం కుమారాగతాన్ పశ్యన్ పూర్వాభాషీ ప్రియంవద.

కం. మానం బూనకు మలసతఁ, బూనకు ప్రల్లదనము లాడఁ♦ బూన కలక్ష్యం
బూనకు ప్రజ రాఁగని హిత, మానట్టుల మున్నె పలుకు♦మయ్య కుమారా.

రామరాయవిలాసము.

సీ. ననుఁగుట్టుపట్టుమె♦త్తని మెత్తకోకిరీ, జగజంపుపల్లంపు♦జిగిబిగింపు
టంగువారుజగాడి♦టంపుజల్తారుము, ప్పిరిచుట్టుఘూముచా♦పెన్హారంగు
పొన్నెలుంగులరికా♦బులుబలుతోరంపు, హుబాన్నులమెడపట్టె♦ముకుటుచౌల
మొగముట్టుసొంపుజెం♦పులకెంపుకల్లంబు, చొక్కంపుఁజిక్కని♦సోఁగవాగె
చుఱుకునిడువాలుతరటుకు♦చ్చులబెడంగు, పీలిగఱులతురాయర♦బ్బిహుమాయి
దగినముస్తాబొనర్చి వ♦స్తాదులిరువు, రచ్చటికిఁదెచ్చిరేలిక♦యాజ్ఞవడసి.

ఉ. తమ్ములనెమ్మిఁగమ్మ దవు♦దవ్వులఁగన్గొనిసన్న చేసివా
ర్వమ్ములఁ గూర్పఁ బంచితిరె♦వచ్చిరె సాదులుసర్వారి కేగ నె
య్యమ్మున మమ్ము రమ్మనుట♦కా యిటువచ్చితి రంచు నుండ మో
దమ్మునఁ జిన్నిమన్నలను♦దండకు రండని యవ్వ నవ్వుచున్ .

కం. ఏమిర చిన్నికుమారా! యీముప్పరు నేగఁదలఁచి శేషాద్రికి నీ
కేమైనఁ దెలుప లేదే! నీమాటయె తలఁపరైరె నెయ్యపుటన్నల్.

మాధవస్వామిరథవర్ణనము.

సీ. సారనేమిస్ఫుర • చ్చక్రషట్కయుతంబు, విలిఖితదంపతి • విలసనంబు
సఫలరంభాస్తంభ • సంభాసమానంబు, నగ్రలసజ్జాతు • పార్శ్వయుగము
నైకసంఖ్యాకఘం • టావళీసహితంబు, బహుళదర్పణదీప • భాజనంబు
నభ్రంకషసుదర్శ • నాంచితకలశంబు, కీలితపక్షిరా • ట్కేతనంబు.

గీ. నగుచుఁ దనరారు రావువం • శాంబురాశి, పూర్ణహిమధామ నీలాద్రి • భూపతనయ
సూర్యరామేంద్రుఁ డాదర • స్ఫూర్తి నిడిన, సుందరం బగుమాధవ • స్యందనంబు.

పద్మవర్ణనము.

మ॥. కమలం బేపారు ధాత్రిం • గలితపరిమళా • క్రాంతదిఙ్మండలంబై
విమలాంభఃపూర్ణవాపీ • విపులతరసరో • బృందసందీపితంబై
కమలాకాంతానివాస • క్రమఘనపదమై • కంజపత్రాక్షనాభీ
రమణీయంబై విధాతృ • ప్రసవసదనమై • రాజితంబై నరీతిన్

శ్రీరాజావారుసర్వపురంబునని ర్మించినగోపురాదికములవర్ణనము.

సీ. కట్టించె నెవ్వాఁడు • ఘనచిత్రములతోడ, గోపురంబును దాఁకు • గోపురంబు
నిర్మించె నెవ్వాఁడు • నిర్మలోదకముక్తి, వాపికాసవిధసో • పానసరణి
స్థాపించె నెవ్వాఁడు • సద్భక్తివఱలంగ, వరవరమునిలోక • గురువరేణ్యు
నియమించె నెవ్వాఁడు • నిత్యోత్సవంబులు, భావనారాయణ • స్వామివారి

గీ. కవని శ్రీసర్వవరపుర • మందుభక్తి, నతఁడు రాజన్యమాత్రుఁడే • మతిఁ దలంప
రాజదీపాంకరేబిలు • ప్రభృతిబిరుద, శాలి శ్రీరామరాయభూ • పాళిమాళి

మాధవస్వామి రథ వర్ణనము, పద్మవర్ణనము శ్రీ లేటురాజావారు సర్వపురంబున నిర్మించిన గోపురాదికముల వర్ణనము గల పద్యంబులు కవిగారిశతావధానములోనివి.

వీరిగ్రంథంబు లన్నియు మొదటినుండి తుదవఱకు నొకరీతిగ నుండిరసపుష్టితో నలరారుచున్నవి. మఱియు నాశుప్రబంధశైలులం దెలుపు చంపకమాలయు, పుష్పబాణవిలాసమున కాంధ్రీకరణమును, సత్యశతకమును, శృంగారసారమను భాణమును మొదలగు పెక్కు గ్రంథములు చిన్నచిన్నవిగా రచియింపఁబడినవి గలవవియు స్వప్రభుశిఖామణి పట్టాభిషిక్తులయిన వెను వెంటనే తదాజ్ఞావశంబున ముద్రితంబులై ప్రకటితంబులగుచుండ నిమ్మహాకవీశ్వరులు విద్యాభోజు లగు శ్రీసూర్యరాయమహారాజుగారి కీర్తి వ్యాపింపఁజేయుచు, నింకయు ననేకప్రబంధంబులు రచియించి మనయాంధ్రమండలికి విఖ్యాతిఁ దెచ్చి, యనామయం బైనచిరాయువుతో నభివృద్ధి నొందఁబరమేశ్వరుఁ బ్రార్థించుచున్నాఁడను.

శ్రీ మహేంద్ర విజయము.

పీఠిక.

"చతురకవిత్వ తత్త్వపటు • సంపద యొక్కరి సొమ్ముగాదు భా।
రతిదయ సౌధవార్ధి, కవి • రాజుల మానసముల్ ఘటంబులా।
యతమునకొలంది లబ్ధమగు • నయ్యమృతంబు—"

అని కనుపర్తి యబ్బయామాత్యుఁడు చెప్పినట్లు కవితాప్రావీణ్య మొకదేశమువారి దని కాని యొక్కకాలమువారి దని కాని చెప్పవలను పడదు. భారతీకృపాసముద్రము యొక్క లోఁ తెఱింగినవారును, దరిచూచినవారును, లేకున్న నెవ్వ రెప్పట్టున మథించినను బ్రయత్నానురూప మగులబ్ధి సమకూరును. అట్లగుటం జేసి ప్రబంధము లన్నియు నేకఫక్కికము లై యుండు నని కాని సర్వవిధములఁ బ్రాచీనగ్రంథములే మార్గప్రదర్శకము లని కాని తలంచుట యుక్తియుక్తము కాదు. ఇంతియకాక లోకానుభవము ననుసరించి జ్ఞాన మధికమగుచుండుటయు, జ్ఞాన మభివృద్ధి యైనకొలఁది మనుష్యుల యభిప్రాయములు మాఱుచుండుటయు, నేకాలమున రచింపఁబడినగ్రంథముల యందాకాలమువారి మనఃప్రచారములు ప్రతిబింబితము లై యుండుటయు, నెల్లరకుం దెల్లమైనవిషయములే. అయిన నాంధ్రకవితాపితామహుని కాలము మొదలు నేఁటివఱకు రచియింపఁబడి యుండు ప్రబంధములలో నొకటి రెండు తక్కఁ దక్కిన వన్నియు నొక్కతీరుననే యున్న వను సంగతి సుప్రసిద్ధమే కదా! కథాసంవిధానమునఁగాని, వర్ణనాంశములఁ గాని విస్తారభేదములేదు. ఇట్టిస్థితికిఁ గారణ మారసి చూచిన స్పష్టము కాకపోదు. పుర, సింధు, నగాద్యష్టాదశవర్ణన లావశ్యకము లనుటయే కాక,

వానిపద్ధతులఁ గూడఁ దెల్పి, మనలాక్షణికు లేర్పఱిచిన నియమము వలనఁ బ్రబంధరచనకుఁ దొడఁగినవారందఱు, కథాసందర్భానుగుణము లగువర్ణనలఁ జేయుటకు బదులుగా నాయావర్ణనల నిముడ్చుటకుఁ దగినకథాసందర్భములకై వెదకికొనుచు, గతానుగతముగా గ్రంథములు వ్రాయుచుండిరి. ఇదియే వైలక్షణ్యాభావమునకు ముఖ్యకారణము. దీనితో నాఁగిన బాగుగనే యుండును గాని నియమశృంఖలలచేఁ గట్టువడి, బుద్ధికి స్వచ్ఛందప్రచార మొసంగక, నూతనమార్గములపొంతఁ బోక, కాలక్రమమునఁ దమకుఁగల కల్పనశక్తిఁ గూడఁ బోఁగొట్టుకొనిరి. ఏకవిషయమై యనేకులు వ్రాయు నప్పుడు హృదయంగమము లగుకల్పన లక్షయముగాఁ దోఁచుట యసంభవ మగుటం జేసి, కొంతకాలమైన పిదప శబ్దాడంబరమునఁ దమ తమ యుత్కృష్టత స్థాపింపఁ జూచిరి. క్రమముగాఁ బాండిత్యప్రకర్షమే కవననైపుణియను భ్రాంతికి లోనైనవారై, యర్థగౌరవము, భావవివరణము, రసస్ఫూర్తి మున్నగు చిన్నెల మన్నింపకపోయిరి. కొందఱు రచనాచమత్కృతిఁ జూపఁ బ్రయత్నించి యున్నను, వారికల్పనలు, ప్రాచీనగ్రంథములలోని వానివలెఁ గాక, స్వభావవిరుద్ధము లై, విపరీతము లై, వర్ణితాంశములను సహజాకృతులతోఁ జదువువారిమనశ్చక్షుస్సులకుఁ బ్రదర్శింపలే కున్నవి. సర్వదా గగనమార్గముననే సంచరించుచు, విసివినచో వృక్షశిఖరమున విశ్రమించుచు, సాధారణముగా నేలపైఁ గాలు మోపనివిహంగంబు భంగి, నీకవుల రచనాసామర్థ్య ముత్ప్రేక్షాంతరిక్షమునందును, భూపసభాగ్రమునందును గన నగుటయే తప్ప, సృష్టివైచిత్ర్యవర్ణనల కెన్నఁడోకాని దిగకున్నయది. భూభరణశక్తిచే గర్వించియుండుపర్వతంబులు, నున్నతగోత్రోద్భవంబులయ్యును జనసామాన్యమునకు జీవనాధారము లై యెల్లర నుల్లసితాం

తరంగులఁ జేయుతరంగిణులును, ఫలసమృద్ధి గనియు నమ్రత నలు వనితరువులును గూడ వర్ణనీయములే కదా! తృణీకృతదేవేంద్రము లగు రాజచంద్రులగాథలవలెనే, సుగుణగణసమ్మాన్యులగుసామాన్యులకథలు కూడఁ బ్రబంధరూపమున రచింపఁదగినవియే కదా! కష్టసుఖములును, దారిద్ర్యైశ్వర్యములును, దివారాత్రములఁ బోలె జంటలుగా నుంటం జేసి, ప్రకృతియొక్క ద్వైరూప్యమును గావ్యముఖమున విశదీకరిం చుచు, భగవత్సంకల్పముల నెల్లరకుం దెల్లముగా వెల్లడి చేయుచు, నింద్రియగోచరము లయ్యు మనస్సున కగ్రాహ్యము లగువిషయముల యొక్క గూఢార్థము నుపదేశ మొనర్పు దేశికుఁడై, రహస్యములతో నిండి యుండు నీవిశ్వమునకు వ్యాఖ్యాత యై యుండుటయే కవియొక్క ప్రధానధర్మము. అట్లగుటం జేసి కవులు కావ్యార్హవిషయములకై వెదకికొనవలసినపని లేదు. జగత్తంతయుఁ వారిదే. నాయికానా యకు లెల్లప్పుడు నుత్కృష్ట స్త్రీ పురుషులుగా నుండ నక్కఱయే లేదు. అచేతనములని మన మలక్ష్యము చేయు పదార్థములే వారికి భగవన్మ హిమానువర్ణనానుకూలవిషయములుగాఁ దోఁచును. నిరర్థకము లని మనము తృణీకరించువస్తువులమూలముననే వారు సృష్టిమర్మముల విప్పి చెప్పఁ గలరు. అల్పు లని మనము తిరస్కార భావముతోఁ జూచువారి చరిత్రములే వారికి నీతిబోధకములుగాఁ గన్పట్టును. దాని వలననే కదా

"విద్యలకు నెల్ల నుత్తమవిద్య కవిత; దానిఁ దెలియుటవిశ్వమంతయునుగనుట!"

యని యప్పకవి చెప్పి యున్నాఁడు! సందర్భాంతరమున నుదు వఁబడిన దైనను

"రవి గాననిచోఁ గవి గాంచునే కదా"

యను వాక్యమునకుఁ గూడ నిదియే నిజమైనయర్థ మని తోఁచెడిని. వేయేల? ఇంద్రియగోచర మగుప్రపంచగ్రంథ భాగమునకు వ్యాఖ్యానప్రాయ మై యుండు నదియే కాక, లుప్తభాగములఁగూడఁ గథారూపమునఁ బూరించు నదియే కావ్యము. తత్కర్తయే కవి. కేవల "పూర్వకవీశ్వరవాక్ప్రయోగదక్షుఁడు" విద్వదధ్యక్షుఁడు కావచ్చుం గాని కవిహర్యక్షుఁడు కానేరఁడు.

కావ్యస్వభావ మిట్టి దగుటం జేసి, విమర్శన మొనర్చునపుడు మన మనుసరింప వలసినప్రమాణ మెట్టిదో విచారింప వలసి యున్నది. ఛందోబద్ధమై, వ్యాకరణదోషరహితమై, యలంకారసహితమై, సలక్షణప్రయోగప్రసిద్ధ మైనంతమాత్రమునఁ గావ్యమున కుత్కృష్టత రానేరదు. అట్టి కృతి తత్కర్తకుంగల సలక్షణపద్యనిర్మాణశక్తినే సూచించును గాని, యనవద్యకవితావైశారద్యము వెల్లడి సేయ నేరదు. వ్యాకరణము పదప్రయోగపద్ధతిని, ఛందోనిబంధనలు పద్యరచనాక్రమమును, దెల్పును గాని కవిత్వప్రసక్తి వాని కణుమాత్రమును లేదు. కావ్యమునకు భావమే ప్రధానము. భావవివరణము సముచితపదగుంఫనముచే నొనర్పఁబడినచోఁ గావ్యము సర్వజనసమాదరణీయ మై యుండును గాని శబ్దచిత్రములు లేనంతమాత్రమున నది నిరాకరణీయము కాదు. మబ్బుల మఱుంగున రంగులహొరంగు మెఱుంగలింప నింగిపై నిగనిగలాడు నగవైరికార్ముకము చూపఱకన్నుల కింపుసొంపు సంపాదించుటయే తక్క, వేఁడిమి వెలుఁగులఁ గలుగఁ జేయనేరనితీరునఁ గేవల శబ్దవైచిత్రి కావ్యమునకు గౌరవ మొడఁగూర్ప నేరదు. అలంకారములు సహజసౌందర్యము నభివృద్ధి యొనర్చుం గాని లేనిచోట దానిని సృష్టింపలేవు. కాఁబట్టి యేదైన నొక గ్రంథమును విమర్శించునపుడు దానిలో

భావవిజృంభణము, కల్పనాచమత్కృతి, వర్ణనావైదగ్ధ్యము, లోకానుభవజ్ఞానము, రసోచితశైలియును గలవా లేవా యని చూడవలయుఁగాని, భాషాప్రావీణ్యము, ప్రయోగనైపుణ్యము నంతగాఁ బరిగణింప నక్కఱ లేదు. ఇఁకఁ బ్రస్తుతగ్రంథ మెట్టిదో పరిశీలింతము.

ఏతద్గ్రంథకర్త పీఠికాపురసంస్థానాస్థానకవీశ్వరులు. ఆంధ్రగీర్వాణములయం దసమానపాండిత్యము గల వారు. ఇది వఱ కనేకగ్రంథములను శతకములను వ్రాసి వాసి కెక్కి యున్నవారు. ప్రబంధరచనయం దిదియే వీరికిఁ బ్రథమప్రయత్నమై యున్నను, సర్వవిధముల మన భాషలోని యుత్కృష్టకావ్యములతోఁ దులఁదూఁగఁ దగి యున్నది. పూర్వులనాఁట నుండియు వీరిది పండితవంశమై యుండుటం జేసి, యనర్గళకవితాధోరణి వీరి కెలజవ్వనముననె యలవడియుంటయే కాక, సుప్రసిద్ధుం డగుకూచిమంచితిమ్మకవిజన్మస్థలమున కనతిదూరముననె వీరు బాల్యము నంతయుఁ గడపి యుంటవలన నాతనివలెఁ బ్రసిద్ధవడయ వలెనని చిన్నతనముననె మనమున ఘన మగుతలఁపు నెలకొని యుండ నోపు. ఆకాలమునఁ గూడఁ దమయప్రతిమానప్రజ్ఞచే రసజ్ఞులయుల్లంబుల నుల్లాసకల్లోలిని వెల్లి విరియఁ జేయుచున్న మాడభూషి వేంకటాచార్యాదికవివర్యులకీర్తి, యప్పటి కప్పుడే వీరి మనమున నంకురించి తీఁగసాఁగుచున్న గ్రంథరచనాభిలాషను బోషింప, వీరి నెంతయుఁ బురికొల్పి యుండ వచ్చును. మఱియు యౌవనారంభముననె రాజాస్థానమునకుఁ బ్రవేశము గని యుంటం జేసి యచ్చట మానవస్వభావవ్యత్యాసములను బ్రపంచధర్మములను బరిశీలించుటకుఁ దగినయవకాశము కూడ లభించెను. రాజుల కొలువుకూటములు సజీవవస్తుదర్శనశాల లని (living museums) చెప్ప నొప్పు. అచ్చటి పరిజనములో దుష్టజనాగ్రేసరులు

యను వాక్యమునకుఁ గూడ నిదియే నిజ మైనయర్థ మని తోఁచెడిని. వేయేల! ఇంద్రియగోచర మగుప్రపంచగ్రంథ భాగమునకు వ్యాఖ్యానప్రాయ మై యుండు నదియే కాక, లుప్తభాగములఁగూడఁ గథారూపమునఁ బూరించు నదియే కావ్యము. తత్కర్తయే కవి. కేవల “పూర్వకవీశ్వరవాక్ప్రయోగదక్షుఁడు” విద్వదధ్యక్షుఁడు కావచ్చుం గాని కవిహర్యక్షుఁడు కానేరఁడు.

కావ్యస్వభావ మిట్టి దగుటం జేసి, విమర్శన మొనర్చునపుడు మన మనుసరింప వలసినప్రమాణ మెట్టిదో విచారింప వలసి యున్నది. ఛందోబద్ధమై, వ్యాకరణదోషరహితమై, యలంకారసహితమై, సలక్షణప్రయోగప్రసిద్ధ మైనంతమాత్రమునఁ గావ్యమున కుత్కృష్టత రానేరదు. అట్టి కృతి తత్కర్తకుంగల సలక్షణపద్యనిర్మాణశక్తినే సూచించును గాని, యనవద్యకవితావైశారద్యము వెల్లడి సేయ నేరదు. వ్యాకరణము పదప్రయోగపద్ధతిని, ఛందోనిబంధనలు పద్యరచనాక్రమమును, దెల్పును గాని కవిత్వప్రసక్తి వాని కణుమాత్రమును లేదు. కావ్యమునకు భావమే ప్రధానము. భావవివరణము సముచితపదగుంఫనముచే నొనర్పఁబడినచోఁ గావ్యము సర్వజనసమాదరణీయ మై యుండును గాని శబ్దచిత్రములు లేనంతమాత్రమున నది నిరాకరణీయము కాదు. మబ్బుల మఱుంగున రంగులహారంగు మఱుంగలింప నింగిపై నిగనిగలాడు నగవైరికార్ముకము చూపఱకన్నుల కింపుసొంపు సంపాదించుటయే తక్క, వేఁడిమి వెలుఁగులఁ గలుగఁ జేయనేరనితీరునఁ గేవల శబ్దవైచిత్రి కావ్యమునకు గౌరవ మొడఁగూర్ప నేరదు. అలంకారములు సహజసౌందర్యము నభివృద్ధి యొనర్చుం గాని లేనిచోట దానిని సృష్టింపలేవు. కాఁబట్టి యేదైన నొక గ్రంథమును విమర్శించు నపుడు దానిలో

భావవిజృంభణము, కల్పనాచమత్కృతి, వర్ణనావైదగ్ధ్యము, లోకానుభవజ్ఞానము, రసోచితశైలియును గలవా లేవా యని చూడవలయుఁగాని, భాషాప్రావీణ్యము, ప్రయోగనైపుణ్యము నంతగాఁ బరిగణింప నక్కఱ లేదు. ఇఁకఁ బ్రస్తుతగ్రంథ మెట్టిదో పరిశీలింతము.

ఏతద్గ్రంథకర్త పీఠికాపురసంస్థానాస్థానకవీశ్వరులు. ఆంధ్రగీర్వాణములయం దసమానపాండిత్యము గల వారు. ఇది వఱ కనేకగ్రంథములను శతకములను వ్రాసి వాసి కెక్కి యున్నవారు. ప్రబంధరచనయం దిదియే వీరికిఁ బ్రథమప్రయత్నమై యున్నను, సర్వవిధముల మన భాషలోని యుత్కృష్టకావ్యములతోఁ దులఁదూఁగఁ దగి యున్నది. పూర్వులనాఁట నుండియు వీరిది పండితవంశమై యుండుటం జేసి, యనర్గళకవితాధోరణి వీరి కెలజవ్వనముననె యలవడియుంటయే కాక, సుప్రసిద్ధుం డగుకూచిమంచితిమ్మకవిజన్మస్థలమున కనతిదూరముననె వీరు బాల్యము నంతయుఁ గడపి యుంటవలన నాతనివలెఁ బ్రసిద్ధవడయ వలెనని చిన్నతనముననె మనమున ఘన మగుతలఁపు నెలకొని యుండ నోపు. ఆకాలమునఁ గూడఁ దమయప్రతిమానప్రజ్ఞచే రసజ్ఞులయుల్లంబుల నుల్లాసకల్లోలిని వెల్లి విరియఁ జేయుచున్న మాడభూషి వేంకటాచార్యాదికవివర్యులకీర్తి, యప్పటి కప్పుడే వీరి మనమున నంకురించి తీఁగసాఁగుచున్నగ్రంథరచనాభిలాషను బోషింప, వీరి నెంతయుఁ బురికొల్పి యుండ వచ్చును. మఱియు యౌవనారంభముననె రాజాస్థానమునకుఁ బ్రవేశము గని యుంటం జేసి యచ్చట మానవస్వభావవ్యత్యాసములను బ్రపంచధర్మములను బరిశీలించుటకుఁ దగినయవకాశము కూడ లభించెను. రాజుల కొలువుకూటములు సజీవవస్తుదర్శనశాల లని (living museums) చెప్ప నొప్పు. అచ్చటి పరిజనములో దుష్టజనాగ్రేసరులు

మొదలు శిష్టజనాగ్రగణ్యుల వఱకుం గల యన్నితరగతులవారును, రాజద్రోహంబాదిగా స్వామికార్యైకపారతంత్ర్యపర్యంతముం గల యన్నిమనోవృత్తులునుం గన నగును. ఇట్టి తారతమ్యముల నీకవి చక్కఁగాఁ బరిశీలించి యున్నవా రగుటచే నేతన్మూలోపార్జితప్రపంచజ్ఞాన మీగ్రంథమునం దందందుఁ బొందుపఱుపఁబడి యున్న కొన్ని నీతిబోధకము లగు పద్యములను, హాస్యరసప్రధానములై హృదయంగమము లగు స్వభావవర్ణనలను, వ్రాయుట యందు వీరి కెంతయుఁ దోడ్పడి యుండ నోపు. ఇంతియకాక కష్టసుఖముల నాశ్రితు లెలికతోఁ బాలుగొనుటయే వాలాయముగఁ దలఁచి, కడగండ్లఁ బడినప్పు డొడయని యెడఁ దమకుం గల గడితంపు నెనరు వెనుకంజ నిడనీయక, కడ వఱకు సుడివడనిదృఢభక్తితో నిలిచి గెలిచిన వా రగుటచే, ధర్మమే జయించు ననువిశ్వాసమును, భగవంతుఁ డపారకృపాసముద్రుం డగుటచే భక్తులబన్నములఁ బాపి చేపట్టు ననునమ్మికయు, మొదటి నుండియు వీరిహృదయమునఁ బాదుకొనియుండ వచ్చు. దాని వలననే యకలంకభక్తియుక్తులగు బ్రహ్మేంద్రాదుల యజాగ్రత్తవలనఁ బొడమినయిడుమలు గడచనుటయు, ధనమదాంధతచేఁ గలిగినసెలుగులు తొలఁగుటయు, గురుజనతిరస్కారకారణమునఁ బాటిలినచేటులు దాఁటిపోవుటయు, మొదలగు విషయము లీగ్రంథమున నెంతయు వింతగా సంతరింపఁబడి యున్నవి.

శైలి:—మొత్తముమీఁద సంస్కృతపదభూయిష్ఠమై యున్న నతిదీర్ఘసమాససంవాసితము గాక, యన్వయకాఠిన్యము లేక, "యరటిపం డొలిచి చేతికి నిచ్చిన రీతి" "సులభార్థపద్ధతి గలదై యఖిల పఠనీయశైలిచే నలరు"చున్నది.

మ. "కని రింద్రాదిసురుల్ ముకుందునిఁ బయఃకల్లోలమాలాపృష
ద్ఘనముక్తాఫలచారుతోరణలసత్కాదంగినీకాయమా

వనితాంతాంచదనంతమంటపగతానంతస్ఫటానంతశో
భనశయ్యాంతరశాయి, భక్తగణసంపద్దాయి, నొక్కుమ్మడిన్."

చతుర్థాశ్వాసము, ౭౨.

సీ. "ద్రాక్షాఖాతోత్తంభితస్నిగ్ధసరళపూగప్రకాండోచ్చప్రకాండజాల
మాళుతంతన్యమానాయతలాంగలీ, పత్రపరిచ్ఛదోత్కరితలంబు
సహసాగ్రథితచూతసాలజాతాచ్ఛిద్ర, చారుపల్లవజాతతోరణంబు
ఝుడితిసంఘటితచంచద్దలాంచత్ఫల, స్తబకరంభాప్రతిస్తంభముల
తే. మగుచు నజ్జన్నిగట్టున్నయట్టివట్టు, సుట్టుదట్టంబుగాఁ గనుపట్టె వేగ
మానిమాణవకాకల్పమానమైన, కాయమానంబుశుభసూచకముగ నపుడు"

చతుర్థాశ్వాసము, ౧౩౩.

శుద్ధాంధ్రపద్యములఁ గూడ నట్టిరచనాసౌకుమార్యమే కన్పట్టుచున్నయది.

"అంటఁగరానివేల్పు మొదలౌకడ వేలుమనీలు బాసవా
ల్దంటలు మింట్రిదిమ్మురులదాఁటులునుం దెఱగంటిపెద్దము
క్కంటిని దమ్మికంటిదొరఁ గన్గొని యొప్పగ నెవ్వఁ డిట్లు మీ
బంటులబంటుబన్నములఁ బొల్పడకుండఁగఁ బ్రోవుఁడీ యనన్."

పంచమాశ్వాసము, ౧౩౩.

గీ. "కాఁచి చల్లార్చి పాలుమీఁగడ నమర్చి, బిగ్గరగఁ జేర్చి ననుఁ గూర్చి పిలుచుఁ బోడఁగ
నల్లనగు సామి చివ్వబోనపు హుమాయి, నెక్కురావయ్య యిపుడు నాచక్కనుచు"

షష్ఠాశ్వాసము, ౨౧౮.

శబ్దాలంకారములకై వీరు ప్రయత్నింపకపోయిన నవ్వియే వీరిం జేరఁగోరు ననుట యత్యుక్తి కాదు.

కం. "కలశీహృతవిరజామల, జలశీకరసేకరచితసంస్థులతాంచ
ద్దలశీతలతులసీవనతలసీమ మెలంగు ముక్తతతులం దెపుడున్॥"

తృతీయాశ్వాసము, ౧౯౧.

కం. "భగవల్లసదనుకంపన్, జగమెల్ల భజింపఁ దగిన • సంపద చెలఁగన్
ఖగవల్లభుఁ డగతల్లజ, ముగ నల్లన మూర్తి నిలిపె • భువి నబ్ధిదరిన్ ॥"

ప్రథమాశ్వాసము, ౧౬౩.

అనుప్రాసము లేనిపద్యము లపురూపములు.

ఉ. "వీరము మీఱ మీ రమర • వీరులు సారెకు భూరిసార మే
పారఁగఁ జొక్కమైన మెల • పారఁగ ధీరగభీరధీరమో
దారతఁ దారతమ్యరహి • తారభటిం దగఁ దారసిల్ల లే
దోరహిఁ దోరమై దనరు • దోరహిఘోరతఁ బోరితంబులన్ ॥"

తృతీయాశ్వాసము, ౮౦.

ద్వంద్వ, త్ర్యక్షరప్రాసములఁ గూర్చుట యందు వీరికిం గల యగణ్య నైపుణ్యము చూడ నాంధ్రభాషాయోష వీరి కెంత వశ్యురాలో తెల్లము కాక మానదు.

కం. "ఆశావివిధముఁ దెలిపెద, మాశాపతిసేవ్యతాభ • వాతిశయముదా
వేశాపశదా యోదే, వేశా పరులను భజించు • నిఁక నీదు సిరుల్ ॥"

తృతీయాశ్వాసము, ౪౯.

ఉ. "శారికలార! శౌరికడ • సారెకుఁ జారుకథార్థముల్ మనో
హారికలారవస్ఫురణ • నద్భుతభంగి నెసంగు నట్లుగాఁ
గోరికలారఁ దెల్పుచును • గూరిమి గాంచెదు మీర లీజగ
ద్భారికలారహస్యముల • పోఁడిమి బుద్ధి నెఱుంగు టబ్రమే ॥"

తృతీయాశ్వాసము, ౧౪౮.

నిరర్థకపదములకై వెదకి చూచిననవి గనఁబడుట కష్టము. ఆకస్మికముగ నేపద్యమునైనఁ జదివినచో నిది సువ్యక్తము కాఁగలదు. దీనికిఁ దోడు వీరికవితాధోరణి "గాంగనిర్ఝరసదృగ్ధారాళం" బని చెప్పినచో వీరిశైలి యెట్టిదో యెల్లరకుఁ దెల్లమగును. ఇది యొకయా

శ్చర్యము కాదు. "ఆశుధారాకవిత్వంబునందు శయ్యయుపమ యుత్ప్రేక్షలును లేక యుండు"నని చెప్పిన యప్పకవివచనము వీరి యెడల వర్తింపక పోవుట నే నెఱుంగుదును. ఎంత యవ్యవధానముగఁ జెప్పినపద్యమైనను ప్రబంధపాకముననే యొప్పుచుండును. ఈ గ్రంథమున నేకందపద్య మెత్తి చూచినను శయ్య కుదాహరణము లభించును.

కం. "తా మఱచి నిద్రపాల్పడి, తా మఱచివ వినమి శ్రుతులు•తలఁగి చనుటకై
తామరచూలి ముకుందు న్, తామరచూలీసమర్చి•తాఁ ద్రుంచఁ దలఁచినన్॥."

ద్వితీయాశ్వాసము, ౧౨.

కం. "రాజీవనయనుఁ డాశ్రిత, రాజీవనచైత్రుఁ డపుడు•ప్రాఁబల్కులకై
రాజీవనవాకృతితో, రా జీవనరాశిలోని•రక్కసుఁ డెలమిన్॥."

ద్వితీయాశ్వాసము, ౧౦౩.

అచ్చ టచ్చట వీరి శైలి శ్లేషాలంకారప్రయుక్తమై యుండుటయుఁ గలదు. అప్పట్టులఁ బింగళి సూరనార్యుని కౌశల్యము తలఁపునకు వచ్చుం గాని భట్టుమూర్తి ప్రజ్ఞ జ్ఞప్తికి రాదు.

కం. "వసువిసరప్రసితంబై, సుసిద్ధమహిమాఢ్యమై వి•శుంభత్సంతా
వసుమహితామోదంబై, యొసఁగెడి నచ్చోటి వార•లే కద స్వస్థుల్॥"

తృతీయాశ్వాసము, ౧౨.

మ. "అని కావ్యోదితమైనపద్యమున ను•ద్యత్స్వాసవిన్యాసగుం
భనమత్తేభగతోద్ధతాశ్వగతి శుం•భద్విశ్రమస్థానగో
పనభంగిహృదయంగమం బగుచు దే•వద్వేషిసైన్యం బొగిన్
జనియె న్నాకపురీవిరోధనసము•త్సాహస్ఫుటాహంకృతిన్॥"

తృతీయాశ్వాసము, ౮౩.

ఉపమానము లెంతయు స్వభావానుగుణములును మనోహరములునై తనరారు చున్నవి.

సీ. "పిల్లి పాల్గొంచి తా•వినపాలకుండనా, నమృతకుండము శూన్య•మై తనర్చె
నూనెచట్టపు నేల•నుయినాఁగ సురగవి, పాదుఁగు పయోహీన•ముగను దోఁచెఁ
జెలఁది గూండ్లిడినమ్రాఁ•కుఱువ్రోలె గల్పవృ, క్షములు నిష్ఫలములై•కాన నయ్యె
మందు వేసవినాఁటి•మడుఁగునామిన్నేటి, యనలెండిబీఁటలై•యడుగుఁజూపె.."

తృతీయాశ్వాసము, ౧౦౭.

సీ. "దితితనూభవదండ హతులకు దశశతాం, బకు వీఁపు నల్లల మంచ మయ్యెఁ
బలలాశికుట్టాక ములకు వేఁడివెలుంగు, కొమరునితల సంత కుండ యయ్యె
దైత్యశరాసిక్ష తముల కంబుధినాథు, మేనూరిదరిబొడ్డు మేడి యయ్యె
దనుజాంగుళీప్రపీ డనముల కర్థేశు, చెవిదోయి కిన్నెర చీల లయ్యె—"

చతుర్థాశ్వాసము, ౪౧.

సమయానుగుణ్యముగ మనోజ్ఞము లగులోకోక్తులచే భావము వ్యక్త పఱుచుటయుఁ దఱచుగఁ గన నగును.

తే.గీ. "కోరికైవస మొనరించు కొనఁగఁ దగిన, సిరి తనంతనె రా నుపే క్షింపఁ దగునె,
మది వలసి వచ్చినను మేన మామకూఁతు, వావి గాదంచుఁ బలికిన వాని కరణి॥"

తృతీయాశ్వాసము, ౭౭.

తే.గీ. ఒరుని వలన నాకు నుపకృతి యొందాక, నొనరు చుందు నంత దనుక మెచ్చి
యేఱు దాఁటి తెప్ప నేర్చిన చందాన, వాని పేరు వినఁగ నైన నొల్ల॥"

షష్ఠాశ్వాసము, ౧౩౨.

సామాన్యముగ మనకవులలో ననేకులయందుఁ గానరానట్టియు, వీరియం దధికముగాఁ గనుఁగొనఁ దగినట్టియుఁ బ్రజ్ఞావిశేష మింకొకటి కలదు. చిత్రకారుఁడు తనతూలికతో నిటునటు నాల్గు గీఁతలు గీచి యాకారముఁ జేలుచు పోలిక, వేషభాషావిశేషముల, నవస్థాభేదములఁ, జిత్తవృత్తులఁ గొన్ని చిన్నిపదములతోనే గన్నుల యెదుటఁ గట్టినట్టు వర్ణించుట యందు వీరికిం గలనేరు పెంతయు వింతయై యున్నది.

సీ. "అడ్డదిడ్డంబుగా నాదల నిసుకొన్న, వలిపంపుమడుఁగుదో వతు లపిడుప
లళికప్రదేశాది కాంగకంబుల లెస్స, ప్రామినదట్టంపు భస్మరేఖ
లెడమమూఁపులయందు దృఢముగాఁ, గన్పట్టు స్వచ్ఛప్రభంబులౌ జన్నిదములు
గడుశుభ్రముగఁ దోమి కుడికేలఁ దాల్చిన, యాత్రామ్రతామ్రమ యాంబుపాత్రు
యముఁ గాంచనముఖరీజ లావగాహ, నముఁ గావించి వాయులిం గము భజించి
భరశివ స్తవముఖు లౌచు వచ్చుద్విజులఁ, గాంచి దివిజమహర్షి హర్షించె మిగుల॥"

షష్ఠాశ్వాసము, ౨౦.

సీ. "అంశుమత్ఫలకు మ♦ధ్యంబు తథ్యముగ నే, తత్సామగాయ మో♦తరుణయజ్వ
సారంగివదనంబు♦సారంగలాంఛను, యద్దేవ నేయునో♦యాయజూక
చంద్రమఃకళినాభి♦చందమింద్రోపల, స్వసమాన మోహావి♦ర్యాజివర్య
యష్టాపదగృహంబు♦ నందె కదా యీ రాత్రి, యామనుఖంచమే♦ యాహితాగ్ని
యనుచు మందాకినీతీర♦మునను దాన,మున కుషఃకాలమునఁ గూడి♦కొనినక్రొత్త
సోమయాజులుస్థాలికల్♦ద్రోమికొనుచు,నాత్మపరిభావభాషింతు♦రచట నెపుడు॥"

తృతీయాశ్వాసము, ౧౪.

సీ. "చరణము ల్విడుపుగా♦సాఁచి కేలొక్కటి, పుడమిపై నూఁతగా♦నిడి వసించుఁ
గూర్చున్నతటి నాయ♦కుండురా దవుదవ్వ,నను గాంచి కడుప్రయ♦త్నమున లేచు
ద్విత్రాంఘ్రివిన్యాస♦మాత్రన దరితరు,స్కంధాదులవలంబ♦కముగ నడచు
నొక కొంత లేనియో♦పికఁ దెచ్చికొని భర్త, కుపచార మొనరింప♦ నుద్యమించు
నలసదృష్టులవలయువ♦స్తులను దెలుపు, నలఁతియెలుఁగునఁబరిమితో♦క్తులనుబలుకుఁ
గలికి నీర్కావివలిపంపు♦వలువఁదాల్చి, నెలలునిండినకొలఁది న♦వ్వాలఁది మిన్న॥"

చతుర్థాశ్వాసము, ౧౧౩.

సీ "ఎవ్వరైన వడివడి♦నెదురుగా నే తేర, ననుఁ బిల్చుటకె వత్తు♦రని తలంతు
నఫలప్రయత్నులై♦చనువారివార్తలు, విని నాకు నిటు లెప్ప♦డని తలంతు
నగరిమోనలతీవి♦నడయాడువారినె, ల్లను స్వామివల్లభు♦లని తలంతు
దేవేరిబోనగ♦త్తెలచేత నైన నా, మనవిఁ దెల్పింతునా♦యని తలంతు
నాకలోకంబునుండి నా♦రాకఁ జెవుల, సోఁక నెఱిఁగించువారలు♦ లేక యిటుల
శ్రీకళత్రుం డుపేక్షించెఁ♦గాక యున్న, నీకరణినుంచునే యంచు♦ నేకతమున॥"

తృతీయాశ్వాసము. ౧౪౯.

రెండు మూఁడు పదములతో నర్థము నంతయుఁ దెల్పుటయందు వీరి సరివార లనేకులు లేరు.

"నిదురఁదోఁగె, టంచుఁ♦బదములొత్తుభుజిష్య,లూరకుండిననంఘ్రు♦లూఁపుకొనుచు."

ద్వితీయాశ్వాసము, ౭౨.

"వాకిట జందెము లుద్ధృతోరులై యొడుకుచు నన్న లున్నను."

తృతీయాశ్వాసము, ౧౬.

“ఎందునుండియొ యెచటికో యేగుచుండి, పిడుగు పడినట్టుగా నుట్టిపడియె నెదుట.”
తృతీయాశ్వాసము, ౩౭.

“యాతాయాతవీతోత్తరీయదశం దొట్రిలఁ, దల్లడిల్లె నగరం బాబాలగోపాలముగ.”
తృతీయాశ్వాసము. ౮౩.

“ అఖిలసజ్జనలోకాశ్రయప్రదంబులైన నాంఘ్రిభుజంబుల నతని బొడవిలేవఁగా కత్తి. ”

“ పురిగిరి పిటేఁదిగాఁ దిరిగి బయిల్ గాంచి ప్రోవవేహరి యంచు మ్రొక్కు—”

సందర్భోచితము లగుపదవాక్యముల నేర్చి కూర్చుట, శబ్దబాహుళ్యము లేకయే యుద్దేశితార్థమును వివరించుట, రచనాచమత్కృతిచే వర్ణితాంశమును జదువువారిహృదయఫలకములపైఁ జిత్రించుట,— ఇవ్వియే నిజమైన కవిత్వలక్షణములు; వీనియందే వీరిసామర్థ్య మంతయుఁ జూపఁబడి యున్నది.

వర్ణనలు:—ఇఁక వీరివర్ణనసామర్థ్యము శైలి కంటెను బ్రశంసనీయము. సృష్టివైచిత్ర్యములు జనసామాన్యమున కగ్రాహ్యము లనియు, గగనతలంబున నగోచరంబులై లక్షలకొలఁది మూఁగి దాఁగి యుండు నక్షత్రసమితి దృష్టిపథంబు నధిగమింపఁ జేయు దూరదర్శిని (Telescope) చందంబునఁ గవులకల్పనలు స్థూలదృష్టిచే మనము కనుఁగొన లేనివాని నన్నిటిఁ గన్నుల కగపడఁజేయు ననియు, నెల్లరు నొప్పుకొను విషయములే. ఇఁక వర్ణనలు స్వభావానుగుణ్యములుగ నుండ వలయు నని విప్పి చెప్ప నేల? కవి, చిత్రకారునివలె, సాధ్య మైనంతవఱకు సహజాకృతిఁ దేల్చుటకుఁ బ్రయత్నింప వలయును. లేనిచో నిది యిట్టి దని పోల్చుట యశక్య మగుటయే కాక, వారిసామర్థ్య మెట్టిదో యెఱుకపడుట కూడ దుర్లభము. అస్పష్టవిషయముల విశదప

ఱుచుటయుం దతిశయోక్తి సహాయకారియైన నతిశితతరణి కిరణముల కరణి, మేరమీఱినచో నిష్ప్రయోజన మగుటయే కాక, తఱచుగ మొదటికి మోసము దెచ్చుటయుఁ గలదు. కావున నుత్ప్రేక్షలలోఁ గవులు చూపు సామర్థ్యము స్వభావోక్తియందుఁ గన్పఱిచినచో మనకావ్యము లింకను శ్రావ్యములుగా నుండును. అయిన నిది మనము తలంచునంత చులుకనైనకార్యము కాదు. అవయవానురూపతయు, సహజలక్షణ సౌందర్యమును లేని వికృతరూపమును వ్రాయు నలవాటు సులభసాధ్యముకాని, కృత్రిమాకారమునే నిజస్వరూప మని భ్రాంతి గొలుపుచు జీవకళ యుట్టిపడునట్లు లిఖించుప్రజ్ఞ శారదావరప్రసాదలబ్ధ మని చెప్పవలసి యున్నది. ఇట్టి సామర్థ్య మేతద్గ్రంథకర్తయం దధికముగాఁ గననగు. ఐనను వీరికల్పనాసామర్థ్య మనల్పము. ఎట్టి విశేషములు లేని సామాన్యవిషయములనె మనోజ్ఞముగఁ జమత్కరించి యెన్నఁడు మఱపు రాకుండు నట్లు వర్ణింపఁ గలరు. తార్క్ష్యభూధరౌన్నత్యమును, దదధిరోహణసమయమున మూకబధిరాంధపంగులకు సంగతమైనలాభమును, వేంకటేశునకుఁ గుక్కుటేశుం డనుచరసహితముగ నొనర్చిన పరిచర్యయు, నెంతయుఁ జక్కఁగా వక్కాణింపఁబడి యున్నవి.

సీ. "సెలయేటియిసుకతిన్నెల గూఢమణికేళి, కల నిలింపాంగనల్గలసి యాడ
దీర్ఘికాబ్జముల నధిత్యకహంసమం, డలములు జతగూడి వెలయఁ జేయ
వృక్షశాఖల డాసి బుష్పాళితేజస్త్రి, మిరమేళనాశ్చర్యగరిమఁ జూపఁ
గటకకూటములందుఁ గదిసి గంధర్వసంఘా, తంబు సంగీతకలనఁ బెరయ

తే. గీ. నాకభూలోకములకు సంతతముగాఁగ, రాకపోకలు నెరపఁ బరస్పరంబు
దివిజమనుజులు కోర్కి సంధించుకొనిన, దండినిశ్రేణి యనఁగ నక్కొండ దనర.

ద్వితీయాశ్వాసము, ౫౭.

సీ. "గొంతెత్తి గోవింద గోవింద యని సంత, రవ్వగా బిట్టువాక్రుచ్చువారు
శ్రుతిమాఱె మారుతాహతి వీణెసారణి, ననువుగా సవరింపు మనెడువారు

ద్వారగోపురదృష♦ద్వారశాసనవర్గ, సమితివిస్ఫుటము గాఁ♦జదువువారు
వడివడి ముందుకై♦నడచి క్రమ్మఱి తన, యడుగులఁ బడి ప్రొక్కు♦లిడెడువారు
తే. గీ. నైనవారలఁ దన వెంట♦నరుగుదెంచు, వారి నలమూకబధిరాంధ♦పంగుజనులఁ
జూచుచుఁ గపటనాటక♦సూత్రధారు, చిత్రనాటకపటిమక ♦చ్చెరువు చెందె."

షష్ఠాశ్వాసము, ౧౬౯.

సీ. "తొలికోడి తానెయై♦యెలుఁగెత్తి మూఁడుభం, గులఁ గుక్కుటేశుండు♦కొసరి కూసె
నాలమందల కెల్ల♦నధినేత తానెయై, పొంకంబుగా నంది♦ఱంకె వైచెఁ
దీర్ఘంబుఁ దెచ్చుహ♦స్తికిఁ బెద్ద తానెయై, లంబోదరుఁడు బృంహి♦తం బొనర్చె
విహగంబులకు నెల్లఁ♦బెద్ద దానై కుమా, రుని కేకి పెలుచ ని♦స్స్వన మొనర్చెఁ
తే. గీ. దానెలింగార్చకులకుఁ బ్రా♦థమికుఁ డగుచుఁ, బ్రాతరనిలుండు కేతనా♦గ్రమున నున్న
ఘంట మ్రోయించె వందిమా♦గధులు తామె, యగుచు భక్తులు పేర్కొని♦రపుడు మమ్ము॥"

షష్ఠాశ్వాసము, ౨౩౨.

కొన్ని సమయములఁ బాత్రల యుల్లంబుల సల్లడిగొను తలఁపులు మెలపునఁ దెలుపఁబడుటయుఁ జూడనగు.

సీ. "పయనంబు వెడలుచోఁ♦బవమాన మెదు రౌట, మన్నిమిత్తం బని♦తోఁప దయ్యె
వాహనంబులు లేక♦బ్రహ్మర్షిముఖ్యులు, దోడరాఁ దగదని♦తోఁప దయ్యె
మాహేశ్వరుం డైన♦మౌని కౌదర్యులఁ, దోఁప నమ్రతఁ జూపఁ♦దోఁప దయ్యె
గౌరీప్రసాదక♦క్ష్మపయోజమాల కం, దోయి నద్దుకొనంగఁ♦దోఁపఁ దయ్యె
తే. గీ. నేమి సేయుదు దివ్యప♦రీమళాఖ్య, బడిశమునఁ బడి శమగుణం♦బుడుగ వడిగఁ
జిత్తమీనంబు చిక్కులఁ♦జిక్కె నకట, దైవనిర్ణయ మెవ్వారు♦దాఁటువారు!"

తృతీయాశ్వాసము, ౫౨.

మ. "మునిరాణ్ముఖ్యుని శక్తి మున్నెఱుఁగనో♦ముక్కంటి యీదంటయై
యనసూయాసతియందు నత్రికి సుతుం♦డై యెల్ల నాలింపనో
జనవక్రోధనుఁ డీతపోధనుఁడు దు♦స్సాధ్యప్రభావాఢ్యుఁ డం
చని విన్నాఁడను గాను నా తెలివి యే♦మై పోయెనో! యక్కటా!"

తృతీయాశ్వాసము, ౫౩.

సీ. "కట్టించుకొనినాఁడు గద వైజయంతంబు, తన కేమొ యిది శాశ్వతం బటంచుఁ
గావించెఁ గద యొంటిగను సుధర్మాస్థాని, తనయధికారం బెంతప్ప దనుచుఁ
బాలించెఁ గద స్వర్గపట్టణం బేపట్టు, నను దన కిదియె కాణాచి యనుచుఁ
గొలిపించుకొనెఁ గదా వలపించి యప్సర, స్సతులచేఁ దన వెంపెంపసత మటంచు

తే. గీ. నార యాయింద్రుఁ డిప్పు డెందరిగ నొక్క-
మనలఁ దొలివేలుపుల మాటమఱియు సవతి
తల్లికొమరుల మాటఁ దత్స్వర్గరాజ్య
మెల్ల మన కనుభోజ్య మంచెఱుఁగఁ డొక్క-."

తృతీయాశ్వాసము, ౧౧౧.

సందర్భోచితవర్ణనలకై వెదకికొన నక్కఱయే లేదు. ఈ గ్రంథమునం గల మనోహరవర్ణన లన్నిటిం గూర్చి విస్తరించి వ్రాయ వీలు లేమిచే దిక్ప్రదర్శనముగఁ గొన్నింటి మాత్రము వివరించెద. నా చూచినంతవఱకు నాంధ్రప్రబంధములలో నెద్దానియందును ఋతువర్ణన మీగ్రంథమునందువలె హృదయరంజకముగను స్వాభావికముగను జేయఁ బడియుండ లేదు. ఆయాఋతువులందు భూపులు మొదలు కాఁపుల వఱకుంగల యన్నియంతస్థులవార లెట్లెట్లు కాలము గడపుచుందురో, ప్రపంచమంతయు నెట్టిమార్పు లందుచుండునో తెలుపఁబడి యుంటయే కాక, యప్పుడప్పుడు మన యనుభవములోనికి వచ్చిన వయ్యు మనము గమనింప నట్టియు, గమనించియు మఱచిపోవు నట్టియు, విషయము లన్నియు మనస్సున కొక్కసారిగాఁ బ్రదర్శింపఁబడి, స్వప్నమునందుంబలె నిమేషమాత్రమున సంవత్సరభుక్తి జ్ఞప్తికిఁ దేఁబడి యున్నది. ఇచ్చోట వీరికింగలపరిశీలన శక్తియుఁ, బ్రపంచజ్ఞానమును, బ్రకాశితములగుచున్నవి. హాస్యరసాస్పదము లగుపద్యము లనేకము లీఘట్టమునఁ గన్పట్టును.

సీ. "ప్రహిబహిః కుట్టిమా•ఖర్వణ్ణగాంభఃపూర్ణ, కలశాంబువులు గతి•క్లమముఁ బాప
నవనారికేళవ•ర్ణకళింజకస్థితుల్, మార్గాతపోత్థశ్ర•మంబు నడుప
జంబీరరసపూర•సమ్మిశ్ర మగుతక్ర, సారంబు తృషను జ•ల్లార్పఁ జేయ
నాయతకాయమా•నాంతరస్థితతాళ, వృంతకముల్ ఘర్మాంబు•విరతి నడఁప

తే. గీ. నిదుర గదురంగ నపుడధ్వ•నీనజనము, విడియునెుకొక్కకపుణ్యాత్ముఁ•డిడినయట్టి
ప్రపనపారసుఖాప్తి మైఁ•బనుల మఱచి, పట్టపవలింటివడసోఁకు•దట్టకుండ."

ద్వితీయాశ్వాసము, ౪౮.

సీ. "ముసుఁగిడ్డ కుఱుమాపు•ముదుకదుప్పటిచెమ్మ, గిలకుండనలఁతికో•వెలుచొచ్చి
హత్తించి తొడిగిన•క్రొత్తచెప్పులజోళ్లు, దడియకుండఁగ వీథి•బడుల జేరి
గుత్తంబుగాఁ జుట్టి•కొనినచుట్టలనిప్పు, లాఱకుండఁగఁ బంచ•టరుఁగులెక్కి
పొన్నుఁగఱ్ఱలఁ గూఁతఁ•గన్నుఁగానక జాఱి, పడకుండ రచ్చసా•వడుల నిలిచి

తే. గీ. చేలపనులందుఁ జొప్పడు•చెలిమిసంజ
గాఁపుఁగొమరులు పడుపుసుం•కములఁ గొనిన
శాలిపాలికలకుటీర•పాళిఁ జేరి
రెట్టకేలకు నజ్జడి•నేకతముగ॥"

ద్వితీయాశ్వాసము, ౯౧.

సీ. "పట్టుఁబుట్టముఁ జుట్టి•నట్టిబోడిశిరంబు, పైనొప్పునక్షయ•పాత్రి నొకటి
యిరుకక్షములలోని•తిరునామములపుస్త, కములను దాళవృం•తమున రెండు
క్షుద్రకుటీప్రాంత•శునకభీతినిఁ గుడి, కేలఁ దాల్చనతిరు•కోల నొకటి
డాచేతిదారుఖం•డపుఁదాళయుగి రెండు, స్వప్రతీకంబులఁ•బదియు రెండు

తే. గీ. రమణ నష్టాదశోర్ధ్వపుం•డ్రములు దనకు, నమరనత్యర్థవైష్ణవ•త్వము ఘటిల్ల
బికిర మెత్తంగ సాతాని•పిండు దిఱుగుఁ, దగధనుర్మాసవాసరాం•తములనపుడు."

ద్వితీయాశ్వాసము, ౧౦౦

సీ. "నవశాలిసస్యకృం•తనవిధానైకసం, భ్రమముహుర్భ్రమదంఘ్రి•భవకులంబు
వార్షికవ్రీహిసం•పాదనాజస్రసన, త్వరచరద్గ్రామసే•వకజనంబు
పార్థివగ్రాహ్యషడ్భాగగ్రహణజాగ్ర, దుద్యోగిపురుషఘ•టోత్కరంబు
ప్రతిగేహపర్యట•ద్వాద్యనాదసనాథ, కోణంగిముఖ్యభి•క్షువ్రజంబు

తే. గీ. దనర నవ్వేళ నాప్రభాంతప్రదోష, మాప్రదోషప్రభాతంబు నటుల యిటుల
తిరుగ నయ్యాయిసందడిం దెలిపి లేమిఁ, జేల మూల్లకు నెకవింతం జెలువుదోఁచె!"

ద్వితీయాశ్వాసము, ౧౦౧.

స్వర్గవర్ణనముకూడ నీరీతిగనె నిరుపమానసౌందర్యము కలదై యున్నది. ఏవ వోడమఁ జేయకుండ శృంగారరస మెంతవఱకుఁ జూప నగునో యంతపర్యంతము గనఁబఱుపఁబడి యున్నది. ఉత్తరహరివంశము, మృత్యుంజయవిలాసము, మొదలగుగ్రంథముల యందలి స్వర్గవర్ణనలకుఁగూడ దీని యెదుటఁ దలయెత్తి మెలఁగ వలను పడదు. దిగధీశులు విష్ణుం బొడగని నప్పుడొనర్చిన స్తవము లెంతయు సహజములుగా నున్నవి. నైమిశారణ్యవర్ణన, నాచనసోమునిబదరికాశ్రమవర్ణనవలెఁ జదువువారి మనములఁ దనతోఁ గొనిపోయి, మునిజనావాసమునఁ బ్రవేశింపఁజేసి, పక్షిజాతులకూఁతలును, సెలయేళ్ళ మ్రోఁతలును, దప్ప నేచప్పుడు లేక యొప్పు నప్పట్టునఁ, బరమశాంతస్వాంతులై, తపోధ్యాననిష్ఠాగరిష్ఠులై, సంసరణతరణితరణమునకు "శ్రీరమణసేవలె కేవల నౌకలౌట" నెఱింగి, "ప్రత్యహముం గృతనిత్యకృత్యులై శౌరికథార్థముల్ వినుచు శార్ఙ్గిఁదలంచుచుఁ జక్రిమంగళాకారము నాత్మ నెంచుచును గాలముఁబుచ్చుచు"నుండు జటిమండలిదర్శన మొడఁగూర్చుచున్నయది. అదితి దౌహృదప్రసవవేదనావర్ణనల దీటుకొనఁ దగినవి నేనింత వఱ కెన్నఁడునుఁ గని యుండలేదు.

సీ. "నివరిప్రాల్వోసివం డినబష్మ యిణిపాల, పరమాన్న మొకమానిం పత్నియిచ్చెఁ
దనప్రోపుఁ గాంచి క్రొం త్తగఫలించినవింత, చెట్లపండ్లొక మునిం స్త్రీ యొసంగె
నిజగృహేశాభిమం త్రితసిద్ధమహిమాత్మ, తల నెక్క మునివధూం తిలక మునిచె
యవమయష్టకిపిష్టం వవఘృతపక్వఖా, ద్యము లొక్క తబిసియిం ల్లాలుదెచ్చెఁ
తే. గీ. దాను బూజించుదేవిపాం దముల మీఁది, గొనబునిర్మాల్య మొకతపోం ధనపురంధ్రి
యిడెయొ సీమంతశుభశోభం నెసఁగుకళ్య, వమునిసామంతసీమంతం వతికి నచట."

చతుర్థాశ్వాసము, ౧౧౨.

సీ. "శ్రవణగమ్యముగ నా◆రణ్యకోపనిషత్తుఁ, బారాయణముఁ జేయ◆వలయు నేమొ
బలమెలర్పఁగ మహే◆శ్వరునిముంగిటినందిఁ, బట్టియిట్టటుఁ ద్రిప్ప◆వలయు నేమొ
గ్రుక్కలొక్కటిరెండుఁ◆గ్రోలఁగా స్వధితిచే, జలము మంత్రించియీ◆వలయు నేమొ
కచమునందిడుకొనం◆గాఁ బత్రపుటముపై, విలిఖించి యంత్ర మీ◆వలయు నేమొ

తే. గీ. యనుచు శీఘ్రప్రసూత్యుపా◆యజ్ఞులెల్ల, నుటజబహిరంగణంబున◆నుండి రపుడు
జరఠమానికుటుంబినీ◆జననియుక్తి, నొక్కటఁ దదీయబాలకా◆హూతులగుచు॥"

చతుర్థాశ్వాసము, ౧౧౬.

వామనమూర్త్యావిర్భావఘట్టము శైలిచేఁ బోతనార్యుని భాగవతముతోఁ దూఁగ లేకున్నను, గథాసంవిధానమునమాత్రము దానికి వీసమైనఁ దీసిపోకుంట యటుండఁ గొన్నివిషయముల దానిని మించి యున్న దని యొప్పుకొనక తప్పదు. తృతీయాశ్వాసము నందలి శారికాసంవాదఘట్టము మున్ను వాకొనినయన్నిటికన్న నెన్నికఁ గనఁదగి యున్నది. పదలాలిత్యమున నేమి, కథాచమత్కృతియందేమి, భావవివరణమున నేమి, కళాపూర్ణోదయ ప్రభావతీప్రద్యుమ్నములఁ బురుడించు చున్నయది. ఇతరాంతరంగవృత్తిజ్ఞత్వమును భాషాప్రావీణ్యమును యోజించిచూడ నీశారికలును సూరనార్యుని హంసీవతంసము నొక్కయాకున నే చదివిన వను సందియ మొదవక మానదు. అమరావతీపురికి మరలివచ్చిన పిమ్మట శచీపురందరుల స్వాంతమునకు "దొంతరవింతలచే సంతరింపఁబడిన దంతుర మగుభ్రాంతి," కలభాషిణీ మణికంధరులకు, రంభానలకూబరులకును గల్గినచిత్తవిస్మృతిని స్మృతికిఁ దెచ్చుచున్నది. షష్ఠాశ్వాసము నందలి కథ కూడఁ జాలవఱకుఁ గవికిం గలస్వకపోలకల్పనాసామర్థ్యముం బ్రకటించుచుఁ గళాపూర్ణోదయరుచుల వెల్లిగొల్పుచున్న యది. ఇందుఁ బాఱునకు నాభీరునకు జరిగినసం

వాదము వలన నిక్కువికిం గలసందర్భోచితపదప్రయోగనైపుణ్యము దెలిసికొనవచ్చును.

గ్రంథనామము:—“మహేంద్రవిజయమునకు మాతృక యైన యుపమాకామాహాత్మ్యము సంస్కృతమున రమారమి నూఱనుష్టుభశ్లోకములు గలదై” బ్రహ్మకైవర్తపురాణమున నొకభాగముగా నున్నది. ఈ కవీంద్రుఁడు దాని నధికముగాఁ బెంచి, మూలము నందలికథతో నూతనగాథల జతగూర్చి యల్లి, యాఱాశ్వాసముల ప్రబంధముగా రచియించి యున్నారు. మాతృకకువలె దీనికిఁ గూడ సర్వవిధముల నుపమాకామాహాత్మ్య మనుపేరే సరి యైన దైనను, “నింద్రజయంబు ముఖ్యగాథగఁ దోఁచెం గాన మహేంద్రవిజయ మని దీనికిఁ బేరిడుట మంచిద”ని గ్రంథాది యందుఁ దెల్పఁ బడియున్న కవియభిప్రాయము కేవల మపూర్వ మని కాని యసంగత మని కాని చెప్పఁ జొప్పడదు. మొదటి మూఁడాశ్వాసము లందును మనువునుగూర్చి యొక్కవాక్య మైన లేకున్నను గథకంతకుఁ బ్రధాననాయికానాయకులు వరూధినీప్రవరాఖ్యులయ్యును, నాంధ్రకవితాపితామహుని ప్రబంధము “స్వారోచిషమనుసంభవ”మను పేరఁ బరగుచున్నది. దానికన్న నిది సార్థకనామమే.

కథావిషయము ;—ఈ గ్రంథముయొక్క ప్రధానోద్దేశ ముపమాకాక్షేత్రమహిమానువర్ణనము. ఎవ్వారైన బంధురతటాకోపాంతమునఁ దపంబు సల్పినను, దజ్జలంబుల మజ్జనం బొనర్చినను, గరుడభూధరం బధిరోహించినను, దతూర్ధ్వ ప్రతిష్ఠితుం డగుదేవుని సేవించినను, దత్తన్నోభీష్టసిద్ధిరూపమున నాక్షేత్రమాహాత్మ్య మెల్లరకుఁ బ్రకటీకృతం బగుచుండు నని బోధించుగాథ లిందుఁ బొందుపఱుపఁబడి యున్నవి. అట్టికథల ముఖ్యార్థ మే సంగ్రహముగ నీక్రిందిపద్యమున హృద్యముగఁ దెల్పఁబడి యున్నది.

సీ. "బ్రహ్మవిద్యామహా ♦ ప్రజ్ఞానిధిత్వంబు, దివిజేంద్రసదృశ వై ♦ భవసమృద్ధి
యదితికశ్యపసమా ♦ నాపత్యయోగంబు, నంధ్రనాయక కాతు ♦ కానువృత్తి
నారదప్రతిమాన ♦ తారకజపసిద్ధి, ధూర్జటినిభధూత ♦ దోషవృత్తి
హీనభూతాభసాం ♦ తానికలోకాప్తి, పల్లవతుల్యకై ♦ వల్యపదవి

తే.గీ యేతదస్మత్రపూతవి ♦ ఖ్యాతమహిమ, సహితమహితకథావిధ ♦ శ్రవణపఠన
నిరతనిరతులకొదవు—"

షష్ఠాశ్వాసము, ౨౬౧.

ఇఁక నాయాగాథల గ్రంథవిషయము నుండి విరళపఱిచి ప్రత్యేకముగ వానియందుఁ గానఁబడు రచనావిశేషముల మాత్రము గొన్నిటివివరించెద.

మొదటి రెండాశ్వాసముల యందును వేదాపహర్త యగుసోమకాసురునివధ దెలుపఁబడి యున్నది. ఈ భాగము కథాచమత్కృతిచేఁ బ్రసిద్ధము కాకున్నను, రసభరితంబులై విసువొదవింపక చదివినకొలఁది మది ముదము గదురఁ జేయుబుతువర్ణనల వలన నెంతయుమనోహరమై పొలుచుచున్నయది. తృతీయ, చతుర్థ, పంచమాశ్వాసములీగ్రంథమున నెన్నికఁ గన్నకథ లన్నిటిలో మిన్నయైనవేల్పుమన్నకానిగాథచే వన్నెకెక్కియున్నయవి. ఈ భాగమును "మహేంద్రవిజయమ" నుటకన్నను "మహేంద్ర గర్వనిర్వాపనమ"ని చెప్పిన నొప్పిదముగనుండును. పేరు వేఱుగ నున్నను, దానింబట్టి కవియుద్దేశము కూడ భిన్నముగ నుండు ననుకొనవలసి వచ్చినను, దరచి చూచినమాత్ర మింద్రునికిం గల్గిన శృంగభంగమే ప్రధానాంశ మనియుఁ, దద్వివరణముననే కవి తమ సామర్థ్యము నంతయు వినియోగించినా రనియు, ముఖ్యముగ దానివలననె గ్రంథమున కిట్టిప్రాశస్త్య మొనఁగూడిన దనియుఁ, దోఁపక మానదు. ఈ యభిప్రాయమును స్థిరపఱుచుట కష్టము కాదు. ఈ విషయ

మున మూఁడుభాగములు స్పష్టముగాఁ దెలియుచున్నవి. 1 పురందరుఁడును రేంద్రపదవీభ్రష్టుం డగుట. 2 నిశాచరుఁడు శచీవరసింహాసనాధిష్ఠాన మొనర్చుట. 3 త్రివిష్టపపతి పునఃప్రతిష్ఠితుం డగుట. మొదటి దానియందు రాజు గర్వితుఁడైనచో ననుచరసహితముగ శిక్షింపఁబడునని సూపఁబడినది. రెండవదానియందు రాజు గుణశాలియే యైనను, దుర్ణయమూర్తుల నికటవర్తులుగాఁ జేరఁదీసినచో వారిమూలమునఁ దానును దండితుఁ డగు నని తెల్పఁబడినది. మూఁడవభాగమునఁ బశ్చాత్తప్తు లైనవారిని భగవంతుఁడు కృపాళుం డై చేపట్టు నని తేలుచున్నది. మదించినవారి కున్నది పోవుటయే మృత్యుసదృశం బగు శిక్ష. అది తమవైరులఁ జేరుట పై దానిని మించినవంచన. తుదకు బ్రతుకుఁ దెరువున కితరుల బతిమాలుకొనవలసినగతికిఁ దేఁబడుట వీనినన్నిటిఁ దలఁదన్నిన బన్నము. ఇద్దియే మనశతమన్యునకు సంప్రాప్త మైనస్థితి. అది యకారణముగఁ గల్గినది కాదు. మున్నొకపరి విష్ణుదర్శనార్థమై వైకుంఠపురి కరిగి యచ్చట

శా. "ముల్లోకంబుల నేలుచుందు సవనంబు ల్వేలు గావించితిం
దెల్లం బై తగుసౌమనస్యమున వర్తింతుం బుధశ్రేణియం
దెల్ల న్ముఖ్యుఁడ నై మెలంగుదు"

తృతీయాశ్వాసము, ౧౫౦.

నని విఱ్ఱవీఁగి తుదకు శ్రీహరిం బొడగాన లేక, శారికలచేఁ దిరస్కృతుఁ డై, నారదునిచేఁ బరిభూతుఁ డై యరిగినత్రోవనె మరలి వచ్చెను. అయిన నంతటితో జ్ఞానము దెచ్చికొనక, మదాంధుఁ డై కరణీయకార్యముల మఱచి, యకరణీయకృత్యముల జరపుచు, గురువుల నాదరింపవలయు నని తెలిసియు దుర్వాసునకుం బరిచర్య సేయక,

వారిప్రసాదము నిరాకరింపఁగూడ దని యెఱింగియు నట్లొనర్చి, యత్తాపసుకోపాగ్ని రగులఁ జేసి శాపోపహతుం డయ్యె. కావుననే పూర్వముకన్న నధికశిక్షకుఁ బాత్రుఁ డై తనరాజ్యమును గోల్పోవుటయే కాక యది శాత్రవుల యధీన మగుటఁగూడఁ దాఁ జూడవలసి వచ్చెను. తనతప్పు తా నెఱింగినవాఁడగుటచేతనే యసహాయుం డై శ్రీహరిదరిఁ జేరుటకు వెఱచి, సురగురునిం గూడఁ దోడితెచ్చుకొనవలసి వచ్చెను. ఇతఁడు నేర మొనర్చిన కారణముననె "ప్రత్యక్ష మైతి నీకు మాత్రంబె సురపాలనైకలోల" యనియు, "మెచ్చితి నీసచ్చరితకు, వచ్చినపని ముచ్చటించి వర మడుగు"మనియు, బృహస్పతితోఁ, గుపితుం డగు నాహరి, బలారిం గికురించి మాటాడఁ దొడంగె. ఇంద్రునివలని లోపమును, నాతని శిక్షింపవలె నను నుపేంద్రునిమనోనిశ్చయము నెఱింగిన వాఁడై, రాజనీతిపారంగతుం డగుగురుం డతిజాగరూకతతో నంత వఱకు జరిగిన దంతయు న్యాయ మని యొప్పుకొని, యతివినయోక్తులఁ దనమనోభీష్ట మల్లనల్లన వెల్లడిచేయఁ గోరి "శ్రీవర! దేవరం గనుటచేతను జేతనులు...నిత్యవిభవంబును గాంచి... సదాసుఖితులౌదు రటంచుఁ గోవిదులువచింతు"రనియారంభించి, "దేవర పాదసూపుటయే వర"మని స్తోత్రముచేసి, "స్వర్గమర్త్యపాతాళములు దేవమనుష్యాసురులకుఁ దావలములుగ" సృష్టింపఁబడి యున్నను, "త్రిదశాలయం బని స్వర్గమునకు, బలిసద్మ మనుచుఁ బాతాళమునకు" సంజ్ఞ లమరుచున్న నిప్పుడు "తత్క్రమంబు దప్పుటకుం" గారణ మొండుండనోపు నని యొడఁబడి, కడ కింద్రున కొడఁగూడిన కడగండ్ల విడివిడిగాఁ దెల్పి, "దీనజనార్తిసంహారి దానవారి శౌరి యనుఖ్యాతి

నిలుపు కొమ్మ”ని వేవిధమ్ముల వేఁడుకొనఁ జొచ్చె. ఇంతియ కాక పన్నగశయనుఁడు ప్రసన్నుఁడై “మీసంకటములు దీర బలిని రసాతలసీమకుఁ బంపెద” నని మాట యిచ్చిన పిమ్మటఁ గూడ సురాచార్యునికిఁ దనివి తీరకుంటఁ జూచి, “పలుమఱు శ్రీహరి గురునిం దలఁపు తెలుపుమనిన నింద్రుదు నాకము నంపు న్నిలుపు మని కోర” “నవ్విధము నటు కాని మ్మని హరి యనుగ్రహించె” నఁట! సురేశ్వరునకు బుద్ధిగఱపుటకుఁ గాకున్నఁ జుట్టుఁగైదువుజో దింత బెట్టుసరి సేయుట యెన్నఁడైనఁగని యున్నారమె? వజ్రనాభదైత్యుఁడు స్వర్గముపై దాడి వెడలి సురలఁ బాఱఁదోలి నప్పు డింద్రునిఁ గని, కృష్ణుఁ డిష్టబంధువనియు, సత్పురుషుఁ డనియుఁ గొనియాడి యాతని వెఱపుఁ బోఁ జఱచుట మన మెఱుఁగమా? ఈ గ్రంథాదియందు వేదములఁ గోల్పోయినబ్రహ్మ తనతండ్రి యొద్దకు నిర్భయముగాఁ బోవుట మనము గని యుండ లేదా? హరి యైనను దనయభిప్రాయ మస్ఫుటముగాఁ దెల్పి యుండ లేదు. “కులబలసంపదామదులు దగుల్కొన హత్తిన మత్తవృత్తి...తద్బల ముడివోయినప్పుడ కదా” తొలఁగు నని మొదట జనసామాన్యముం గూర్చి చెప్పి, పిమ్మట బుభుక్షుండు “ప్రభుతాప్రభవప్రభూతపటువైభవగర్వభరంబునఁ దజ్ఞత దప్పి భవానిప్రసాద మభిభవించె” ననియు, దుర్వాసుఁడు “సదయుం డై గోవిందుఁడే కలఁ డటంచు వాక్రువ్వక యూరకయే వెడలిన” శాపము గ్రమ్మఱింప నెవ్వరికిఁ దరముగాదనియుఁ, బాఠశాలాధ్యక్షుఁడు తనక్రిందియుపాధ్యాయుని ధిక్కరించిన విద్యార్థికి బుద్ధిచెప్పిన చొప్పున దిక్పాలమౌళికిఁ దలవంపు గలుగఁ బలికెను. మఱియు బలిభంజన మొనర్చిన పిదపఁ గూడ “స్వారాజ్యం

బింద్రునిచేత సాంద్రప్రేమంబున నిస్తంద్రత నేలింపుమని" మునులు ననిమిషులును మనవి సేసినం గాని పట్టాభిషేకంబున కియ్యకొనఁ డాయె. అంగీకార మొసంగిన పిమ్మటఁ గూడఁ, దాను సన్నాహ మొనర్పు మనుటకు మున్నపార్వతీపరమేశ్వరుల నారాధింపకయే, బ్రహ్మర్షియుక్తుండై పట్టాభిషిక్తుం డగుటకు వచ్చి యుండె నని విని "యేకతంబున నింత పుట్టె, దాని నిపుడైన మరలింపఁ గానఁ డయ్యె" నని వాస్తోష్పతిం గూర్చి గీష్పతితో మొఱవెట్ట సాఁగెను. ముక్కంటియు నాతనిమచ్చికంటియుఁ గూడఁ దెఱగంటిదొర తమయడుగులపైఁ బడి మ్రొక్కులిడిన లేవనెత్తి "యైన దేమయ్యెనో భుక్తమయ్యెఁ గాని, యిప్పుడైనను దృశ్యమందించుకైన, నీశ్వరుని కంటె భేద మంచెంచఁ బోకు"మని చెప్పి, యాతని యహంభావము వేరంటఁ దెగనఱికి, తమ పురి కరిగిరి. కావున నీమూఁడాశ్వాసములలో మహేంద్రగర్వభంగము ముఖ్యాంశ మని సంశయములేక చెప్ప వచ్చు. అయినను, మొదటఁ బడరాని వెతలఁ బడి, తుదకు స్వకర్తృకముచేత నైన నేమి, యీశ్వరసంకల్పమున నైన నేమి, కథానాయకుఁ డానందాభ్యుదయ మందిన కారణమువలన, నయ్యలరాజు రామభద్రుని గ్రంథమునకు "రామాభ్యుదయ"మను పేరు వచ్చిన తీరుననే, మహేంద్రునకును భగవత్కటాక్షమునఁ దుదకుఁ గలిగిన విజయమునుబట్టి యీ గ్రంథమునకు "మహేంద్ర విజయం"బను నామంబుంచఁబడి యుండ వచ్చును.

షష్ఠాశ్వాసమునందలి కథాసూత్ర మొక్కొకచోటఁ జిక్కుగాఁ దోఁచిన నోపికతోఁ జదివిన వదలించుట సులభమే. క్షేత్రమహిమను దెల్పు నవి కొన్నియుఁ, దారకమంత్ర ముపదేశ మందినవారికి వేంకటే

షుఁడు సులభగమ్యుఁ డని చూపునవి గొన్నియు, నై దీనియందుఁ గూర్పఁబడినకథలు రెండు విధములుగా నున్నవి. అశ్వత్థవృక్షము నాశ్రయించి యున్నబ్రహ్మరాక్షసోత్కరమునకుఁ “బద్ధమోదకబిందు సంపర్కమునను, నష్టభావంబుమాత్రంబె తొలఁగెఁ గాని” “బంధుర సరోంతర్వారిపూరంబులం దానంబాడు” నంతవఱకుఁ బిశాచవృత్తి విడిచి పోదయ్యె. తార్క్ష్యశైలారోహణ మొనర్చిన వెంటనే మూకబధిరాంధపంగులకుం గలయవరోధము నివారింపఁ బడియె. కళింగరాజకన్య చిఱుతప్రాయమున గరుడభూధరమునకుఁ దోడ్కొని పోఁబడియుంటం జేసి, బ్రహ్మరాక్షసులనుండి రక్షింపఁ బడుటయే కాక యాంధ్రేంద్రుపురంధ్రి యయ్యె. పుణ్యక్షేత్రముల నన్నిటిఁ గన్న నారదున కుపమాకలోఁ గాని తారకజపసిద్ధి కల్గదాయె. ఈ మంత్రరాజ ముపదేశ మందినవల్లవునకును బీఠికాపురవల్లభునకును, వేంకటేశుఁడు వశుఁ డై కోరినవరము లొసంగెను. కళింగరాజతనూజ వృత్తాంతమును, బీఠికాపురాధీశులకు వంశపరంపరాగతము లగునామధేయముల వ్యుత్పత్తియును, దెల్పుగాథ షష్ఠాశ్వాసమున కెల్ల స్తోత్రపాత్ర మై యున్నది. కొన్నిగ్రామనామముల యర్థముం బట్టి మిగుల నేర్పుతోఁ గూర్పఁబడినదగుటచే, స్వకపోలకల్పితం బయ్యు వాస్తవముగానే తోఁచు చున్నయది. ఒంటమామిడియే మునివాసము; రావికముపాడే బ్రహ్మరాక్షసుని రావి; తేటగుంటయే ద్విజుఁడు వార్చిన గుంట; గోపాలపట్టణమే వల్లవులపల్లె. వల్లవుని వృత్తాంతము కూడ శ్లాఘనీయముగనే యున్నది. విద్యాగంధ మెఱుంగక పశుప్రాయుఁడుగాఁ బెరిఁగిన వానికి సామాన్యముగ నీశ్వరతత్త్వవిచారణాసక్తియే పొడమదు. పొడ

మినను వానిమనం బాధ్యాత్మికవిషయములఁ జాలదూరము పోనేరదు. ధరణీజాతవ్రాతమును, జంతుసంతానమును బెట్టుపోఁతలు లేకయే పెరుఁగుటయు, నంతరిక్షమున లక్షలకొలఁదినక్షత్రము లాలంబరహితము లై ప్రేలాడుచుండుటయుఁ జూచి, యాదికారణ మగుశక్తి యెచ్చటనో యుండి తీరవలయు నని గ్రహింపఁ గలఁడు కాని, యాశక్తి యిట్టి దని నిరూపింపఁ జాలఁడు. కావున నట్టినిష్ఫలప్రయత్నముల నుండి యాతని మనస్సు వెనుకకు మరలిపోవును. పిమ్మటఁ జిత్తమునఁ గల్గుమార్పులు వానికి లభించు సాంగత్యము ననుసరించి యుండును. సర్వసాధారణముగ ముక్తిమార్గాన్వేషణాసక్తచిత్తవృత్తాంత మిట్టిదయై గన్పట్టును. ఇదియే మిక్కిలిరమ్యముగా నిందు వర్ణింపఁబడి యున్నది.

"భాషాభిమాని."

19—9—1906.

తప్పొప్పులు.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౪	౧౭	మునుఁగొనంగ.	మునుకొనంగ.
౧౨	౧౭	నాగమములు.	నాగమముల.
౧౩	౨౫	శాస్త్రములు.	శాస్త్రముల.
౧౬	౨౨	గామునట్ల.	రాములట్ల.
౨౭	౯	క్రోధముఖాది.	క్రోధముఖారి.
౨౮	౭	అనవృండా.	అనఘుండా.
౪౫	౨	నెద్దేవ.	యద్దేశ.
౫౧	౪	తోడఁజేర్కొనక.	తోడనూఁకొనక.
౫౩	౨౨	రథోద్ధిశా.	రథోద్ధశా.
౫౮	౧౫	నయ్యశ్వయోగస్య.	నియ్యశ్వయోగస్య.
౬౦	౬	డసంగు.	డసంగ.
౬౩	౨౦	హీనుండనక.	హీనాత్ముఁడై.
౭౪	౧౨	పాధి.	పాస్తి.
౭౫	౧	జేర.	జేరి.
,,	౨౫	యొనరు.	యొసరు.
౭౮	౨౪	విశ్వాసంబునను.	విశ్వాసంబున్న.
౮౧	౧౨	మయూఖా.	మయూఖ.
౮౨	౧౫	దొలఁగునటవే.	దొలఁగునటెయిది.
౮౩	౨	ముందునో.	మొందునో.
౮౪	౨౨	పాటి.	పాటు.
౮౭	౧౦	గాఁదవు	గాదవు.
౮౮	౨౫	జేసియచ్చో.	జేసినచ్చో.
౯౬	౧౨	యొటఁగిన.	యొటేఁగిన.
౧౦౧	౨౨	రీతి.	నీతి.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౦౨	౭	మం.	మ.
౧౦౬	౧౮	మెఱయంగ.	మెఱయఁగ.
,,	౨౪	సారతరు.	సారతరు.
౧౧౩	౧౨	లొలువ.	గ్లొలువ.
,,	౨౫	పిడప.	పిడుప.
౧౧౪	౨	పాత్ర.	పాత్రు.
,,	౧౦	కిన్నరాపతి.	కిన్నరాధిపతి.
,,	౨౩	గధ.	గంధ.
౧౧౫	౩	తోయంబులు.	తోయంబుల.
,,	,,	ప్రసవములును.	ప్రసవములను.
౧౧౯	౧౩	సమరచన.	సమర్చన.
౧౨౧	౧౭	గేలోయి.	గేగ్లోయి.
౧౨౪	౨౨	కలిసిన.	కవిసిన.
౧౨౬	౧౦	వానిని.	వానికి.
౧౨౮	౧౮	ధనంఁబటఁ.	ధనంబఁదుఁ.
౧౩౨	౧౧	విరించనసుతుఁడు.	విరించనతాఁడు.
౧౩౪	౫	భ్రాంతి.	భ్రాఁతి.
౧౩౫	౭	రానియొక్కటి.	రానిదొక్కటి.
౧౩౬	౪	గాఁదగు.	గానగు.
౧౩౭	౨౧	మన.	కొను.
౧౩౮	౬	యయ్యెన్.	నయ్యెన్.
౧౩౯	౬	ప్రతిపాది.	ప్రవిసారి.
౧౪౦	౩	కోర్కొలిడ.	కోర్కులిడ.
౧౪౨	౫	నిపుడయే.	నిపుడయి.

శ్రీరస్తు.

శుభమస్తు.

అవిఘ్నమస్తు.

శ్రీగణాధిపతయేనమః.

శ్రీసరస్వతీదేవ్యైనమః.

శ్రీహయగ్రీవాయ నమోనమః.

శ్రీమహేంద్రవిజయము.

ఇష్టదేవతాస్తుతి.

శ్రీరంజిల్లనొనర్చుఁ గావుత శిలా♦జీవప్రదానప్రథా
ధౌరంధర్యముఁ గాంచి దారుశకల♦ద్వంద్వంబునుం బాదుకా
కారం బూని భజింప భూభరసభా♦గ్యస్ఫూర్తిఁ గల్పించు సీ
తారామాంఘ్రియుగంబు మాకు ససుఖో♦దారాయురైశ్వర్యముల్. ౧.

చం. వసుధ జనించి యాజనక♦వంశము నయ్యినవంశ మింపుసొం
పెసఁగ సమున్నతత్వము వ♦హింపఁగ మించినసీత శీతసృ
క్ప్రసగణము ల్సుధారసప♦రంపరలై యలరారుఁ గాత నేఁ
డసదృశదోహదస్ఫురణ ♦ నస్మదభీష్టలతాఫలాప్తికిన్. ౨

శా. శ్రీవర్ధిల్లఁగఁ జేయుఁ గావుత జటా♦శ్రేణీమిథోబంధరే
ఖావిశ్లేష మొనర్ప స్వర్ణది తరం♦గవ్యాజహస్తంబుచే
శీవిం జొన్పినదంతకంకతముమా♦డ్కిన్ స్మౌళి శేఁజల్వాడా
ల్పూవుం దాల్చినశంకరుం డెపుడు సం♦మోదం బెదం గ్రమ్మఁగన్. 3.

ఉ. స్నానజలంబు ధౌతవస♦నం బనులేపన మోగిరంబు దా
నే నెటఁ గూర్చి నాథు నెన♦యించునొ పెండిలికూఁతు రంచు సం
వ్యానముఁ బూని యవ్వరుని ♦ యవ్వ నటంచు నటించుభృంగిచం
దానకు నెచ్చెలుల్ నగిన ♦ నవ్వెడుశాంకరి మమ్ముఁ బ్రోవుతన్. ౪.

చం. అనుపమ మైనయాత్మచతు♦రానన రూఢికిఁ దోడు సత్యవ
ర్తనము మెఱుంగువెట్ట విబు♦ధప్రకరంబుల కెల్లఁ బెద్దయై
మనుమని నగ్గళాకలన♦మానితుఁ జేసిన సద్దయార్ద్రహృ
ద్వనరుహుఁడౌ మహామహుఁ బి♦తామహుని న్నుతియింతు నెంతయున్. ౫.

శా. శ్రీపూర్ణాకృతిముక్తిసౌధచతుర♦శ్రేణిస్ఫాటికస్తంభశో
భాపీఠీకృతశాతమన్యవశిలా♦భాస్వత్ఖురోద్యద్రజ
శ్శ్రీపేర్మిం బురుషార్థపాళి నిడ నా♦శ్రీధేనువాగీశ్వరీ
రూపం బూనితనర్చువాణి సమకూ♦ర్చు న్మాకు వాగున్నతుల్. ౬.

సీ. కలుము లీనోపఁడే ♦ కమలాప్తసుతరాజ్య, సంఘటనోపాయ♦చతురమంత్రి
యిష్టార్థము లొసంగఁ♦డే జానకీరాఘు, వాన్యోన్యకుశలవా♦ర్తైకదూత
చిరతరాయుర్వృద్ధిఁ ♦ జేయఁ జాలండె ల, క్ష్మణజీవదానభి♦షగ్వరుండు
కళల నీనేరఁడే ♦ ఘనమానిసంపూర్ణ, రామసభైకపౌ♦రాణికుండు

తే.గీ. పావనాకృతి శైవాంశ♦భవుఁడు శ్రీహ, రిస్వరూపుఁడు భావివి♦రించనుండు
నిరవధికకీర్తి యగునాంజ♦నేయమూర్తి, తత్ప్రసేవనములు జగ♦త్పావనములు. ౭.

సీ. ప్రవితతప్రత్యూహ♦పవమానగిళనదు, ర్వారతుండాజగ♦రంబువాఁడు
బహుళాంతరాయప♦ర్వతవినిర్భేదన, ప్రౌఢైకదంతవ♦జ్రంబువాఁడు
పటువిఘ్నగణతుష♦వ్రజసముద్ధూనన, ద్రాఘిష్ఠకర్ణశూ♦ర్పముఁ వాఁడు
ఘనతరాతంకపం♦కక్షాళనపటిష్ఠ, కటతలదానోద♦కంబువాఁడు

తే.గీ. భూరిపుష్కరపూత్కార♦వారికల్పి, తాసమయవర్షసిక్తరో♦హ్యద్రుమపత్య
కాతటోత్థాతకేళిసం♦ప్రీతివాఁడు, సిద్ధిగణనాథుఁ డిష్టాప్తిఁ♦జేయుఁ గాత. ౮.

మ. కవనాఖ్యేక్షువణంబు నాటి జగతిం ♦ గాండోన్నతిం బెంచి ప
ర్వవితానస్థితి సంఘటించి రసనం♦పన్మాధురీసాధురీ
తివిశేషంబు రసజ్ఞజాలమునకుం ♦ దెల్లంబుగాఁ గూర్చి గౌ
రవముం జెందినవారి భక్తిఁ దలఁతుం ♦ బ్రాచేతసవ్యాసులన్. ౯.

కం. నన్నయభరితమనోజ్ఞక, నన్నయభవ్యోక్తిగా నొ♦నర్చునుఁ గృపచే
నన్నయభయధృతిమతితో, నన్నయభట్టాదికవిజ♦నంబు నుతింతున్. ౧౦.

మ. తమకావ్యాదుల సత్కృతుల్ "గుకవినిం♦దం జేసి" యం చొక్కభా
గముఁ గల్పించి రకారణంబ యది ని♦ష్కారుణ్యమాత్సర్యభా
వమె కా కాఘను లుండకున్న నల దే♦వానాంప్రియశ్రేణి కె
ట్లమరుం గీర్తివిశేషపూర్తి యిలఁ గా♦వ్యాసారపూరోత్థమై. ౧౧.

కం. అని యిష్టదేవతావం, దనముఖకావ్యముఖలక్ష♦ణంబుల నెల్లం
బూనరించి యొద్దియే నొక, వనమాలిక్షేత్రమహిమ ♦ వర్ణించుటకై. ౧౨.

కం. ఊహల కనుఁగలిగాఁ గొ,తూహల మెద మెదల భక్తి♦దోహలహితసం
దోహలలితానుమతి న, త్సాహలసచ్ఛక్తిపూర్ణ♦తాహలహలికన్. ౧౩.

కం. ఏవానిం గృతిపతిఁగా, భావింతునొ యెట్టిదివ్య♦భవ్యక్షేత్ర
శ్రీ వర్ణ్యమొ యనియోజన, కావించుచునుండి యే నొ♦కానొకరజనిన్. ౧౪.

సీ. శ్రీజానకీదేవి ♦ చెలఁగువామాంకభా,గముతో నిరాబారి♦గమలతోడ
నాంజనేయాంజలి♦న్యస్తమాశస్తమా, పదముతో నధికసం♦మ్మదముతోడ
వెనుక సౌమిత్రి వ♦ట్టినయట్టిహురుమంజి, గొడుగుతో నపరంజి♦మడుఁగుతోడ
భరతశత్రుఘ్నులు ♦ సురటులూనినపార్శ్వ, యుగముతోఁ జిలునవ్వు♦ మొగముతోడఁ
తే.గీ. గరములు మొగుడ్చున్నపులతోఁ♦గపులతోడఁ, బ్రేమరసపూర్తిఁ బట్టాభి♦రామమూర్తి
పుష్పకాంతరవర్తియై♦పూర్వపుణ్య, కలన నామ్రోల నిలిచిన♦ట్టులు దలంచి. ౧౫.

చం. నిలిచినకౌసలేయుఁ గని ♦ నెమ్మది సమ్మద మిమ్మడింప సాఁ
గిలి ప్రణమిల్లి కొంతవడి♦కిం బులకించినమేనితోడ దో
యిలి నిటలంబునందు ఘటి♦యించి తదంచితచారుదివ్యరుం
గళమహనీయమూర్తిపద♦కంజములం దిలకించుచున్నెడన్. ౧౬.

మ. ఉపమాకాకృతిఁ బుష్పకంబును సుప♦ర్ణోర్వీధరశ్రీ సువ
ర్ణపరార్థ్యోన్నతపీఠబంధురసరః♦ప్రౌఢి స్తనూమత్కరా
బ్జపుటప్రోడము వేంకటాధిపతిదే♦వన్ రామచంద్రుండు నా
కపు డాదేశమురీతిఁ దోఁచె మును నే ♦ నాదేశముం గాంచుటన్. ౧౭.

కం. వెరవు న్వెలుఁగు న్వెలుపుం, దొరకొన నప్పుడు నతు ల్నొ♦తు ల్సేయఁగఁ జె
చ్చెరఁ గన్మొఱంగి యొటకే, నరిగెను శ్రీరామమూర్తి♦యనుచరయుతుఁడై. ౧౮.

క౦. అంతట జాగ్రదవస్థా,క్రాంతుఁడనై యుండు నపుడె♦ కనుపట్టె నితం
డెంతవిశదప్రసాద,స్వాంతము గలవాఁడొ యనఁ మ♦నతికుతుకముతోన్. ౧౯.

సీ. మద్వంశజుల దయా♦మతిమీఱ నాదినుండియుఁ బ్రోచె వారల♦నిష్ఠ గలరి
మత్ప్రితామహపితా♦మహు రామశాస్త్రిని, దోడఁబల్కుచుఁ గృతా♦ర్థునిఁగఁ జేసె
మత్ప్రపితామహు♦మహితు వేంకటకృష్ణ,శాస్త్రి నేలెను దద♦గ్బలకు మెచ్చి
మత్పితామహుఁ గాచె ♦ మహిని సీతారామ,శాస్త్రిఁ దత్సేవకు ♦ సంతసించి

తే.గీ. మజ్జనకు నాత్మబోధసం♦పజ్జనకునిఁ, గృప మనిచె మున్ను వేంకట♦కృష్ణశాస్త్రిఁ
దత్తదుపచారసంతుష్ట♦చిత్తుఁడగుట, నన్ను మన్నించె నిటులు ప్ర♦సన్నవృత్తి. ౨౦.

తే.గీ. అనుచు ముదితాంతరంగుఁడ ♦ నగుచు నిష్ట,దైవతం బగురఘుపతి♦ధ్యానవేళ
నాదివిధవావతారము♦ర్చావతార, మవలఁ జూపుట కేమి హే♦తువొ యటంచు.

క౦. మామూర్తిద్వయ మొక్కటి,గా మది భావింపు మనుట♦గా నెంచి కృతి
స్వామిని రాముని వర్ణ్య,శ్రీమహితుని వేంకటేశుఁ ♦ జేయఁదలఁపుతోన్. ౨౨.

తే.గీ. దేవభాషోదితంబు లాం♦ధ్రీకృతంబు, లైనసులభార్థపద్యము♦లగును దాన
నఖిలపఠనీయశైలిచే ♦ నలరు నందు,వలన వలనగువిఖ్యాతి ♦ కలుగు నంచు. ౨౩.

తే.గీ. బ్రహ్మకైవర్తనామపు♦రాణవిదిత
గరుడశైలఘనక్షేత్ర♦గురుమహత్త్వ
మును దెనుఁగొనర్పఁ గుతుకంబు ♦ మునుఁగొనంగ
మును కనుంగొన్న తద్ధామ♦మును దలంచి. ౨౪.

సీ. ఆసమున్నతశైల♦భాసమానా సమ,ప్రాసాదమంటప♦ప్రాంగణంబు
నాపావనగ్రావ♦సోపానపార్శ్వప్ర,దీపావళీస్ఫుర♦ద్విభ్రమంబు
నారామణీయక♦స్ఫారారామలోపత్య,కారామతులసీసు♦సౌరభంబు
నామేఘమేచక♦శ్రీమేదురామేయ, కోమలస్వామితే♦జోమహత్త్వ

తే.గీ మాపురంబాసరంబార♦థావతంస, మామహాతైర్థికులు నాయు♦పాయనంబు
లామహోత్సవ మాభోగ♦మాప్రసాద, మామహాలక్ష్మిఁ గనినట్టు♦లపుడుదోఁప.

చ౦. ఇలఁ గలమానవావళి క♦భీష్టదుఁడై సులభప్రసాదుఁడై
కలియుగమందుఁ దోడఁబలు♦కం దగువేలుపు వేంకటేశుఁ డ
బ్బలితపుదైవతంబు నిలు♦వం జెలువం బగు గారుడాద్రికి
న్నెల వుపమాక తన్మహిమ ♦ నెక్కొనుగాధ లభింపఁ గోరుచోన్, ౨౬.

సీ. ద్వైతమతాచార♦తత్త్వరహస్యజ్ఞుఁ, డఖిలపురాణేతి♦హాసవిదుఁడు
దేవతాబ్రాహ్మణా♦తిథిపూజనాసక్తుఁ, డలిపిరాలాన్వవా♦యాబ్ధిచంద్రుఁ
డమితతీర్థక్షేత్ర♦యాత్రాతిమాత్రప, విత్రగాత్రుఁడు బుధ♦స్తోత్రపాత్రుఁ
డనఘుఁడు నిత్యస♦త్యవచఃప్రచారుండు, నగులక్ష్మణార్యస♦మాహ్వయుండు
తే.గీ. స్పష్టవర్ణసమిష్టిగా♦వ్రాసికొనిన, సంస్కృతగ్రంథము నొసంగె ♦ సంతసమునఁ
గరుడగిరిశేఖరాధ్యుఁ డీ♦కృరణిఁ గరుణ, వృద్ధవిప్రాకృతిని వచ్చి♦యిడె ననంగ.

కం. దానిం గొని చదువుకొనం, గా నింద్రజయంబు ముఖ్య♦గాథగఁ దోఁచెన్
గానమహేంద్రవిజయ మని, దీనికిఁ బే రిడుట మంచి♦ది కదా యనుచున్.

చం. అదనులఁ దైవతావళి కు♦దగ్రముగాఁ గృప భక్తపాళిపై
నొదవిన సజ్జనాకృతుల ♦ నొక్కొకచోఁ బొడసూపు నంచు న
భ్యుదయపరంపరాప్తి కిది ♦ యొ ప్పగుసూచక మంచు నెంచికొం
చెద ముదమంది రామవిభు ♦ నిక్కృతికిం బతిఁ జేయువాఁడనై. ౨౯.

కం. రామకరుణాత్తవృద్ధి, క్షేమకళాభోగభోగ♦కృతికృతికీర్తి
స్తోమకమనీయవైభవ, మామకవంశావళీక్ర♦మం బెఱిఁగింతున్. 30.

కవివంశావతారవర్ణనము.

సీ. బ్రహ్మర్షులకు నైన♦వాఙ్మనసాతీత, మగుచు నగోచరం♦బైన దెద్ది
యాద్యంతశూన్యమై ♦ యఖిలంబుఁ దానయ్యుఁ,దన కఖిలముగాక ♦ తనరు నెద్ది
దిక్కాలములకు భే♦దింప కవిచ్ఛిన్న,ముగ నిత్యసత్యమై ♦ నెగడు నెద్ది
సంతతాఖండసు♦స్వప్రకాశకమహో,జ్జ్యోతిస్స్వరూపమై ♦ యొప్పు నెద్ది
తే.గీ. యట్టి శ్రీశబలబ్రహ్మ♦మైనయట్టి, యాదినారాయణుని నాభి♦యందు ముందు
పొందుగఁ దదీయసంకల్ప♦మున సిసృక్ష, పరఁగ సరగఁ జతుర్ముఖ♦బ్రహ్మ వొడమె.

కం. ఆవనజాతప్రభవుని, పావనమూర్త్యంతరములు ♦ ప్రభవించిరి లో
కావనసక్తులు నమదు, జ్జీవనశక్తులు సుతు ల్వ♦సిష్ఠప్రభృతుల్. 3౨.

తే.గీ. పరమపావనదివ్యత♦పఃప్రపూర్తి, శిష్టముష్టింపచవ్రజ♦శ్రేష్ఠమూర్తి
యాత్మవిద్యావరిష్ఠుఁడౌ♦నవ్వసిష్ఠు,గోత్రమునఁ బుట్టెఁ గౌండిన్య♦గోత్రమౌని. 33

కం. రెండవశశిఖండశిరో,మండనుఁ డన సర్వమాని♦మండలమణిమా
ర్తాండద్యుతి గౌండిన్యుఁ డ,ఖండతపశ్శ్రీప్రభావ♦ఖనియై తనరెన్. 3౪.

శా. లోకస్తుత్యుఁడు శాంతిదాంతినిధి సు•శ్లోకుండు నైనట్టియా
శ్రీకౌండిన్యమహామునీంద్రుని తప•శ్శ్రీగౌరవం బెట్టిదో
లోకంబం దితరర్షిగోత్రు లాకపా•లుం బోలు తద్గోత్రజుల్
ప్రాకట్యంబునఁ గావ్యకర్తలు బుధ•శ్లాఘ్యుల్ గలా రెన్నఁగన్. ౩౫.

కం. ఆకౌండిన్యసగోత్రుల, నేకులు గల రిల రమాస•మిద్ధకటాక్ష
శ్రీకలితలలితకవితా, ప్రాకటనైపుణ్యపుణ్య•పరిపాకమతుల్. ౩౬.

కం. అందు మతత్రయభూమీ, బృందారకబృందములను • వెలసిరి స్మార్తుల్
గొందఱు వా రిరుతెఱఁగుల, నొందిరి వైదికులునా ని•యోగులు నాఁగన్. ౩౭.

ఉ. అందుఁ ద్రిలింగవైదికబు•ధాగ్ర్యకుటుంబజనాగ్రగణ్యరీ
తిం దగుఁ బాండితిం గనిన•రీవుల దేవులపల్లివంశ మె
వ్వం దనశాన్వు ముత్తెముల•పోఁడిమి వృత్తవిశుద్ధమై గుణా
స్పందగతిం దనర్చి మహీ•పత్యుపకంఠవిభూషణంబుగాన్. ౩౮.

కం. ఆదేవులపల్ల్యన్వయ, యాదోనిధిపూర్ణచంద్రు • లగువిద్వాంసుల్
వేదంబుల శాస్త్రంబుల, వాదంబుల నెదురులేని•వారలు గారే. ౩౯.

కం. ధరఁ గొంద ఱందు సీతా, వరపదసేవనవిధాన•పావనులు గరం
బరయం గొందఱు లక్ష్మీ, నరసింహపదాబ్జసేవ•నప్రహ్లాదుల్. ౪౦.

మ. సముదంచద్గతిఁ దత్కుటుంబములు కృ•ష్ణాగౌతమీమధ్యభా
గమునం దాగిరిపల్లినామకమహా•గ్రామాగ్రహారంబు ము
న్నమరన్ స్వప్రతిభావిశేషముల క•త్యానందుఁడై పాదుశా
యమరం బిచ్చుట నచ్చట న్నిలచె ని•త్యం బైనకాణాచిగాన్. ౪౧.

ఉ. వారలలోన రామపద•పంకజభక్తినిరంకుశప్రభా
తారభటీప్రభూతపటి•మాసమమంజులవాక్ప్రసంగవి
ద్యారమణీయకీర్తిసము•దారుఁడు వేంకట ధీరుఁ డెంతయుం
గూరిమి నిల్చెఁ జామరల•కోట పురిం దదధీశు కోరికన్. ౪౨.

తే.గీ. అప్పుడప్పుడు వారల•యందు మఱియుఁ, గొందఱలమండపేటయుఁ•గోరుమిల్లి
మొదలుగలయూళ్లఁ గాఁపురం•బుగ వసించి, రచ్చటచ్చటివిభులసం•ప్రార్థనముల.

కం. దేవులపల్లికులాగ్రణి, యావేంకటసూరిమణి బు•ధావళిమదినం
భావింప మించుప్రతిభం, గావించెం గావ్యనాట•కము లమితముగాన్. ౪౪.

తే.గీ. సప్తగోదావరాంతర•జనపదమున, నెందు షడ్దర్శనీపార•దృశ్వుఁ డైన
యతనిసిద్ధాంతసాంప్ర•దాయంబె కాని, పరమతోదితరాద్ధాంత•ఫణితి గలదె. ౪౫.

కం. అతనికి స్వప్రతిబింబ, ప్రతిముఁడు ప్రతిభావిశేష•వాచస్పతి యా
సుతుఁడు జగన్నాథార్యుఁడు, ప్రతతయశస్కుఁడు జనించె•వంశకరుండై. ౪౬.

శా. సాధుస్తుత్యచరిత్రుఁ డర్కసమతే•జస్కుండు సర్వావనీ
నాథానీకసభాప్రపూజ్యుఁడు జగ•న్నాథాభిధానార్యుఁ డం
బోధిస్ఫారతరంగరంగదురువి•స్ఫూర్జద్వచస్సంగునిం
గాధా బోధనశాలి వేంకటబుధుం • గాంచెం దనూజోత్తమున్. ౪౭.

కం. ఆవేంకటబుధమణి గనె, ధీవాచాజితబృహస్ప•తి భుజంగపతి
శ్రీవృతుల రామకృతిఘనుఁ డౌవేంకటరామశాస్త్రి•యనునందనులన్. ౪౮.

తే.గీ. అగ్రజుం డొప్పె సకలశా•స్త్రార్థవేది, సేతుశీతాచలాంతర•ఖ్యాతచరితుఁ
డఖిలసర్వంసహాధీశ్వ•రార్చితుండు, కీర్తిలసితుండు శ్రీరామ•కృతివరుండు. ౪౯.

తే.గీ. అతఁ డెలమి మైలవరపువం•శాబ్ధిచంద్రుఁ, డగుచు విఖ్యాతిఁ గనువేంక•టావధాని
పుత్రికామణి ధర్మక•ళత్రముగను, గొనియె సీతాంబసకల సద్గుణకదంబ. ౫౦.

సీ. మును ధారిణి జనించి • జనకాన్వవాయంబుఁ, బరమపవిత్రమై • పరఁగఁ జేసి
పిదప శ్రీరామసా•ధ్వీరత్నమై మించి, యినవంశమున కెల్ల • ఘనతఁ దెచ్చి
భర్తతోడను మహా•వనవర్తన మొనర్చి, సకలదోషాటనా•శము ఘటించి
భాస్వత్సుతాదికు • ల్భక్తిసంయుక్తులై, పరిచర్య సేయ సం•పదలఁ బొదలి

తే.గీ. యార యీసతి నామంబు•సార్థకముగఁ, దనరె ననుచును జనులచే•వినుతిఁ గాంచె
ముఖవినిందితహిమధామ•నిఖిలభాగ్య, ధామ సీతాభిధానకాం•తాలలామ. ౫౧.

ఉ. భాసురకీర్తియై విబుధ•వర్గనుతుం డగురామమూర్తి సీ
తాసతిఁ బెండ్లియాడి వసు•ధ న్విలసిల్లినకైవడి న్జగ
ద్భాసురకీర్తియై విబుధ•వర్గనుతుం డగురామశాస్త్రి సీ
తాసతిఁ బెండ్లియాడి వసు•ధ న్విలసిల్లెను ధర్మశాలియై. ౫౨.

సీ. తనదు రామాహ్వయం♦బున కనుగుణిగాఁగ, సీతాపతీశుఁడై ♦ చెలఁగె నెవఁడు
తనదు సర్వజ్ఞత్వ♦మున కనుకృతిగాఁగఁ, గామాదివిజయంబుఁ♦గాంచె నెవఁడు
తనచతురాస్యత్వ♦మునకు సమంబుగా, సరసవాక్సంగతిఁ ♦ బరఁగె నెవఁడు
తనదు సూర్యాత్మజ♦త్వమునకు సరిగాఁగ, ధర్మప్రతీతిచేఁ♦దనరె నెవ్వఁ
తే గీ. డతఁడు నుతిఁజెంది జగతియం♦దలరెఁ గీర్తి, ఘనమహీపతి జగపతి♦గజపతీంద్ర
వరసభాస్థానపాండిత్య♦పదనిరూఢి, భాసురుం డైనరామభూ♦మీసురుండు. ౫౩.

చం. నిజపదమూలదత్తకృతి♦నిత్యకృతోత్తమతారకాఖ్యమం
త్రజపములం బ్రతుష్టుఁ డగు♦రామునిచే వర మాతఁ డాత్మవం
శజులకునై కొనెన్ నిగమ♦శాస్త్రపురాణరహస్యతత్త్వవి
త్త్వజనక మాతదంఘ్రియుగ♦భక్తివిశేషము శాశ్వతంబుగాన్. ౫౪.

చం. అతనికిఁ బూసపాటికుల♦జాగ్రణియుం గవితారసజ్ఞుఁడుం
బ్రతతయశుండు నౌవిజయ♦రామనృపాలవరుండు గౌరవాం
చితమతి రాజధానిదరి♦సీము నొసగెను సర్వసస్యశా
శ్వతఫలసారమౌ వెలగ♦వాడసమాఖ్యమహాగ్రహారమున్. ౫౫

కం. ఆతని సోదరుఁ డగుచు మ,హీతలమున వెలసె లసద♦హీనవచోవి
ఖ్యాతుఁడు వేంకటరామసు,ధీతిలకము సర్వదేశ♦దివ్యద్యశుఁడై. ౫౬.

తరల. జనకజాధిపపాదపంకజ♦షట్పదాయితమానసుం
డనుపమానకళాధురంధరుఁ ♦ డగ్నిసన్నిభతేజుఁడున్
ఘనుఁడు వేంకటరామసూరి వి♦ఖండితాంతరవైరియై
వినుతిఁజెందెను లోకమందు న♦వీనపాండితి దండినాన్. ౫౭.

కం. ఆతఁడు మృదుసంగీత ఖ్యాతిని సాహితికళాచ♦కాచక్రి నఖిల
జ్ఞాతలనేతలచేత న,హా తగుగౌరవముఁ గను స♦భాంగణములలోన్. ౫౮.

ఆ. వె. అతఁడు సుకృతినిరఘుఁ ♦ డతివగాఁ గొనెఁ గోట
మర్తిహనుమదార్య♦మణికుమారి
సత్యసుమతిని రఘు♦పత్యంబ యను పేరఁ
దగువధూటి సకల♦సుగుణపేటి. ౫౯.

కం. వారితనయుఁ డలరారెన, వారితనయుఁ డార్తినుతి♦ప్రాజ్ఞ్యగనానా
సూరిహితకారి బ్రహ్మన, సూరి దశాస్యారి♦భక్తిసుశ్రీయుక్తమతిన్. ౬౦.

చం. నవరసభవ్యకావ్యరచ♦నారుచిరప్రచురస్ఫురద్వచో
నివహుని రామనామజప♦నిర్మలధర్మలసత్ప్రవర్తనా
ర్జవలసమానమానసుని♦రావు మహీపతి రాయ భూపతి
ప్రవరగురుత్వభాసురుని♦బ్రహ్మనభూవరు డెన్నశక్యమే. ౬౧.

కం. బాపన దీనజనార్తిం, బాప నరాధీశు కీర్తి గృ♦పాపతి నెసఁగుం
గోపనయేతరగతులకుఁ, గోపనఁ దగునా నెడపి♦గురుభావమునన్. ౬౨.

కం. తారావళిఁగృతిఁగొని యా, త్మారమణుం డతని కొసఁగె♦మాన్యక్షేత్రం
బారూఢి భక్తి మదిఁ జెలు, వారఁ బగర్దీనుపాలె♦మను గ్రామమునన్. ౬౩.

తే.గీ. అతని జ్యేష్ఠపితృవ్యుఁ డై♦నట్టిరామ
సూరి దత్పతి సీతాంబ♦సుగుణఁ గోరి
రామచంద్రాంఘ్రిపూజన♦వ్రతనిరూఢిఁ,
బెంపుఁగనుచుండి తత్కృపా♦విలసనమున, ౬౪.

తే.గీ. తనయు వేంకటకృష్ణాఖ్యుఁ♦గనిరి పిదప
రామసూరియు నఖిలగా♦ర్హస్థ్యసుఖము
గని తురీయాశ్రమంబున♦ఘనతఁ గాంచి
పరఁగె ధారిణి శ్రీశివ♦స్వామి యనఁగ. ౬౫.

కం. తత్పుత్రుఁడు సర్వమహీ, భృత్పూజితపదుఁడు సదయ♦హృదయుండు గళా
విత్పతి రఘుపతిసేవా, తత్పరమతి కృష్ణకృతి ను♦తస్థితిఁ దనరెన్. ౬౬.

శా. జోహారు ల్గదియింతు రాతనికి శి♦ష్యు ల్దేశదేశాగతుల్
సాహిత్యోన్నతి శాస్త్రపద్ధతిని బ్ర♦జ్ఞాశాలులై ఘట్టసం
దేహాపేతమనస్కులై భువిఁ బ్రసి♦ద్ధిం జెంది విద్వాంసులై
యోహో వేంకటకృష్ణశాస్త్రిమణివి♦ద్యాప్రౌఢి సామాన్యమే. ౬౭.

గీ. ఆతఁ డప్పలపురుషోత్త♦మాభిధప్ర
సిద్ధకార్తాంతికావళీ♦శేఖరునకు

గానబు గారాపుఁగూఁతురై ♦ కొమరు మిగులు
దాని వేంకటలక్ష్మి నుద్వాహ మయ్యె. ౭౮.

మ. కృపకుం జోటు సుమంగళీత్వమునకుం ♦ గేహంబు సర్వజ్ఞనా
నిపుణత్వంబున కాటపట్టు సుగుణానీకంబు శోభిల్లు చో
క్కపుసద్మంబు పతివ్రతాత్వమునకుం ♦ గాణాచి వీక్షింప ము
ర్వి పయి న్వేంకటలక్ష్మి జో డగుపురంధ్రీలోకచూడామణిన్. ౭౯.

మ. జననం బందిరి వారి కార్యులు తనూజన్ముల్ త్రిమూర్తుల్ వలెన్
ఘనవిద్యానిధి రామశాస్త్రియును లోకఖ్యాతశాస్త్రప్రవ
ర్ధనుఁ డౌ వేంకట రామశాస్త్రియును సీతారామసేవైకన
ర్తనసంలబ్ధకళావిశేషుఁ డగుసీతారామ విద్వాంసుఁడున్. ౮౦.

కం. ఆముప్పురిలో నగ్రజుఁ, డాముకుఁ కంఠగురుతరుసమామలకీర్తి
స్తోమపిశదీకృతాఖిల భూమండలుఁ డగుచు రాము బుధవరుఁ డలరెన్. ౮౧

సీ. రచియించె నెవ్వాఁడు ♦ రమ్యచంపూప్రబంధము రామచంద్రోదయా సనాని
ఘటియించె నెవ్వాఁడు ♦ కవిదలంకారశాస్త్రము పరాసాహితీదర్పణంబు
వచియించె నెవ్వాఁడు ♦ బాలభాగవతాఖ్యఁ దనరారుమృదుకావ్యమునకు వ్యాఖ్య
నొనరించె నెవ్వాఁడు ♦ ఘనతరధ్వనిభావ, నవరసంబులఁ బెక్కు నాటకము ల
తే గీ. నాతని నుతింపఁ దరమె రాజాధిరాజ, రావు వేంకటనీలాద్రిరాయలబ్ధ
సరసతరసాహితీసారచక్రవర్తి, బిరుదపరికరుఁ డలరామవిబుధవరుఁడు

కం. అతనికి వేరొకనామము, పతిపే రనిసీతమాంబ ♦ పలుకమిచే నం
చితమగు ముద్దులపేరై, క్షితి బుచ్చయశాస్త్రి నాఁగఁ ♦ జెలఁగుచు నుండెన్. ౮౩.

మ. ఘనుఁ డాబుచ్చయశాస్త్రి ధర్మగృహిణిం ♦ గాఁ గైకొనెం బ్రీతి ను
ర్విని విద్యానిలయంబనాఁ దనరు నవ్విద్వత్తాల లక్ష్మీనృసిం
హునిపుత్రి న్నరసాంబ వక్త్రతులనా ♦ ప్రోద్యన్నిశానాథబిం
బను సత్కీర్తికదంబ బింబఫలసంబంధాగ్ర్యదంతాంబరన్. ౮౪.

సీ. అఖిలదేశికసమూహారథాంగనిత్యభా, సురసూర్యమండలి ♦ నరసమాంబ
నిఖిలదీనవ్రజానీకచాతకచయా, విరతకాదంబిని ♦ నరసమాంబ

సర్వబాంధవపిక♦జాలసాంతత్యకాం, తవసంత వేళ యా♦నరసమాంబ
సకలయాచకచకో♦రకనిరంతరవిభా, స్వరచంద్రరేఖ యా♦నరసమాంబ
తే.గీ. నాథసేవావలంబ యా♦నరసమాంబ, పరమసుగుణకదంబ యా♦నరసమాంబ
నయనియుక్తకుటుంబ యా♦నరసమాంబ, నరసమాజస్తవాలంబ♦నరసమాంబ.

కం. ఆబుచ్చయశాస్త్రికి సుతు, లై బహుశాస్త్రాగమజ్ఞు♦లై వేంకట భూ
మీబుధుఁడుఁ గృష్ణశాస్త్రియు, నాఁ బొడమిరి మువురు లక్ష్మ♦ణమసీషియు నాఁగ.

కం. ఆమువ్వరిలో నవరజుఁ, డై మెఱసెను లక్ష్మణార్యుఁ♦ డవనీతనయా
స్వామిపదాబ్జయుగధ్యా, నామలమతి జగతిఁ బ్రశ♦స్తామితయశుఁడై. ౨౬.

వ. అందగ్రజుండు. ౨౭.

ఉ. వేంకటరాయశాస్త్రి పృథి♦వీతనయాహృదయాధినాథప
త్పంకరుహద్వయూపచితి♦వైభవజాతసమగ్ర సాహితీ
సంకలితప్రగల్భసువ♦చస్కు మనోజ్ఞయశస్కు రూపమీ
నాంకు విఖ్యాతశంకుఁ దర♦మా నుతియింపఁగ నేరి కేనియుగ్. ౨౮.

ఆ.వె. వినుతసుగుణశాలి ♦ వేంకటరాయార్య, పౌళి మాళిహాళి ♦ నాలిగాఁగఁ
బేర్మిచే వరించె ♦ విఠ్ఠాలకృష్ణాఖ్య, సుతను దిమ్మమాఖ్యఁ ♦ దతసమాఖ్య. ౩౦.

చం. అతఁ సహోదరుం డలర ♦ నాసుగయూఽద్రిహిమాచలాంతర
క్షితితలవర్తిశేషనృప♦శేఖరభవ్యసభాంతరాళసం
స్థితపరవిద్వదోఘకరి♦సింహము వేంకటకృష్ణసూరి స
న్నుతగుణహారి శిష్యజన♦తోషణకారి యశోనుసారియై. ౩౧.

కం. ఆవేంకటకృష్ణాఖ్యో, ర్వివిబుధుఁడు పతిసమాఖ్య♦వేంకటలక్ష్మీ
దేవి వచింపమిఁ దమ్మన, కోవిదుఁ డను వేరు పేరఁ ♦ గొమరొందె భువిన్. ౩౨.

సీ. సంతతాంతేవాసి♦చింతితవిద్యాస, మృద్ధిక్రియాహయ♦గ్రీవమూర్తి
దినదినశ్రీరామ♦దేవసేవాభినం, దితమనస్స్ఫురణాంజ♦నేయమూర్తి
నిత్యసూనృతభాష♦ణాత్యంతతాత్పర్య, సాంద్రవర్తనహరి♦శ్చంద్రమూర్తి
సతతదీనావన♦వ్రతమహాకారుణ్య, విభవసంపూర్ణతా♦విష్ణుమూర్తి
తే.గీ. వఱలె హరిదంతకరిదంత♦వలయకాంత, మహితకలధౌతకటరాయ♦మానకీర్తి
నయగుణస్ఫూర్తి తమ్మన♦నామధేయ, సకలపండితమండలీ♦చక్రవర్తి. ౩౩.

కం. చెన్నలరుబుద్ధి గురు మిం, చెన్నలరుచి నెంచె రూపు • సిరి మే లని త
మ్మన్న నల విబుధు లెల్లను, మన్ననలను మెచ్చి నిచ్చ • మునిచెద రెలమిన్. ౮౪.

చం. ఘనుఁ డతఁ డింద్రకంటికుల • కంధిసుధాకరుఁ డైనకొండయా
ఖ్యునకును బాపనమ్మకును • గూర్మికుమారిక యైనబుచ్చమా
ఖ్యను హరిదంతదంతురిత • కాంతసుధాకరకాంతసత్సమా
ఖ్యను వరియించెఁ బంచశర • ఘస్మరుఁ డద్రికుమారి కైవడిన్. ౮౫.

సీ. స్ఫూర్జితక్షాంతివి • స్ఫూర్తిచే సర్వంసహాదేవితోడ సా • మ్యము వహించుఁ
బరమపాతివ్రత్య • గరిమచేత నరుంధతీసతితోడ మా • దిరి వహించు
బహుభోగభాగ్యసం • పదచేత నిందిరా,సుందరీమణితోడ • జోకగాంచు
ఘనతరసౌభాగ్య • కలనచే భూమిభృ,త్పతికుమారికతోడ • జత వహించు
తే.గీ. నహహ యీసాధ్వి కెనయైన • యట్టివారి, నెందులను గాంచమని యెన్న • నెసఁగె నవని
నసమసుగుణకదంబ కృ • పావలంబ, పూర్ణతరసత్కుటుంబ శ్రీ • బుచ్చమాంబ.

కం. సుతు లాదంపతుల కయా, న్వితులై బుచ్చయ్యశాస్త్రి • వేంకటరామ
క్షితిసురవర్యుఁడుఁ బొడమిరి, మతిమంతులు కీర్తిపూ ర్తి • మగ్నదిగంతుల్. ౮౭.

కం. వా రిరువురిలో జ్యేష్ఠుఁడు, శ్రీరామునమర్చనాగ • రిష్ఠుఁడు సుగుణ
వారశ్రేష్ఠుఁడు బుచ్చయ, సూరివరిష్ఠుండు దనరె • సుస్థిరకీర్తిన్. ౮౮.

సీ. ఏయార్యవర్యుండు • గాయత్రితోఁ గూడ, నధ్యయన మొనర్చె • నాగమములు
నేపండితుఁడు పది • యేండ్లయీడుననువ,ర్ణించె నలపంచ • కావ్యములను
నేసూరి పదియారెం • డేండ్లవాఁడై కనె, నాటకాలంకార • పాటవంబు
నేకోవిదుండు పదా • రేండ్ల ప్రాంతమ్మునఁ, జదివె శబ్ద న్యాయ • శాస్త్రయోగము.
తే.గీ. నేవిచక్షణమణి పూర్ణ • యౌవనమున
నాంధ్రభాషామహారహ • స్యంబు లెఱిఁగె
నతని వినుతింపఁ దరమె ది • గంతకాంత
సద్యశస్సాంద్రు బుచ్చయ • శాస్త్రిచంద్రు. ౮౯.

ఉ. నిచ్చలు రామనామజప • నిష్ఠ సమాశ్రితశిష్యకోటికి
న్మెచ్చుగ విద్యలం గఱపు • నేరుపుల న్గురువృద్ధసేవల

స్వచ్చరిత్రప్రభూతసుయ◆శంబుల నెల్లధరాతలంబున
న్బుచ్చయశాస్త్రి సాటి యగు◆పూరుషు లందు రె యందు రందఱున్. ౯౦.

మ. ప్రకటగ్రంథవిదుండు బుచ్చయసుధీం◆ద్రశ్రేష్ఠుఁ డావింజమూ
రికులేంద్రుం డగువేంకటేశబుధుపు◆త్రీరత్న మాసుబ్బమన్
సకలస్త్రీజనతాశిరోమణి సమం◆చన్మంజువాగ్ధోరణి
న్వికచాంభోజదళాక్షిఁ బత్నిఁగ మహా◆ప్రేమంబుచేఁ గైకొనెన్. ౯౧.

చం. అతని సహోదరుండు తన◆రారె నిరంతరరామనామసం
స్మృతిపరిపూతచిత్తుఁడయి ◆ మేదిని వేంకటరామశాస్త్రి య
ప్రతిమవిహాయితప్రచుర◆రావుకులేశ్వర రామరాణ్మహీ
పతి కరుణాకటాక్షసము◆పాత్తబహూకృతియై కృతీశుఁడై. ౯౨.

కం. ఆవేంకటరామార్యుఁడు, శ్రీవంగలవంశవరనృ◆సింహాహ్వయసం
ఖ్యావన్మణిసుత లక్ష్మీదేవి న్వరియించెఁ గులస◆తీమణి గాఁగన్. ౯౩.

ఆ. సత్సతీసమాజ◆సంశ్లాఘ్యమానపా,వనపతివ్రతాత్వ◆భాసమాన
యగుచు గణుతిఁ గాంచె ◆ జగతి లక్ష్మీదేవి, సాటి బోటు లెల్ల◆మేటి యనఁగ. ౯౪.

కం. ధరణీకుమారికావర, కరుణాస్ఫురణాభివృద్ధ◆కాంక్షితుఁ డాయి
ర్వురకుం దనూభవుండై, ధర శంకరరామశాస్త్రి◆తనరారె నొగిన్. ౯౫.

కం. అతఁ డతివగ వరియించె, న్వితతశ్రీవింజమూరి ◆ వేంకట రామ
క్షితిసురవర్యుని కూరిమి, సుత వేంకటరమణమాంబ ◆ సుగుణకదంబన్. ౯౬.

కం. అతనికి వేంకట రామయ, సుతుఁడెసఁగుచున్నవాఁడు◆సుగుణాన్వితుఁడై
క్షితిజాధినాథకరుణో, న్నత విద్యాయుర్యశోధ◆నశ్రీయుతుఁడై. ౯౭.

ఉ. ఆతని తాత తాత యయి ◆ ఖ్యాతివహించినరామశాస్త్రికిం
బ్రీతిఁ దనర్చు తమ్ముఁడయి ◆ వేంకటరామసుధీవరుండు భూ
మీతనయాధినాయకస◆మిద్ధకృపాసముపాత్తసర్వఖ
ర్వేతరశాస్త్రకౌశలస◆మేతుఁ డనం దనరారె ధారిణిన్. ౯౮.

శా. తర్కవ్యాకరణాదిశాస్త్రములు సి◆ద్ధాంతంబు సందేహసం
పర్కం బించుక రాక యుండ జగతిం◆బ్రఖ్యాతి యాతారకేం

ద్వర్థం బైతనరారఁగాఁ దెలిపి శిష్యశ్రేణికి న్నిత్యముం
గోర్కు ల్వేంకటరామకోవిదుఁ డొసంగుం గూర్మి వాటిల్లఁగన్. ౯౯.

మ. అతఁ డార్యాగ్రణి వింజమూరికులజుండై యొప్పు లక్ష్మీశుఁడన్
క్షితిదేవోత్తము కూర్మికూఁతు సుగుణశ్రీసంవిధాన న్మహా
యతకీర్తిప్రతిభాసమాన రఘుసత్యంబాభిదాన న్సమం
చితరాగంబున ధర్మపత్నిగ వరించె న్శౌరి లక్ష్మిన్వలెన్. ౧౦౦.

మ. అఘవిధ్వంసనహేతుసువ్రతవిధానాసక్తి లోకప్రియా
లఘుసత్యోక్తి హరిత్సమూహపరివేల్లత్కీర్తియు న్సర్వభూ
తఘృణాస్ఫూర్తి నితాంతశాంతియును నిత్యక్షాంతియుం జూడ నా
రఘుసత్యంబకుఁగాక యన్యల కిలం బ్రాపించునే యేరికిన్. ౧౦౧.

కం. తనయుఁడు వారికి సమధిగతనయుఁడు జనియించె రూపతారుణ్యరమా
తనయుండు కృష్ణవిబుధుం, డనిశముఁ దనయశము దిశల నసదృశతఁ దగన్.

గీ. సరసవిద్యల గురువుల సరస నేర్చి
నిర్మితిగఁ గావ్యనాటకనిర్మితిఁ గని
రాజు లర్చింప బహుశిష్యరాజు లలర
మహితగతిఁ గృష్ణబుధుఁ డొప్పె మహితలమున. ౧౦౩.

ఉ. అర్కనిభుండు కృష్ణబుధుఁ డాతఁడు రాజసభాంతరంబులం
గర్కశతర్కశబ్దము లఖండతరంబుగ వ్యాహరించుచో
శర్కర లట్లు దోఁచు మృదుసాహితివాక్యము లుచ్చరించుచో
శర్కర లట్లు దోఁచును రసజ్ఞరసజ్ఞలచంద మెట్టిదో. ౧౦౪.

ఉ. నిర్జితవైరియూథుఁ డవనీసురనాథుఁడు కృష్ణకోవిదుం
డార్జవ మొప్ప భూవరసభావళి శాస్త్రములం బ్రసంగము
ల్వార్జనురుద్భవాండచయభాండవిఖండనలీలఁ జేయుచో
స్ఫూర్జితగర్జితస్ఫురణముం బచరించుచు మించు నెంచఁగన్. ౧౦౫.

కం. కిరణవిభా స్వరుణవిభా,స్ఫురణ దగం గృష్ణశాస్త్రి భువిఁ దనకు మహీ
వరజనతాదరము నత, స్థిరఘనతాప్రాపణముఁ బ్రసిద్ధి ఘటింపన్. ౧౦౬.

సీ. తనదువ్యాఖ్యాక్రియా♦దక్షత విశ్వగు, ణాదర్శకావ్యస♦ద్వ్యాఖ్య వలుకఁ
దనఘనపాండితీ♦దార్ఢ్యంబు దర్కసా, రం బునాఁ దనరుగ్రం♦థంబు నుడువఁ
దనసరసప్రబం♦ధనిబంధనంబుసా, హితిసార మనుమహా♦కృతియె తెలుపఁ
దనసర్వవిద్యాప్ర♦దానైకతానత, శిష్యప్రశిష్యగో♦ష్ఠియె వచింప
తే.గీ. నలరు శ్రీరామచంద్రపా♦దారవింద, యుగళసంసేవనప్రాప్త♦సుగమశాస్త్ర
సారసారస్యసరణిప్ర♦శస్తమధుర, మృదువచనపాళి కృష్ణశా♦స్త్రిం దమాళి. ౧౦౪

గీ. పృథులగుణశాలితయును స♦ద్వృత్తతయును విమలకాంతియుఁ గనరను♦ర్వీసురాగ్ర
గణ్యుఁ డగుకృష్ణశాస్త్రి వి♦ఖ్యాతిఁ గాంచె, లలితగతి వంశముక్తాఫ♦లం బనంగ. ౧౦౫

మ. శ్రితవిద్యార్థిజనప్రతోషణహయ♦గ్రీవుఁ డు కృష్ణార్యుఁ డా
యనకీర్తిస్థిరవెల్లకన్నికులజుం♦డౌ సూర్యనారాయణ
క్షితిదేవోత్తముపుత్రి సన్నుతగుణ♦శ్రేణి న్మహాలక్ష్మి సం
తసమోదంబున [illegible]ందుఁ బాలుపా♦దం బత్నిఁగాఁ గైకొనెన్. ౧౦౬.

సీ. [illegible]ంత [illegible]ంబునా♦శాంతసంసర్గసం, క్రాంతభృంగాయిత♦స్వాంత యగుచు
సంతతగురుజన♦సంతోషసంధాయి, శాంతతాదిగుణని♦శాంత యగుచు
సంతానభూజల♦తాంతకాంతిస్ఫుటా, నంతకీర్త్యుజ్జ్వలా♦శాంత యగుచు
స్వాంతరాఖిలసతీ♦సంతతిప్రతిదినా, త్యంతసమ్మానితో♦దంత యగుచు

గీ. మఱి కృతాసేతుకాశికా♦మధ్యసంస్థ, సకలపుణ్యనదీక్షేత్ర♦నికరయాత్ర
యుభయగోత్రపవిత్రశ్రీ♦శుభచరిత్ర, యైమహాలక్ష్మి తనరారె♦నారగోత్ర. ౧౧౦.

శా. స్త్రీవాసాఖిలభామినీజనవతం♦సం బౌమహాలక్ష్మియం
దావిద్వజ్జనతాశిరోమణి సము♦ద్యద్భాగ్యసౌభాగ్యస
ద్ధీవైశద్యముచేత హృద్య మగుపు♦త్రీయుగ్మముం గాంచి తా
నావారాణసి మేను వాసి కనె ని♦త్యానందమాస్థానమున్. ౧౧౧.

సీ. శ్రీదగు నక్కమా♦రీద్వయి జ్యాయసి, యై పురంధ్రీరత్న♦మగుచుఁ దనరు
చున్నలక్ష్మీదేవి ♦ నన్నగాధీశ్వర, కన్యకఁ జంద్రశే♦ఖరుని కరణి
వింజమూరికులాబ్ధి♦విశదాంశుఁ డైనట్టి, వేంకటరామశో♦విదవరేణ్యుఁ
డుద్వాహమై శ్రీర♦ఘూద్వహపాదపం, కజయుగసేవాప్ర♦కర్షలబ్ధ

తే.గీ. బహులసద్గుణసత్పుత్త్రభృత్యసం♦ప్రాప్తి
భాగ్యసౌభాగ్యసంపద♦నాసి చెందె
వసుధ నాదంపతులె కదా ♦ భవ్యకీర్తిఁ
బ్రథిమఁగనుచుండ్రు మామక♦శ్వశురు లగుచు. ౧౧౨.

కం. భాసిలె నాకృష్ణబుధా,గ్రేసరుని పితృవ్యుఁ డగుచు♦శ్రీరామపదా
వాసహృదయాంతరుండై, శ్రీసీతారామశాస్త్రి ♦ చిరతరకీర్తిన్. ౧౧౩.

సీ. సకలలోకఖ్యాత♦సకలలోకవ్రాత, నిత్యసంస్తుతపాం♦డిత్యశక్తి
మిత్రనందనముఖ్య♦మిత్రనందనసఖ్య, రామపాదామలో♦ద్దామభక్తి
శ్రుత్యంతసమ్మత♦శ్రుత్యంతసమ్మిత, సత్యసాంగత్యసం♦ప్రత్యయోక్తి
బంగురక్షణకథా♦బంధురక్షణవిధా, గణ్యసాద్గుణ్యనై♦పుణ్యయుక్తిఁ
తే.గీ. గాంచి మించె నబ్ధి♦కాంచిమధ్యస్థనా,నాధరాతలాధి♦నాథలబ్ధ
రాజితస్వమాన్య♦రాజి సీతారామ,బుధవరుండు ధీ వి♦బుధగురుండు. ౧౧౪.

శా. శాంతిం జూచిన మూర్తియే శుచిత నెం♦చ న్రూపమే జానకీ
కాంతాంఘ్రిద్వయభక్తినారయఁగ నా♦కారంబె యశ్రాంతహృ
త్సంతోషం బరయంగ విగ్రహమె సీ♦తారామవిద్వద్వరో
దంతం బెంతని యెంతు ముర్విఁ గలరే ♦ తత్తుల్యు లాపండితుల్. ౧౧౫.

శా. సీతారామసుధీవరుం డతఁడు వా♦సిన్ భాసిలెం బాండితీ
న్నీతిప్రౌఢిఁ బరోపకారనిరతి♦న్నీలాద్రిరాయాధిపుం
బ్రీతుం జేయుచుఁ దత్కుమారమణియా♦శ్రీసూర్యరాయక్షమా
నేతన్ రంజిలఁ జేయుచు న్సరసవా♦ణీధోరణిన్ ధారణిన్. ౧౧౬.

కం. కొలచెలనకొండనాఖ్యో,జ్జ్వలబుధనుత సుబ్బమాఖ్య♦సహధర్మిణిగా
నలసీతారామార్యుం, డలసీతారామ రాము ♦ నట్లవరించెన్. ౧౧౭.

సీ. ఏపురంధ్రిమనంబు ♦ గాఁపురంబుగ నుండు, నేపుగఁ బతియంఘ్రి♦దాపునందు
నేసతిసౌభాగ్య ♦ మాసతితో సాటి,యై సరిలేనిది♦యౌన మాను
నేభామసౌందర్య♦శోభావిశేషంబు, శ్రీభామినీజకాం♦తాభఁబూను
నేవధూటిశమం బి♦లావధూసదృశమై, ధీవరేణ్యస్తవ♦శ్రీ వహించు

తే.గీ. నట్టి కల్యాణి మృదువాణి ♦ నసితవేణిఁ
గులయుగపవిత్ర సుచరిత్ర ♦ జలజనేత్ర
సుతనుగణముఖ్య సునమాఖ్య ♦ సుబ్బమాఖ్య
వినుతిఁ జేయంగఁ దరమె శే♦షునకు నైన. ౧౧౮.

ఉ. ఆమహనీయదంపతుల ♦ కాత్మజుఁడై పొఁగడొంద భవ్యతే
జోమిహిరుండు కుందశర♦సుందరుఁ డూర్జితబుద్ధిశాలి వి
ద్యామహితుండు మేరుధర♦ధైర్యుఁడు వేంకటకృష్ణశాస్త్రి ల
క్ష్మీమహిళాబ్జనాభులకు ♦ జిల్కహుమాయివజీరు తీరునన్. ౧౧౯.

సీ. తనముఖాంభోజాత♦మున కంబుజాతాన, నాంగనామణి రాజ♦హంసి గాఁగఁ
దనమనస్సారసం♦బునకు రాఘవరామ, భద్రుండు మత్తష♦ట్పదము గాఁగఁ
దనకీర్తియోషిదా♦ననసీమకు నభంబు, కస్తూరికాచిత్ర♦కంబు గాఁగఁ
దనయాతిథేయతా♦ఘనసమాగమవేళ, కతిథిజాలము బర్హి♦వితతి గాఁగఁ
తే.గీ. బరిఢవిల్లెను దేవుల♦పల్లివంశ, కలశజలనిధియామినీ♦కాంతుఁ డఖిల
భూతలాధీశ్వరనికాయ♦పూజ్యుఁ డగుచుఁ, బుధులగుణహారి వేంకట♦కృష్ణసూరి.

గీ. క్షితివినుతి గాంచె వేంకట♦కృష్ణసూరి, శ్రీమహారాజపదరావు♦రామరాయ
రాజమౌళికిఁ దారక♦బ్రహ్మమంత్రి, సిద్ధతత్త్వోపదేశదే♦శికతఁ బూని. ౧౨౧.

కం. ఆవేంకటకృష్ణార్యుఁడు, భావుకజనమంచివంశ♦వారిధిలక్ష్మీ
దేవి యగువేంకమాంబను, బావనతరగుణకదంబఁ ♦ బరిణయ మయ్యెన్. ౧౨౨.

శా. పాతివ్రత్యముచే నరుంధతిని సౌ♦భాగ్యంబుచే గౌరి వి
ఖ్యాతస్ఫీతశమంబుచేత ధరణిం ♦ గల్యాణసంపత్తిచే
శ్రీతన్వీమణిఁ బోల్పఁ గాఁదగు ననం ♦ జెల్వొందు సాధ్వీజన
వ్రాతోత్తంసము వేంకమాంబ వినుతిం♦పన్శక్యమే యేరికిన్. ౧౨౩.

సీ. అనఘాత్ముఁ డైనట్టి♦జనమంచికృష్ణాఖ్య, ధరణీసురేంద్రుండు ♦ తండ్రి గాఁగ
సాధ్వీలలామయై ♦ జగతిపైఁ దనరిన, గౌరమ్మ దల్లియై♦ గరిమ మీఱ
సుజనావతంసమై ♦ సాబ గొందుచున్న ర,త్నాకరార్యుఁడు దమ్ముఁ♦డై తలిర్ప
నీహారశిఖరి తం♦డ్రిగ మేనకాసతి, జనని గా మైనాకుఁ ♦ డనుజుఁడు గను

తే.గీ. శివు నొసఁగెను పార్వతీ♦దేవి యనఁగఁ, దేజరిల్లిన సత్పురం♦ధ్రీమతల్లి
తతయశఃకల్పవల్లి మా♦తల్లి యైన, వేంకమాంబను వినుతింతు♦విపులభక్తి. ౧౨౪.

ఉ. ఇజ్జగమందు నెచ్చటయు ♦ నిట్టిసతీమణిఁ గాన మంచు వి
ద్వజ్జనము ల్నుతింప సత♦తంబుఁ జెలంగుచు భవ్యకీర్తిసం
పజ్జితకల్పవల్లియయి ♦ మాన్యతఁ గాంచిన వేంకమాంబ న
స్సజ్జనని న్నుతింపఁ దర♦మా ధర మాదృశు లైనవారికిన్. ౧౨౫.

కం. ఆదంపతులు తనూజుల, నాదశరథనృపతనూభ♦వాంఘ్రిసపర్యా
సాదితసకలకలాస,మ్మోదితలోకులను గనిరి ♦ ముప్వుర మమ్మున్. ౧౨౬.

కం. భాసిల్లె మాకు నగ్రజుఁ, డైసీతారామశాస్త్రి ♦ యనఘుం డనిశ
శ్రీసీతారామధ్యా,నాసక్తిపవిత్రమాన♦సాంతరుఁ డగుచున్. ౧౨౭.

గీ. వింజమూరికులప♦విత్ర సీతారామ, యార్యనకును రాజ♦మాంబికకును
సుతను సుబ్బమాఖ్య♦సతిగ సీతారాము, విబుధమణివరించి♦వినుతిగాంచె. ౧౨౮.

గీ. అనుహితురాలు మహిమజా♦హ్వానిని బోలుఁ
బున్నియంబులబారు నో♦ములకొ తాను
నతులను మేటి కరుణాగ♦సంపుఁ బేటి
సుగుణనికురుంబ దనరారె ♦ సుబ్బమాంబ. ౧౨౯.

కం. వరగుణుఁడు చిరంజీవిగఁ, బరఁగు మనున్నాఁడు రామ♦భక్తుఁడు మత్సో
దరుఁ డన్నిట మత్సముఁడై, ధర వేంకటకృష్ణశాస్త్రి♦తమ్మన్నయు నాన్. ౧౩౦.

గీ. అకలుషస్వాంతవర్తనుం ♦ డగుచు వింజ,మూరచినసుబ్బరాయావ♦తారనామ
యుగళివిఖ్యాతి గనిన యా♦ర్యనిసుపుత్రి, ధర్మపత్నిగ నాతఁడు♦ద్వాహమయ్యె.

కం. కనె నతఁడు సుతుఁ జిరాయువుఁ, జినవేంకటకృష్ణశాస్త్రి ♦ శ్రీరామకృపన్
దనరారుచు నున్నాఁడిఁక, దనరఁగలఁడు గాఁ డపత్య♦ధనసంపదలన్. ౧౩౧.

సీ. హితపండితులఁగూడి♦శతలేఖినీపద్య, నిర్మాణచాతురిఁ♦ బేర్మినరసి
నిజవంశముక్తాళి♦జనంబువినుతింప, గీర్వాణభాషను♦గృతిగ్రహించి
యాశ్చర్యకరవిధా♦నాష్టావధానవి, నోదకేళులఁగడు♦మోదమంది
యభిమతబహుపురా♦ణార్థగుంభితశుభ, నాశుధారాలీల♦లాలకించి

తే.గీ. కల్పితానన్యసామాన్య♦గౌరవమునఁ, బ్రేమ రావుగంగాధర♦రామరాయ
భూమివరమణిసానుజ♦న్మునిఁగ నెపుడు, మించుకృపఁ జూడ విఖ్యాతిఁ♦గాంచినాఁడ.

ఉ. సాధుజనావనప్రవణ♦శస్తయశస్తవనీయ రావు గం
గాధర రామ రాయ నృప♦గౌరవపూర్వకదత్తసింహపీ
ఠీధనరత్నభూషణప♦టీప్రకటీకృత కావ్యకల్పనా
సాధనుఁడం దదాత్మభవ♦సంస్కృతదేశికతాప్రసిద్ధుఁడన్. ౧౩౪.

కం. శ్రీమద్రఘురామప్రభు, నామస్మృతిపాదపూజ♦నవ్రతముఖదీ
క్షామతిఁ జంద్రమపాలె, గ్రామనివాసుండ సుబ్బ♦రాయాహ్వయుఁడన్. ౧౩౫.

ఉ. వేలుపు రాఘవుండు పది♦వేలపురాణము లన్య్య నెన్ననీ
యేలిక లెన్న రావుకులు♦లెప్పటివారల కప్ప డొప్ప భూ
పాళి నిజంబుగాఁ దన క♦టంచును దేవులపల్లివంశభూ
పాళిదలంచుచుండుఁ దన♦పాలిటి కీయుభయంబె ప్రాపుగన్. ౧౩౬.

షష్ఠ్యంతములు.

కం. ఏవంవిధమత్కృతికుల, దైవతభావానుభావ♦దర్శయితృత్వా
ర్థావిష్కృతావతారము, హావిభవాకృతికి స్వీకృ♦తాస్మత్కృతికిన్. ౧౩౭.

కం. మిత్రాన్వవాయమణికి సు, మిత్రాపుత్రానుసృతిస♦మేధితవిశ్వా
మిత్రాధ్వరవినుతసురా, మిత్రాగ్రగసంపదనుస♦మీరణఫణికిన్. ౧౩౮.

కం. గ్రావాగ్ర్యభిమర్శభవో, గ్రానార్యక్రోధగౌత♦మాగ్రహయుగ్గ్రా
గ్రావాభిహతాహల్యా, గ్రావాకృతిముక్తికరచ♦రణరేణునకున్. ౧౩౯.

కం. జపదధిపగాధినృపజ, న్యుపదిష్టవిదేహవల్ల♦భోపానీతా
నుపమకపర్దిధనుర్హా, న్యుపగతసీతాస్వయంవ♦రోద్వాహునకున్. ౧౪౦.

కం. సూక్ష్మేతరచక్రాదిక, లక్ష్మాకరకనపదాబ్జ♦లలితాంగునకున్
లక్ష్మణహనుమత్సీతా, పక్ష్మలచక్షుర్నితాంత♦పరిషంగునకున్. ౧౪౧.

కం. భాసురతరభూసురవర, ధీసురుచిరకవనపద్ధ♦తిస్తుత్యగుణ
శ్రీసత్కృభిరామునకును, శ్రీసీతారామునకును♦శ్రీరామునకున్. ౧౪౨.

వ. సమర్పణంబుగ నాయొనర్పంబూనిన మహేంద్రవిజయంబునకుం గథాక్రమం
బెట్టు లనిన. ౧౪౩.

చం. కల దిల నైమిశం బను నొకానొకపావన మావనంబు స
ల్లలితఫలావనమ్రబహుళద్రుమపుష్పలతావనోచితా
మలతటినీవనంబు కలమంజులనాదలసత్పికీశుకీ
కులకలహంససంసదనుకూలసమంచితజీవనంబునై. ౧౪౪.

చం. కులపతి శౌనకాఖ్యముని కుంజరుఁ డందు జగద్ధితంబుగాఁ
దలఁగని దీక్షతోఁ జలుపు ద్వాదశవార్షికసత్రముం గనం
బలువురు మౌనిముఖ్యులు సమాగతులై నిజశిష్యకోటితో
నిలిచిరి పెక్కునాళ్లచట నిర్మలకర్మలసత్ప్రసక్తిగాన్. ౧౪౫.

సీ. తరుమూలవేదికోపరిభాగజపవిధా, నాస్తీర్ణమాణకకృష్ణాజినంబు
ద్రుమకోటరన్యస్తసుమసమిత్కుశపరి, గ్రహణప్రసారితకరతలంబు
మృగశృంగసంగతాత్మీయాక్షమాలికో, న్మోచనోన్మీలితలోచనంబు
త్మజశాఖాశోష్యమాణవల్కలసమా, దానసమున్నమితప్రవేష్ట

తే.గీ. మగుచు నచ్చోట నెచ్చోట నరయ సరయ
సముపకల్పితసంహితసవనహవన
నవనవద్రవ్యసంభృతిప్రవణశిష్య
సంకులము దోఁచు సంయమీశ్వరకులంబు. ౧౪౬.

ఉ. వారలు భక్తియుక్తు లయి ప్రత్యహముం గృతనిత్యకృత్యులై
శౌరికథార్థము ల్వినుచుఁ జక్రిఁ దలంచుచు శార్ఙ్గిమంగళా
కారము నాత్మ నెంచుచును గాలముఁ బుచ్చుచు నుండ్రు సంసృతి
క్షీరధిఁ దాఁట శ్రీరమణసేవలె కేవల నౌక లౌటచేన్. ౧౪౭.

గీ. నిరతశౌరికథాకర్ణనరతవరత, పోధనశ్రేణి గనియె సుబోధనప్ర
తీతుఁ డగు రోమహర్షణజాతు గుణస, మేతు నధికప్రభారుణసూతు సూతు.

గీ. కాంచి యాదరణాతిరేకాంచితముగ, విహగపతిశైలమహిమంబు వినఁదలంచి.
పలికె నోవ్యాసశిష్య నీవలన వింటి, మమితదివ్యస్థలీమహిమముల నందు. ౧౪౮

చం. కలిగెను గాదె యాదట జగంబునఁ గల్గునగంబు లెన్నియో
వలమురిదాల్పు వేల్పు నిలువం బలువన్నియు వాసియు న్విరా
జిలఁ జెలువొందు నందలి యశేషవిశేషము లాలకింపఁగా
నల గరుడాచలస్థలమహాత్త్వకథ న్వినుఁడీ కొంతగాన్. ౧౪౦.

సీ. గోత్రవిఖ్యాతమై స్తోత్రవాగ్వ్యాస, పాత్రమై పరమపవిత్రతాతి
మాత్రరీతి నరిత్క్షత్రరోధఃక్రోశ, మాత్రదూరస్థమై యాత్రనీక
నేత్రపర్వంబుగా మిత్రనతాంగభృ, త్స్తుతమార్గాంతర్ధి చిత్రశృంగ
పత్రరథాన్వయ నేత్రభిఖ్యాకన, ద్గోత్రసన్నిధిజన స్తోత్రసౌఖ్య
తే.గీ. దాత్రళినుగీతిపదశతపత్రమాన, సత్రపాకగబంధురగోత్రసరసి
ధ్యాత్రఘముఁ బాపనోపు నోమిత్రపుణ్య, గాత్ర శ్రీబాదరాయణచ్ఛాత్రవర్య.

కం. ఉపమాకలనము గానమి, నుపమాకయనం బ్రసిద్ధి నొందినయద్ది
వ్యపదంబున హరి యప్పుర, ముపదంబున నెట్టులట్టుల మసలునటకదే ౧౪౨.

ఉ. ఆయుపమాకయందు నిఖిలాశ్రితకోటి కభీష్టదాయకుం
డై యరవిందమందిర యహర్నిశముం దరి నిల్వ నల్వయుం
గాయజవైరియుం గొలువఁగా నలవేంకటశైలభర్త నా
రాయణుఁ డప్రమేయుఁడు పరాత్పరుఁ డేల వసించె లీలతోన్. ౧౪౩.

కం. నిగ్రహము ననుగ్రహము ను, దగ్రముగా నొదవ నదవనాప్తత నర్చా
విగ్రహము నిలిపి యచట స, మగ్రముగఁ గలి నడంచెనట యటఁగరుణన్.

కం. ఏలా యచ్చోటను గరు, డేలా భృన్మాళి వాడమై నేలా తన్మూ
ర్ధాళిందమందుఁ గమలము, మాళిమిళిందమున ముదితమతి హరి నిలచెన్. ౧౪౫.

కం. మానవలీలలతో నస, మానవరాభోగభోగనుతిఁ గలి నేఁచం
దానవరిపుఁ డం దేచం, దాన వసించెను వచింపఁదగు సుగుణనిధీ ౧౪౬.

కం. బంధుర మనుకొలను జగ, ద్బంధురజనిరమణనయనుఁ బాటితభవదు
ర్బంధురమావిభు నంబుజ, బంధురమై తనుప నెటుల భాసిలె నచటన్. ౧౪౭.

శా. ఆచార్యాగ్రణి యైనవ్యాసుని దరిన్ స్వాంతైకసంతుష్టిమై
నీచారిత్రము లెల్లఁ దెల్లముగ నీవేరీతి నాలించితో

మాచిత్తంబులకు న్మదంబు నిడవే ♦ మాధుర్యమాధుర్యమా
వాచాచాతురిచేత నాతతగతిన్ ♦ వాక్రుచ్చ యారీతిగాన్. ౧౫౮.

చం. అనవుడుఁ బక్కి వల్కులుల ♦ నారసి యారఁ శిరఃపరిస్ఫుర
ద్ఘనఘనజాలమై దృఢసు ♦ ధాధవళాజిరచంద్రశాలలై
యనుతటధాతురాగపట ♦ లారుణితాఖిలసాలమై జనా
ర్దనునివహించుతార్క్ష్యగతిఁ ♦ దన్నగ మెన్నఁగ మించు నం చొగిన్. ౧౫౯.

చం. వెరవునఁ బక్షిరాజు దన ♦ వెన్నున వెన్నునిఁ బూని విన్నునం
గరమును వింత యైననడ ♦ కల్పచరించుచు మున్ను పోరులన్
హరికి హయంబు గింకరుఁడు ♦ నై కొలువం గెలు పొంది తృప్తుఁడై
పరమకృపాప్తిచేత నొక ♦ పట్టున నానతి యిచ్చె నీగతిన్. ౧౬౦.

తే.గీ. ఓవిహగవర్య నీసేయు ♦ నూడిగముల, కెంతయును సంతసించితి ♦ మేమివరము
గావలయుఁగోరికొనుమన్న ♦ ఖగవరుండు, విన్నపమొనర్చె నీగతి ♦ వెన్ను నకును.

సీ. దేవదేవర లస ♦ ద్దివ్యమంగళవపు ♦ స్స్పర్శనంబున నను ♦ బావనునిగఁ
జేయుతలంపుతో ♦ సేవకావళిలోనఁ, గారుణ్యపాత్రత ♦ గానిపింపఁ
బక్షపల్యాణంబు ♦ పైఁబదంబులఁ జాఁచి, యనువుగ మూఁపునం ♦ దధివసించి
మన్మూర్తితేజిభ ♦ వన్మూర్తిసాదిగా, వాహ్యాళులందరి ♦ ప్రథనకేళు

తే.గీ. లందువిడువని పగిది నె ♦ ల్లపుడు నాదు, వీఁపున వసించుటయె నాయ ♦ భీష్టమనిన
నీవు శైలాకృతివహింపు ♦ మేను మేను, నర్చ్యమొనరింతునని మేనుఁ ♦ డానతిడిన.

కం. భగవల్లసదనుకంపన్, జగమెల్ల భజింపఁ దగిన ♦ సంపద చెలఁగన్
ఖగవల్లభుఁ డగతల్లజ, ముగ నల్లనమూర్తి నిలిపె ♦ భువినబ్ధిదరిన్. ౧౬౩.

చం. అరయఁ గృతంబునందుఁ గన ♦ కాకృతి రాజిలు రాజతంబుగాఁ
బరఁగును త్రేతయందు నల ♦ ద్వాపరమందునఁ దామ్రమూర్తిసుం
దరమగు రూప మాపలము ♦ దాల్చి కలిం జెలు వొందుచుండు నీ
గరుడధరాధరంబు ద్విజ ♦ గన్నుతపావన భావభవ్యమై. ౧౬౪.

సీ. ఆవీటిచిఱుదాన ♦ రయ్యలనెయ్యంబు, గోరుచుందురు నిత్య ♦ సూరివర్యు
లావీటిచటకాదు ♦ లైనపక్షులతోడ, వియ్యమందఁగఁ గోరు ♦ విహగభర్త

యావీటికుల్యాప♦యఃపూరములదాస్య,స్ఫూర్తిఁ గొల్వఁగఁ గోరు ♦ విరజవారి
యావీటిచిదుపలా♦లైన నాత్మాచార్య, బుద్ధి సాలగ్రామ♦ములు దలంచు
తే.గీ. మఱియు నావీటిపాలముగు♦ల్మములఁ దమకుఁ
గొలముసాములగా నెంచుఁ ♦దులసివనము
లహహా యావీటినిత్యక♦ల్యాణమహిమ
పరమపదమందు వలె నందు ♦ హరి వసింప. ౧౬౫

ఉ. స్వామిరథోత్సవంబుఁ గన♦వచ్చినదివ్యులు వేల్పుటేటిపాం
దామరపాకుపొట్లముల ♦ దాఁచినకల్పతరూపదంశముల్
వేమఱు నంజికొం చచట ♦ వేళ భుజింతురు సౌరసౌరభో
యీమథితంబుతోడఁ దగఁ ♦దృప్తి సుధామలశీతలాన్నముల్. ౧౬౬.

కం. విధియైనను బహువర్ష్మా,వధియైన నశక్తుఁ డనుచుఁ ♦ బలుకం బడ నే
విధి నేరుతు శ్రేయస్స్వ, వధి నే నుపమాకమహిమ ♦ వర్ణించుటకున్. ౧౬౭.

కం. ఐనను మద్గురుచరణ,ధ్యానముఁ గావించి మీదు♦దయ గలిగినచో
నానేర్చుపగిదిఁ దెలిపెద, దీనియతి వినుండు మౌని ♦ తిలకములారా. ౧౬౮.

సీ. మును ప్రపంచము సర్వ♦మును సర్వకారణ,మును సర్వశక్తిక♦మును బ్రధాన
మును నైనవ్యక్తియం♦దున లీనమైన యా,ప్రకృతి విశ్వాత్ముని♦భావమందు
డిందె నప్పుడు మహా♦నందంబుతోఁ బరా, త్పరుఁ డైనయట్టిశ్రీ♦వాసుదేవుఁ
డొకఁడ యిందిరతోడ ♦ నుల్లసిల్లుచు నుండె, నమితయుగంబు లా♦నంత దనుక
తే.గీ. నంతట జగత్సిసృక్షని♦జాత్మఁ దగుల, నాహరి సృజించె హైమక♦టాహ మొకటి
యందు నేకార్ణవోదక♦మందు నైక,వర్షములఁ దాను గ్రీడించె ♦ బాలులీల. ౧౬౯.

ఆశ్వాసాంతము.

కం. పారావారగభీరా, భీరాహిత్యప్రచార♦విజయాధారా
ధారాళకృపాసారా, సారామలవర్ణనీయ♦సద్వ్యాపారా. ౧౭౦.

శా. బ్రహ్మాదిస్తుతభవ్యదివ్యమహిమ♦ప్రాగ్భారపాదద్వయా
జిహ్మైణాకృతితాటకేయహనన♦క్షీణక్రియా సంతతా

బ్రహ్మణ్యోక్తిమహర్షిహర్షఘటనా • రంభప్రియా తారక
బ్రహ్మాకారనిజావతారశుభసం • పర్కాంకితార్కాన్వయా. ౧౭౧.

మాలిని. అగణితగుణధుర్యా • హర్యనీకాత్తకార్యా
జగదభినుతచర్యా • జాగ్రదత్యుగ్రశౌర్యా
నగపరివృఢధైర్యా • నామసంప్రీణితార్యా
సగరకులజవర్యా • సమ్యగానందితార్యా. ౧౭౨.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణ పరాయణాతిధన్య కౌండిన్యగోత్ర పవిత్ర దేవులపల్లికులపయఃపయోనిధిరాకానిధి సీతారామశాస్త్రి పౌత్ర, వేంకట కృష్ణశాస్త్రి పుత్ర, తమ్మనాభిధానాంతర వేంకటకృష్ణ శాస్త్రి నామాగ్రజన్మ, త్రిలింగదేశాగ్రజన్మ సుధీ విధేయ సుబ్బరాయ శాస్త్రి నామధేయ ప్రణీతంబైన మహేంద్రవిజయంబను ప్రబంధంబు నందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ సీతారామార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీమహేంద్రవిజయము.

ద్వితీయాశ్వాసము.

శ్రీపద్మబాంధవాన్వయ
దీపక గోపకజముఖ్యాదివిషత్పరిష
త్పాపక భూపకలాపక
లాపక ధృతచాపశరకలాపక రామా. ౧.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమౌని,జనులఁ దిలకించి రోమహర్షణసుతుండు
స్పష్టవాక్పుష్టి నుత్తావశిష్టకథను, వక్ష్యమాణవిధంబుగఁ బలుకఁ దొడఁగె. ౨.

కం. ఈయిలుండఁగఁ దన్నాభీ,పుటమందు ఘటిల్లినట్టి పొందామరఁ ద
త్ప్రియుసంకల్పమునన యొక్కట నలుమోములనిసుంగు గలిగి యొసంగెన్. ౩.

కం. ఎవ్వానివలనఁ బొడమితి, నెవ్వఁడ నే నాకుఁ జేయ నెద్ది యగు నటం
చవ్విధి వికలత మొఱలిడ, నవ్వేళను గగనవాణి యడలకు మనియెన్. ౪.

ఉ. శ్రీహరి యిట్లమూర్తిగ విరించి గుఱించి వచించె నవ్వు డీ
మోహ మదేల నీ కభయముల్ శుభముం బ్రభవింపఁ గూర్తు నీ
దేహము నే సృజించితిఁ గదే జగదేకసిసృక్షువృత్తి ను
త్సాహము మీఱ నౌర తనుజా విను జాగ్రదనుగ్రహంబునన్. ౫.

ఉ. నా విని యావినిద్రనలినప్రభవుండు చతుర్ముఖుండు దే
వా! విను నాదువాంఛను బ్రపన్నతఁ దెల్పెద సుప్రసన్నతం
దావకభావుకాకృతిఁ గనం గరుణించి కృతార్థుఁ జేయవే
కేవలపావనుండ నయి కీర్తిఁ బ్రవర్తిలుచుండుఁ బొందుగాన్. ౬.

కం. అన విని వనజోదరుఁ డ,య్యనఘుని ప్రోల స్మరించె♦నాశ్చర్యముగాఁ
గను సారంగము భంగినిఁ, గనుఁగొనలై మహిమ పేర్మి ♦ క్షణమాత్రములోన్.

గీ. తనదుఘూంకృతినోంకృతి♦స్వనము దెలుప, నదియ ప్రణవోపదేశమా♦నంచు నెంచి
కొంచె లవిరించనుండు వీ♦క్షించుచుండ, నంత నంతర్హితుం డయ్యె♦నవ్విభుండు.

సీ. వేధ నప్పుడు తామ ♦ వేదంబులు భజించెఁ, దన్మూలకంబులై♦తనరునట్టి
వేదాంగములును సే♦వించె నంతట నతం, డిఁక నాకొనర్చెడు♦కృత్య మెద్ది
యొకో యంచుఁ జింతించు♦చుండఁగాఁ బాడసూపి, పత్రగా నీవెల్ల♦భువనములను
నిర్మింపు దిట మూని♦ నేనెప్పు నీకుఁ దో, డౌదు న టంచు శ్రీ♦హరి పచింపఁ

తే.గీ. బూర్వరీతిఁ జతుర్దశ♦భువనములను, గడఁగి సృజియించి సత్యలో♦కమున నీత
కలుషమునిసేవ్యమానాం ఘ్రి♦కను డగుచు, మించు వేడుక తోడవ♦సించియుండె.

కం. తామరసనూతి యొకతఱి, సోమరితన మూని యుండెఁ ♦ జోరత నిగమ
స్తోమముఁ ఉదంగములతో, సోమకనామకుఁడు రాక్ష♦సుఁడు వడిఁగొనియెన్.

గీ. విధిని గికురించి యవ్విధి♦విధినిషేధ
బోధకం బగునామ్నాయ♦యూథకంబు
నధికర్తృతిఁ గొని మఱియు న♦వ్యథితుఁడై యు
దధిని మీనాకృతి వహించి ♦ యధివసించె. ౧౧.

కం తా మఱచి నిద్రపాల్పడి,తా మఱచిన వినమిఁ శ్రుతులు ♦ తలఁగి చనుటకై
తామరసూలి ముకుందు న,తామరచూలీసమర్చ్య♦తాంఘ్రిఁ దలఁచినన్. ౧౨.

గీ. ఇంచుకెంచక క్రించున♦క్తంచరుండు
వంచన నకించనునిగా వి♦రించనునిఁ ద
లంచి శ్రుతులు హరించి భూ♦కాంచి నుంటఁ
గాంచి కాంచనపటుఁడు యో♦జించి యపుడు. ౧౩.

సీ. తపనీయవసనకాం♦తిపరంపరలు రమా,స్తనహరిద్రాముద్ర♦లను వచింప
మహనీయకౌస్తుభ♦మణిఘృణిశ్రేణులు, లక్ష్మీపదాలక్త♦లక్ష్మ నుడువఁ
గమనీయవనమాలి♦కాప్రభాపూగము, ల్కమలాకటాక్షలీ♦లలను బలుక
రమణీయలాంఛనో♦రశ్ఛవిచ్ఛట లింది,రాకజ్జలాంకవి♦భ్రమముఁ దెలుప

తే.గీ. శంఖచక్రగదాఖడ్గ♦శార్ఙ్గధరుఁడు, సజలజలదప్రభుఁడు జతు♦ర్భుజుఁడు భుజగ
శయనుఁ డంబుజమిత్రేందు♦నయనుఁ డండ,జాధిపాశ్వుండు శౌరి ప్ర♦త్యక్షమయ్యె.

కం. కాంచనపటు నిటు లెదుటం, గాంచి నమస్కృతు లొనర్చి ♦ కడు నంచితరో
మాంచము మించ విరించి ప్రపంచితగతిఁ జంచదర్థ♦ఫణితి నుతించెన్. ౧౫.

కం. దేవా తావకపదయుగ,సేవాహేవాకలబ్ధ♦చిదచిద్విజ్ఞా
నావాసవాసితాత్ములు, భావాతిగమూర్తి నిన్ను♦భావింతు రొగిన్. ౧౬.

శా. నీమాయాపరిమోహితాత్ములు నిను ♦ న్నిక్కంబు భావింపఁగా
సామర్థ్యం బొకయింతయుం గనక దుః♦స్సంసారనిర్మగ్నులై
కామక్రోధముఖాదివర్గజితులై ♦ కష్టైకతానస్థితిన్
సీమాతీతవిషాదమేదురగతిం ♦ జింతింతు రోయీశ్వరా. ౧౭.

గీ. నేనె నీతత్త్వ మెఱుఁగంగ ♦ లే ననంగ, నితరసురు లెంతవారు మ♦త్సృష్టమూర్తు
లార్తరక్షావిధానదీ♦క్షాంతరంగ, కరధృతరథాంగ సద్విహం♦గమతురంగ. ౧౮.

గీ. ఆద్యుఁ డవ్యయుఁ డచ్యుతుఁ ♦ డక్షరుండు
నప్రతీకాశుఁ డనఘుఁడు ♦ నప్రమేయుఁ
డఖిలమయుఁడు ననంతుఁ డ♦నామయుండు
ననుచు నామ్నాయములు నిన్ను♦నభినుతించు. ౧౯.

కం. సర్గస్థితిలయహేతుని,సద్గుణత్రయవికార♦సంజ్ఞాకారో
త్సర్గామలదివ్యజ్యో, త్రిగుణమూర్తి వని నిన్నుఁ ♦ దెలుపు నిగమముల్. ౨౦.

కం. కర్మజ్ఞానఫలాత్మక, ధర్మస్వర్గాపవర్గ♦దాయక మగునీ
నిర్మలనామస్మరణము, నర్మిలి మా కొసఁగి ప్రోవు♦మయ్య మహాత్మా. ౨౧.

గీ. దిక్కు లెందాఁక నీవ్యాప్తిఁ ♦ దెలియ లేవు, కాల మెంతకు నీతుదిఁ♦గాంచ లేదు
కాన దిక్కాలనిర్విశే♦షానవద్య,హృద్యతేజోమయాత్ముఁడ ♦ వీవ దేవ. ౨౨.

గీ. పొందలేనికతంబున♦నెందు నుండి, మనసుతోఁగూడి వాక్కులు ♦ మరలుచుండు
నట్టివస్తువు నీవంచు ♦ నాశ్రయింతు, నమితకారుణ్యరసభావ♦యాదిదేవ. ౨౩.

గీ. మశకహృన్మధ్యవర్తివై♦మాటి యనంత,భువనముల బొజ్జ నొకపజ్జఁ♦బూనుటనణు
వణువుకంటెమహాత్తము♦హత్తుకంటె, నను మఁబ్రామిన్కుశుదలు ని♦న్నభినుతించు.

కం. సామీప్యంబన నీమెయి, సామీచీన్యం బెలర్ప సామీ! యస్తో
కామితపరిపంథిగ నాక మితము లోసంగఁ గానఁగ నైతివిగా. ౨౫.

కం. అని వినుతించిన వనజా,సనుఁ గనుఁగొని యప్పయోధిశయనుఁడు తనయా
ననుఁ దలఁచి పని యేమొకో, వినిపింపు మనంగ హరికి విధి యిట్లనియెన్. ౨౬.

కం. శ్రీవర! నీవగదయ నా, పై వఱలు టెఱుంగ కేవఁడో ప్రామిన్కులోగిం
గావరమునఁ గొని చనుటం, గావ రహో న్నిన్నుఁ దలఁపఁగా వలసె హరీ. ౨౭.

మ. అనవుం డాఘనపుండరీకనయనుం డప్పద్మజుం గాంచి మిం
చినకారుణ్యమున న్మనస్థ మగుగ స్త్రిం బాపఁగా నోపులా
లనవాక్యంబులఁ దేల్చి పల్కె నిఁక వైక్లబ్యంబు నీ కేల ప్రా
మినుకుల్ ముచ్చిలినట్టియచ్చెనఁటి బల్మింబట్టి నేఁ దెచ్చెదన్. ౨౮.

కం. అద్దిర యెంతప్రమాదపు,సుద్ది రహస్యముగ నెక్కసోకుఁడు వడిగా
నిద్దురవస్థితిఁ దెచ్చెను, నిద్దుర నీవొడలు మఱవ నిగమంబులకున్. ౨౯.

ఉ. ఉపదేశం బొనఁగూడకున్నఁ జదు వెందో కాని శోభింప దే
వ్యపదేశంబున నైన విస్మృతికిఁ బ్రాపౌఁ గాన వేయేల ని
ష్కపటప్రక్రియ నెజ్జజజ్జ దృఢశిక్షన్నేర్చి తాశిష్యనిం
గృపచే నేర్పి కృతార్థుఁ జేసినఁ గదా పృథ్విం బ్రసిద్ధిం గనున్. 30.

సీ. విద్య లోకాచారవిజ్ఞానమును గూర్చు, విద్య యెల్లెడ గారవింపఁ జేయు
విద్య యాత్మాన్యనీవృద్బంధువై పేర్చు, విద్య రూపవిశేషహృద్యుఁ జేయు
విద్య లోకాలోకవిఖ్యాతిని ఘటించు, విద్య యుక్తాయుక్తవిదునిఁ జేయు
విద్య యానంద మావిర్భవింపఁగఁ జేయు, విద్య ప్రజావశ్యవిధమొనర్చు

తే.గీ. విద్యయెన్నేనిమేల్లు గావించుఁ గాన
విద్య నరులకు ముఖ్యసంపాద్య మైన
ధనము దానికి ముఖ్యసాధనము నాదు
మంత్ర మొక్కటియే సుమీ మాన్యచరిత. 3౧.

కం. విద్యోపదేశ గురుఁ డన,వద్యమతిసుబోధకత్వపద్ధతివైశా
రద్యుఁడు జాతివయోమహి,మాద్యున్నతివందనీయుఁడై యొనర వలెన్. 3౨.

చం. వినయవిధేయవర్తనుఁ డ♦విస్మృతిశాలి యసంశయాశయుం
డనితరసక్తమానసుఁ డ♦పార్థవిదూరుఁ డధీశపారచిం
తనపరుఁడున్ సుఖగ్రహణ♦ధారణగణ్యుఁడు సూక్ష్మబుద్ధి సు
స్వనుఁడు గురుప్రియుండు నగు♦వానినె శిష్యునిఁగాఁ గొనం దగున్. 33.

గీ. ఏను స్వర్భానుభానుజ♦భానుభూమి, సూనులను సితభానుకృ♦శానుబాణ
సానుమత్స్థానముల నుండఁ♦గా నరసితిఁ, గాననిష్టార్థపునరాప్తిఁ♦గలుగు నీకు. ౩౪.

కం. సోమకుఁ డనియెడు సోఁకుం, డామున నిన్నుఁ గికురించి♦ సాంగముగ శ్రుతి
స్తోమంబును ముచ్చిలి నీ, ర్వామిం జొఱ మేను పూని♦వసియించె నజా. ౩౫.

కం. కావునఁ బునరానయనం, బేవడువున నగు నటంచు♦ నెన్నెద వేమో
యోవిధి విను విధివిహితం, బావిధిఁ దప మాచరించు♦ నపుడు లభించున్. ౩౬.

కం. ఆదిత్యపత్యముం గృత, వేదాపహృతి న్వధింతు♦ విశ్రుతముగ నో
యాదిత్యపత్యభిష్టుత, వేదాఁపక దల్పితిం ద♦పింపకుము సుతా. ౩౭.

కం. తపనీయగర్భ! నిర్భర, తప మియ్యెడ నాచరింపు♦ దానఁ దలంపుల్
విపులముగ నొదవు గానన్, విపులఁదపంబే సుమీ య♦భీష్టద మరయన్. ౩౮.

కం. తప మఘదుర్దమకర్దమ, తప మవిరళతమతమః ప్ర♦తారణచండా
తప మని మహర్షులు పరం తప మన్నించెదరు దానిఁ♦ దరమె నుతింపన్. ౩౯.

గీ. దుస్తరంబు దురాపంబు♦దుర్గమంబు, దుష్కరంబును సాధ్యమౌఁ♦బుష్కలముగఁ
బుష్కరోద్భవతపముచే♦భువిఁ దపంబు, మాత్ర మొకటియ దురతిక్ర♦మంబు సుమ్మి.

ఉ. ఇందిర నేనుఁ గూడి వసి♦యింతుము తాపసమానసంబు లం
దిం దిరవంచు నిక్కముగ♦ నెంచుచుఁ దామరసంబులందు నిం
దిందిరయుగ్మకం బన న♦నిందిత మాశిఖతోడ వహ్నివే
దిం దిరమైనరీతిగ న♦తిప్రమదంబు మదిం గదించుచున్. ౪౧.

కం. విను మస్మత్ప్రియము దపం, బనఘ తపోధనులు మత్ప్రి♦యాత్మకు లటుగా
వున ననుఁ దలంచుచును దప, మొనరింపుము నిర్జితేంద్రి♦యుఁడ వగుచు నజా.

కం. రం గగుజలనిధి కొంకణ, క్కం గన గరుడాద్రి యద్రి♦గతిరోధిలతా
లింగితమహీజసంగత, శృంగారోత్తుంగశృంగ♦శృంగాటకమై. ౪౩.

గీ. అది మదిష్టపదంబు సౌ♦ఖ్యాస్పదంబు
పరమదివ్యతపఃఫల♦ప్రదము దాని
కెలన బంధుర మన నొప్పు♦కొలను కొలను
మించు కొలను దొలంగ శా♦సించు మహిమ. ౪౪.

గీ. తత్తటాకతటాకల్ప♦తరుల దరులఁ, దద్ధరిత్రీధరేంద్రంబు♦దరుల నరులఁ
జెందు నాకల్పకృతతప♦స్సిద్ధిఫలము, స్వల్పకాలాసకృన్మంత్ర♦జల్పనమున. ౪౫.

శా. ఆకాసారతటంబునం దయినఁ ♦ దార్క్ష్యాహార్యమం దైన న
న్నేకాగ్రాత్మత నెవ్వఁ డేనియుఁ దపో♦వృత్తిం బ్రసేవించు వాఁ
డో కంజాతభవా! స్వవాంఛితఫల♦ప్రోద్యన్మహాలాభల
క్ష్మీకల్యాణమహోత్సవంబు గను సు♦మ్మీ నెమ్మి వేగమ్మునన్. ౪౬.

మ. మహిమోత్కృష్టతచే నొకానొకమహా♦మంత్రంబు రాజిల్లు నో
ద్రుహిణా! నీ కుపదేశ మిప్పు డొనరిం♦తున్ దాని నిష్ఠ న్ముహు
ర్ముహురావర్తన మొప్పఁ జొప్పడుఁ దపో♦రూఢిన్ జపింప న్శుభా
వహమై భావహమై యభీప్సితఫల♦ప్రాప్తిన్ ఘటించుం జుమీ. ౪౭.

గీ. దాని ఋషియును ఛందంబు ♦ దైవతంబు, బీజశక్తికీలకములు♦ విశదమగుచు
వెలయు నంగకరన్యాస♦ములును గవచ,మాలలును దెల్పి మఱియు న♦మ్మాధవుండు.

గీ. కంజసంజాత! షోడశా♦క్షరియనంగఁ, దనరుఁదన్మంత్రమున కధి♦దైవతంబు
జ్ఞాననిర్మలతరవిభా♦నందమయము, సేవకాభీష్టదము హయ♦గ్రీవమూర్తి. ౪౯.

కం. కానఁ దపం బొనరింపం,గా నరుగుము గరుడగిరిశి♦ఖం దగుసాలపా
కానకు నని సామాగమ, గానకుతూహలివచింపఁ♦గా నజుఁ డెలమిన్. ౫౦.

చం. అరిగి సరోరుహప్రభవుఁ ♦ డంతఁ గనుంగొనియెం బయోధికిన్
సరసను గూటకోటికుట♦ఝాటలసత్కనలారుణప్రభా
నిరతవిజృంభణాత్తతప♦నీయమయప్రథిమామహాపగాం
తరచరదచ్ఛపక్షిశకు♦నచ్ఛదజాలముఁ దార్క్ష్యశైలమున్. ౫౧.

గీ. కాంచికాంచనగర్భుఁ డా♦గ్రావసీమ, నేమము దలిర్పఁ దపమందు♦నొలుపఁ దగిన
నెలవు నెమకుచు నందంద♦నిలిచినిలిచి, యరసెనాపాదశిఖరాంచ♦లాద్భుతములు.

గీ. ఆత్మసృష్టికి నది లోని♦దయ్యె విధికి, వింత యొనరించె నొక్కొక్క♦వేళ నొదవు
కవనలిపి శిల్పగానపా♦కములు గర్త, లెఱుఁగనితెఱంగు మెఱుఁగుల♦నెసఁగుఁగాదె.

కం. కబరీజితవాలములై, శబరీజాలముల వెంటఁ ♦ జమరీగణముల్
నిబిరీసత నందు నవిక్లబరీతిఁ జరించు జితుల ♦ గతు లట్లు కదే. ౫౪.

సీ. లీలాశయానశా♦ర్దూలప్రదేశంబు, రత్నకంబళసంస్త♦రణతలంబు
దీర్ఘరాహిఫణామణీ♦దీప్తప్రదేశంబు, కర్పూరదీపికాం♦గణతలంబు
వనవారణకరాగ్ర♦వమధుప్రదేశంబు, ధారాంబుయంత్రశీ♦తలతలంబు
హరికర్షణోద్యుక్త♦శరభప్రదేశంబు చంచరత్పాంథఘుమం♦చకతలంబు
తే.గీ. కపికరాఘాతచలసర♦ఘప్రదేశ, మతివిచిత్రవితానసం♦వృతతలంబు
గాఁగఁదోఁచుటనగ్గరు♦డాగసీమ, కనులసంభవునకు భీమ♦కాంతమయ్యె. ౫౫.

కం. సింగము లచ్చన లాడఁగ, డంగిన చెంచెతల కచ్చ♦టం గాయలఁ గూ
ర్చుంగరిశిగములముత్తెము, లింగితము లెఱింగి కొలుచు ♦ గృహసేవకులై. ౫౬.

సీ. సెలయేటియిసుకతి♦న్నెల గూఢమణికేళి, కల నిలింపాంగన ♦ ల్గలసి యాడ
దీర్ఘికాబ్జముల న♦ధిత్యకహంసమం, డలములు జతగూడి♦ వెలయఁజేయ
వృక్షశాఖల డాసి ♦ ఋక్షాళి దేజస్తి మిరమేళనాశ్చర్య♦గరిమఁ జూపఁ
గటకకూటములందుఁ ♦ గదిసి గంధర్వసం, ఘాతంబు సంగీత♦కలనఁ బెరయ
తే.గీ. నాకభూలోకములకు సం♦తతముగాఁగ, రాకపోకలు నెరపఁ బ♦రస్పరంబు
దివిజమనుజులు కోర్కి సం♦ధించుకొనిన, దండినిశ్రేణి యనఁగ న♦క్కొండ దనరు.

సీ. ఘనసారకదళికా♦కాండ మొక్కకచోట, మఱియొక్కచోట జాం♦బవచయంబు
సముదగ్రలాంగలీ♦షండ మొక్కొకచోట, వేరొక్కచోట జం♦బీరతరులు
ఫలనమ్రశాఖామ్ర♦వణము లొక్కొకచోట, నొండొక్కచో దాడి♦మోత్కరంబు
ఫలపూరకుజపూర♦వాట మొక్కొకచోట, నిఁక నొకచోట కం♦టకఫలద్రు
తే.గీ లమర నమరనకుల్యాత♦టాగ్రసీమ
పూగపూగాను వేల్లిత♦నాగవల్లి
గణము లొక్కొకచోట నొ♦కానొకయెడ
నందు మందారకుందకుం♦జాళిఁ గనుచు. ౫౮.

వ. మఱియు నగ్గిరివరం బురుతరసురుచిరసురవరశరాసనానుకారిభూరికీరశారికామయూరకాంతిసంతానంబుల నత్యంతకాంతంబులై, సంతతదంతురంబు లగు సంతమసంబుల నితాంతంబు నసూర్యంపశ్యోదరంబు లగుటం దరంబుగ దురంగ కృతమాలనక్తమాలతమాలసాలరసాలాదిసాలజాలంబు లగువనషండంబు లను ఘనమండలంబులకు శంపాలతలసంపదలసొంపు సంపాదించుచు నుద్ద్యోతమానంబు లగుజ్యోతిరింగణజ్యోతిర్గణంబుల విస్ఫురణంబులు దుఱంగలింప నిరంతరాసారధారాధారంబులగు మరందరసపూరంబు లీరంబుల చేరువులం గాలువలై ప్రాంతక్షేత్ర్య సమయసముజ్జృంభణంబుం దలంపించు తావులుం, దావులకుం దావలంబు లగుచుం గుస్తరించి యందందం బ్రస్తరించుకస్తూరికామృగస్తోమంబులు దీమంబులం దగిలి నిగులువడి చూచుమాపులకుం జాలివడి విడిపింపం జాలిపడిం బరతెంచి యొడలించు సిద్ధమునిశుద్ధాంతసంఘాతంబులును, ఘాతంబులం దొఱంగుసెలయేటితీరంబులం దోరంబు లగుకరీరాంకూరంబుల మోరలం దెమలించి నమలం గమతించి కించిదాకుంచితపూర్వాంగంబు లగు గోలంబులం గోలలం గేలిమెయిం దోలి తూలించు గోలల నాలోకించు చెంచునాయకుల దేహచ్ఛాయలకు దాయాదంబులై పండల దండిగ మెండుగం దిరుగువనవేదండంబులతండంబుల గండమండలంబులు నుండి పిండుగట్టి యొగయు గండుతేంటులకూటువులతోడికూటమిం బాటించులోవ త్రోవల క్రేవలం గేవలంబు సావలంబంబులగు లతావితానంబులు వనదేవతాబాలికాపాలికాకేలికాడోలికల పోలికలం గ్రాలి కనుపట్టు విడిమట్టుల మట్టుమీఱి యిట్టలంబు లగుచిట్టకంబుల దట్టంబుగ రొట్ట బలిసిన తులసిచెట్టులు కట్టువలై చుట్టు వలగొని చెలంగ దిట్టంపు టాకట్టులం బడి జర్జరంబులగు జలంబు లమలంబులగు బిందుబృందంబులై యొగసి ముత్తెంబులమొత్తంబులపగిది నొగి దిదృక్షువీక్షాసేచనకంబులై వృక్షాసేచనంబు సేయ ననవకుసుమసముదయకుశవిసరసమిత్సమిద్ధంబులును బ్రవృద్ధంబులునై ప్రచ్ఛాయతరుచ్ఛటాచ్ఛాదనశీతలచత్వరభూతలంబులై సవిధంబుల వివిధంబు లగుమల్లికావల్లికామతల్లికల నల్లికొన నుల్లసిల్లుచు నుల్లంబులకు నుల్లాసంబు పల్లవింప నింపు నింపు మంజులకుంజపుంజంబుల రంజిల్లుచుం బరివేష్టితకుటజంబు లగునుటజంబులం బొలిచి పావనంబు లగుతపోవనంబులం బరిస్ఫురించుచుండు. ౫౯.

శా. అందందం బరికించి యందొకవివిక్తావాసయోగ్యాశ్రమా
లిందంబం దరవిందనందనుఁడు హాళిన్నిర్మలాస్పందమై
డెందం బొప్పఁ దపం బొనర్చుకొనఁ బాటించుం గదా యంచు నా
నందం బొందుచు రూఢనిశ్చయమతిం దద్ద్రాంతసీమంబునన్. ౬౦.

చం తనజనయిత్రియిమ్ము దనతమ్మునియైదవవైనయమ్ములుం
దన వగువారువమ్ములు పతమ్ము హితమ్ముగ వర్ధితమ్ములై
తనరఁగ నాత్మబంధురచిత్రప్రియవైఖరిఁ జేర్చుబంధురం
బనుకొలఁకు న్విరించి గనె నధ్వపరిశ్రమ మాఱఁ జేరువన్. ౬౧.

శా. సారంగార్భకము ల్విహారమతినుత్సంగంబులం జేరి యిం
పారం గ్రుమ్మరఁ బుండరీకనిచయం బచ్ఛాంతరంగాప్తి ని
ర్వ్యాగప్రక్రియనొప్ప సిద్ధమునిసేవ్యం బైనపుణ్యాశ్రమా
గారంబో యన సౌమ్యమై తనరు నక్కాసార మత్యంతమున్. ౬౨.

సీ. బంగార సారబంధురోదకములం,దు నిరూఢనియతి మజ్జన మొనర్చి
సర్వతోముఖముల సర్వతోముఖముల, నాచమనంబుల నాచరించి
విహితకృత్యముల భావిహితకృత్యాసక్తి, గావించికొని లేచి కదలి వచ్చి
యతివివిక్తం బైనయలవివిక్తప్రదేశము సొచ్చి యచ్చటశమదమంబు

తే.గీ లమర సమధికనిష్ఠమై నధివసించి, భగవదుపదిష్టపద్ధతిఁ దగ జపింప
గాఁ గడంగెను సైంధవకంధరాధి,దైవతక మైనదివ్యమంత్రము నజుండు. ౬౩.

కం. అతనికి నొకపరి జపమునఁ, జతుర్గుణంబుగ ఫలంబు నమకులె నత్య
స్థితునకుఁ బెక్కుముఖంబుల, జతనం బవు గాదె యర్థసంసిద్ధి యిలన్. ౬౪.

గీ. అతఁడప్పుడు కమలజ ఖ్యాతుఁడగుట, ముదముగఁదుర మహాతపం బునవసించి
సారసత్వంబు బూనుట చనును గాని, యాత్మరాజపవృత్తిఁబో నాడుటరిగి.

⇝✳ గ్రీష్మర్తువర్ణనము. ✳⇜

కం. అట్టిరొద వెట్టకాలము, బెట్టిదముగఁ దోఁచె మన్ను బిట్టెగసి చదల్
ముట్టఁగ వడి సుడిగాడ్పులు, నెట్టన నెట్టుకొని వీవ నిఖిలావనిపై. ౬౬.

ం. పాటలకుసుమపరీమళ, పాటచ్చరవృత్తి బయలు ♦ పడకుండఁ బవల్
మాటుగ నిశాంతముల నొక, పాటిగఁ జరియించు నపుడు ♦ పవమానంబుల్.

గీ. ఇనునిసత్కృపదినలక్ష్మి ♦ హెచ్చుటరసి, నిశలునానాఁట భృశకృశ♦దశలఁ గాంచె
నొరులనిరులకుఁ జూపోప♦కున్నఁదనదు, పెంపుదఱుఁగుటగాళన్య♦వృద్ధి సెడునె.

గీ. ఇచ్చఘనులుండి రని యవ్వ ♦ లిచ్చవడసి
పొంగి పొరలినసరసుల ♦ పొలుపు దఱిగె
మున్ను గలకీర్తిసారముల్ ♦ పోవనవ్వ
డప్పులను జొప్పడినయొప్పు ♦ ముప్పు గాదె. ౧౯.

ఉ. గాలికిఁ గాలు నిల్పుకొనఁ♦గాఁ దగునూఱటపండు వాభుజం
గాలికి నక్తభోజనమ♦హావ్రతపర్వదినంబు తాళవృం
తాళికి వన్నెవాసియు బ♦యల్పడుయోగదశాగమంబు నై
తాలిమి దూలనాఁ డొకవి♦తాన జనం బెడపెట దినంబులన్. ౨౦.

సీ. పూఁటకొక్కొకనూఁటి♦నీట డప్పి యడంచు, కొనెదవ్వు చని తెచ్చి♦కొని జనంబు
వెలఁబెంచి పానీయ♦విక్రేత లింటిబా, వుల క్షారనీరముల్♦గలపి దెచ్చి
రనుదినంబు మడుంగు♦లను దెచ్చి యిడుచాకి, నాలు గైదాఱుడు♦నాళ్ల కొసఁగెఁ
గ్రుంకులాడఁ గొలంకు♦లింకఁ బాఱుట శ్రోత్రి, యులకు వేళలఁదాన♦మొదవకుండెఁ
తే.గీ. గరటచటకాదికం బైన♦గ్రామ్యపక్షి, జాల మిలు సొచ్చి బెదరక ♦ జనుల నడుమ
కుంభసంభృతజలములఁ ♦ గ్రోలఁ జొచ్చెఁ, బుడమి నొదవిన నీటియొ♦ద్దడికి నపుడు.

సీ. తొలుత వ్రాల్చినప్రక్క ♦ నులివెచ్చఁదనమెక్క
నొండొక్కప్రక్కకు ♦ నొత్తిగిలుచు
వ్యజనసమాకర్ష♦కజనంబు సెయిమార్చు
కొనినంత హుంకృతిఁ ♦ గినుక వడుచు
వారియంత్రపుసూక్ష్మ♦ధార లిట్టటు గాలిఁ
దెరలిన నఱచూడ్కిఁ ♦ దెఱచికనుచు
నిదురఁదోఁగె నటంచు ♦ పదములొత్తుభుజిష్య
లూరకుండిన నంఘ్రి ♦ లూఁపు కొనుచు
తే.గీ. వలపుఁ బన్నీరు చిలికిన ♦ చలువవలువ, సెజ్జ లామజ్జకప్రతి ♦ సీర లెసఁగు
నిడుదగుమ్మాలచుట్టు పం♦దిళ్లయిండ్లఁ, బవలు పొరలాడు సామంత♦నివహ మపుడు.

ఉ. గొజ్జఁగినీటి చిన్ని చినుకు ల్వలిపంబులు గంధసారముల్
మజ్జిగతేట మల్లెకుసుమంబులు వెన్నలబట్టబైటిపూ
సెజ్జలు వీణపాటలు నుశీరపువీవనలుఁ ఘటించు భూ
భృజ్జనకోటికిన్ని దురనించుక వేసవి రేల వేరువన్. ౨౩.

సీ. ప్రహిబహిః కుట్టిమాభ్యర్ణ గాంభఃపూర్ణ, కలశాంబువులు గతిక్లమముఁ బాప
నవనారికేళపర్ణకలింజకస్థితుల్, మార్గాతపోత్థశ్రమంబు నుడుప
జంబీరరసపూరసమ్మిశ్ర మగుతక్ర, సారంబు దృషను జల్లారఁ జేయ
నాయతకాయమానాంతరస్థితతాళ, వృంతముల్ ఘర్మాంబువితతి నడఁప
తే.గీ. నిదుర గదురంగ నపుడధ్వనీనజనము, విడియునొక్కొక్కపుణ్యాత్ముఁ డిడినయట్టి
ప్రపనపారసుఖాప్తి మైమెఁబనుల మఱచి. పట్టపవలింటి వడసోఁకు దట్టకుండ.

సీ. వాతూలతూలతల్పము పొల్పుసవరించి, శౌరిఁ జొక్కించు దాసేరకుండు
ఘనఘటావళి నీటఁ గర్షకుల్ దనియంగఁ, గలమాంకురము వెంచు పొలము కాఁపు
హరిపదంబునఁ గాఁపు దిరుగుకవ్వలదాయ, వంతుమార్చెడుదళవాయిపెద్ద
కదలియింటికి ధునీకన్యలఁ గైసేసి, తొలిసారి యంపించుఁ గులగురుండు
తే.గీ. దోఁచె గ్రీష్మావసానముత్తుంగసౌధ, జాలబహిరంగణాప్రదోషప్రభాత
చరదూష్మార్తదంపతీవిస్మృతాత్తి, దృఢపరీరంభపునరుపదేష్ట యగుచు. ౨౪.

గీ. బైటితలిమంబులను లోనబైట లోని, తలిమముల వైచికొనుచు రాత్రుల జనంబు
పొక్కఁజినుకులచే నప్పుడొక్కయింత, యైననిదురింప నెడలేకయలఁతఁ జెందె.

కం. ఘనులు కరకాంబువుల ఘన, జనులం దనియించు సిరి లసచ్చిత్రరుచిం
దనరెడుదవశిఖుల నెఱిం, గనుఁగొన గ్రీష్మంబు వర్షకాలముఁ బోలెన్. ౨౫.

గీ. కదసి కలకంఠములకు మూకవ్రతంబు, నెఱప నుపదేశ మొనరించి నీలకంఠ
తతికి సోత్కంఠముగఁ దదుద్యాపనంబుఁ, గడుప గ్రీష్మర్తువాచార్యకం బొనర్చె.

కం. పంచజనపంచవక్త్రుఁ బ్ర, పంచగురు న్మదిహయాస్యు భావించి సదా
పంచాగ్నిమధ్యమున నృపపంచాస్త్రజ్యేష్ఠుఁ డురుతపం బొనరించెన్. ౨౬.

వర్షర్తువర్ణనము.

కం. వర్షర్తు వొదవె నంతటఁ, గర్షకహర్షకరవర్షకలితపయోదో
త్కర్షాభిశంసితాపా, కర్షిఝురీప్రవణసన్నికర్షం బగుచున్. ౨౭.

సీ. మండూకములు చర్మ♦మాత్రశేషత వీడి, చెలఁగి మ్రోయఁగ సం♦జీవకరణి
బర్హిణంబులు వర♦స్వరభాస్వరముగ ఘోషింప సారస్వత♦సిద్ధరసము
బిసకంఠికలు చూలు ♦ వెనఁ దాల్చి యొసఁగ స,ప్తపయోధిసంగయా♦త్రాఫలంబు
చాతకంబులు పిపా♦సను బాసివాసి భా,సిలఁ బ్రపారంభమం♦గళముహూర్త
తే.గీ. మగుచుఁ బొగడొందెనపుడులో♦కైకతాప,హారణకరణాభ్రనిత్యసం♦చరణసాంద్ర
తరుణతరుణాభ్రవిభ్రమ♦స్ఫురణకరణ, మైనప్రావృడనేహస్స♦మాగమంబు. ౮౧.

గీ. స్వాతిమౌక్తికములఁ గాంచి ♦ స్వాతిశయముఁ
బూనె నని యార్ద్ర జగమార్ద్ర♦ముగఁ దలిర్పఁ
బద్మరాగంబులను గాంచి ♦ పరఁగె ననఁగ
నింద్రగోపంబు లెల్లెడ ♦ నెసఁగె నపుడు. ౮౨.

కం. అకలంకద్యుతికలహం,సకులము స్వకుల మగుమాన♦సమునకుఁ జనుపూ
నిక పొలుపుఁ దెలుప్రస్థా,నికశుభదానకములైస్త♦నితములు మొరసెన్. ౮౩.

ఉ. గర్జితనిస్వనం బపుడు ♦ కర్ణకఠోరముగా ముహుర్ముహు
స్స్ఫూర్జిత మైనవీనుఁగవఁ ♦ జొన్పినయంగుళు లొప్పఁ బ్రాజ్ఞులున్
స్ఫూర్జథువిభ్రమభ్రమను ♦ జొక్కిరి నివ్వెఱపాటు దోఁపఁగా
నర్జునముఖ్యనామదశ♦కాసకృదుచ్చరదాత్తజిహ్వులై. ౮౪.

కం. చిట చిట మని సొటసొట మని, పొట పొట మని ఝల్లు మనియు♦భోరని ధారా
స్ఫుటనియతి నపుడు జలధర,పటలము పటునియతిఁ గుంభ♦వర్షము గురిసెన్.

కం పెళ పెళ నుఱుములు నుఱుమఁగఁ,దళ తళ మెఱుపులును మెఱయ♦దళముగ జలదం
బులు గ్రమ్మి కాఱుకొని వి,చ్చలవిడి వర్షింపఁ దొడఁగె ♦ జడిగొని వడిగాన్.

శా. సారంగావళి మేఘలోలుపమన♦స్కం బౌట వెన్వెంట నే
తేరం బుష్కరశీకరంబులు ధరి♦త్రిం జెంద మందంబుగా
నీరంధ్రస్థితిఁ ద్రిమ్మరం దొడఁగె సు♦స్నిగ్ధాంజనశ్యామలా
కారంబు ల్దనరం గరేణుతతినాఁ ♦ గాదంబినీబృందముల్. ౮౭

సీ. కలమాంకురారోప♦కరశాలిపాలికా, స్త్రీపాళికి సరస్వ♦తీప్రసన్న
మాత్రక్షితికృషిక్రి♦యార్థవృద్ధనియుక్త. హాలికబాలుర కన♦ధ్యయనపర్వ

మన్యసంవసథప్ర♦యాణప్రయోజన ప్రవణప్రజల కెల్ల ♦ గ్రహణశాల
యర్కసందర్శనా♦నంతరాభ్యవహార, శీలుర కేకాద♦శీవ్రతంబు.
తే.గీ. నిజనివాసగృహాన్యమం♦దిరయియాసు,ఖగసమూహంబులకు నెల్లఁ ♦ జిగురుఁ గండె
నిఖిలపశుయూథముల కెల్ల♦ నిగళబంధ, మెడతెగనివానజడినప్పు♦ డెనఁగెముసురు.

చం. వెడ వెడఁ బ్రొద్దు గుంకు తఱి ♦ వీటివిటుల్సమపీటి కాదు లె
క్కడుతమిఁ గూర్చుచున్నఁ గరి♦కొల్వగునంతకుఁ బోనఁ గత్తియల్
దడయుటచే హజారమునఁ ♦ దాళి చెలంల్ సనుదేర నజ్జడిన్
గొడుగులువట్టి చెట్టఁగొని ♦ గొబ్బునఁ దోడ్కొని పోదు రిండ్లకున్. ౮౯.

సీ. వివిధప్రజలు గూడి♦శివసహస్రఘటాభి, షేకప్రయత్నముల్ ♦సేయకుండ
బాహాటశయ్యచే ♦ వాచకుల్ నియతి మిం,చ విరాటపర్వంబుఁ♦జదువకుండ
మాపుహవిష్యాన్న♦మాత్రభుక్తిని ద్విజుల్. వారుణజపదీక్షఁ ♦ బట్టకుండ
మృద్వికారాకారు♦ఋష్యశృంగునిఁ బూని, విప్రు లుచ్చైస్స్తుతిఁ ♦ బిలువకుండ
తే.గీ. గొంతిజాతరఁ బామరుల్♦ కోరకుండ, సంజప్రొద్దులఁ బోసిళ్లు♦ చల్లకుండ
సూర్యచంద్రులపరిధులఁ♦జూడకుండ, ధరణినాసారవర్షంబు♦ గురిసెనపుడు. ౯౦.

సీ. ముసుఁగిడ్డ కుఱుమాపు♦ముదుకదుప్పటి చెమ్మ, గిలకుండ నలఁతికో♦వెలలు చొచ్చి
హత్తించి తొడిగిన ♦ క్రొత్తచెప్పులజోళ్లు, దడియకుండఁగ వీథి♦బడులఁ జేరి
గుత్తంబుగాఁ జుట్టి♦కొనిన చుట్టల నిప్పు, లాఱకుండఁగఁ బంచ♦టరుఁగు లెక్కి
పొమ్ముఁగట్టిలయూఁతఁ♦గన్నుఁగానక జాఱి, పడకుండ రచ్చసా♦వడుల నిఱికి
తే.గీ. చేలపనులందుఁ జొప్పడు♦చెలిమి సంజఁ
గాఁపుఁగొమరులు పడుపు సుం♦కములఁ గొనిన
శాలిపాలికలకుటీర♦పాళిఁ జేరి,
రట్టకేలకు నజ్జడి♦ నేకతముగ. ౯౧.

సీ. కేళీగృహాళింద♦పాళీసముజ్జ్వల, దీపద్యుతుల తెల్పు♦ దెల్పుచున్న
దృఢతరాలింగన♦స్పృష్టముక్తాహార,ముల చల్లఁదనములు♦ వలుకుచున్న
శశ్వత్పరస్పరా♦స్యగృహీత తాంబూల, రుచులవైకృతులు వా♦క్రుచ్చుచున్న
వాతాయనాంతరా♦యాతవాతానీత, నూత్నాబ్జగంధముల్ ♦నుడువుచున్నఁ

తే.గీ. ప్రొద్దువోడచేసెమో యను♦సుద్ది విడిచి, ఘనఘనంబులు గ్రమ్ముచోఁ♦గట్లకతనఁ
దమతమకము వలన నూ♦తనపుదంప, తులువిడువకుండి రజ్జడిఁ♦దలిమములను.

కం. ఆతఱిఁ బ్రాతఃకాలం,బై తగుసంగవముఁ జూడ♦నటు సాయాహ్నం
బై తగునపరాహ్ణము ఖ,ద్యోతుఁడు ఖద్యోతరీతి ♦ నొందిన కతనన్. ౯౩.

చం. ఘనుఁ డని పేరుఁ గైకొనియుఁ♦గాని సదా చపలాంతరంగుఁడై
పనిగొని యూరకే విమల♦పక్షచరద్విజపీడఁ జేయఁ దా
ర్కొని చెలరేఁగి యవ్విషధ♦రుండు వెసం గడువిచ్చె నప్పు స
జ్జనవితథాపకారులకు ♦ శాశ్వతమా తమజీవనస్థితుల్. ౯౪.

కం. పద్మాసనుఁడై జప మ,ప్పద్మాసఖు నశ్వముఖుని♦భావించి మహా
పద్మావృత్తి నొనర్చెను, బద్మాసనుఁ డపుడు గిర్యు♦పరిభాగమునన్. ౯౫.

హేమంతఋతువర్ణనము.

మ. అపు డేతెంచె హిమర్తువాసర మనం♦తానంతభాగాంతరా
త్తపరిస్ఫూర్తికశీతభూతపరిభూ♦తత్వాసకృద్వేపథు
గ్లపితప్రాణ్యభయప్రదాగ్నిరవితూ♦లస్థూలకూర్పాసక
ద్విపటీచక్రకటీపటుస్తనతటీ♦వీటీవటచ్ఛాయమై. ౯౬.

క. మృగమదవీటీభుగభుగ, లగురుంబొగలున్ హసంతి♦కాగ్నులసెగలుం
దొగరుందుప్పటు లప్పటి, కొగి ముగియించెను హిమోద్య♦మోద్ధతి ప్రజకున్.

సీ. వైకుంఠమందిర♦ద్వాఃకవాటపుటంబు, లంచితంబుగ విప్పఁ♦గుంచెకోల
యంజనాగర్భసౌ♦ఖ్యప్రసూతి ఘటింప, నందిప్రత్యావర్త♦నక్రమంబు
బలిరసాతలజగత్♦ప్రస్థానసన్నాహ, సాఫల్యమొనరింప♦సన్మహార్త
మంభోజినీబాంధ♦వాశ్రయాశలవెట్ట, నమగతిఁ జల్లార్పఁ♦ జలువమందు

తే.గీ. వాహినీనదవాప్యవ♦గాహనక్రి,యాదితత్ప్రజనులతీ♦రావతరణ
విధికిఁ జొరకుండఁగా వెఱ♦పింప ఘోర,మకర మెల్లడ మించె హే♦మంతఋతువు.

సీ. కుచనిపీడనపీడ♦ కచలవృత్తి వహించుఁ, గాని తియ్యనిమోవి♦యానఁ బెదరు
దృఢపరిరంభవృ♦త్తికి లతాకృతిఁ దాల్చుఁ, గాని నీ వీవిమో♦క్షమునకోదుఁగు

గండనఖాంకరే♦ఖకుఁ బ్రసన్నతనూనుఁ, గాని గంధాలేప♦కలన కులుకు
హాలామదగ్లాని♦కామోదము వహించుఁ, గాని పన్నీటిసే♦కమున కడలు
తే.గీ. స్త్రైణ మప్పుడు మిక్కిలి♦జాణతనము, గలిగియుండియు నాథులఁ♦గవయువేళ
విజహాదజహత్త్రపావేశ♦విలసనముల, వెలయు మధ్యాత్వసమయకే♦ళులనుబోలె.

సీ. పట్టుఁబుట్టముఁజుట్టి♦నట్టిబోడిశిరంబు, పై నుప్పునక్షయ♦పాత్రి నొకటి
యిరుకక్షములలోని♦తిరునామములపుస్తకమునను దాళవృం♦తమున రెండు
క్షుద్రకుటీప్రాంత♦శునకభీతినిఁ గుడి, కేలఁ దాల్చిన తిరు♦కోల నొకటి
డాచేతి దారుఖం♦డపుఁదాళయుంగి రెండు, స్వప్రతీకంబులఁ♦బదియు రెండు
తే.గీ. రమణ నష్టాదశోర్ధ్వపుం♦డ్రములు దమకు, నమర నత్యర్థవైష్ణవ♦త్వము ఘటిల్ల
బికిర మెత్తంగ సాతాని♦పిండు దిఱుగుఁ, దగ ధనుర్మాసవాసరాం♦తములనపుడు.

సీ. నవశాలిసస్యకృం♦తనవిధానైకసం, భ్రమముహుర్భ్రమదంఘ్రి♦భవకులంబు
వార్షికవ్రీహిసం♦పాదనాజస్రస, త్వరచరద్గ్రామసే♦వకజనంబు
బార్థివగ్రాహ్యష♦డ్భాగగ్రహణజాగ్ర, దుద్యోగిపురుష♦భటోత్కరంబు
ప్రతిగేహపర్యట♦ద్వ్యాదనాదననాథ, కోణంగిముఖ్యభి♦క్షువ్రజంబు
తే.గీ, దనర నవ్వేళ నాప్రభా♦తప్రదోష, మాప్రదోషప్రభాతంబు♦నటుల యిటుల
తిరుగ నయ్యయిసందడి♦తెఱపి లేమిఁ, జేల కూళ్లకు నొకవింత♦చెలువు దోఁచె.

కం. ఆసారనవాహులం దపు, డాసారసదృక్పదద్వ♦యసదాధ్యానుం
డై సారతప మొనర్చె హి, మాసారములో గళద్వ♦యస మగునీటన్. ౧౦౨.

కం. రాజీవనయనుఁ డాశ్రిత, రాజీవనచైత్రుఁ డపుడు ♦ ప్రాఁబల్కులకై
రాజీవనవాకృతితో, రా జీవనరాశిలోని ♦ రక్కసుఁ డెలమిన్. ౧౦౩.

మ. తిమిరూపంబున నేపుతోఁ గడఁగి వా♦ర్ధిం గ్రుమ్మరం గ్రమ్మఱం
గమలాక్షుండు దిమింగిలాకృతిని ర♦క్షశ్శిక్షణారంభసం
భ్రముఁడై పొంచి పరిభ్రమించి యరిఁ జే♦వ న్నించి మేన్నించి యా
గమముల్ వేగమె యాక్రమించి విధికిం♦గాంక్షించి యంచద్గతిన్. ౧౦౪.

సీ. నిద్దంపుటద్దంపు♦నిగనిగద్యుతులతో
నెగడుపైచాయ వె♦న్నెలలు గాయఁ

జిందంపుఁ జందంబు • జెందుమోరఁదొరంగు
నురువు జ్ఞానామృత • స్ఫురణఁ దెలుపఁ
బలుసొంపు నులివింపుఁ • దొలఁకు హేషాధ్వనుల్
నెఱిగుల్కు తొలిబల్కు • టొఱపు నెఱప
నిరుప్రక్కలను జక్క • నెసఁగుచూపులకోపు
శ్రితపక్షపాతసం • గతి వచింపఁ

తే.గీ. బంచశాఖాచతుష్టయిఁ • బాంచజన్య
మును సుదర్శనమును బొత్తి • ము నుపదేశ
ముద్రయు నెసంగఁ గరుణాస • ముద్రుఁ డైన
హరి హయగ్రీవమూర్తిఁ బ్ర • త్యక్ష మయ్యె. ౧౦౫.

కం. అప్పగిదిం బొడసూపిన, యప్పరమపదేశుఁ గని య • హో యీతఁడు మా
యప్ప యగుశౌరి యౌనని, యప్పరమేష్ఠియు సమగ్ర • మగుహర్షమునన్. ౧౦౬.

కం. ముమ్మాఱులు వలగొని మది, ముమ్మర మగుభక్తి సాఁగి • మ్రొక్కుచు నటులే
క్రమ్మఱ మ్రొక్కుచుఁ బులకలు, గ్రమ్మ రహి న్నిటలతటల • గత్కరపుటుఁడై.

కందగీతి గర్భచంపకమాల.

ఘనఘనవిగ్రహా! వరద! • కాంచనచేల! కృపావిశాల! స
జ్జన వినుతా! హరీ! జలధి • శాయి! పరాత్పర! చక్రహస్త! పా
వన! వనజేక్షణా! భువన • పాలనఖేలన! పుణ్యశీల! లా
లన నిరతాశయా! ప్రవిమ • లద్యుతికౌస్తుభ రత్నభూషణా! ౧౦౮.

గర్భకందము.

ఘనవిగ్రహా! వరద! కాంచనచేల! కృపావిశాల! • సజ్జనవినుతా!
వనజేక్షణా! భువనపాలనఖేలన పుణ్యశీల • లాలననిరతా! ౧౦౯.

గర్భగీతము.

వరద! కాంచనచేల! కృ • పావిశాల! జలధిశాయి! పరాత్పర! • చక్రహస్త!
భువనపాలనఖేలన • పుణ్యశీల! ప్రవిమలద్యుతికౌస్తుభ • రత్నభూష! ౧౧౦.

కం. భక్తుల మత్ప్రముఖసుధా, భక్తుల శుక్తులఁ బాపి • పనిగొని కరుణా
యుక్తము లగుచూపుల సుఖ, యుక్తము లగునట్లుసేయు • దో హయవదనా! ౧౧౧.

శా. జ్ఞానానందమయా! స్ఫుటస్ఫటికభా♦స్వద్విగ్రహా! సర్వవి
ద్యానిత్యప్రతిభావిశేషఘటనా♦ధారా! బుధారాధితా
భానుప్రాకటతేజ! పుస్తకపుటీ♦వ్యాఖ్యానముద్రాబ్జచ
క్రానూనాయతశస్తహస్త! హయకం♦ఠా! శ్రీవికుంఠాలయా! ౧౧౨.

మ. అని యెన్నేని విధంబుల న్వినుతిసే♦యంగాఁ దురంగాననుం
డనియెం బంకజసూతిఁ గాంచి వినుమ♦య్యా! నీదు వేదంబులం
గొని యాసోమకనామకుండు సనఁ ద♦త్కుక్షిన్ విభేదించి ప్రా
మినుకుల్ దెచ్చితి నీకొసంగ నివె పే♦ర్మిం గూర్మి వాటిల్లఁగన్. ౧౧౩.

కం. ఉపదేశ మ్మొందనిచదు, వుపయోగముఁ జెంద దనుచు ♦ నొమ్మనియా వే
లుపుఁ బెద్దకు హయవదనుం, డపు డుపదేశించె శ్రుతులు♦ సాంగంబులుగాన్. ౧౧౪.

చం. మఱియుఁ మదీయమూర్తి మది ♦ మాటికి మాటికి మాఁటి మంత్ర మే
మఱక జపించుమానిసి స♦మగ్రకలావిభవాభిరాముఁడై
కొఱఁత యొకింత లేనిపలు♦కుంబడికిం గడితంపుటిక్కయై
నెఱతన మేర్పడం జెలఁగు ♦ నేర్పరులందుఁ బ్రధానగణ్యుఁడై. ౧౧౫.

కం. నామనుజపగరిమంబున, నామనుజపగరిమ సిరి మ♦హామహిమంబున్
భూమహితప్రఖ్యాతియు, భూమహితప్రసితసుతస♦మూహము నొదవున్. ౧౧౬.

ఉ. కావున నీవు నమ్మిక ద♦గం ద్రిజగన్నుత మైననిష్ఠ నన్
భావన చేయుచున్ మనుజ♦పం బొనరింపుము దానఁ జేసి నా
నావిధభూతజాతభువ♦నంబుల నంబుజగర్భ కౌశలం
బావహిలంగ నశ్రముఁడ♦వై సృజియించెదు సొంపు పెంపునన్. ౧౧౭.

కం. మహి నితరక్షేత్రంబుల, బహుకాలజపంబు వలనఁ ♦ బడయం దగు నా
త్మహితార్థసిద్ధి యిచ్చట, ముహూర్తజపమాత్రమున న♦మోఘముగ నగున్.

కం. ఉపమాకాస్యక్షేత్ర, స్యపృథివ్యా మనుచు విబుధు♦ లనుకొనుటఁ జుమీ
యుపమాకాభిధ నీది, వ్యపదంబు ప్రసిద్ధిఁ గాంచె ♦ నంభోజభవా. ౧౧౮

గీ. క్షోణిపై ఫాల్గునంబున ♦ శుక్లపక్ష, మందు నేకాదశిని మదీ♦యావతార
మగుట నాఁ డిందు వేదపా♦రాయణంబు, సేయఁ జేయింప విన ఘన♦శ్రేయ మొదవు.

గీ. సింధుతీరగ మైనయీ♦క్షేత్రసీమ, బంధురాహ్వాయ మగుసరో♦వరము నందు
నాఁడు మజ్జన మాడునె♦వ్వాఁడు వాఁడు, సంతరించినకర్మన♦స్యములు వాఁడు.

కం. ఈయశ్వగ్రీవాకృతి, నాయవతారములయందు ♦ నరుల కుపాస్యం
బై యఖిలశ్రీవిద్యా, దాయకమై యఖిలసుఖని♦దానంబు నగున్. ౧౨౨.

కం. అని యుపదేశపురస్కృతి, గను వేదము లానఁగి తురగ♦కంధరుఁ డరుగన్
వనజజుఁ డానంద మెదం, దనరం దనరమ్య మగుప♦దంబున కరిగెన్. ౧౨౩.

ఆశ్వాసాంతము.

కం. శ్రీరాఘవ! నతజనదు, ర్వారాఘవనప్రతాన♦పావక! మునిరా
డ్డారాఘవనధరసమీ, రా! రాఘవ నటదమోఘ♦రయవిశిఖౌఘా! ౧౨౪.

మ. మునిరాజక్రతురక్షణా! స్ఫుటసితాం♦భోజాతపత్రేక్షణా!
వినతాభీష్టకృతిక్షణా! పరమధీ♦విజ్ఞాన సంధుక్షణా!
ఘనసంగ్రామవిచక్షణా! సురముహుః♦కల్యాణకృల్లక్షణా!
వినుతశ్రీకృతలక్షణా! ఖలమరు♦ద్విద్వేషిసంశిక్షణా! ౧౨౫.

పృథ్వి. పురందరమణీగణస్ఫుటస♦ముజ్జ్వలాంగప్రభా!
ధురంధరదిగంతదంతురిత♦దోర్యశస్సౌరభా!
నిరంతరదయాభినందితవ♦నేచరౌఘస్సభా!
మరందరసమంజువాఙ్మహిత♦మైథిలీవల్లభా! ౧౨౬.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణపరాయణాతిధన్య కౌండిన్యగోత్ర
పవిత్రదేవులపల్లికులపయఃపయోనిధికళానిధి తారామశాస్త్రి పౌత్ర
వేంకటకృష్ణశాస్త్రి పుత్ర తమ్మనాభిధ నాంతర వేంకటకృష్ణ
శాస్త్రినామాగ్రజన్మ త్రిలింగదేశాగ్రజన్మ సుధీ
విధేయ సుబ్బరాయశాస్త్రి నామధేయ ప్రణీతం
బైనమహేంద్రవిజయం బను ప్రబంధంబు
నందు ద్వితీయాశ్వాసము.

శ్రీసీతారామార్పణమస్తు.

శ్రీ రామ.

శ్రీ మహేంద్ర విజయము.

తృతీయాశ్వాసము.

శ్రీ విద్వన్నుతకవితా
భావుకకౌండిన్యగోత్రభావితవరధీ
దేవులపల్ల్యన్వయకుల
దైవత యజ్వపౌత్ర దశరథప్రభుపుత్రా. ౧.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమౌని, జాల మాజాలపాదరాజన్యవాహ
ముని తపస్సిద్ధిపద్ధతి విని పచించె, దనివితీరని ముది సూతుఁ గని వినీతి. ౨.

ఉ. ఓమహనీయబోధగరిమోజ్జ్వలధీసముపేత సూత వా
ణీమహిళామణీరమణునిశ్చలభక్తితపస్సమాధియో
గామితనైష్ఠికస్థితి సమగ్రముగా నిటు వింటి మింక నిం
దేమును లేమి సిద్ధిఁ గని రెప్పడ నేర్పడఁగ న్వచింపవే. 3.

కం. ఇందుఁ గలమహిమల విధం, బిందుగలన్మధురసుధకు హిందగు నుడులన్
విందుము మావీనుల కీ, విందు ముదంబునఁ గదింపవే కడు వేడ్కన్. ౪.

చం. అన విని సూతుఁ డిట్లనియె నమ్మునిముఖ్యుల నెల్లఁ జూచి యో
యనఘచరిత్రులార! వినరయ్య మదీయగురుప్రభావమున్
ఘన మగు మీకటాక్షమును గల్గుటచే వచియింతుఁ గాని చో
ననువుగఁ జెప్పశక్యమగునా! ఖగనాథగిరిప్రభావముల్. ౫.

కం. అచ్చట మును తపముం బొరి, పొచ్చెము లే కదితికశ్యపు లొనర్చి హరిన్
ముచ్చట దీరఁగ సుతునిఁ గ, నిచ్చఁ గనిరి దాని తెఱఁగు నెఱిఁగింతు నిటుల్. ౬.

సీ. దీక్షానిరూఢిజ్యో♦తిష్టోమకర్త లౌ, యాయజూకుల కెద్ది ♦ యాటపట్టు
న్యాయ్యపరిపాల♦నాసక్తచిత్తు లౌ, ధరణీశ్వరుల కెద్ది ♦ తావలంబు
ధర్మవాణిజ్యత♦త్పరవృత్తరీతు లౌ, వణిగ్గ్రణుల కెద్ది ♦ వాసగృహము
ద్విజసేవనాసక్త♦విఖ్యాతిధన్యు లౌ, పాదజన్ముల కెద్ది ♦ పట్టుఁ గొమ్మ
తే.గీ. పరమశాంతతఁ బతిపాద♦భక్తియుక్త, హృదయ లౌ సాధ్వులకు నెద్ది♦కుదురుఁబట్టు
దాని వర్ణింపఁ దరమె స♦త్కర్మఫలసు, భోగసుకరంబు శ్రీస్వర్గ♦పురవరంబు. ౭.

కం. ఆపుర మమరావతి యన, గోపుర మనఁ గనకరత్న♦గోపురశిఖర
శ్రీపరిచుంబితపంకజ, భూపట్టనహట్టఘట్ట♦ముఖ మై తనరున్. ౮.

ఉ. కోరినకోర్కు లిచ్చు నఁట♦ గోవును జెట్టును దాయి మేలిబం
గా రఁట నేలయెల్లఁ త్రిజ♦గంబుల నప్పుర మగ్రగణ్యమై
పేరిమి గాంచి మించు నఁట ♦ వేయివిధంబుల జాగరూకుఁడై
యారసి ప్రోచునాథుఁ డఁట ♦ యచ్చటివారల భాగ్య మెట్టిదో. ౯.

ఉ. పాయనిజవ్వనంబు గల♦ప్రాయము సానలఁ దీర్చి యెవ్వరుం
జేయని వాఁడితూపు లును ♦ జింగిరిమాంగిరిగాఁగ నెవ్వరు
న్నేయనివల్వ లప్పులను ♦ నిప్పుల వండనివంటకంబులున్
మాయనికన్ను లన్నగరి♦పోఁడుము లెంతయు వింతలై తగున్. ౧౦.

ఉ. అప్పురి చొప్పుఁ జెప్పఁ దర♦మా వివరింప నసాధ్యరీతియై
యెప్పుడుఁ దా సుసాధ్యముగ♦నే కనుపట్టు నభోగమూర్తియై
యెప్పుడుఁ దాసుభోగముగ♦నే కనుపట్టు విమానరమ్యమై
యెప్పుడుఁ దాసుమానముగ♦నే కనుపట్టు విచిత్రవైఖరిన్. ౧౧.

కం. వసువిసరప్రసితంబై, సుసిద్ధమహిమాఢ్యమై వి♦శుంభత్సంతా
నసుమహితామోదంబై, యొసఁగెడి నచ్చోటి వార♦లే కద స్వస్సుల్. ౧౨.

ఉ. ఇచ్చటి బ్రహ్మచర్యనియ♦మైకధురంధరవర్తనంబు లా
యచ్చరపూవుఁబోండ్లఁ గల♦యం దగునుంకువ లౌచు నెంతయున్
ముచ్చట దీర నందనస♦ముద్భవభూరిఫలప్రదంబులై
మెచ్చుగ నచ్చటం బరిణ♦మించుచు మించు సమంచితంబుగన్. ౧౩.

సీ. అంశుమత్ఫలకు మ♦ధ్యంబు దధ్యముగ నే,తత్సామగాయ మౌ ♦ తరుణయజ్వ
సారంగివదనంబు ♦ సారంగలాంఛను, నెద్దేవ సేయు నో ♦ యాయజూక
చంద్రమఃకళనాభి ♦ చంద మింద్రోపల,స్యసమాన మౌ హవి♦ర్యాజివర్య
యష్టాపదగృహంబు ♦ నందె కదా యీ్రతి,యామసుఖంచ మే ♦ యాహితాగ్ని

తే.గీ. యనుచు మందాకినీతీర♦మునను దాన,మున కుషఃకాలమునఁ గూడి♦కొనినక్రొత్త
సోమయాజులు స్థాలికల్♦ద్రోమికొనుచు, నాత్మపరిభాషభాషింతు♦రచటనెపుడు.

మ. తనకే మున్నుగ ద్రొక్కె నూర్వసి వధూ♦త్తంసం బటం చొక్కఁడుం
దనకే కల్పఫలం బొసంగెఁ దొలుదొ♦ల్తన్ రంభ యం చొక్కఁడుం
దనకే మేనక మేన మున్నలఁదె గం♦దంబంచు వే ఱొక్కఁడుం
దనియుం గర్మసురాళిలో నచట ధ♦న్యంమన్యభావంబునన్. ౧౫.

చ. ఎడనెడ వేల్పుసాను లెదు♦రేగి వరింపఁగఁ దద్గృహంబులన్
వడిఁ జొరఁబాఱఁ గొంక రట ♦ వాకిట జందెము లుద్ధృతోరులై
నొడుకుచు లన్న లున్నను స్వ♦రోన్నతి లోపల వేదపన్నముల్
నుడువుచుఁ దంద్రు లుండినను ♦ నూత్నసమాగతయజ్వ లచ్చటన్. ౧౬.

సీ. స్నానజపోపవా♦సశ్రమంబుల కోర్చి,తి మటంచు యజ్వ లొ♦ద్దికను వేఁడ
సంభారసన్నాహ♦సాహ్యం బొనర్చితి, మని కారయితలు మం♦తనముఁ బలుక
నూర కుండినవారిఁ♦బ్రేరణం బొనరించి,తి మటంచుఁ బ్రేరకుల్♦దమినిఁ దెలుప
నౌను గాదనక మే ♦ మంగీకరించితి,మని యనుమోదకుల్ ♦ మనవు లనుప

తే.గీ. ద్రవ్యమును బట్టి కద సుకృ♦తంబు గాన, యాగభిక్షాప్రదాతల ♦ భాగ మేము
వలసినను మీకు బానిస ల్గ♦ల రటంచుఁ, బరిహసింతు రొకింత య♦చ్చరలు వారి.

సీ. స్వాశ్రితావనము సే♦యక యన్యులను బ్రోచు,భూవరు ల్సారరాని♦భువన మెద్ది
యుపకారవిముఖులై ♦ యపకారము లొనర్చు, మూర్ఖులు సారరాని♦భువన మెద్ది
పరగుణస్తుతికిఁ బా♦ల్పడక నిందలు సేయు, ముష్కరుల్ సారరాని♦భువన మెద్ది
స్వమతవిదూరులై♦పరమతాశ్రయు లైన, యవగుణుల్ సారరాని♦భువన మెద్ది

తే.గీ. త్యాగభోగంబులకుఁ గాక♦ధనముఁగూర్చి, పొనఁగులుబ్ధులు సారరాని♦భువన మెద్ది
యద్ది దన కద్ది గనక ని♦త్యానపాయి, మోదభవనము శ్రీస్వర్గ ♦ భువన మొప్పు.

మ. నిజమాతాపితృభక్తిశూన్యులు స్వప♦త్నీత్యాగులుఀ దేవతా
భజనానక్తివిహీను లాత్మవిభువి♦శ్వాసానభిజ్ఞుల్ స్వకీ
యజనద్రోహులు మిత్రఘాతుకు లస♦త్యాలాపకు ల్సేరరా
నిజగం బాత్రిదివంబు దన్మహిమ వ♦ర్ణింపంగ సామాన్యమే. ౧౯.

సీ. విశ్వాసపరుల వీ♦వీథిసౌధంబులు, వీరిఁ గూరిమిఁ జూచు♦ వేల్పుఁ బోఁడు
కన్యకాప్రదుల వి♦క్రీడిచంద్రశాలికల్, వీరి మన్నింతురు ♦ విబుధు లెల్ల
సంగరోద్ధతుల వీ♦చాయవిమానముల్, వీరి నచ్చరలు సే♦వింతు రెలమి
సత్కావ్యకరుల వీ♦పరణిఁబ్రాసాదముల్, వీరి గురుండు భా♦వించు మైత్రి

తే.గీ. నన్నదాతల వీచక్రి♦హర్మ్యతతులు, వీరి నిందఱుఁ గడుఁ గార♦ వింతు రనుచు
దినదినము వచ్చు నవకర్మ♦దేవతలకుఁ, దెలుపు నచ్చోటి పరిపాటి♦దివిజకోటి.

ఉ. అప్పురి నొప్పు నుప్పరిగ♦లందుల విందుల విందు లంచుఁ బొం
దుప్పతిలంగ నెక్కుడిన♦ మొక్కుకరింటఁగ వేల్పుఁ గన్నియల్
దప్పక యాడుచో దరిసు♦ధాకరు గుజ్జెనగూటిగిండి దెం
డప్ప లిదే యటంచుఁ గది♦యం జని తే గమకింతు రంతయుఀ. ౨౧.

క. అమృతంబును మందాకిని,యమృతంబునుఁ గల్పతరుసు♦మానవసారం
బమరగవిపయఃపూరం, బమరఁ జతుర్ముఖుఁడె యిట్టి♦వనియెన్నఁ దగుఀ. ౨౨.

సీ. గంధర్వకరతలా♦ఘాతపుష్కరమృదం,గధిమింధిమిస్వన♦క్రమము లెసఁగఁ
గిన్నరీమధురసం♦గీత గాంధారనా,మగ్రామతానసం♦పద లెసంగ
విద్యాధరీపాణి♦వీణాకలక్వాణ,మూర్ఛనాగమకవి♦స్ఫూర్తు లెసఁగ
నప్సరస్సుకమలా♦స్యాలాస్యవిభ్రమ,భ్రమదంఘ్రినూపురా♦రవము లెసఁగ

తే.గీ. నిత్యకైలాసవైకుంఠ♦సత్యలోక,నియతగమనాగమనకృత్య♦నిరతసురవి
మానఘంటానినాదగుం♦భనము లెసఁగ, వీనులకు విందు గావించు♦వేల్పుఁబ్రోలు.

మ. సరిగా నప్పురిఁ గానవచ్చు సిరిఁ గాం♦చ్చేసూత్రిఁ గీర్తింపఁగా
సురగాధ్యక్షుఁడు దక్షుఁ డౌనె యమితా♦స్యుండయ్యు నేమన్నచో
నిర వొందం గనెనే యతండు త్రిదివం♦బేయూరి కేత్రోవ య
గ్గురుఁ డేకాననుఁ డయ్యు నచ్చట మెలం♦గుం గాన నర్హుండగుఀ. ౨౪.

ఉ. ఆపురమేలు నాత్మగురు♦సానతి దప్పఁడు సౌమనస్యముం
జూపును లేపు మాపు మను♦చున్ బుధసంతతి నెంతయున్ సుధ
గ్లోపగతిం దగున్ సదయ♦నోచితవర్తనకీర్తనీయుఁ డౌ
నా! పరికింపఁగా నితఁడె ♦ రాజన నింద్రుఁ డతంద్రవైఖరిన్. ౨౫.

ఉ. ఆతని భాగ్యభోగసము♦దగ్రతఁ దెల్పఁగ నేల సాటిగా
నాతఁడె సూటిగాఁ దెలుప♦నాఁ దదుపేతుల కెల్ల ధైర్యశౌ
ర్యాతిశయంబు దెల్పవలె♦నా కులశైలము దాపనోదన
ఖ్యాతతరాపదానము శ♦తాహవకర్తృత దెల్పుచుండఁగాన్. ౨౬.

చ. అతఁ డొకనాఁడు లీల చెలు♦వారఁగ వారగజేంద్రగామినుల్
చతురతదండలాస్యమును ♦ జక్కఁగఁ జేరణిఁ గుండలిన్ సమం
చితగతిఁ జూపఁగా నెలమిఁ ♦ జిత్రశిఖండిజవహ్నిముఖ్యది
క్ప్రతితతితో రసైకవశ♦భావమునం దిలకించుచున్నెడన్. ౨౭.

కం. నందనవనపవనము రాఁ, గం దనయము నలరుఁ దావి ♦ యపు డొక తీరై
నం దన డెందము కుతుకము, నందనరఁగ నింద్రుఁ డటుచ♦నం దలఁ పొడవన్. ౨౮.

చం. కెలఁకుల నున్నవారిఁ బరి♦కించి గురుం గని యోమి! సామి యిం
దలరువినోద మిప్పటికి ♦ నాఁపు దమే మననందనంబు లో
పలిపవనం బపూర్వముగు♦వాసన దోఁగుచు వీచెఁ గాన నం
దలి వనపాలదోహదవి♦ధానచమత్కృతిఁ జూచి వత్తమే. ౨౯.

చం. ఇట నమరేంద్రుఁ డిట్లు వచి ♦ యించుటకై గురువంకఁ జూచునం
తట నట నాగవాసమున ♦ నాయికురా లొనరించు సన్నచేఁ
దటుకునఁ దాళశబ్దము మృ♦దంగరవంబు నుపాంగనాదమ
స్ఫుటముయి తోఁప మారజికు♦ముంగల నర్తకి నిల్చె నుద్దికన్. 30.

సీ. పడసినబహుమాన♦పాత్రంబుతోనె పాణులు మోడ్చి విభుపాద♦ములకు మ్రొక్కి
శ్రుతికిఁ గూర్చినవీణ ♦ జతనంబుగాఁ బోటి, చే నుంచి యదుగులఁ♦జేరి మ్రొక్కి
తాళంపుఁ జిప్పలు ♦ గీలుఁగొల్పిన నీవి, తోనేగి నమ్రత ♦ దోఁప మ్రొక్కి
నాయికురాలి చెం ♦ తనె నిల్చి యొక్కింత, నానతోఁ బదపీఠ ♦ మాని మ్రొక్కి

తే.గీ. వెనుక నడకల మార్దంగికుని పిఱింది
దనుక నెఱతన మొయ్యారమును హారంగు
మురిపెమును మీఱ నేగి యపూర్ణపాత్ర
మందఱు గ్రహించి యచ్చరలరుగునంత. 3౧.

గీ. వైజయంతీవికాసభాస్వరతఁ గనుట, శ్రీనివాసవిలాసంబు చేఁ జెలంగు
వైజయంతంబుడిగివచ్చి యాజయంతుఁ, గలసియింద్రుండుమొగసాల కడవసింప.

మ. గరుడుల్ సాధ్యులు సిద్ధులున్ వసువులున్ గంధర్వులుం జారణుల్
దురగాస్యుల్ మొదలైనవ్యోమచరసందోహంబు సోత్సాహమై
పరివేష్టింపఁగఁ బావకప్రముఖదిక్పాలావళుల్ దోడ రా
నరుగం జొచ్చె వియచ్చరేంద్రుఁ డటుపై యైరావతారూఢుఁడై. 33.

కం. అరుగు నెడఁ దిరుగ నూతన, పరిమళపరిమిళితమైన పవనము వడిగా
నరుదెంచె నిజ యుపాయన, మరసి గ్రహింపుమని తెలుపు నట్టు లతనికిన్.

గీ అపుడు దేవర్షి బ్రహ్మర్షు లభ్రగతులఁ, గలసి యభ్రమువల్లభ గతుని నతని
బలసి ప్రాస్థానికస్వస్తివాదముఖర,ముఖరములతోడ రాఁజూచి మురియు చరిగె.

గీ. అటుల మందాకినీసరిత్తటముఁ దరిసి, యచట నెక్కింత యిచ్ఛావిహారకలన
వలన వలనగు సంతృప్తిఁ బడసి మరలఁ, దరలి యుద్యానవనిఁ జూడ నరుగువేళ

సీ. సహజరోషానల జ్వాలాకలాపంబు, పగిది జటాకలాపంబు దనర
నియతభస్మీకార నిపుణత్వ మెఱిఁగించు, భాతి సర్వాంగీణ భస్మ మమర
స్వాభావికావిమర్శప్రకర్షముఁ జూపు, రీతినిర్లక్ష్య దృక్పాత మొప్పఁ
బ్రకృతిసంలబ్ధశీఘ్రప్రసాదముఁ దెల్పు, మాడ్కిని స్ఫటికాక్ష మాల గ్రాలఁ
తే.గీ. బరమమాహేశ్వరుండుదుర్వాసుఁడప్పు, డెందునుండియొ యెచటికో యేగుచుండి
పిడుగు వడినట్టుగా నుట్టిపడియె నెదుట, నమరసమితికి నత్యాహితము ఘటిల్ల.

ఉ. వచ్చిన పారికాంక్షి సురవల్లభుఁ డల్లనఁ జూడఁ దన్నచో
నచ్చపుభక్తి స్వాగతము నారయు నే పరిచర్య సేయు నే
పొచ్చెపుఁ బంటపల్లెకుఁ బ్రభుత్వము గల్గునటన్న మాత్ర నే
హెచ్చు మదంబు ముజ్జగము లేలెడివానికిఁ జెప్ప నేటికిన్. 3౮.

మ. ప్రకృతిక్రోధనుఁ డయ్యు నింతటికి రౌ♦ద్రస్ఫూర్తిఁ జూపింప నే
టి కటంచున్ ముని యెంచెనో! గిరిజగా♦ణ్ణిర్లక్ష్యభావంబుఁ జం
ద్రకళాశేఖరదివ్యమంగళవపు♦ర్ధ్యానైకనిష్ఠాప్తి నిం
చుక యేనిం బరికింపఁడో కరటిసం♦స్థున్ వాసవున్ దగ్గఱన్. ౩౯.

కం. ఆసుత్రామున కటుదు, ర్వాసుఁ డతిశీఘ్రకోప♦రసపరవశతా
భ్యాసభవశాపఘటనా, వ్యాసవచఃక్రమవిలాసుఁ ♦ డాసన్నుండై. ౪౦.

మ. ఒకవిద్యాధరకన్యకామణి తపో♦యుక్తిం దుషారాద్రిపు
త్రిక మెప్పించుట నామె సత్కృపఁ బ్రసా♦దింపన్ సువర్ణాబ్జదా
మకముం దోయిటఁ బూని తెచ్చికొనుచో ♦ మార్గంబునం దానుదా
సి కుమారీ యిడుమాకు దీనినన ని♦చ్చెన్ శాపభీతాత్మయై. ౪౧.

కం. దానిఁ గొనివచ్చుపథమం, దానిర్జరనేత మాని♦కపు డెదురుపడం
దా నిడ శిరమునఁ బూనక, దానిశిరంబున సరం బ♦తండును విడిచెన్. ౪౨.

కం. మది గాన నదియునుందన, మదిఁ గానక కరము కరము♦మస్తకసీమన్
గదియించి తివిచి కాలం, జదిపెం బొందమ్మిసరముఁ♦జిద్రుపలు గాఁగన్. ౪౩.

శా. ఆనిర్లక్ష్యమదాంధభావగరిమో♦ద్యద్దుర్వినీతత్వముం
దానే కట్టెదుటం గనుంగొనుట ని♦త్యక్రోధుఁ డత్యాగ్రహా
నూనభ్రూకుటి దుర్నిరీక్ష్యవికటా♦స్యుండై హాచ్ఛీత్కృతి
స్వానోన్మిశ్రముగా మునీంద్రుఁడు కర♦ద్వంద్వంబుఁ దాటించుచున్. ౪౪.

కం. జ్వలదనలకణము లొలుకం, దిలకించెం గాని యింద్రు♦నియపూర్తత్వం
బలజపి వడ నీఱుండఁగ, నలవడియె శరణ్య మగుచు ♦ నయ్యాపదకున్. ౪౫.

శా. ఏరా! మోరిదురాత్మ మమ్మెఱుఁగవో ♦ యీకావరం బేలరా!
గౌరీదివ్యవరప్రసాదమహిమాం♦కం బస్మదానీత మీ
నీరేజాతసరంబు దీని నవమా♦నింపంగ నెట్లొప్పెరా!
స్వారాజ్యప్రభుతామదంబునఁ గదా ♦ ప్రాపించె నీ కీక్రియల్. ౪౬.

గీ. ఈ దృగవలేపమున కెల్ల ♦ హేతు వైన, కలిమి శాత్రవులను జేరఁ♦గాతమనుచుఁ
బుట్టుదిట్టుల దిట్ట యై♦నట్టితపసి, యుపశమింపనికినుక లే♦ఖపు శపించె. ౪౭.

మం. అనుచుఁ బిట్టుగఁ దిట్టఁగా మఘవుఁ డ♦త్యంతంబు భీతిన్ గుభా
లునఁ జౌదంతిని డిగ్గి తచ్చరణము ♦ ల్బార్థంబు సోఁకంగ మ్రొ
క్కి నితాంతార్తి క్షమింపు మన్న నతఁడుం ♦ క్షిప్రప్రసాదుండుఁగా
వున గోవిందుఁడె రక్షకుం డనుచు సే♦వ్యుం దెల్పి స్వేచ్ఛం జనెన్. ౪౯.

కం. అటు లామునిపటలాగ్రణి, చటులాక్షరరూక్షఫణితి ♦ శాపాలాపా
ర్భటులాననమునఁ బెనఁగొన, జటు లాహాయనఁగఁ జనఁగ ♦ సంక్రందనుఁడున్.

కం. శాపంబు నొంది పశ్చా,త్తాపంబునఁ గుంది నింది♦తము లగునార్తా
లాపంబుల నపరాధక,లాపంబుల నిమ్మోయిం ద♦లంపఁ దొడంగెన్. ౫౦.

గీ. వింతవలపున కంతగం♦భీరగుణము, విడిచి యరసికుగతి రక్తి ♦ వెల్లి గొలుపు
వేళఁ గొలువట్లు చాలించి♦ వెకలితనము, గలుగు టిబ్బంగిఁ గానుంట♦వలన నేమొ.

సీ. పయనంబు వెడలుచోఁ ♦ బవమాన మెగు రౌట, దుర్నిమిత్తం బని♦ తోఁప దయ్యె
వాహనంబులు లేక ♦ బ్రహ్మర్షిముఖ్యులు, దోడరాఁ దగదని ♦ తోఁప దయ్యె
మాహేశ్వరుండైన ♦ మౌని దౌదవ్వులఁ, దోఁప నమ్రతఁ జూపఁ ♦ దోఁప దయ్యె
గౌరీప్రసాదరు♦క్మపయోజమాల కం,ధోయి నద్దుకొనంగఁ ♦ దోఁప దయ్యె
నేమి సేయుదు దివ్యపు♦రీమహాఖ్య, బడిశమునఁ బడి శమగుణం♦బుడుగ వడిగఁ
జిత్తమీనంబు చిక్కులఁ♦జిక్కెనకట, దైవనిర్ణయ మెవ్వారు♦దాఁటువారు. ౫౨.

మ. మునిరాణ్ముఖ్యుని శక్తి మున్నెఱుఁగనో ♦ ముక్కంటి యీదంటయై
యనసూయాసతియందు నత్రికి సుతుం♦ డౌ నెల్ల నాలింపనో
జనన క్రోధనుఁ డీతపోధనుఁడు దుః♦సాధ్యప్రభావాఢ్యుఁ డం
చని విన్నాఁడను గాను నాతెలివి యే♦మై పోయెనో యక్కటా. ౫౩.

మ. అని చింతించుచు నింటికై శమితతూ♦ర్యస్వానుఁడై దీనుఁడై
చనుచో నేమిర! సామి! రక్షక! రమే♦శా! యంచు ఖేదంబుతో
వెను వెంటం దెఱగంటిదంటలును సో♦ద్వేగంబుతో నేగి రా
క్షణనిమేషంబున నిట్టిపాట్లనుచుఁ గిం♦కర్తవ్యతామూఢులై. ౫౪.

కం. ఎచ్చటి యరదం బచ్చట, నెచ్చటి ద్విరదంబు నచట ♦ నెచ్చటి తురగం
బచ్చట మఱి యెచ్చటి సుర, లచ్చటగా విచ్చి చొచ్చి ♦ రాత్మాలయముల్. ౫౫.

శా. ఈరీతి న్శతమన్యుఁ డన్యముఖము ల్వీక్షింపఁ గా లేక స్వా
గారం బందున గారవం బుడుగ సింగారంబు లే కొక్కఁడున్
దారాపత్యనిజాంఘ్రిభృత్యులును జెంతం జేరఁ జింతాకులా
ధీరస్వాంతముతోడఁ జేర్కొనక మందీభూతుఁడై యున్నెడన్. ౫౬.

చం. అణఁకువతోడ నెప్పటి యుదంతము నప్పుడె విన్నవింప ను
ల్బణతరనీతిశాలి యగు భార్గవు పంపున గూఢవృత్తిఁ ద
త్ప్రణిధులు నాకలోకమున వర్తిలువా రటు లేగి రాక్షసా
గ్రణులు వినంగ నిట్లు బలిఁ గాంచి వచించిరి శుక్రు సన్నిధిన్. ౫౭.

కం. దేవా! దేవాధీశ్వరు, కావరమున కావరముని గణ్యుఁడు శైవాం
శావిర్భావుఁడు లసదను, భావుఁడు దుర్వాసుఁ డలిగి వడి శపియించెన్. ౫౮.

కం. ఆశాపవిధముఁ దెలిపెద, మాశాపతిసేవ్యతా భవాతిశయమదా
వేశాపశదా యోదే,వేశా పరులను భజించు నిఁక నీదు సిరుల్. ౫౯.

చం. అని శపియింప శక్రుఁడు పదానతుఁడై క్షమియింపు మన్నచో
విని విననట్టు శాపవినివృత్తి యొనర్పఁగ లేదు గాని గొ
బ్బున హరియే కలం డనుచుఁ బోయె నతం డెటకేనియో గృహం
బున కరిగె న్విషాదమున మున్గుచు నీతఁ డపేతమోదుఁడై. ౬౦.

కం. అని చారు లివ్విధంబుగ, వినిపించిరొ లేదొ గాని వికవిక బొట్టో
డనుమించెఁ గహకహార్భటి, యనుగతమై రాక్షసాట్టహాసము తోడన్. ౬౧.

శా. ఎట్టెట్టా మునిపంచకోడి కడక య్యాశాపరాకారుఁడై
తిట్టెన్ దిట్ట యనం బ్రసిద్ధుఁడగు నద్దివ్యర్షి వేంచేసెనే
కట్టా యాతని గారవింపఁడె త్రిలోకస్వామ్యగర్వాంధుఁడై
గుట్టల్గొట్టెడు వెట్టివాఁడు మునియుం గ్రోధోగ్రుఁడై తిట్టెనే. ౬౨.

ఉ. మేలు భళీ బలిం బలిమి మించినవారల వీరులం ద్రిలో
కీలసమానమానఘనకీర్తివిశాలుర దానశీలురం
బోలఁగఁ జూచినారమె ఋభుప్రభుసంపదఁ బెంప దక్షు లే
మూలఁగ రారు గల్గిన ఋభుక్షుని కాప్తులె గాక శత్రులే. ౬౩.

కం. వారలకు మనము మనకున్, వారలుఁ బరుల మని యెల్ల♦వారికిఁ దెల్లం
బౌరాజు వైభవము మన, యీరాజ్యం జేర నిర్ణ♦యించెన్ విధియున్. ౬౪.

కం. ఇది విమతులపై కెత్తుట, కద నని కదననియమజ్ఞుఁ♦డగుభృగుజుఁడు గ
ల్పఁదగన్ బలిపీఠముపైఁ, గదలన్ గద లందికొనియెఁ♦ గద తద్బలముల్. ౬౫.

శా. అంతం దంతుర మయ్యెఁ దేజమున న♦య్యాస్థానగేహాజిరో
పాంతం బెంతయుఁ గుంతచాపపరిఘ♦ప్రాసాసిముఖ్యాయుధో
ద్వాంతాత్యంతఘనస్ఫులింగరుచిసం♦తానంబుతోఁ దచ్ఛమూ
కాంతానంతపరిష్క్రియాగణమణీ♦కాంతుల్ప్రసాళింపఁగన్. ౬౬.

కం. నగరి మొగసాల నపుడే, న్నఁ గరిమ నిస్సాణనిక్వ♦ణంబు చెలంగె
న్నగరిపుఁడు వసించెడున, న్నగరి పయికి దాడి తక్ష♦ణ మని తెలుపుచున్. ౬౭.

శా. ఆసన్నాహముఁ జూచి యబ్బలియు దృ♦ప్యత్సైన్యజయోద్ధాళితో
నూసువ్యక్తబలాఢ్యులార! వినుఁడీ♦ యుష్మద్భుజావిక్రమో
ల్లాసం బెల్ల నిగూఢవృత్తిగఁ బరు♦ల్భావింపలేకుండువి
న్యాసం బొప్పఁగ నేఁగుటిప్పు డుచితో♦పాయంబుగాఁ దోఁప్పెడున్. ౬౮.

గీ. అతఁడు శాపోపహతుఁడయ్యె♦ నతనిశాప,మునకును నవసానమిదియని♦ మునివచింపఁ
డయ్యె నిఁక నేమి మనకు జ♦యంబు సిద్ధ,మంచు నెంచంగ వలదు త♦థ్యంబు గాఁగ

కం. ఏమన నీమనసేనా, సామగ్రికి దేవసైన్య♦సామగ్రి సమం
బై మోహరింప కసదగు, నే మతి భయమే మటంచు♦ నేమతి యున్నే. ౭౦.

కం. హానం దడియనివాఁ డా,మౌని నృప్పించువాఁడు♦ మన కెపుడేమో
గా నేరము సురపతిదనఁ, గా నేరము బుద్ధిపూర్వ♦కమె యగి హరికిన్. ౭౧.

కం. దేవీప్రసాదలబ్ధం, బో వాచంయమియె తెచ్చె♦నో యెచ్చటిదో
పూవుం దండ తెఱంగా, దేవేంద్రుం డెఱుఁగఁ డతని♦దే యీతప్పున్. ౭౨.

గీ. ఒదవు నల్పాపరాధున♦ కొక్కవేళ, నధికదండంబు నొకవేళ♦ నల్పదండ
మొదవు నధికాపరాధుని♦ కదియు నిదియు,ననుభవము పట్ల నొదవు య♦థార్థముగ నె

గీ. కాన శాపఫలం బంత♦ కట్టి కుడుప, దెంచ శాపవిముక్తి వ♦చించె మునియె
హరియె కలఁడంచు వజ్రి కా♦హరియె ప్రాప,కుండు గావునఁ దరిఁ జేర్ప♦గుండు పెట్లు.

గీ. మఱియు నాతఁడు జిష్ణుఁడ♦మర్త్యకోటి, కెల్ల నాథుఁడు నాట బా♦హిరము గాఁగ
దాడి వెడలంగఁ దగ దంచుఁ♦ దలఁతు సురలు, వట్టిచేనేతల నె గెల్వఁ♦బడెడు వారె

చం. అనవుడు శుక్రుఁ డిట్లనియె ♦ నాకరవల్లభ యెల్లభంగులన్
విను వినువీడు వీడి గిరి♦భేది కొలంగక నిల్చియుండఁ డ
మ్మునివరు శాప మెంతయు న♦మోఘము గావున నొక్కఁ పుంటఁ డై
నను రిపుకల్మి బల్మిఁ గొని♦నం గద వీరము శూరమూర్తికిన్. ౭౮.

తే.గీ. కోరి కైవసము నొనరించు♦కొనఁగఁ దగిన, సిరి తనంతనె రా నుపే♦క్షింపఁ దగునె
మది వలసి వచ్చినను మేన♦మామకూఁతు, వావి గాదంచుఁ బలికెన♦వాని కరణి.

తే.గీ. బాహిరము గాఁగ సురలపై ♦ మోహరించి, జనఁగఁ జనదనఁ దగు రహ♦స్యముగ నేగి
ముట్టడించి వెస న్నహి♦ముట్టడించి, శక్రుపద మేలు పద మేలు♦సమయ మిదియె.

కం. అని బోధించి పురందరు, నని సాధించి జయ మూన ♦ నభిమత మనుచున్
దనుజాగ్రణి మది ముద మొం, దనుజాగ్రన్నిశిత హేతి♦ధరతతితోడన్. ౭౯.

ఉ. వీరము మీఱి మీ రమర♦వీరులు సారెకు భూరిసారమే
పారఁగఁ జొక్కమైన మెల ♦ పారఁగ ధీరగభీరధీర మో
దారతఁ దారతమ్యరహి♦తారభటిం దగఁ దారసిల్ల తే
దోరహిఁ దోరమై దనరు ♦ ఘోరహిఘోరతఁ బోరితంబులన్. ౮౦.

కం. ఒకవేళఁ జయము వారల, కొకవేళ జయంబు మీకు ♦ నొదవుట గల దిం
తకు మున్నిప్పుడగుం ద,ప్పక మీకు నతండు శాప♦భగ్నుం డగుటన్. ౮౧.

కం. ఐన సమప్రతియోధుల,పై నెత్తెడుతఱి నిగూఢ♦వర్తన మొప్పం
గాన నిశీధిని నటఁ జనఁ,గా నగు నొరు లెఱుఁగకుండఁ♦గా నణఁచువతోన్. ౮౨.

మ. అని కావ్యోదితమైన పద్యమున ను♦ద్యత్ప్రాపవిన్యాసగుం
భనమత్తేభరథోత్థితాశ్వగతి శుం♦భద్విక్రమస్థానగో
పనభంగీహృదయంగమం బగుచు దే♦వద్వేషిసైన్యంబు గిం
జనియె న్నాకపురీనిరోధనసము♦త్సాహస్ఫుటాహంకృతిన్. ౮౩.

తే.గీ. నల్ల ద్రావుడుమూఁకలు ♦ నడికిరేయి, నల్లనల్లన నటరహ♦స్యమగు వృత్తి
నల్ల సుమనఃపురోపశ♦ల్యంబు నందు, నల్లరి యొకింత లేకుండ♦ నరిగి విడిసె. ౮౪.

సీ. అభిసారికావృత్తి నరిగి వచ్చెడువేల్పు, మించుఁబోఁడుల నడ్డగించి కదిసి
ప్రోషితాయాతదిక్పాలవిమానము లూరు, సేరకుండఁగ లాగి చెలులఁ ద్రోచి
యపుడె క్రొత్తగ మింటికై యేగుకర్తదేవతల బిట్టుగ వెట్టిపనులఁ జొనిపి
యింద్రుఁ జూడఁగ వచ్చునితరలోకస్థుల, నట్టిట్టుఁ బోనీక పట్టి నిలిపి

తే.గీ. యొరులు సొరలేని గడితంపుఁ బరిఖ యగుచు
వెలయు మిన్నేటి నీరెల్ల వెలితెఁ బాఱఁ
గూల మందందగనుమలు గొట్టి కూల్చి
ముట్టడించిరి దితిజు లప్పట్టనంబు. ౧౫.

ఉ. ఆపురిచుట్టు గొంద లవు డావల నీవలఁ ద్రోవఁ బోవరాఁ
గుప్పలు గూడి రక్కసులు గొబ్బున నాత్మపటీకుటీతటిం
జొప్పడుచప్పరంబులఁ బశుప్రకరంబుల బోయ లోయనం
దప్పక రాటకొక్కనిగఁ ద్రాటఁ బిగించిరి ఖేటకోటులన్. ౧౬.

మ. వరుసం దానవు లన్నిలింపవరు సంబంధంబుచే నొప్పున
మ్మరుదారామకుజంబులం దమరుదామక్షౌమభూషానుతే
పగసాదుల్మణిగోహయద్విపరసావాసాదులున్ వస్తుచే
సిరి వీఁకన్ ఖలకోటి కన్యసిరి వీక్షింపంగఁ జూపోపునే. ౧౭.

సీ. మీఁదిమేడలపై రమించునిర్జరలోక, పల్లవుల్ పైనుండి పైకెఁ బోవఁ
గ్రిందిమిద్దెలఁ బాన్పు లందున్న రణహతాగతరాజు లాయుధప్రతతి వెదుకఁ
బెరటిపంచలలో జపించుసోమాసులు, దిడ్డిగంతల ద్రోవఁ దెఱచి పోవ
లోనిసావళ్లఁ బొర్లుచు నున్న యితరపుణ్యులమూఁక లిఱుకుసందులను దూఱఁ

తే.గీ. గహకహార్భటిఁ జెలరేఁగి గములుగట్టి, తెగువ నింటింటికిఁ గొందఱుగఁ గడంగి
రక్కసులకూటు వొక్కటు నుక్కు మిగిలి, సురనగరివేశవాటంబు సొచ్చెనపుడు.

మ. ఇద మిత్థమ్మని యించు కేని మది నూహింపంగ రాకుండుటం
ద్రిదివౌకఃప్రకరంబు లేమి యొవరేరీ యేల యీగోల య
ల్లదె యచ్చో నిదె యిందెపో యనుచు యాతాయాతవీతోత్తరీ
యదశం ద్రొట్రిలఁ దల్లడిల్లె నగరం బాబాలగోపాలమున్. ౧౮.

శా. ఆకోలాహల మాలకించి దివిజా♦ధ్యక్షుండు రక్షోగణో
ద్రేకం బానిది యంచు నెంచి యనలా♦ద్యుగ్రప్రఖ్యదిక్పాలకా
నీకంబుం బిలిపించి యిప్పుడె సమి♦న్నిస్సాణ ఘోషార్భటి
న్యాకానీకినులెల్లఁ గూడుకొను స♦న్నాహంబు సేయుండనన్. ౯౦

సీ. సోఁకినచో నెల్ల♦సురసురఁ దెగ మాడ్చు, వహ్ని యుద్యత్ప్రతా♦పమున నెగడె
సకలజీవులకు నం♦తకవృత్తిభయదుఁడౌ, యముఁడు మృత్యుసమేతుఁ♦డగుచు నడచెఁ
బచ్చిరక్తముఁ ద్రావు♦పలలాశనుండైన, నైఋతుం డతిభీష♦ణతఁ గడంగెఁ
దనహారి బలిమిచే♦తనె గుభాలున ముంచు, పాశి వాహినుల వెం♦బడిగ నెదిరె
జగము దూలింపఁగల ప్రభం♦జనుఁడు రేఁగె, భూరిసారంబు దనరు కు♦బేరుఁ డేగెఁ
గంటమంటులఁ జిలుకు ము♦క్కంటి గదలె, వారి వెనుకొని గీర్వాణ♦వర్యుఁ డరిగె.

కం. అయ్యభియోగము గని తొలి, దయ్యపుజోదులును బాహు♦దర్ప మెలర్పం
జయ్యనఁ బిఱుతివియక గడి, కయ్యమునకుఁ గాలు ద్రవ్వి♦కవిసిరి కడిమిన్.

గీ. వ్యోమచరు లౌట దైవత♦యోధు లపుడు, చదలున నెయుండి పోరికి♦సంభ్రమింపఁ
గామచరు లౌట రాక్షస♦గ్రామణులును, బలసి యుండిరి మింటనే♦ప్రతిఘటించి.

శా. నేమి స్వానవిహీనమై బలరయో♦గీనిర్యద్ధ్వజచ్ఛాయమై
వ్యోమస్థప్రచరద్విమానరహితం♦బై నారదారబ్ధగా
నామోదభ్రమణాదివిభ్రమవిశే♦షాపేతమై వారిసం
గ్రామారంభము చూడఁ జొప్పడె నపూ♦ర్వప్రక్రియావక్రమై. ౯౪.

మ. సరిగా నయ్యిరువాఁగు జోదులు యథే♦చ్ఛన్ డాసి వీఁకం బర
స్పరశస్త్రాస్త్రనిపాతనంబులను లే♦శం బైన లో నాసి చెం
దరు బింకంబులవాసి డిందరు ప్ర♦సిద్ధప్రోద్ధతిం జేసి క్రమం
దరు పోంకంబులఁ బాసి కుందరు రణో♦ద్యత్సాహసోత్సాహులై. ౯౫

ఉ. ఆసమరాంగణంబున జ♦యాపజయంబులు రెంటిలోన దే
వాసురులెద్ది యెవ్వరికి ♦ నానె యెఱుంగఁగరాక యుండ నా
సాసలఁ జేసి గెల్పునకు♦నై తగఁ బోర నదృశ్యరూపుఁడై
వాసవుఁ డున్నతాఘునకు ♦ వచ్చి గురుండు వచించె నిమ్మెయిన్. ౯౬.

ఉ. ఓవిబుధాగ్రణీ! యెఱుఁగవో! మునిశాప మమోఘ మాటచే
భావిజయంబుతో రిపుల పాలగు నీసిరి యంచు వేగమే
యావల శ్రీవధూవరుకటాక్షమున న్నినుఁ జేరునంచు నం
గావున సేన నిట్లువితగా వెతగాఁచియు వెట్ట నేటికిన్. ౯౭.

శా. పోరం బోర నమర్త్యసేనలకు గెల్పుం జూపునన్ లేమిచే
రారా ప్రాకటిమాత్ర దోఁచు నతిమాత్రక్రూరదుర్వారదు
ష్ప్రారంభు ల్దితిజు ల్మడంగియును వీరస్వర్గముం జెంది యా
త్మారాళత్వము వాయ రేమి ఫలమీ వ్యర్థప్రయాసంబునన్. ౯౮.

ఉ. కావున నిప్పు డెందయినఁ గన్పడకుండఁగఁ డాఁగి యుండి నీ
వేవిధినైనఁ గాని విధునే భజియించుచు నుండు మాతఁడుం
దైవతకోటిపై నెనరు దప్పఁడు త ప్పడు గంటఁ ద్రోచు దై
త్యావళి మ్రందఁ జేయు నని యంద ఱెఱింగినచందమే కదా. ౯౯.

కం. అని తనగురుఁ డుపదేశించిన విని యనిమిషవరుండు శ్రీహరిఁ గొలువం
జని యెన్ మందరశిఖరికి, జనియించిన ధృతి స్వపక్షసంయుతుఁ డగుచున్. ౧౦౦.

శా. అంతన్ దానవసైన్యనాయకులు ప్రత్యర్థు ల్పటాపంచలై
యంతర్ధానము నొంద నెం దరిగిరో యంచు న్నిరూపింపలే
కెంతే మే లిదె చాలదే విముఖులై యింద్రాదికుల్ పాఱ ని
శ్చింతం దత్పుర మాక్రమింపఁ గలిగెన్ శ్రీశంభుశుంభత్కృపన్. ౧౦౧.

చం. మన బలిరాజుకోర్తల కమర్త్యులె నిల్వక పాఱి రన్నచో
మనుజు లనంగ నెంతపని మానుషభుక్తతి నాతఁ డేలుఁ జే
ర్కొని గణుతింపనేటి కురగు ల్పొరుగు ల్గద వాని దృష్టికిం
బనివడి ముజ్జగంబు లిటపై నతఁ డొక్కఁడె ప్రోచుఁ జక్కఁగన్. ౧౦౨.

కం. అని సంరంభవిజృంభణమున స్వర్గపురప్రవేశమునకు ముహూర్తం
బును శుక్రుం డిడి యెదుటం, గనుపట్టం బట్టనాట్టగతులై రసురుల్. ౧౦౩.

గీ. పుట్టినది గోలె నసురసమూహమునకు, నాత్మల సురాలయప్రవేశాభిలాష
కలదు గావున నది యబ్బెఁగాని యప్పు, డాసవామోద మింతైన నబ్బదయ్యె.

గీ. వేశవాటమందు ♦ విడివడి పూర్వదే, వేశభటులు చటుల♦వృత్తితోఁ బ్ర
వేశ మొనరఁ జేసి ♦ వేల్పుసానుల మదా, వేశగరిమఁ బట్ట♦ వెదకు నపుడు. ౧౦౫.

సీ. ముద్దుగుమ్మలు మేళ♦మున కేగ నింటికా, వలి యుంచు ముసలిపా♦పలును లేరు
గోవాఁడ్రతో సందు♦గొందుల గుసగుసల్, సలిపెడి తాపిక♦త్తెలును లేరు
కన్నుసన్నల వీథి♦గడపల లేబొజుం, గులనాన కొల్పుక♦స్త్రెలును లేరు
సవరింపఁదగు పను♦ల్సమకూర్చు నూడిగం, బులకుఁ జేరినబాని♦సలును లేరు
సాను లెటపోయిరో వాండ్ర♦తో నెవీఁడ్రు, దరలిరనితోఁచుఁ జెలు విన♦తలు పుతెల్లఁ
దెలిచినట్లనె యుండె న♦ద్దిర యటంచు, మిగుల విసివిరి రక్కసి♦మిండ లపుడు.

సీ. పిల్లి పొర్లించి త్రా♦వినపాలకుండనా, నమృతకుండము శూన్య♦మై తనర్చె
నూనె చట్టపునేల♦నయినాఁగ సురగవి, పొదుఁగు పయోహీన♦ముగను దోఁచెఁ
జెలఁది గూండ్లిడినభ్రమాఁ♦కులువోలెఁగల్పవృ, క్షములు నిష్ఫలములై♦కాన నయ్యె
మందు వేసవినాఁటి♦మడుఁగునా మిన్నేటి, యస లెండిబీఁటలై♦యడుగుఁజూపె
నమర నమరావతీపట్ట♦నమును విడిచి, సకల విబుధవ్రజంబుతో♦ సత్పథమునఁ
బోదలునల రాజువలస♦పోవఁదలఁచెను, యసురవిసరంబు విడివడి ♦యాక్రమింప.

సీ. నందనోద్యానంబు ♦ నందనోకహసమూ, హంబవకేశిభా♦వంబుఁ గనుట
మందురాపందిర♦ముందు రాజిబుతేజు, లంతేని జవశూన్య♦వృత్తి గనుట
నాలానబద్ధశుం♦డాలానవద్యసం, ఘాత ముద్వాంతవై♦ఖరిని గనుటఁ
గామయానతమించు ♦వ్యోమయానంబులు, డ్డీనసామర్థ్యైక♦హానిఁ గనుట
నరసి నిరసించుకొని రాత్మ♦లందు వట్టి, గొడ్డు తాకట్టువిసుపఁ గై♦కొనఁగవలదు
దొంగిలింపంగఁబోయిన♦మంగలంబు, దొరకెనను మాడ్కి నంచు దై♦త్యులు విరక్తి.

చ. దితిసుతకోటు లిప్పగిది ♦ దివ్యులపట్టన మాక్రమించి య
ప్రతిహత రీతి ఖ్యాతిగల♦రాజగృహంబున రాజు నాశ్వస
ప్రాత మగుమంత్రిగేహముల♦ మంత్రులు జోదుల యిండ్ల జోదు లం
చితగతిఁ దత్తదర్హులు వ♦సించిరి తత్తదగారసీమలన్. ౧౦౯.

మ. అసురస్తోమము సామదానరహితం♦బై భేదదండద్వయం
బెపఁగన్ వేల్పులపట్ల ఘోరత్వమున నుజ్జృంభించి యభ్యంచితా

ప్తసమూహంబుగ నింద్రుమందిరమునం దత్తత్త్వసిద్ధప్రదే
శసమాలోకనకౌతుకం బడర సంచారంబుఁ గావించుచున్. ౧౧౦.

సీ. కట్టించుకొనినాఁడు కద వైజయంతంబు, తన కేమొ యిది శాశ్వతం బటంచుఁ
గావించెఁ గద యోలగము సుధర్మాస్థాని, తన యధికారంబె తప్ప దనుచుఁ
బాలించెఁ గద స్వర్గపట్టనం బేపట్టు, నను దన కదియె కాణాచి యనుచుఁ
గొలిపించుకొనెఁ గదా పలపించి యప్సరస్సతులచేఁ దన కెంపె సత మటంచు
నార యాయింద్రుఁ డిప్పుడెందరిగెనొక్కొ, మనలఁ బోలి వేల్పుల మాట మఱియు [సవతి
తల్లికొమరుల మాటేద త్స్వర్గరాజ్య, మెల్లమనకనుభోజ్యమం చెలుఁగఁ డొక్కొ.

గీ. అనుచు నమరేశ్వరసమృద్ధిహరణరూప, కాభిమతసిద్ధిజనితధన్యత్వబుద్ధి
శుద్ధమాత్సర్యగుణసమాబద్ధమగుచు, నుద్ధతత్వంబుఁ బ్రకటించు మంతు నంత.

సీ. మును మున్నె లేవయ్యె నెనసియుండినహావి, ర్భాగముల్ సురలతోఁ బడయఁ దనకు
సనుకూరలేవయ్యె సమృత మింద్రునితోనె, యంతర్గతం బౌట నపుడు భుక్తి
యందుండి వెట కేని యరుగంగఁ బ్రతిబంధకం బయ్యె నాత్మీయకర్మపాశ
మెట్లైన నచ్చోట నే యుండవలె నన్న, దుస్సహం బయ్యె దైత్య లిడు బాధ
యయ్యయో యిట్టిదశ గ్రాసన్యమోఘ్య, మైన యధికారమునఁ దప్పదయ్యె "స్వర్గ
మున సుఖంబో యిన నెడియేకు" లనువితానఁ, ననుచువగఁ జెందెఁ గర్మదే వాళియు [పుడు

ఉ. ఆమెయి నాకలోకవిధ వాక్రమణం బొనరించి దానవ
గ్రామణి దానవత్ప్రథమగణ్యయశం బనిశంబునుం ద్రిలో
కీమహనీయమై వెలయఁ గేవలధీవిలసత్ప్రభావుఁడై
స్వామిహితైకతంత్రులగువారల మంత్రులు గాఁగఁ గైకొనెన్. ౧౧౪.

చ. స్వజనములోఁ బరస్పరము స్వప్నమునందున మత్సరత్వముం
బ్రజల కొకళ్లొకళ్లకును భావములం గలహప్రవృత్తియుం
బ్రజనితమైనచో విభుఁడె బన్నము నొందు తెఱంగుఁ గాన న
గ్గజిబిజి లేక యుండ నధికార మొనర్చ సమర్థితార్యుఁడై. ౧౧౫.

ఉ. ఎవ్వరి నెట్లు మన్పఁదగు నెవ్వరి నేక్రియ గారవింపనౌ
నెవ్వరి నేవిధానఁ దనియింపఁగ వచ్చును వారి నెల్లఁ దా

నవ్విధి నాదరం బెసఁగ నారసి ప్రోచిన సుస్థిరంబుగా
నివ్వటిలు౯ విభుత్వమును నీతిఁ జరించు నతం డతంద్రుఁడై. ౧౧౬.

గీ. అతఁడు బలియును బుణ్యజనాగ్రగణ్యుఁ, డమితకర్బురసముపేతుఁడగుటఁ జేసి
యరసి యాత్మీయులకు నెల్ల నభిమతార్థసిద్ధి గావించుచును బ్రోదిఁ జేయుచుండె.

క. ఇట్లోచట వియచ్చరపతి, లచ్చిమగని ప్రేమ గని తలంపునఁ గల యా
గ్రచ్చర లాదవించుకొనం, దచ్చరణశరణ్యవృత్తిఁ దగ వర్తిలుచు౯. ౧౧౭.

సీ. ఉరుతరమణికిరీటోత్తమాంగము వాఁడు, ఘనసన్నిభోత్తమాంగముల వాఁడు
బాహాంతరాళసంభరితతల్పము వాఁడు, వటదళాహ్యాబ్ధితల్పముల వాఁడు
కమనీయఘనకనత్కనకనేత్రము వాఁడు, ధవళాబ్జపత్రనేత్రముల వాఁడు
పరిపాలితానేకభక్తచక్రము వాఁడు, కరధృతశంఖచక్రముల వాఁడు
అంబుజప్రియకోటిధామంబు వాఁడు, మానిహృదయవికుంఠధామముల వాఁడు
విధికి నిగమంబులొసఁగిన విధిగ నాడు, సిరుల నాకిడియెపుడు రక్షించు నొక్కఁడు.

ఉ. ఎవ్వఁడు విశ్వమెల్ల సృజియించె విరించనరూపధారియై
యెవ్వఁడు ప్రోచుచుండుఁ గమలేక్షణుఁడై యుపసంహరించు వాఁ
డెవ్వఁడు రుద్రరూపమున నీభువనస్థితి నస్మదాదులం
డెవ్వఁడు నివ్వటించె నతఁ డెప్పుడు నన్గృపఁ బ్రోచుఁ గావుత౯. ౧౨౦.

మ. తన కేకృత్యములం బొంతయును స్వాతంత్ర్యంబు లే దీశ్వరుం
డును సర్వజ్ఞుఁడు సర్వసాక్షి భగవంతుం డైనయాశౌరిదే
యని యెవ్వండు ప్రపన్నుఁడౌ నతని స్వీయత్వాభిమానంబుచేఁ
గని రక్షించుచునుండుఁ డేల ననుఁ జులకం బాసు నివ్వట్టున౯. ౧౨౧.

కం. అనపాయనియై సిరి యెవ్వని పాయనికరుణఁ దోడుపడ లోకముల౯
గని కరముఁ బ్రోచు నాతని, కనికర మింత నెపుడు పడయఁగలుగునొ నాకు౯.

మ. అని యీరీతి నమర్త్యనాథుఁడు ప్రపంచాతీతసామర్థ్యవ
ర్తనుఁడౌ శ్రీహరిదివ్యమంగళపవిత్రశ్రీచరిత్రంబు లె
ల్లను గీర్తించుచు నార్తి మీఱఁగఁ బునలక్ష్మీప్రసాదార్థియై
యనిశంబు౯ నుడు నాదిసంపత్తుల నేప్రార్థించు చున్నంతలో౯ ౧౨౩.

క. అరుదం చిగురుం దపు డా, హరిహయుఁ డప్పగిది దీనుఁ♦డైయుండినయా
యరుదెంచి భగవదిచ్ఛా, పరిణతికిం దిరుగు లేమి ♦ భావించి యనున్. ౧౨౪

చ. పురుషుఁడు దాను కర్త నని♦ పొంగుట యెంతయు బుద్ధిలోప మీ
శ్వరుఁ డఖిలప్రపంచపరి♦పాలకుఁడై నిఖిలాంతరంగమం
దిరుఁ డయి కర్మవృత్తులు జ♦నింపఁగఁ జేసి స్వతంత్రశక్తిచే
సరవిగఁ దత్ఫలంబుల నొ♦సంగుచు నొక్కఁ డెసంగు లీల చేన్. ౧౨౫

ఉ. వచ్చును మేలొకప్పు డటు♦వచ్చును గీడు నొకప్పు డంచు మే
లిచ్చఁ దలంపకుండు నరుఁ♦ డెవ్వఁడు గీడుఁ దలంచి వాఁ డెపం
డెచ్చును దగ్గు లేక ఫలి♦యించుశు♦భాశుభకర్మసంచయం
బచ్చుపడంగఁ గర్తతతి ♦ యప్పరమేశ్వరులీలచే నగున్. ౧౨౬

సీ. గ్రావసంఘంబులా♦ఖువ మొందుఁ దూలము, గౌరవ మొందున♦క్కజముగాఁగ
స్థలవిభాగములు క♦చ్ఛములౌ ననూపముల్, మరుభూములగును వి♦స్మయముగాఁగ
నాఢ్యుఁ డకించనుం♦ డగునిర్ధనుఁడు మహా,ఢ్యత్వంబు నొందున♦బ్రంబుగాఁగ
స్థానీయతతి యర♦ణ్యానీత్వము వహించు, విపినముల్ పురములౌ♦వింతగాఁగ

తే.గీ. జిత్రచిత్రప్రభావైక♦పాత్రుఁడైన, యీశ్వరుని శక్తిచేత నీ♦యింద్రజాల
మును గనుచునుండి పురుషుఁడు♦తనకొకింత, శక్తిగలదని భ్రమయు నా♦శ్చర్యముగను.

కం. పెట్టె మును పెద్ది యిపు డది, పుట్టుట తొర్క్రణగానఁ♦బురుషుం డెదలోఁ
బెట్టకయుండిన యర్థము, పుట్టమికై వగల మిగులఁ♦బొగులఁగ నేలా. ౧౨౮

చ. ఒకఁ డపకారముం జలిపె♦ నోరువఁ జాలక కిన్కనంచు వే
ఱొకఁ డుపకారముం జలిపె ♦ నొప్పగుప్రేమ దలిర్ప నంచు నా
రక పరులందుఁ బెట్టు నది♦ప్రాజ్ఞతయే తనచేసికొన్న చేఁ
తకు ఫల మప్పు డప్పు డగుఁ♦ దప్పకటంచు నెఱుంగ కక్కటా. ౧౨౯

క. ఎపు డెపు డెద్ది యొనర్చిన, నపు డపుడు ఫలించు నదియె♦ యని యెంచినచో
నుపశాంతి నొంది మానస, మపరిమితానందమగ్న♦మై తనివిఁ గనున్. ౧౩౦

క. కావున నో శ్రీవల్లభ, కావు ననుం గృప నటంచుఁ♦ గని వేఁడినచో
నావంత మనములో నీక, నావంత మనము వహింప♦ మవ్విభు కరుణన్. ౧౩౧

క. అరిదరకరుఁ డగుహరి యిపు, డరిదరకరుఁ డగుచు నీకు♦ నభయం బిడునో
సురవరదానవరిపుభా, సురవరకారుణ్యగరిమ♦చొప్పెఱుఁగ వాకో. ౧౩౨.

గీ. అపుడు పరిసరవర్తులై♦నట్టిసురలు, దివిజవిభుఁ గాంచి యొజ్జలు♦ తెలిపి నటుల
భక్తవత్సలుఁ డగుపర♦వాసుదేవు, దర్శన మొనర్ప కిందేల♦తడవు సేయ. ౧౩౩.

చ. అనవుడు దేవభర్త చతు♦రాస్యసుతైన నలభ్యమైన యా
ఘనునిపదాంబుజంబులను♦ గన్గొను సంతటిభాగధేయమా
సనకసనందనాదు లగు♦సంయమివర్యులలో నొకండనో
యనవరతాత్మబోధభరి♦తాత్ముఁడనో యెటు నాకుఁ జొప్పడున్. ౧౩౪.

శా. ఆవైకుంఠ పురాధిరాజ్యవిభవం♦ బామూలచూడంబుగా
నే వేమాఱులు సన్మునీశ్వరులు వ♦ర్ణింపంగ భక్తిస్ఫుర
ద్ధీ వింటిం గనుఁగొంటి నెక్కు తటి వా♦గ్వాదు లేగంగ నే
నీవాచస్పతి మున్నుగాఁ జని దిశా♦ధీశానుషక్తుండనై. ౧౩౫.

క. అప్పటి నాచొప్పెప్పుడుఁ, జెప్పఁగ లేదయ్యెఁ గాని♦ చెప్పఁగ వలసెం
దప్పక యిప్పుడు మీతో, నప్పురి మాయూరుఁ బేరు♦నడిగెనె యొకఁడున్.

సీ. కడుపునఁ గన్నట్టి♦కొడుకైన బ్రహ్మకు, వెలుపలిపూఁదోఁట♦విడియఁ గలిగెఁ
బులహపులస్త్యాది♦మునిసంఘము వసించె, గరుడముఖ్యులగృహఁ♦గణములందుఁ
గథలఁ గాలక్షేప♦కరుఁ డౌట మనయొజ్జ, లక్కడక్కడ నిత్య♦యాత్రజరిపె
నేను విష్వక్సేను♦నింటిపంచటరుంగు, నందు నిల్చితిఁ పదీ♦యాజ్ఞ వడసి
తే.గీ. విప్పి దిక్పాలకులచొప్పఁ♦ జెప్పనేల, విరజదరులందునిరవొందు♦ తరుల జాడ
నిలువనీడయ్యెవారిక♦న్యులగునట్టి, యమరులకునందునామరూ♦పములుఁ గలవె.

సీ. ఉపనిషద్విద్యార్థ♦ ముపదేశ మొనరించు, రాజకీరము గిశో♦రములఁ గూర్చి
సామగానక్రియా♦సామర్థ్యమును దెల్పు, బంసోకిలము శాబ♦ములను జేర్చి
హరినామకీర్తనం ♦ బభ్యసింపఁగఁ జేయు, శారికదారికా♦సమితిఁ గదిసి
ప్రణవనాదబ్రహ్మ♦పరతత్త్వ మెఱిఁగించుఁ, బుష్పంధయము డింభ♦ములను డాసి
తే.గీ. యచట నుద్యానతరువుల♦ నధివసించి, సంతతానందతుందిల♦స్వాంతవృత్తి
నిర్విచారప్రచారంబు♦ నివ్వటిల్ల, శౌరికరుణాకటాక్షప్ర♦సారమహిమ. ౧౩౮.

చ. గరుడుఁడు శేషునిం దరియఁగాఁ దనకోటల దుప్పుఁ జట్టుప
ల్గరుదనిలాంకురాన్నకబళంబులఁ దృప్తిగ వేయునోళ్ల వా
విరిఁ దగుపేర్మిఁ డాసితినిపించు నతండును నిచ్చలుం బర
స్పరకలహంబు కల్మిగలఁ బట్టునఁ బుట్టుసె యెట్టివేళలన్. ౧౩౯.

మ. ఘననీలాభఘనంబులున్ భుజచతుష్కంబుల్ పయోజాతలో
చనముల్ గౌస్తుభభూషణంబులును భాస్వచ్ఛంఖచక్రంబులున్
వనమాలల్ గనకాంబరంబులును శ్రీవత్సంబులుం గల్గి వా
రును వీరంచును వేరులేదు హరిసారూప్యంకు లందందఱున్. ౧౪౦.

కం. కలశీహృతవిరజామల, జలశీకరసేకరచితసంస్థులతాంచ
ద్దలశీతలతులసీవన, తలసీమ మెలంగు ముక్తతతులం దెపుడున్. ౧౪౧.

సీ. కోమలతులసీసరామోచనశ్రీమ, హామవిచారణవృత్తి నెసఁగు వారు
ధవళమృదూర్ధ్వపుండ్రవిశేషకవిశేష, ధారణగోష్ఠిచేఁ దనరు వారుఁ
గల్యాణగుణగణాఖండతరానుసంధానచింతనచేఁ దనర్చువారు
నిత్యసూరిసమాజనిర్ణీతహరితత్త్వ, సిద్ధాంతఫణితిఁ జర్చించు వారు

తే.గీ. నగుచు నెందెందుఁ బరికింపనందు నందు, నెగడునిత్యవిభూతిఁ జెందిన యనేక
దాససంఘు మస్ఫురమపదంబునందు, సందడిగఁ గ్రందుకొని మహానందసీమ.

గీ. అందు గోవిందదివ్యపాదారవింద, యుగళసంపర్కసస్పృహానిశబద్ధ
దశవసించితి మమితవత్సరము లేను, లేము లేమున్న వసెనెడ లేమనట మ.

గీ. అది యఖండతరప్రకాశాభిరామ, మగుట నిది పవలిది రేయటంచుఁ దలఁప
రామి నచ్చోటఁ గాలనిర్ణయము సేయఁ, దరము గాదయ్యె మనబుధాగ్రసరసైన.

కం. అటులుండఁగ నాపనమున, ఘుటియిల్లె నొకంత విసువు పటుకట యిట్టి
చ్చుట నిల్చి యెన్నినాళ్లో, యటమటగా నున్న దనుచు నవివేకమునన్. ౧౪౨.

కం. పురిఁ బౌరసమాజంబుల, దరిఁ గాలక్షేపమునకుఁ బరియం జన నె
వ్వరునైన నించుకైనను, బరికింప రటన్నఁ బలుక భావింతు రటుల్. ౧౪౩.

గీ. ఒక్కతటి నొక్కరుండఁ బురోపశల్య, వసులవసపాల్పడిన నావంకఁ జూచి
పలుకరించిన నుబుసుపోవచ్చుననుచు, సంచరింపుచు నిటు మది నెంచుకొంటి.

సీ. నిత్యకృత్యంబుగా ♦ భృత్యభృత్యులనైన, కార్యకారులటంచుఁ ♦ గాంచుకష్ట
మేపూఁట కాపూఁట ♦ కెక్కుడుగుమ్మంబు, దిగెడుగుమ్మంబుగాఁ ♦ దిరుగుశ్రమను
నెవరైన స్వామికి ♦ నెఱిఁగింపరాకోయంచుఁ, బ్రతిహారుల భజింపఁ ♦ బడుప్రయాస
మేద్వారివాహ్యాళి ♦ కేతెంచు భగవంతుఁ, డని యిటునటుఁ ద్రోవ ♦ లరయుకష్టి
తే.గీ. కటకటా యిట్టిదనుచుఁ ద ♦ ప్పుటకుఁ దరమె, విసువుపుట్టించునాశ్రయ ♦ వృత్తి యెట్టి
వారికైనను బ్రాపింప ♦ వలదు కార్య, పరుల కెచ్చోట నిట్టివే ♦ బాము లనుచు.

సీ. ఎవరైన వడివడి ♦ నెదురుగా నేతేర, ననుఁ బిల్చుటకె వత్తు ♦ రని తలంతు
సఫలప్రయత్నులై ♦ చనువారివార్తలు, విని నాకు నిటు చెప్పు ♦ డని తలంతు
నగరిమోసలకేవి ♦ నడయాడువారినెల్లను స్వామివల్లభు ♦ లని తలంతు
దేవేరిబోనగ ♦ త్తెలచేత నైన నా, మనవిఁ దెల్పింతునా ♦ యని తలంతు
తే.గీ. నాకలోకంబునుండి నా ♦ రాకఁ జెవుల, సోఁక నెఱిఁగించు వారలు ♦ లేకయిటుల
శ్రీకళత్రుఁ డుపేక్షించెఁ ♦ గాక యున్న, నీకరణి నుంచునే యంచు ♦ నేకతమున.

శా. ముల్లోకంబుల నేలుచుందు సవనం ♦ బు ల్నూఱు గావించితిన్
దల్లంబై తనుసౌమనస్యమున వ ♦ ర్తింతున్ బుధశ్రేణియం
దెల్ల న్ముఖ్యుఁడనై మెలంగుదును న ♦ న్నే యిట్లుపేక్షింపనాఁ
డుల్లంబందు నెఱుంగఁడో హరి యటం ♦ చూహించు చున్నంతలోన్ ౧౫౦.

మ. ఒక మందారమహీజకోటరకులా ♦ యోపాంతమందున్న శా
ఠక వేరొక్క నికుంజనీడగతశా ♦ రిం జూచి వీఁ డెవ్వఁడో
వికలస్వాంతుఁడో దుర్వినీతుఁడో గ్రహా ♦ విష్టుండో నా నూఱు చే
రక వర్తించుచు నుండెడిన్ హరిసప ♦ ర్యాగంధహీనుండనన్. ౧౫౧.

ఉ. నావిని వీఁడు మూఁడుభువ ♦ నంబుల నేలెను వాఁడ నంచునుం
దా విధి మీఱి నూఱుసవ ♦ నంబు లొనర్చినవాఁడ నంచునుం
గేవలసౌమనస్యమునఁ ♦ గీర్తిఁ బ్రవర్తిలుచుందు నంచు నా
నావిబుధప్రధానతఁ ద ♦ నర్చెద నంచు మెలంగు గర్వియై. ౧౫౨.

సీ. ఒకటి రెండు జగంబు ♦ లొక్కఁడె వీఁడేలు, వాఁడ నంచును గర్వ ♦ పడుచునుండు
నిట్టివి పదునాల్గు ♦ సృజియించినవిరించి, యేమూల నుండెనో ♦ యెఱుఁగ మెవర
మట్టి బ్రహ్మాండంబు ♦ లమితసంఖ్యలు సృజింపను బెంప నణఁగింపఁ ♦ గనుసమర్థుఁ
డైనశ్రీరమణుపా ♦ దాబ్జముల్ దలకించు, స్వప్రహాయను నిగళంబు ♦ చేతఁ గట్టు

తే.గీ. పశిమైనఁటుదానుముక్తులే పడయుఁదగిన, ఫలము బద్ధునకేరీతిఁ గలుగునో కొ
యని తలంపక తన కబ్బునని తలంచు, నెంత మూర్ఖుండో వీఁడంచు నేవగించి.

కం. హరిపదసందర్శన మఁట, దురహంకారాతిరేకదుర్లలితహృదం
తరుఁడగు దనకఁట వెస నది, దొరకమి కొక్కింతవిసుగుదోఁచెనఁటకటా. ౧౫౪.

సీ. బహుజన్మవాసనాపరిపాకసంలబ్ధ, నిశ్చలాత్మజ్ఞాననియతిఁ జెంది
భగవదర్పణముగా భావించి సత్కర్మ, ముల నొనర్చుచు వినిర్మలమనీష
సకలభూతములందు సమత వర్తించుచు, శాంతుఁడై దాంతుఁడై సంతసమున
సర్వజ్ఞభావంబు సార్వత్రికత్వంబు, సర్వేశ్వరత్వ మీశ్వరుని దనుచుఁ

తే.గీ. దెలిసి సంతతసత్సంగవిలసనమున, సొరిది నిస్సంగుఁడై ద్వంద్వశూన్యవృత్తిఁ
బరమభాగవతుండైనవాఁడు కాని, శ్రీహరిపదంబునందఁబుఁ జెందఁగలఁడె. ౧౫౫.

శా. తా సేవ్యుం డఁట సేవకత్వమున నిత్యంబు న్నిజస్తోత్రవి
న్యాసం బొప్ప బుధవ్రజంబు దన గేహద్వారపార్శ్వంబునం
దీసంక్రందను డర్శనం బెపుడు చేయించుం బ్రతీహారియం
చాసం జేసి వసింపఁ గోరు నఁట వీఁడత్యంతగర్వాంధుఁడై. ౧౫౬.

కం. అని యాడుకొనెడుమాటలు, విను నప్పుడు నేను మిగుల విస్మయలజ్జా
వనతాస్యుఁడనై వానికి, వినతాంగుఁడ నగుచు విన్నవించితి నిట్టుల్. ౧౫౭.

ఉ. శారికలార! శౌరికడ సారెకుఁ జారుకథార్థముల్ మనో
హారికలారవస్ఫురణ నద్భుతభంగి నొసంగు నట్లు గాఁ
గోరికలారఁ దెల్పుచును గూరిమి గాంచెదు మీర లీజగ
ద్భూరికలారహస్యముల ప్రోఁడిమి బుద్ధి నెఱుంగు టబ్రమే. ౧౫౮.

కం. ఏ నెప్పుడు హరిపదని, ధ్యానము గావింతు నొకొ యని మదిలో నెం
దే నెప్పుడును దదేక, ధ్యానమున నె యుంట మీహృదయ మెఱుఁగ దొకో.

గీ. శౌరిపదదర్శనవ్యాప్తిఁ గోరి వచ్చి, యింతకాలంబు నిందుంటి మిందఱమును
మాయుదంతంబు నొక్కింత మాత్రమైన, స్వామికెఱిఁగించువారలెవ్వారు లేరు.

గీ. మాకు నర్యైక్యపదముల కమ్మాధవుండె, ప్రోవుఁడనుచు నధికారముల నొసంగె
భక్తి నే మమ్మహాత్ముని యుక్తిఁ జేసి, పాదుకొని యుంటి మయ్యాయిపదములందు.

క. ఈవడువున నే మెల్లను, శ్రీవల్లభుదివ్యపదము సేవింప మదిన్
భావించి వచ్చి యిచ్చట, నేవిడియుట నచటి చందమే మయ్యె నొకో. ౧౬౨.

చ. అన విని వానిలో నొక విహంగము నన్గని యెంతమాట నీ
మనమునయందు నెప్పుడు రమారమణాంఘ్రిసరోజయుగ్మద
ర్శనకుతుకంబె కాని యితరస్పృహ లేమియు లేమికి న్నిద
ర్శన మిది చాలు నింటికడ చందము లందలి చింత యొప్పదే. ౧౬౩.

చ. పదపద నీకుఁ జూడ భగవత్పదదర్శన మేడ బ్రహ్మ లా
ర్బుదములు పంచలం దిరిగి పోవుదు "రేనుఁగు లేటుఁ గ్రుంకుచో
వదలక పాటిరే వడుగ వచ్చెను నక్క" యటన్న భంగి ను
న్నది కద నీదు చందము వినందగ వింకిట మాకు నీనుడుల్. ౧౬౪.

చ. అనుచుఁ దృణీకరించి తెగనాడిన రెండవయండజంబు న
న్గని వచియించె నీకిపుడు గల్గదు నీయభిలాషసిద్ధి యె
వ్వనికి లభించె మున్ను భగవత్పదదర్శనభాగ్య మెంతయున్
ఘనమగు ప్రాజ్యరాజ్యమదగర్వము సర్వము వీడు నంతకున్. ౧౬౫.

గీ. స్వామి సన్నిధిఁ దెలుప నెవ్వారు లేర, టంచుఁ బల్కు లతి వింతయా నారశౌరి
యనఁగ సర్వజ్ఞుఁ డతఁ డెఱుంగ నివి గలవె, యింత యజ్ఞాని వేమిర యింద్ర నీవు.

గీ. అతఁడు ప్రాకృతనేతలగతిని మనవి, దెలుపఁ దగువాఁడె భక్తులు దలఁపఁ దోఁచు
నప్పు డిప్పుడు నందిందు నతని కితని, కనక యెప్పుడు నందంద నందదతికిని. ౧౬౭.

ఉ. మంతనమంచుఁ గొన్ని మటుమాయలమాటలఁ జెప్పి పుచ్చుట
య్యంతిపురంపుటూడిగపుటన్నులమిన్నల నాశ్రయించు ట
త్యంతముఁ గార్యసాధనము లౌఁ గలికాలపుఁ బ్రాకృతావనీ
కాంతులపట్ల నట్లనె జగత్పతియౌ హరిపట్ల నెంచితో. ౧౬౮.

చం. ఉపచితిపాత్రుఁ డార్యుఁడు సమున్నతకీర్తి యుదాత్తమూర్తి వా
గ్నిపుణుఁడు ప్రత్యయాస్పదుఁడు నిర్మలచర్యుఁడు ధైర్యధుర్యుఁ డా
త్మపరబలాబలజ్ఞుఁ డసమప్రతిభాంకుఁడు నైన నీగురుం
డెపుడుఁ ద్వదీయకార్యఘటనైకరతిం దగు నీతిచాతురిన్. ౧౬౯.

కం. నిరతంబుఁ దదనుమతికృతి, నిరతం బగుచిత్తవృత్తి నిరహంకృతివై
కరణీయంబుల భృత్యుని, కరణిం గావింతు వేని కరుణించు నినున్. ౧౭౦.

కం. అని బుద్ధిఁ గఱపి పొమ్మన, మనపురికిం గురుదిగీశమండలితోడం
జనుదెంచి యచటి వార్తలు, వినవిన స్మయముడిగె మదిని విస్మయ మొదవెన్.

ఉ. పౌరుల నెల్ల రాఁ బిలిచి వచ్చితి మిచ్చటి కిన్నినాళ్లకే
మీరలు నందఱున్ సుఖులె యెవ్వడు నెవ్వగ మానియోగముల్
సారెకు నప్రమాదగతి సల్పుచు నుందురె క్రూరదైత్యు లె
వ్వారును దాడి రారు గద వచ్చిన వారల నోర్తురే కదా ? ౧౭౨

సీ. వైజయంతము పొంత వర్తింతు రెవ్వార, లెవరు సుధర్మ చెంత వసియింతు
రమృత కుండోపాంతమం దుందు రెవ్వరు, కామధేనువుదొడ్డిఁ గాతు రెవరు
గురుమందిరమున నెవ్వరు కావలిగ నుంద్రు, చింతామణిని బరీక్షింతు రెవ్వ
రైరావతముఁ బ్రోది నరయు వారెవ్వార, లుచ్చైశ్రవముఁ ద్రిప్పుచుందు రెవరు

తే గీ. నందనవనమ్ముఁ బరికించుచుందు రెవ్వ, రెవరు మందాకినీతీర సవిధవివిధ
మణిఖచిత వేది సోపానమండపములు, శిథిలములు గాకయుండ నపేక్షింతు రిపుడు.

సీ. ఇచ్చోటి కెపుడైన విచ్చేయుచుందు నే స్వైరసంచారుఁ డౌ నారదుండు
మునితపోవిఘ్నార్థముగ నిల్పఁబడిన యచ్చరలు వర్తింతురే సఫలగతులఁ
బుణ్యకర్మఫలానుభూతి కైరావ్యోమ, యానముల్ సుకృతుల కనువఁబడునె
దైత్యనాథులరాజధానులఁ ద్రిమ్మరు, ప్రణిధులు వత్తురే వార్తలరసి

తే.గీ. యాశ్వినేయుల భైషజ్య మమరుచున్నె, పుష్కలావర్తకముల భ్రములు ధరిత్రి
సమయసముచితభంగి వర్షములు గురియు, చున్నవియె జన్నములఁ బిల్పు లాదవుచున్నె

మ. అను నాపల్కుల నాలకించునవుడ న్యోన్యంబు వక్త్రంబులం
గనుఁగొంచున్ భయవిస్మయంబులు పెనంగ న్వారు వేరొక్కచో
వ్వునఁ జూపట్టఁగఁ జెప్ప నేమిటికి మిమ్ముం జూడ నాడెందమం
దున నొండొక్కవితానఁ దోఁచు నన నమ్మం జూచి వారందఱున్. ౧౭౫.

క. దేవా దేవరహృదయం, బీవిఁ కనుభ్రాంతిఁ జెంద నీరలు మాతో
నావైకుంఠమునకుఁ జనఁ, గావలె నని పలికి చాలఁ గాలం బయ్యెన్. ౧౭౬.

క. వేవేలయేండ్ల క్రిందట, నీవడుగున ననుట మాత్రమే కాని యదే
మో వైకుంఠపురంబున, కై విచ్చేయుటయె లేదుగద యిప్పటికిన్. ౧౪౪.

సీ. మొన్న గదా మీరు • పూజించి ముచ్చటించితిరి నారదముని • శ్రేష్ఠు తోడ
నిన్న గదా మీకు • విన్నవించిరి దైత్య, పురులవార్తలు గూఢ • చరులు వచ్చి
నేఁడేగదా మిమ్ముఁ • జూడఁగా వచ్చిర, చ్చర లుర్వి మునులని • ష్ఠలను మాన్పి
యిప్పుడే గద మీర • లేతెంచు పుణ్యులఁ, గంపించితిరి వ్యోమ • యానములను

తే. గీ. మఱియు నెల్లిగదయ్య యేఁ • మఱక మేము, మీరు గావింపుఁడని నియ • మించినట్టి
కర్జముల నెల్ల జాగరూ • కతఁ గడంగి, కొలువువేళకు సవరించు • కొనఁగ వలయు.

కం. ఈలోఁ మహి కెన్నిపరుల్, హాళి న్నృపకన్యకా స్వ • యంవరకల్యా
ణాలోకనార్థ మీరెం, తేలలిశచి వెంట నరిగి • తిరి సురయుతులై. ౧౪౯.

మ. అనుచుండం బయినుండి తోఁచు నొకఘం • టారావమాలించి వా
రును నేనుం దలలెత్తి మీఁదుఁ గనుచోఁ • గ్రొమ్మించులన్మించుచున్
స్తనితోదంచితమైన మేఘ మనఁగా • సైన్యంబుచే రాణ గాం
చిన చొక్కంబగు వ్యోమయాన మరుదెం • చెన్ శంఖచక్రాంకమై. ౧౫౦.

కం. క్రమశమితవేగమై యా, పమానమసమానమైన • విభవస్ఫురణం
బమరంగ నల్లనల్లన, మము డగ్గఱినిలిచెఁ జూచు • మాత్రములోనన్. ౧౫౧.

కం. అందుండి యిందిరాకృతు, లం దగుగొందఱు వెలందు • లం గూడి శచీ
సుందరి వెలువడిరా మా, యందఱిడెందముల యందు • నబ్బుర మొదవన్.

ఉ. ఎక్కడి కెప్పు డేగితి వి • దేటి విచిత్రము ప్రాణనాయికా
యిక్కడ నిన్ను నిప్పుడు గ • దే కనుఁగొంటి నటంచుఁ బల్కఁగా
నక్కజ మంది యేమి యిటు • లానతి యిచ్చెద రిప్పుడే కదా
యిక్కమలావధూసఖులు • నేనును డిగ్గితి మీవిమానమున్. ౧౫౩.

సీ. నాఁడు వైకుంఠంబు • నకు మీర లటు లేగు, నపుడె తోడ్తెవత్తు • ననఁగ నుడుగు
మని యింట నను నిల్పి • యరిగిన మఱునాఁడె, వ్రేలియుంగర మాన • వాలొసంగి
శ్రీదేవి నినుఁ జూడఁ • గాఁ దోడి తెమ్మన్న, నని యీవిమానంబు • ననుపలేదె
పనిచిన నన్నందు • వసియింపఁ జేసి యీ, పద్మావధూసఖుల్ • పరమపదము

తే. గీ. నందు నామె వసించుశుద్ధాంతమందు, డింప నామెయుఁ బ్రేమ వాటిల్లఁబిలిచి
యుండు మిచ్చోట నీభర్తయుండునంత, కాల మని యానతిచ్చిన నాదరించె.

గీ. ఎన్ని నాళ్లందు జరిగెనో యెఱుఁగఁగాని, నాఁటిబోటుల నల విమానమునుగూర్చి
యిపుడిపుడె యాయితంబు సేయించిపలికె, నన్ను సానుగ్రహాలోకనములఁజూచి.

కం. అమ్మా నీపతి నిజనగ, రమ్మునకుం జనియె నిపుడు గ్రక్కున నీవుం
బొమ్మా మేలగుఁ జక్కగ, బొమ్మా యని భద్రవస్తువుల నిడి పనుపన్. ౧౮౬.

కం. వచ్చితిమీ యనుపదమున, నిచ్చటికై యిప్పు డిపుడె యింతకు మునుమీ
రిచ్చటఁ గాంచితి మనుమీ, ముచ్చట కెంతయును స్వాంతమున వింతయగున్.

గీ. అనుచుఁ దనవ్రేలి నుండి మున్నాన వాలు, పనిచి నట్టిది యిదియె కైకొనుఁడటంచు
నుంగరమెడల్చి నాచేతి కొసఁగు నపుడు, నాకరాంగుళిఁజూడ శూన్యముగఁదోఁచె.

కం. దొంతరవింతలచే నిటు, దంతుర మగు భ్రాంతి దోఁగి తల్లడపడు నా
స్వాంతంబు చెదర నచ్చటి, కంతట నారదమునీంద్రుఁ డరుదెంచె వడిన్. ౧౮౯.

ఉ. వచ్చిన మౌనిఁ గాంచి తగు వైఖరి మన్నన చేసి యేమి రా
యిచ్చటి కిప్పు డీయతివిశృంఖలుఁ డైనమహానుభావునిం
దెచ్చితి వీశ్వరా యని మదిం దిగులొందుచునున్న నాతలం
పిచ్చ నెఱింగి యాతపసి యిట్లనె నల్లన సస్మితాస్యుఁడై. ౧౯౦.

శా. ఓహో యేమిది విన్నఁబా టొదవ నేఁడో వింతయో చింతయో
మోహంబో మదిఁ దోఁగినట్టుల యథాపూర్వాననశ్రీసము
త్సాహాకారవిచేష్టితస్థితులచే స్పష్టంబుగా నాత్మలం
దూహింపం దగి యుండె దీసురశచీయుక్తుండవై వాసవా. ౧౯౧.

గీ. అనిన నప్పటి నాస్థితి యంతవట్టుఁ, దెలుప నాలించి పలికె నద్దివ్యబోధ
మహితుఁ డిదియెల్ల నల్పసామ్రాజ్యమత్త, మతి వయిన నీదుదుర్మోహగతి నె కల్గె.

గీ. ఇంత దుర్మోహమతివిగావేని నన్ను, నతివిశృంఖలుఁడైనమహానుభావుఁ
డని తలంతువె దేవర్షి నగుట నాకుఁ, ద్వద్విచారంబు నుడువ రావలసెనిపుడు.

మ. నిగమాంతంబులు నిట్టివాఁడనుచు వర్ణింపంగ లేవన్నచో
జగదీశుం గనుఁగోఁ దరంబగునె దుస్సంసారమోహాంధునై

తగువిభ్రాంతహృదంతరంగులకు యత్నం బెంతఁ గావించినన్
భగవద్భక్తుల కట్లుగా కతఁడు చూపట్టుం గదా యంతటన్. ౧౯౪.

మ. తనభక్తుండను నేను గానొ నను వాత్సల్యాతిరేకంబునం
గని స్వీయంబగుదివ్యవిగ్రహముసాక్షాత్కారముంజేసి ధ
న్యునిఁ గావింపఁగ రాదొ యంచ నెదవేమో నీవు భక్తుండవై
న నతం డిట్టు లుపేక్ష సేయునె సురేంద్రా యేల యీదుర్భ్రమల్. ౧౯౫.

కం. విను భక్తుల తెఱఁగెఱిఁగిం, తును గోప్యము దృశ్య మగుచుఁ దోఁచిన యది యె
ల్లను వారలు శ్రీహరి భా, వనఁజూతు రతఁడు జగన్నివాసుం డగుటన్. ౧౯౬.

కం. హరి సర్వత్ర కలం డను, బరమార్థము నెవ్వఁ డెఱుఁగు భక్తుఁడు వాఁడే
హరియు న్వానికె యెల్లెడఁ, గరుణించుం దనదుమూర్తిఁ గనుభాగ్యంబున్.

గీ. తరలి వైకుంఠ పురికి నీవరిగి యందు, నెందు గోవిందుఁ డుండునో యెపుడునన్నుఁ
బిలువ నంపించునో యంచు దలఁచు చుంటి, గాని దృఢభక్తి ధ్యానింపఁగడఁగ వైతి

మ. గురుభక్తిన్ గుఱినిల్ప నేర కలవైకుంఠంబుఁ బ్రోలంచు న
వ్విరజన్వాహినియంచు నత్తులసి నుర్వీజాతమంచున్ ఖగే
శ్వర శేషాదుల నిత్యసూరులనుచున్ భావించితే కాని య
వ్వరమేశప్రతిబింబబుద్ధి మదిసం భావింపవై తక్కటా. ౧౯౯.

కం. ఎక్కడి శౌరి జన్మం, బెక్కడి యితరాంతరంగ వృత్తిజ్ఞత్వం
బక్కడిఁది యెఱుక దొరకొను, టక్కడ హరియే చరాచ రాకృతినుంటన్. ౨౦౦.

కం. హరిమాయ నెఱుఁగ నెవ్వరి, తరమా పరమాత్ముఁ డెటుల తలఁచిన నటులౌఁ
బెరమాటలేల భ్రమయుట, సురమాన్యరమాధ్యమహిమ చొప్పున నె సుమీ.

కం. నీ వెపుడు సపరివారుఁడవై వైకుంఠమున కఱిఁగి తవ్వాడె యిచటన్
నీవిధమున నొకమాయా, దేవేంద్రుని సపరివారుఁ దివిరి సృజించెన్. ౨౦౨.

ఉ. అంతట నూరకుండక త్వదంగన యైనశచీవధూమణిన్
స్వాంతమునందు భ్రాంతి దొలఁ గాడకయుండఁగ శీలరక్షణం
బెంతయుఁ బ్రేమఁ జేయ మది నెంచి రమాసతిచేత నామె శు
ద్ధాంతమునందునుంచుటకునై పిలిపింపఁగఁ జేసె వేల్పిడిన్. ౨౦౩.

గీ. అపుడు శచి కానవాలు నీ♦వంపి తనిన, యుంగరము శౌరిమాయా స♦ముద్భవంబె
యిపుడు నీచేతనదితిరో♦హితవిధంబు, గనుటయును శౌరిమాయాప్ర♦కల్పితంబె.

గీ. నీవు స్వర్గంబునందు లే♦నితతి నచట, నెగడు కర్జంబు లేరీతి♦నగునొ యంచు
నీతలను భార మెల్లనుం♦డెనను బుద్ధి, బుట్ట హరి నిన్ను సిలుఁగులఁ♦బెట్టఁ దలఁచి.

గీ. కారికాదంభమున నిన్ను♦ శౌరి కాని, మాటల నహంక్రియాగర్వ♦ముదము లణఁచి
కాదు కాలాంతరంబునఁ♦గాని లేఁడు, హరిపదాలోకనంబు పొ♦మ్మనుచుఁ బంచె.

కం. గెంటని కృప నంటినమతి, వెంటనె శచినింటి కనుప♦వే యని సిరి వా
ల్గంటి కెఱిఁగించి హరి తెఱ, గంటి దొరా పనిచె నామె♦గ్రక్కున నిటకున్.

గీ. ఈశచీపఘాటి ♦ యిపుడు చూపినయట్టి, మాయయుంగరంబు♦ పోయె నపుడె
నీదు ప్రేలిదైన♦ నిజమైనయుంగరం, బిప్డు దుండుఁ జూడు♦మీ సురేంద్ర. ౨౦౮.

కం. అనువపుడు నాకరాంగుళిఁ, గనుఁగొనుచో నంగుళీయ♦కసమేతంబై
కనుపట్ట నచటి వారల, మనంబు లద్భుతరసైక♦మగ్నములయ్యెన్. ౨౦౯.

గీ. మఱియు నవ్వాని యిట్లనె ♦ మఘవ నీకు, గురుగురూపాయచాతురీ♦గురుతవలనఁ
గలుగు కాలాంతరంబునఁ♦ గమలనాభు, దర్శనము క్షీరవారాశిఁ♦ దప్పకనుచు.

గీ. ఇదియనఁగ నెంతవింత నీ♦మది కొకింత, భ్రాంతిమాత్రంబె కలిగె ని♦ప్పటికిముందు
నాటు నస్వప్నతొర్తి యాఁ♦తటలభించు, నిష్టసంసిద్ధి యనితెల్పి♦ స్వేచ్ఛ నరిగె.

గీ. ఇన్నివిధముల హరిశక్తి♦ యిట్టి దనుచు, నెఱిఁగి యెఱిఁగియు నల్పస♦మృద్ధిగర్వ
పరవశుఁడనౌచుఁ బడరాని♦ పాట్లఁ బడితిఁ, గానియిడుమల విడనాడఁ♦గలిగె నిపుడు.

కం. ఆ సంయమి పలుకగునను, నాన న్నాసంశయంబు♦ లడఁగె న్నుడు లే
లా సన్నము లయ్యె శ్రమము, లాసన్నము లయ్యె రమలు♦ హరికృప నింకన్.

చ. సురవరులార సూరిపతి♦శుద్ధుఁ డుదారుఁడు దక్షుఁడైనయా
గురుఁడు గురుండు మంత్రియును ష♦ఖుండును నియంతయునై స్వనీతిచా
తురి నను నెల్లకష్టములఁ ♦ దోడ్పడి కావఁగ నావగల్గిరం
తరముగ నుండు నే మది ము♦దంబు పదంపడి కూడకుండునే. ౨౧౪.

ఉ. ఈ మహనీయబుద్ధి బలశాలికదా కదనైనచో రిపు
స్తోమములన్ జయించునెటి చూపుము కీపును మాపునోపి స
ర్వామరసామరస్యకల నైకదశస్ఫుటియించునేఁడు శ్రీ
స్వామికటాక్షముం బడయఁ జాలు నుపాయముఁ దెల్పుమండునే. ౨౧౫.

క. అనవుం డాంగిరసుం డిట్లను నను నాత్మీయ నింత యగ్గించుట యొ
ప్పునె యిది యిట్లగునని సుర, ముని వలుకఁడె యతనిపల్కు మోఘము కాదే.

గీ. సాధనీయార్థమున కెందు సాధకుండు, గావలయునంచుఁ గోరుట గలదు గాని
సిద్ధమగునర్థమునకుఁ గాంక్షించుటెందుఁ గలదు సాధకుఁ డొకఁడు గావలయునంచు.

క. శౌరివ్యపదేశశ్రీ, శౌరిరిత మైనయర్థసందర్భము నే
నారదమునియుం దెలిపెఁ గ,దా రూఢిగ దాని కన్యథాత్వము గలదే. ౨౧౮.

ఉ. ఇప్పుడె క్షీరవారిధి నహీనశయాను ఖగేశయాను బోం
దుప్పటిఁ బూను జానుజిగి తోఁ దగు మేను మెఱుంగు రంగు బా
గొప్పగు గొప్పకప్పు మొయిలో యనఁ బొల్పగు శ్రీరమేను నే
చొప్పునఁ జేరి కొల్చుటకు జొప్పును నట్లొనరింపఁగాఁ దగున్. ౨౧౯.

క. అన నందఱు నలమందర, మున నుండి పయోధితీరమును జేర గడం
గి నితాంతంబు నతాంతం, బు నుదాంతం బయినస్వాంతమున వెడలి రొగిన్.

క. మిహిరకులకలశజలనిధి, మిహికాకిరణానమత్స్యమీహితకరణా
వహబహు సుగుణాభరణా, ముహురస్మద్వంశ పురుష పూజిత చరణా. ౨౨౧

ఉ. కుంచితచిత్రకూటగిరికూటరటత్కరటత్కపాటదృ
ప్యంచలపాతపాటవసుఘోటారభటీత్రుటితారికాటవా
పంచవటీతటీఘటితపర్ణకుటీనికటాటవీనట
త్కాంచనకృష్ణసారబలగర్వవిపాటనసద్విపాటనా. ౨౨౨.

తోటక. స్థిరగౌరవ మానసదృష్టజటా, యురభిఖ్య విహంగదృతోరుజటా
భరకృష్ణమృగాజినవల్కపటా, నిరవద్య కృపాకరనిష్కపటా. ౨౨౩.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణపరాయణాతిధన్య కౌండిన్యగోత్రపవిత్ర దేవుల పల్లికులపయఃపయోనిధికళానిధిసీతారామశాస్త్రిపౌత్ర వేంకట కృష్ణ శాస్త్రిపుత్ర తమ్మనాభిధానాంతర వేంకటకృష్ణశాస్త్రినామాగ్ర జన్మ త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బరాయశాస్త్రి నామధేయ ప్రణీతం బైనమహేంద్రవిజయం బను ప్రబంధంబునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీసీతారామార్పణమస్తు.

శ్రీరస్తు.

శ్రీమహేంద్రవిజయము.

చతుర్థాశ్వాసము.

హనుమత్ప్రతపదసం
వాహన సౌందర్యరచిత వాచంయమిస
మ్మోహన రుచివిజితహరి
ద్వాహన రఘురామ సార్వభౌమలలామా. ౧.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమాని, మణుల కిట్లని రోమహర్షణి వచించె
సుచిరపరిలబ్ధపుమపత్య సురుచిరకల, మంజుసంజల్పమాధురీమహితఫణితి. ౨.

మ. కని రాచార్యపురస్సరంబుగ సురల్ గ్రావారితోఁ గూడి యిం
పునఁ బెంపొ శరధిం బురారిశరధిం భూదేవికిం గట్టి వి
ష్ణుని పుట్టంబును శేషశాయి కి లస ద్వారాభిరూప్యంబుచే
ఘనమై చొక్కఁగఁ జొక్కమైనశయనాగారం బదూరంబునన్. ౩.

మ. కనదుత్తుంగతరంగహస్తముల సైఁగం జేసి యాత్మీయ ని
స్వనసంరంభమునన్ ముకుందుఁ డిదె యస్మన్మధ్యమం దున్నవాఁ
డని యాహ్వాన మొనర్చుచుం బృషతపాద్యం బిచ్చి తమ్మాదరిం
చునదీనుం గని కార్యసిద్ధియగు నంచుం జాల సంతుష్టులై. ౪.

కం గురు ననమయోగవిద్యా, గురుఁ గని యుపయోగమై త గురుచిరతరవా
గురుఫణితి నచట నవు డజ, గురుఁ గనుయోగంబును నెఱుఁ గురుచిన్ వేఁడన్.

కం. శ్రీకారుణికు సదవనాం, గీకారుని నిత్యవిహిత కిల్బిషచయబం
ధీకారుని హరి నిచ్చట, సాకారునిగాఁ గనంగ నగు భక్తులకున్. ౬.

మ. ప్రణమద్వశ్యుఁడు పాపకోపదురభి◆ప్రాయాద్యదృశ్యుండు కా
రుణికస్వాంతుఁ డనంతుఁ డెప్పుఁ డెవ రే◆రూపంబునన్ భక్తి భూ
షణవిశేషణభాషణంబులను ని◆ష్పన్నార్తిఁ గీర్తింతురో
యణుమాత్రంబును వేఱులేకతఁడు ప్ర◆త్యక్షంబగున్ వారికిన్. ౯.

కం. నావుఁడు సురలందఱు నీ,వే వినుతింపఁదగుసద్వి◆వేకివి గా కే
మే విధి నుతిఁ జేయంగల, మావిశ్వజనీను మహిమ ◆ నన నతఁడు దయన్. ౧౦.

ఉ. ప్రాఙ్ముఖుఁడై కరంబులు శి◆రంబున మోడ్చి నిరంతరంబులౌ
వాఙ్మనసప్రవృత్తు లెడ◆వట్టఁగ నిశ్చలరూఢనిష్ఠన
మ్యఙ్మతియై యతీంద్రియచ◆యస్థితివిస్మృతవిశ్వచేష్టచే
దృఙ్మిళదేకలక్ష్యనియ◆తిం దగ నిర్గుణతత్త్వచింతచేన్. ౧౧.

గీ. కొంతవడి నిర్వికారని◆ర్గుణసమాధి, నంతరంగంబు నిస్తరం◆గాత్మబోధ
పరిణతానందరసమయ◆త్వమునఁ బొదలి, యంత సగుణవిశోపాధి◆నధిగమించి.

సీ. నవనీరదేందీవ◆రవనీతమాలప,ల్లవనీలమణిలీల ◆ నవధరించి
శతభానుమండలో◆దితభానుమండలాం,చితభానుభాసశా◆లితవహించి
విమలోరువిస్ఫుర◆త్కమలోదరసమగ్ర, తమలోచనాంతవి◆భ్రమముగాంచి
యసమానచంద్రికా◆లసమానధాళధ,ళ్యసమానవద్యమా◆వసరహించి

తే.గీ. మించు ఘనకాయమొఱపు దీ◆పించుచాయ, చల్లనగుచూపుమందహా◆సంపుఁగోపు
గలిగి రాణించు దివ్యమం◆గళమనోజ్ఞ, మైన తేజంబు మ్రోలఁ బ్ర◆త్యక్షమైన.

ఉ. పెన్నిధిఁ గన్నపేదవలె◆ వేదనఁ బాసినవాసితాభ్రసం
పన్నిధియౌతదాకృతి ర◆మాపతి దంచుఁ దలంచి సేవకా
పన్నగభేదవజ్ర మగు◆పన్నగశాయి వెసం బ్రసన్నుఁడై
సన్నిధి చేసినాఁ డనుచు ◆ సంతసమందుచుఁ జూచుచున్నెడన్. ౧౨.

మ. మృదులం బంబుజడంబరం బుపనిష◆న్మృగ్యంబు యోగిచ్ఛటా
హృదయాగారవిహారధీరము మహ◆శ్శ్రీహస్తసంవాహనా
స్పద మాకాశధునీజనిగ్రహ మజ◆త్వప్రఖ్యసర్వోత్తమా
భ్యుదయశ్రీదము శౌరిపాద మెదుటన్ ◆ మున్నుండు చూడం దగెన్. ౧౩.

ఉ. క్షీరపయోధినుండి దరిఁ • జేరగజేంద్రుని పట్లఁ దండ్రి ని
ష్కారణదోషముల్ సలిపెఁ • గాన మమ్ముం బదపత్యతాదురా
కారులఁ బ్రోవవే యనుచుఁ • గాళ్లఁ బెనంగెడు నక్రపోతముల్
నా రహి మించు నవ్యనజ•నాభునిజంఘులఁ గాంచె నంతటన్. ౧౪.

గీ. ఊర్వసి కరిష్ట మనుమాట • యుండెఁ గాన, రంభ కేలయరిష్టమై•క్రాలకుండు
ననఁగఁ దగుశౌరి యూరుద్వ•యంబునందుఁ, గొంతసేపు వసించె న•గ్నురుని చూపు.

క. పొందుప్పటికాసె బిగిం, బొందుప్పతిలంగ నెల్ల•పుడు సజ్జనతా
నందకమై యొప్పెడు నల, నందకమునఁ దనరు కటి గ•నం దగె నంతన్. ౧౬.

గీ. అఖిలమునకుఁ బితామహుఁ•డా విరించి, యిది యతని కన్న మాతామ•హీయుగుఁ గానఁ
దనకొకింతుకయందు బాం•ధవము గలద, టంచు హరినాభి సగని సే•వించె గురుఁడు.

సీ. ముగ్ధలీలావళి•స్నిగ్ధనీలావళీ, సరళసోపానాగ్ర•సరణిఁ బోవఁ
గ్రేవ శ్రీవత్సమన్•క్రీనీడపై జాడ, హరియురస్సీమ గే•హాజిరమున
శుంభద్భుజోన్నత•స్తంభసంభృతవైజ, యంతికాగారుత్మ•తాశ్మశృంఖ
లామధ్యభాగప్ర•లంబమానానూన, కౌస్తుభమణిదీప•కళికదీప్తి

తే.గీ. యిదిగోఁ గనునీమనోరథా•భ్యుదయరేఖ, యనుచుఁ జూపింపనగ్గురుఁ•డరసి మురిసె
సరసిజాననముఖసుస్థై•శ్వర్యదాత్రి, భువనజనయిత్రి నందు సం•భోధిపుత్రి. ౧౮.

క. తిలకించి యకించనుఁ డిమ్ముల మించిన పెన్నిధాన•మును గాంచిన య
ట్టుల సంతసించి గీష్పతి, పులకించిన మేనితో స•ముత్సుకుఁ డగుచున్. ౧౯.

క. తల్లి యోషిల్లోకమ, తల్లి త్వల్లీలచేఁ గ•దా యవ్వాణీ
వల్లభముఖులెల్లను సం, పల్లాభోల్లసితులై ప్ర•వర్తిల్లు టొగిన్. ౨౦.

క. ముక్తాహారులు నవిరళ, ముక్తాహారులును సుహిత•భూరిరసోద్య
ద్భక్తులు నగుదురు గద త్వ,ద్భక్తులుగా గణుతిఁ గనిన•వారలు తల్లీ. ౨౧.

సీ. కడుపేదలై దస్సి • కడుపేద నిల్లిల్లు, దిరుగువాఁడైన నీ•కరుణఁ గాంచి
వలువంతయును లేక • వలవంత దైన్యంబుఁ, జూపువాఁడైన నీ•పాపుఁ గాంచి
నిలువనీడగఁ జూడ• నిలువ నీస్థలియయ్యె, యొనరువాఁడైన నీ•సెనరుఁ గాంచి
మాఱుమానిసికి వే•మాఱు మానసపుఁ బెం, పుడుగువాఁడైన నీ•యడుగుఁ గాంచి

యసమశాల్యన్నములయుఁ జీనాంబరంబులయుసముత్సేధసౌధంబులయుఁగుటుంబ
పరిజనంబులయును బెంపుపరిఢవిల్ల, భూరిసామ్రాజ్యుఁడగుఁగదే భువనజనని!

క. అని యెన్నెనివిధంబుల, ననిమిషగురుఁ డిందిరామహాదేవిని జే
ర్కొని యామెసుప్రసాదంబునఁ దిరమగుసిరి నొసంగు పోఁడిమిఁ జూపన్.

క. మన కిఁక శాశ్వతసంపద, లొనగూడె నటంచు మోదమందుచు మఱియా
ఘనమూర్తి యితరలసదప, ఘనసందర్శన మొనర్పఁ గాఁ గడఁగుటయున్. ౨౪

గీ. పొందుగా నంతఁ గటినద్ధనందకేత, రాయుధచతుష్క మైనశ్రీహరిభుజాచ
తుష్టయమునందు నిలిచి సంతుష్ట మయ్యె, ననిమిషస్వామిగురువిలోకనచయంబు.

చ. కమలజసూతి ఫాలఫలకంబులఁ బుట్టువుచంద మేకశా
లమున లిఖింప దాసపటలంబున కొక్కటఁ జక్కగాఁ బుమ
ర్థముల నొసంగ నాలు గిటిఁ దాల్చెనొకో యన నొప్పు శౌరిహ
స్తములకు మస్తకంబు వినతం బొనరించె గురుండు భక్తితోన్. ౨౬.

గీ. కంధరాభిఖ్యభువనవిఖ్యాతి గాంచి, గర్జితసూర్జితధ్వని గణుతిచేఁ ద
నర్చువైకుంఠకంఠంబున కుపకంఠ, మున సముత్కంఠ గురుఁడు చూపులఁ గదించె.

క. మానసమున గురుఁ డాహరి, యాననరుచి నలువ గన్న యాననరుచిర
శ్రీనలరు దానిఁ గని యస, మానసముల్లాసభాసమానుండయ్యెన్. ౨౮.

మ. దివిజామాత్యుఁడు స్వామికార్యఘటనాదీక్షైకదక్షుండు శ్లా
ఘ్యవివేకుండు పదాదిగాఁగ ముఖపర్యంతంబు నత్యంత భ
క్తివిశేషంబున నంబుజోదరునిమూర్తిం గాంచి సాక్షాత్కరిం
చె విరించాదికదుర్లభుం డనుచు నత్యుగ్రప్రమోదంబునన్. ౨౯.

క. బడి బడి సాష్టాంగముగాఁ, బడి వడిమ్రొక్కి లిడి లేచి పలునుడువులఁ బ్రా
నుడువుల నుడియడిదపుదొర, నుడుగక కడుభక్తిఁ బొగడుచుండఁగ హరియున్.

గీ. గీష్పతినిఁ గాంచి నీవు వాగ్ప్రోష్పతియును, సురలననుఁజూడ నిటకువచ్చుటరెఱింగి
ధ్యానగమ్యుండఁ గానఁ బ్రత్యక్షమైతి, నీకు మాత్రంబె సురపాలనైకలోల.

క. మెచ్చితి నీసచ్చరితకు, వచ్చినపనిముచ్చటించి వర మడుగుము వై
యచ్చరకులదేశిక యన, నచ్చతురుఁడు విన్నవించె హరి కిప్పగిదిన్. ౩౨.

గీ. ఏను వాస్తోష్పతియు సుర♦ లిటకు నిపుడ, వచ్చుట యెఱింగినట్టి స♦ర్వజ్ఞమతికి
దేవరకు విన్నపము సేయఁ♦గావలెనె మ,దీయవిజ్ఞాపనం బాది♦ తేయవరద. ౩౩.

ఉ. శ్రీవర దేవరం గనుట♦చేతను జేతనులాజవంజవ
ప్రావరణంబువాసి సత♦తైనభవత్పదసేవనంబునం
బావను లౌచు నిత్యవిభ♦వంబును గాంచి సమంచితానుమో
దావహులై సదాసుఖితు ♦ లౌదు రటంచు వచింత్రు కోవిదుల్. ౩౪.

గీ. అట్టిదేవరదర్శనం♦ బైనపిదప, వెఱ్ఱివాఁడైనఁ గోరునే ♦ వేఱ వరము
నమృతవారాశిలో నోల♦లాడఁ గాంచి, గంజికై యాసపడెడి ము♦ష్కరుని కరణి.

కం. దేవర పాదసూపుట కా,దే వర మన వేఱె యున్న♦దే వరవరటా
దేవరథ సంయమీశ్వర, దేవరచితవినుతిపాత్ర♦దేవ రమేశా. ౩౬.

కం. నీ వొనరించినజగములు, భావింపఁగ స్వర్గమర్త్య♦పాతాళంబుల్
దేవమనుష్యాసురులకుఁ, దావలములు తత్క్రమంబు♦ దప్పానె యెపుడున్. ౩౭.

గీ. సంజ్ఞ త్రిదశాలయం బని♦స్వర్గమునకుఁ, దనరు బలిసద్మ మనుచుఁ బా♦తాళమునకు
నమరు నది యిప్పు డేల వ్య♦త్యాస మొందు, సత్యనిర్మాణ నీకటా♦క్షంబు గలుగ.

గీ. మాది మాకిచ్చుటయె మడి♦మాన్య మిదుట, యనుచుఁ బ్రాకృతుఁ గోరిన♦యటుల మిమ్ముఁ
గోర నేటికి మున్నెయె♦వ్వారి కెద్ది, యుచితమగు దాని నటు చేసి♦యుంటఁ జేసి.

కం. బలి శుక్రుని ప్రేరణమున, బలభేదిని స్వర్గపురముఁ♦ బాయఁగఁ జేయం
బలమఱి మీచరణంబులఁ, గొలువం జనుదెంచె నిటకు ♦ గోవింద హరీ. ౪౦.

సీ. దితితనూభవదండ♦హతులకు దశశతాం,బకు వీఁపు నల్లుల♦మంచ మయ్యెఁ
బలశాశికుట్టాక♦ములకు వేఁడివెలుంగు, కొమరుని తల సంత♦కుండ యయ్యె
దైత్యకరాసికృ♦తముల కంబుధినాథు, మే నూరిదరిబొడ్డు♦మేడి యయ్యె
దనుజాంగుళీప్రపీ♦డనముల కర్థేశు, చెవిదోయి కన్నెర♦చీల లయ్యెఁ

తే.గీ. గొమ్ములేనుంగులే ధావ♦న మ్మొనర్ప, నేమి చెప్పఁగవలయును ♦దోమలగతి
ననినగతిఁ గోణపులఁ బేరు♦కొనఁగ నేల, చెదరియొక్కొక్కమూల వా♦రొదిగి రపుడు.

గీ. దీనజనతార్తిసంహారి ♦దానవారి, శౌరి యనుఖ్యాతి నిల్పుకో ♦సమయ మిదియె
శిష్టరక్షణ దుష్టసం♦శిక్షణములు, నీవు పూనిన పూన్కలు♦గావె దేవ. ౪౧.

మ. అనిసాష్టాంగముగా వడిం బ్రణతుఁడై యాదేవదేవాంఘ్రులం
దనమూర్ధంబున సోఁకుచున్ శరణుదైత్యవ్రాతగర్వాపనో
దనదీక్షాపర ప్రోవవే మము సురేంద్రత్రాసనిర్వాపణా
యనుచున్ లేవక యున్న శౌరి కరుణాయత్తైకచిత్తంబునన్. ౪౩.

గీ. అఖిలసజ్జనలోకాభయప్రదంబు, లైన నాల్గుభుజంబుల నతనిఁ బొదివి
లేవఁగా నెత్తి యిట్లను దేవమంత్రి, యీయుపేక్షకుఁ గారణం బెల్ల వినుము.

చ. కులబలసంపదాదులు దగుల్కొనహత్తినమత్తవృత్తి యె
ట్టులు దొలఁగుం దదున్నతి కడుం దగుచుండినయంతవట్టుఁ ద
ద్బల ముడివోయి నప్పుడు గదా యిది యిట్టి దటంచు నాత్మలం
దలివి వినీతి నీతియు విధేయతయుం సమకూరు నేరికిన్. ౪౫.

కం. ఋభువిభుఁ డితఁడు త్రిలోకీ, ప్రభుతాప్రభవప్రభూతపటువైభవగ
ర్వభరంబునఁ దజ్ఞత దప్పి భవానిప్రసాద మభిభవించెం బెలుచన్. ౪౬.

చ. ఒరుఁ గని యాదరింపమియొ యొప్పదు తప్పగు విప్రుఁ జూచి స
త్కరణ మొనర్ప కున్కి కొఱగాదు తపస్వుల నెందుఁ జుల్కఁగా
నరయుట శైవులందు విన యంబె నయింపమికాని మాట వా
విరి మనయత్రినందను నుపేక్ష యొనర్చినఁ జెప్ప నేటికిన్. ౪౭.

శా. శర్వాణీకరుణానులబ్ధమనియా సన్మాలికావృత్తము
న్గీర్వాణేశుఁ డెఱుంగఁజాలఁ డట పోనీ దాని కేమయ్యె నా
సర్వేశాంశమునన్ జనించినమహాశైవుండు దుర్వారుఁ డీ
దుర్వాసుండని మున్నెఱుంగఁడొ ప్రశస్తుండయ్యె వ్యర్థంబుగాన్. ౪౮.

కం. ఆవరమునిశాపచ్యుతి, గోవిందుఁడె కలఁ డటంచుఁ గొనకొని సదయుం
డై వాత్రువ్వక యూరక, యే వెడలినఁ గ్రమ్మఱింప నెవ్వరి తరమా. ౪౯.

కం. ఐశ్వర్యదాత యప్పుర, మేశ్వరుఁ డని మోక్షదాత నేనని శశ్వ
ద్విశ్వప్రఖ్యాతోక్తుల, విశ్వాసంబునను సంభవించునె యిడుమల్. ౫౦.

కం. ఏ నన నీశ్వరుఁ డన నిం, తైనను భేదంబు కల దె యదియెఱుఁగక దు
ర్జ్ఞానులుగొందఱు భేదము, గా నెంతురు వారి కెట్లు గలుగును సుగతుల్. ౫౧.

కం. నేనజుఁడనై సృజించెద, నే నేనయి పెంచెద న్మహేశానుఁడనై
పోనడఁచెద వారలు ని, క్కౌ నెరపెద రేది భేద మీమువ్వురకున్. ౧౨.

ఉ. మామకభక్తుఁ డెవ్వఁడొ సమస్తము నాతడు మన్మయంబుగా
నేమదిలోఁ దలంచు నతఁ డెద్దియు భేదముగాఁ దలంపఁడే
మేమొ మదన్య మున్నదని యెంచినచో నిఖిలాత్మభావము
న్నేమి ఘటించు నాకపుడు లేదుకదా తగుదారి వానికిన్. ౧౩.

కం. ఈశ్వరభావనచే న, న్నైశ్వర్యంబునకుఁ గొలిచి యవ్వలి నిత్యా
నశ్వరసుఖమునకై గరు, డాశ్వునిఁగఁ దలంచి కొలువ నగు వాంఛాప్తుల్. ౧౪.

గీ. ఈశ్వరానుగ్రహము లేని యెడనొకండు, శాశ్వతైశ్వర్యములనొందఁ జాలఁ డెపుడు
నాయనుగ్రహమును గోరె నా తదీయ, విత్తము హరింతు నిది లోకవిశ్రుతోక్తి.

మ. సిరి సంపూర్తిగ నున్నవేళ మదవచ్చేతోభిమానంబునం
బరమార్థ మ్మొక యింతయైన మదిలో భావింపఁగా లేక ము
ష్కరులై కొందఱు కన్నుఁగాన రదివోఁగాంక్షింతు రింకెవ్వడే
న్వరిమూలంబున వెండియుం గలుగు సంపల్లాభమంచార్తులై. ౧౬.

కం. ఇంకేల పెక్కునుడువులు, శంక యొకింతయును లేక చనుఁ డిపుడు నిరా
తంకముగఁ బంపెదను మీ, సంకటములు దీఱ బలి రసాతలమునకున్. ౧౭.

కం. నావుడు గురుఁ డిట్లను నో, దేవా దేవాధిపాదిదివిజావళికిన్
భావత్కపాదదర్శన, భావుకము నొసంగవలయు భక్తార్తిహరా. ౧౮.

కం. ఓదేవ వారికిని మీ, పాదాంబుజరనముఁ గ్రోలు భాగ్యము దొరకం
గాఁ దలఁతు నిపుడ యేక, స్స్వాదునభుంజీత యనెడు వాక్యము వినుటన్. ౧౯.

కం. పలుమఱు శ్రీహరిగురునిం, దలఁపు తెలుపు మనిన నింద్రు నాకమునందు
న్నిలువు మని కోరె స్వార్థముఁ, దలఁపరు కద స్వామికార్యతత్పరు లెందున్.

కం. అన నవ్వుచు నటుకాని, మ్మని హరియు ననుగ్రహింప నాంగిరసుండుం
దన పిఱిఁది సురల కరిదిగఁ, గనుఁగొనుఁడని చూపి చెప్పఁ గాఁ గ ట్టెదుటన్. ౨౧.

మ. కని రింద్రాదిసురు ల్మకుందునిఁ బయఃకల్లోలమాలావృష
ద్ఘనముక్తాఫలచారుతోరణలసత్కాదంబినీకాయమా

ననితాంతాంచదనంతమంటపగతానంతస్ఫటానంతశో
భనశయ్యాంతరశాయి భక్తగణసంపద్దాయి నెక్కొన్నపుడిన్. ౬౨.

కం. కని సాష్టాంగప్రణమిత, తనులై భక్తిప్రసక్త్యతనులై గతయా
తనులై సఫలచిరప్రయ, తనులై వినుతించి రివ్విధంబున వరుసన్. ౬౩.

కం. నలువకు నిది యీదృశమని, పలికి నిరూపింప వలనుపడ దెద్దియొ యా
వెలుఁగుంగనుఁగొంటిమియిక, గలుగదుకదదోసఁగుటిగ్లుఁగడలుకొనంగన్. ౬౪.

గీ. జలధిపాత్రపయస్స్నహసర్పరాజ, వర్తిఫణమణిదీపాగ్రవర్తికజ్జ
లప్రభునజాండభాండజాలప్రభునినుఁ, గంటిమోహాంధవృత్తిఁబోఁగంటినధిప.

గీ. కృష్ణవర్త్మాహ్వయంబు నాకింతవట్టు, మలినమార్గుండ నగుటచేఁగలిగెఁ గాని
కృష్ణ నినుఁ గాంచుదాకి నేనిపుడు కనుట, నలరె నిర్దుష్టసాధ్వర్థస్మైముకుంద.

గీ. దితిజగణభయరోగాధమత వహించ్చుటను గదా నే గదాధరుండ ననుపేర
నుంటినింతకుమును గదాయుధవహింతు, నిఁకగదాయుధధారినామకయశంబు.

కం. అజ "నేతిబీర" వలెఁ బున్యాజనుం డని నాదు పేరువ్యర్థము సుమ్మీ
ప్రజ లెఱుఁగ నింతదనుక, న్నిజమవిసంవాది యయ్యెనేఁ డది నాకున్. ౬౮.

ఉ. కట్టడిఁ దొట్టి దానవనికాయము కాయమునందు హస్తము
లట్టిగఁ బట్టి పాశములఁగట్టుటఁ బట్టి జగం బెఱుంగనే
బెట్టుగఁ బాశహస్తసమభిఖ్య వహించితి నిన్నినాళ్లు నా
కట్టి సడి న్నుడి న్విడువ నయ్యెఁ గదయ్య ముకుంద యియ్యెడన్. ౬౯.

ఉ. నాదు మహాబలుం డనెడునామము మిక్కిలి సత్త్వహీనుఁడ
న్వాదు ఘటించె దైత్యబలవర్గబలార్భటి కాఁగ కేదటం
బేది పలాయనప్రవణవృత్తిభజించుట నింతకాలమో
శ్రీదయితా భవత్కరుణచే నిపు డొందె బలాధికార్థమున్. ౭౦.

చం. దనుజులు బల్మిఁ గల్మిఁ గొనిదర్పమునం బురమాక్రమింపఁగాఁ
గనుకని భీతిఁ బర్వ నలకావిభుఁడం చొరు లింతకాలము
న్ననుఁ నల కుత్సితప్రభుఁ డనం దగు నర్థముఁ దోఁపఁ బిల్వనుం
టిని గద యింక నీకరుణనే నలకేశ్వరసంజ్ఞ నొందెదన్. ౭౧.

కం. కరికృత్తివసానతచేఁ, బరఁగితి మున్నీవుఁ గృత్తివసనుఁడనన్నీ
డరిహృతసర్వస్వతచేఁ, ధరియించిన యట్టియంతతప్పేఁగద హరీ. ౭౨.

కం. అని యింద్రాదిదిగీశులు, తన తన పడినట్టి కష్టదశ లిట్లెఱిఁగిం
చి నుతించి రేకముఖముగ, నెనసి పురస్థాయిఫణధరేశ్వరశాయిన్. ౭౩.

దండకము—శ్రీ మన్మహానర్ఘరత్నచ్ఛటోదారకోటీరకోటీరవిజ్యోతిరాటీకనోద్గీర్ణవ
పశ్యద్ఘనధ్వాంత విభ్రాంతికృత్కుంతలాత్యంత కాంతాళికాంతాభి రామాననా
యిందిరామాననాధీన నానాజగద్వల్లభా గల్లభాస్వన్మణీమండలాఖండలాలిత్య
భాక్కుండలా కుండలీశానతల్పా యురస్థాయితల్పా సదానిర్వికల్పా కనత్కౌస్తు
భాకల్పకా సత్యసంకల్పకా భక్తబృందాలయాళిందకల్పా యనల్పానుకంపా
మతీ భూరిశంపాతతిద్యోతమానాంబుదాడంబర శ్రీసమాలంబిజాంబూనదా
చ్ఛాంబరాంగప్రభా సుప్రభావా శుభావాస వాసంతవేళాప్రఫుల్లప్రసూనప్రతా
నోల్లసన్మల్లికావల్లికాకారరేఖానఖాళీమయూఖా ప్రజాభంగగంగానుషంగాం
ఘ్రిపద్మద్వయా యద్వయా చిద్విలాసా కలాసాదరా ఖేదరాహిత్యకృత్యాతి
పాండిత్యనిత్యాదరా మేదురామోదదామోదరా పాదసేవైకహేవాకభావాకలంక
స్థితింబొల్చులోకంబులోకంబుహస్తా నిరస్తాఖిలాంహస్తమస్తోమవృత్తి న్సమస్తప్ర
శస్తప్రకర్షోపపత్తిం బ్రవర్తించి యంచద్వివేకాతిరేకంబులై యంబుజప్రోద్భ
వాదుల్నిరూపింపఁగా లేనివిజ్ఞానసంపత్తికిం బాత్రభూతంబులై సర్వభూతప్రకృ
ష్టానుభావంబుచే విశ్వభూతప్రభూ! తత్క్షణంబే నమద్రక్షణాక్షీణవైచక్షణీ లక్షి
తాక్షుద్రదాక్షిణ్య మా నీకటాక్షప్రసారంబునుం జెంది యానందముం బొందుచు
న్ఘోరదుర్వారనిస్సార సంసారకూపారపారంబునుం జేరి నీదౌపరత్వస్వరూపంబుఁ
బ్రాపింపఁగా నోపు నోపుండరీకాక్ష యీయక్షయాజాండభాండంబులం గుక్షి
నిక్షిప్త విక్షిప్తము ల్సేసి రక్షించుదీక్ష ల్నిరీక్షించు నీ వేల నీవేల నీవేల నుద్వేల
దుర్విక్రమాభీల విద్విట్కృతోద్వేగయోగార్తి ఘోషించుమమ్మేల రాకుందు
వంచుం గడుస్నమ్మి యుండం గృపాయత్తచిత్తంబునం దత్తఱం బంద నీకుండ
నీవ్యూహలీలాసముత్సాహ మాదివ్యదేహంబు దర్శించు భాగ్యంబు మాకుం బ్రసా
దించితో నింతకు న్మున్నుగా నెన్నియో వైభవోదాత్తలీలావతారంబులం బూర్ణ
తిర్యక్స్వరూపంబుగా నర్ధతిర్యక్స్వరూపంబుగాఁ జూపి శాపిష్ఠరక్షఃకృతోప

ప్లవంబు న్నివారించి తీ వింక మాయంకిలిం దీర్పఁగా నివ్వ డొక్కింత యేదేని
యుం బిన్ననై యున్ననుం బన్నుగాఁ జెన్నుగా వన్నెఁ గాన్పించి వర్ణింపఁగా
వర్ణియానట్టిరూపంబుచే నేవు దీపింపఁగా నోపరంధామ యుద్దామసా
మర్థ్యమ్ముం జూపవే పాపము ల్బాపవే యాపదుద్ధారకా కోపకాపట్య
నిస్తారకా సచ్చిదానందకందా సదాస్పంద గోవింద మమ్ముం దరిం జేర్చి కాపా
డవే దేవదేవా నమస్తే నమస్తే నమః. ౨౪.

మం. అని యాసర్వసువర్వు లాత్మదళ లా•త్మాభీష్టము ల్విన్నవిం
చిన భక్తాభయదానదక్షుఁ డగుల•క్ష్మీవక్షుఁ డబ్జాక్షుఁ డి
ట్లనియె న్వారలఁ జూచి మీచిరతరా•యాసంబు లిం కుండునే
చనుఁడీ మీరలు మీయథాగతముగా•సంత్యక్తసంత్రాసులై. ౨౫.

కం. అన విని యాగీష్పతి యి, ట్లనియె న్నీ వానతిచ్చి•నది వరమే నై
నను సైరింపఁగవలె నొక, మనవి నొనర్చెద మరుత్స•మాజశరణ్యా. ౨౬.

కం. దేవరసంకల్పంబ క్రదే విశ్వోత్పత్తిసంస్థి•తిలయంబులనం
గేవల మఘటనఘటనా. ప్రావీణ్యాత్మున కొకింత• పనియే యిదియున్. ౨౭.

కం. చనుఁడీఁక శ్రమముండునె మీ, కనినంతనె వెఱపు దొలఁగు• నట వే యన్నం
బనినం దీరునె యాఁకలి, తిని తనియక యున్నచో క్షు•ధితునకు నెందున్. ౨౮.

ఉ. నేరము నేరు పెంచకుము•నేరము నీకడఁ గోర్కెఁ దెల్ప నీ
వారముగాన నిట్లు బహు•వారము దెల్పఁగఁ జెల్లె మాకు నీ
సారముఁ దొల్లి చూపితి వి • సారముఖోత్తమదివ్యమంగళా
కారము లూని యిప్వు డుప•కారము నే తను వూని సేసెదో. ౨౯.

కం. ఎప్పటి కెప్పగిదిని మ, మ్మెప్పటి వలెఁ బాదు కొల్పె• దెఱిఁగింపుము మా
యప్పా దార్ఢ్యస్థితికై, యిప్పాటనభీతమతుల• కెఱుఁగఁగ వలసెన్. ౩౦.

గీ. ఏను జీవుఁడ ననియు నీ•వీశ్వరుండ, వనియు రూఢార్థసంజ్ఞవి•ఖ్యాత మగుట
మృద్ఘటన్వర్ణభూషోప•మేయ మగుచు, మనకుఁ దనరారుఁ గాదె సం•బంధ మిాళ.

చం. అన విని జీవుఁ గాంచి పర•మాత్ముఁడు వల్కె దయాత్ముఁడై స్మితా
ననమున సంజ్ఞరూఢమయి•న న్మతి యౌగిక మైన నేమి న

గ్గనుఁ గద వాఁడు భేద మని • కాని యభేద మటంచుఁ గాని యీ
వ్వనిమతి జీవుఁ డీశ్వరుని • భాస మటంచు దృఢత్వ మందునో. ౮౨.

గీ. ఏలకామ్యార్థులైనమీ • కిపుడు మోక్ష, సరణి యిట్టిది యనితెల్ప • జాలదొక్క
యింతమాత్రంబెయీ తెల్వి • దృఢముగాఁగ, మదిఁగుదురుకొన్న నోబుధ • మాన్యచరిత

గీ. క్షణికమదమాత్రమున నిట్లు • సంభవించె, నధికతరుధర్ము డైనబు • ధాధిపతికి
నిత్యమదమత్తులకు నెట్లు • నిల్చి యుండు, ననిశముగస్వర్గభోగమ • య్యసురులకును.

క. అని యింద్రుపంక మొగన్నై, వనజాక్షుం డాన తిచ్చె • వాంఛాలాభం
బొనగూడునె తపమునఁ గా, కనఘుం బది సకలవాంఛి • తార్థము లొసఁగున్.

మ. స్థిరపై యొప్పుకళింగమండలమునన్ • దివ్యస్థలం బస్మదా
దరణీయం బఖిలేష్టదాయకము సి • ద్ధక్షేత్రమై తార్క్ష్యభూ
ధర మష్టాక్షరిమంత్రరాజము సము • ద్యన్నిష్ఠ నచ్చోఁబురం
దరభక్తిన్ జపియించు నాతనికిఁ జే • తం జిక్కు నష్టార్థముల్. ౮౬.

కం. నీవచ్చో మితకాలం, బావిర్భూతప్రపత్తి • నమ్మంత్రజపం
బావర్తించిన మదిలో, భావించినవాంఛితార్థ • ఫలము లభించున్. ౮౭.

గీ. అని యనుజ్ఞ నొసఁగి • యాంగిరసుని గాంచి, వనజనాభుఁ డిట్టు • లనుచు నాన
తిచ్చె నేము నిశ్చ • యించినకర్జంబు, లెల్ల నొకట నిర్వ • హింపవలయు. ౮౮.

సీ. వచ్చినదారిగా • వరుసదైత్యుల నెల్లఁ, బాతాళమును జొరఁ • బనుచు టొకటి
మీమీపదంబుల • మిమ్ము యథాపూర్వ, ముగ సంప్రతిష్ఠించు • పూన్కి యొకటి
నను సుతుఁగనఁదపం • బును బూనచ్చెదునయ్య, దితి కశ్యపులకోర్కి • దీర్చుటొకటి
తార్క్ష్యశైలాఖ్యసి • ద్ధక్షేత్రమహిమంబు, స్థిరముగా వెల్లడి • చేయు టొకటి

తే.గీ. యిన్నియునుమాదువైదగ్ధ్య • మెఱుకపడఁగ, నొక్కటరచింపనవతార • మొందుదార
మేముమీకోరినట్టుల • యిపుడ పిన్న, యనఁగ వర్ణియనంగ మీ • రరుగుఁ డనిన. ౮౯.

ఉ. దేవ మహాప్రసాద మని • ధీరమతిం దగ సాఁగిమ్రొక్కుచో
నావనమాలి కన్మొఱఁగె • నంత సుర ల్దలి దంద్రులందముం
గావరె యంచు నయ్యదితి • కశ్యపులం గని తెల్ప గారుడ
గ్రావముఁ జేరి బంధురస • రస్తటసీమ వసించి రందఱున్. ౯౦.

ఉ. అచ్చట నొక్కకూటతట♦మం దుటజంబున నంబుజోదరుం
బొచ్చెము లేనిముచ్చటల♦ముద్దులపట్టిగఁ గాంచు నిచ్చల
న్నిచ్చలు నిచ్చలంబయిన♦నిష్ఠఁ దపం బదితిద్వితీయుఁడై
యచ్చపుఁబూనికన్ గశ్యప మ♦హర్షి యొనర్ప వసించి హర్షియై. ౯౧.

కం. అరుణోదయంబునకు ము,న్నరుణోపముఁ డతఁడు లేచి♦హరిఁ బొగడుచు బం
ధురగతిఁ సతితోఁ రా బం,ధురసరసిఁ గృతావగాహ♦నుండై యంతన్. ౯౨.

గీ. వాన రారంభవిధు లెల్ల♦వరుస నందు, నెరపికొనిలేచి ధర్మప♦త్నియును దానుఁ
బర్ణశాలకు నరిగి త♦త్ప్రాంతసీమ, వెలయునశ్వత్థతరుమూల♦వేదిఁ దరిసి. ౯౩.

సీ. అనతిదూరమున ద♦ర్భాసనంబునకుఁ బా,ర్శ్వమునందు నలఁతి పా♦వలనువిడచి
సప్తకచ్ఛములతో♦సరిమడమలుదాఁక, నునుఁబట్టుపరిధాన♦మును ధరించి
దళముగా ముఖముఖ♦స్థలముల గోపిచం, దనమున నూర్ధ్వపుం♦డ్రములు వెట్టి
పద్మాసనస్థుఁడై♦పైనిండ ముసుఁగుగా, నావిక ప్రావార♦మలవరించి
తే.గీ. వ్రేలఁ దామ్రమయామల♦స్థాలికయును, గేలఁ జిలుత ప్రవాళాక్ష♦మాలికయును
గ్రాలఁ బ్రాఙ్ముఖుఁడైయర్థ♦మీలితాక్షుఁ, డగుచుమునిద్వాదశాక్షరిఁ♦దగజపించు.

ఉ. ప్రొద్దున లేచి బంధురస♦రోవరమందునఁ దీర్థమాడి పే
రొద్దికతో సమిత్కుశఫ♦లోదకపుష్పము లంది యిచ్చుచుం
దద్దయు భక్తిమీఱ నిజ♦నాథుఁడు చూడఁగ నీడగా సదా
యొద్ద మెలంగునయ్యదితి♦యొక్క క్షణమైనను బాయ కర్మిలిన్, ౯౪.

సీ. వెలిపట్టురైక పై♦పీఁపు నిండఁగఁ బైఁట, మలఁచినమడికచ్చ♦వలువతోడఁ
దడిపి దళంబుగాఁ♦దగనలందినచాయ, పసుపునిగ్గుల వక్త్ర♦పదము తోడ
నలికభాగమునందు♦నడ్డుగాఁబెట్టిన, పాడికుంకుమపుబొట్టు♦పొందు తోడ
జొప్పలపైపాటి♦కప్పుదేరఁగ నిడ్డ, గాటంపుఁగాటుక♦కనులతోడ
తే.గీ. సామిపలితసమాయతా ♦ శ్యానమృద్వ
రాళపశ్చాద్ఘటితకచ ♦ గ్రంథితోడ
నెదుట నర్ఘ్యంబుఁ గూర్చి య♦య్యదితి సేవ
సేయుచుండును బతితప♦స్సిద్ధి ఫ్రాలె. ౯౫.

కం. మునిపతి యీగతిఁ దపం, బొనరిచి దీక్షావసాన♦మున నొక్కఫలం
బును ప్రోలఁ బడసి తా నగ్ర,మును గొని సాఁబాల్కశత్ర♦మునకు నొసంగెన్.

ఉ. ఆమె మహాప్రసాద మని • యంజలిపట్టి గ్రహించి భక్తితో
వేమఱుఁ గంటనద్దికొని • వేడ్కఁ భుజించె మహాపతివ్రతల్
సామి భుజించు వెన్క విఘ • సం బమృతాధిక మంచు నెంత్రు స
ద్భావమల కంతకంటెను సు • ధాక్రతుశేషములా విశేషముల్. ౯౮.

కం. పతిభుక్తశేషభక్షణ, మతివల కిష్టార్థసిద్ధి • నాయుష్యంబున్
సతతము సౌభాగ్యము సం,తతివృద్ధి శుభంబు సిరి ము • దంబు నొసంగున్. ౯౯.

గీ. ఏరి కేవియు ధర నొసు • లిడక యుండఁ
గా నయాచితముగఁ బ్రాప్త • మైనఫలము
భావినిజవాంఛితార్థలా • భంబుఁ దెలుపు
గాన నది తెల్పె వారసం • కల్పసిద్ధి. ౧౦౦.

కం. సంపూర్ణసమాప్తతప, స్సంపత్ఫలతత్ఫలైక • చర్వణమహిమం
బెంపగుసొంపున నమ్ముని, జంపతులకుఁ బొడమె నిండు • జవ్వన మంతన్. ౧౦౧.

సీ. ఊలుపొంగ లావణ్య • మలవరించిన భస్త్రి,క యనంగఁ దనువు బిం • కము వహించె
నవలఁ గా లిడఁ బ్రాయ • మరవ్రాల్చి క్రమ్మఱ,నిల్పుదల్పు లనఁగఁగ • నెప్పలెగసె
విడిసినజర వీడ • వృత్షపత్షిన్యాయ, గతి నంగకంబుల • కంప ముడిగె
మునుముట్టడించిన • ముదిమిసైన్యం బునాఁ, బలిత మెల్లను బటా • పంచలయ్యె
తే.గీ. వార్ధకపుదాడిఁ గాంచి యా • వనవిభుండు
పలనఁ బోనించి శృంగార • వాహినీశు
తోడుఁ గని దంపతీదేహ • దుర్గసీమఁ
జలనమొందక పురికొని • నిలిచె నపుడు. ౧౦౨.

కం. అపు డాదంపతులకె కా, దుపత్యకాధిత్యకాంత • రుర్వీధరభా
గ్విపినమ్ములకును మాధవు, కృపయావన మంకురించి • యిగురొత్తె రహిన్. ౧౦౩.

ఉ. అట్టివసంతవేళ ఘపి • నాంతర మందు మునీంద్రుఁ డింతితో
నట్టిటు సంచరించుచు వి • యచ్చరమంత్రినియుక్తిఁ గేలుగే
ల్పట్టి నికుంజగర్భములఁ • బల్లవయుక్తిగ నంత నంతఁ జూ
పట్టినయప్సరస్సతుల • వైఖరు లారసి కామవిద్ధుఁడై. ౧౦౪.

శా. ఆయాపుష్పనికుంజపుంజముల నా • యాయాకుటీరంబులన్
దాయానిర్ఝరవారిపూరముల నా • యాకూటఝూటంబులం

దాయాకందరమందిరావళుల నాయాసానుదేశంబులం
దాయావింతలఁ గాంచుచుం దిరిగి రత్యంతంబుఁ దద్దంపతుల్. ౧౦౫.

చం. అటులు పవల్లునిప్రవరుఁ డాత్మసతీసముపేతుఁడై శుభ
త్కటకదరీఝరీవిపిన కౌతుకము ల్గనుఁగొంచు కేల న
య్యుటజముఁ జొచ్చి యచ్చట సముత్సుకలీలల నోలిఁ గేలి లం
పటమతియై సుఖానుభవ భవ్యతనుండఁగఁ గొన్ని నాళ్లకున్. ౧౦౬.

కం. అప్పుడఁతులమిన్నకు నెల, దప్పెం దోడ్తో సురప్రవతానముముప్పల్
దప్పెం గైత్యలయొప్పం, దప్పె న్మునియెడ మనోజుదర్పముఁ దప్పెన్. ౧౦౭.

సీ. పాదము దట్టపుఁజిట్టుముల కుమియఁగ నెంచ, కోకిలింతల కంతయొల్లఁ బోక
నడల మాంద్యము గ్రమ్మ నడియాడుటుడుగక, నిద్దుర గదురఁగ నెప్పవాల్ప
కావులింతల కొంకితైనఁ గ్లాంతి వహింప, కరుచి పెల్లైన భోజ్యముల విడక
బడలి కల్గదఁబుచైనఁ బనిపాట లేమఱ, కూర్పులు మెండైన నున్న రనక

తే.గీ. పెక్కుగాన్పులు గాంచి పెంపెక్కినట్టి
యదితి యన్వేళ నొదవుచూలాలితనము
నందుఁ దొలుతటి నవదౌహృదాభ్యుదయము
నాఁటివలెఁగాక దృఢపరిపాటి నుండె. ౧౦౮.

చం. నడు మిది పేద చంద్రకలనం బచ లోన్నతి మావిధంబునం
బడసెనె యంచుఁ దన్ను నగువక్త్రముఁ జన్గవ వెల్లబాఱ న
ల్పడరెడుమోములం దనర నయ్యెడ నందఱు వేడ్కఁజూడఁ జా
లెడునభివృద్ధిఁ గాంచె నిల లేములు కాఁపురము ల్ఘటించునే. ౧౦౯.

శా. మింటం ద్రిమ్మరువారిఁ బ్రోచుటకు లక్ష్మీజాని గర్భస్థుఁడై
యుంటం బంటవెలందితోడ భవదీయు ల్గాడ రక్షార్హ లీ
దంటం గావఁగ వేఁడుకొ మ్మనుచు నాత్మక్రోడముం జేర్చి నా
మంటిం దింటకుఁనై కడంగె మునిభామారత్న మవ్వేఁకటిన్. ౧౧౦.

ఉ. ఆదరి నున్న తాపసకులాశ్రమసీమల నుండి పెద్దము
త్తైదువరాండ్రు కొండఱపు డామెను జూడఁగ నేగుదెంచి న

మ్మోదపుగోష్ఠిచే నెబుసు♦పుత్తురు వింత తెఱంగు కందమూ
లాదుల సంతరించుకొని ♦ యర్మిలి సూడిదఁ దెచ్చి యిచ్చుచున్. ౧౧౧.

సీ. నివరిప్రాల్వోసి వం♦డినబష్కయిణిపాల, పరమాన్న మొకమాని♦పత్ని యిచ్చెఁ
దనప్రోపుఁ గాంచి క్రొ♦త్తగ ఫలించిన వింత, చెట్లపం డ్లొకముని♦స్త్రీ యొసంగె
నిజగృహాశాభిమం♦త్రితసిద్ధమహిమాత్మ, తల నొక్కమునివధూ♦తిలకమునిచె
యవమయష్టికపిష్ట♦నవఘృతపక్వఖా, ద్యము లొక్కతబిసియి♦ల్లాలు దెచ్చెఁ

తే.గీ. దాను బూజించు దేవిపా♦దముల మీఁది, గొనబు నిర్మాల్య మొకతపో♦ధనపురంధ్రి
యిడియె సీమంతశుభశోభ♦నెసఁగుకశ్య, పమునిసామంతసీమంత♦వతికి నచట.

సీ. చరణముల్నిడుపుగా ♦ సాఁచి కేలొక్కటి, పుడమిపై నూఁతగా ♦ నిడి వసించుఁ
గూర్చున్నతటి నాయ♦కుండురాఁ దవుదవ్వ, ననఁ గాంచి కడుప్రయ♦త్నమున లేచు
ద్విత్రాంఘ్రివిన్యాస♦మాత్రన దరితరు, స్కంధాదులవలంబ♦కముగ నడచు
నెఱ కొంత లేనియో♦పికఁ దెచ్చికొని భర్త, కుపచార మొనరింప♦నుద్యమించు.

తే.గీ. నలసదృష్టులవలయువ♦స్తులను దెలుపు, నలఁతియెలుఁగునఁబరిమితో♦క్తులనుబలుకుఁ
గలికి నీర్కావివలిపెంపు♦వలువఁ దాల్చు, నెలలు నిండినకొలఁది న♦వ్వెలఁది మిన్న.

కం. ప్రొద్దులు కడచినకొలఁది, న్మద్దియ కచ్చోట వేలు♦పుంజేడెలు తా
రొద్దఁజరించుచుఁ దద్దయు, నొద్దిక నొనరించుచుండి♦రుపచారములన్. ౧౧౪.

కం. వైజనన మిదియె యని బర్వై జననము నొందనున్న♦యాగర్భపుసా
రాజనని బడలికలతీ, ర్రాజననిచయమున కెఱుఁగు♦నట్లొనరించెన్. ౧౧౫.

సీ. శ్రవణగమ్యముగ నా♦రణ్యకోపనిషత్తుఁ, బారాయణముఁ జేయ♦వలయు నేమొ
బలమెలర్పఁగ మహే♦శ్వరునిముంగిటి నందిఁ, బట్టియిట్టటుఁద్రిప్ప♦వలయు నేమొ
గ్రుక్కలొక్కటిరెండుఁ♦గ్రోలఁగాస్వదితిచే, జలముమంత్రించియీ♦వలయు నేమొ
కచమునం దిడుకొనం♦గాఁ బత్రపుటముపై, విలిఖించి యంత్రమీ♦వలయు నేమొ

తే.గీ. యనుచుశీఘ్రప్రసూత్యుపా♦యజ్ఞులెల్ల, నుటజబహిరంగణంబున♦నుండి రపుడు
జరఠమానికుటుంబినీ♦జననియుక్తి, నెక్కటఁదదీయబాలకా♦హూతు లగుచు.

గీ. అపుడుపురిటింటిదరినున్న♦యాంధ్రలోన, నొకతె శీర్షోదయమనున♦ర్థోక్తితోన
పలికె మగవాఁడెయనుచుసం♦భ్రమ మెలర్ప, నీవలను వేళఁబరికించు♦ఋషులు వినఁగ.

ఉ. అంత నభస్యమాసమున • నాదిమపక్షమునందు యామినీ
కాంతుఁడు శ్రోణయందు రవి • కన్యకయందున నుండ ద్వాదశిం
గంతుగురుండు లోకముల • గాచుటకై యుదయించె వాసరా
భ్యంతరవేళ నయ్యభిజి•దాహ్వయలగ్నమునం గృపామతిన్. ౧౧౮.

ఉ. అప్పుడు విప్పుఁగంటిదొర • లందఱు నం దరుణాబ్జనేత్రముల్
కప్పు మెఱుంగుగాత్రమును • గల్గినయమ్మునిపట్టి పొట్టిరూ
పొప్పఁగఁ బుట్టినట్టి పురు•షోత్తముఁగాఁగఁ దలంచి సన్నుతుల్
చొప్పడఁ దొంటి డెప్పరపుఁ • జొప్పడగెం దమకంపమఁ బ్రీతులై. ౧౧౯.

కం. అనతి యొసఁగిన గతి మన, పై నతికృప నవతరించె • భగవంతుఁ డటం
చానతిపూర్వకముగఁ బెం, పైనతిరోధానశక్తి • నరసిరి భక్తిన్. ౧౨౦.

కం. సుమనఃకాండంబుగ నల, సుమనఃకాండగురుఁ డదితి • సూనుం డగుటన్
సుమనఃకాండంబులు మహి, సుమనఃకాండములవృష్టి • శోభిలఁజేసెన్. ౧౨౧.

గీ. జాతకర్మాఖ్యసంస్కార • జాతశర్మ, శాలిఁ గావించె సుతు ముని • శాలిమాలి
పీత విచికిత్స యజ్ఞోప • వీత మొసఁగి, నాభి కృంతనవిధివిధా • నాభికాంక్ష.

గీ. అధిగతమనోరథుం డా, బుధమాన్యుఁడు శిశువుకుశల • మునకై రక్షో
వ్యథఁదొలఁగఁగఁ బది ప్రొద్దులు, విధిగఫలీకరణహోమ • విధియొనరించెన్. ౧౨౩.

సీ. ఉల్లిపాట్లావాలు • నుముక రాఁజెడుపొగ, ల్గడపల పొదిగిళ్లఁ • గ్రమ్ముకొనఁగ
గుమ్మంపుఁ బైవంకఁ • గ్రుచ్చినపచ్చిభూ తులసి మాబీరతోఁ • గలసి వ్రేలఁ
బార్శ్వద్వయమునందు • వ్రాసినగోమయ, ప్రతిమల స్పష్టాంగ • భంగిఁ దోఁప
నిండువ పొంగింపు • లేసఁగింపఁ బొసఁగిన, కటుగంధ మెల్లెడఁ • గడలు కొనఁగఁ
జమురు ముంచివెలిఁగించి • సంజనిడిన, దృష్టిదీపాల వెలిమిడి • తేట్టె లలరఁ
గాఁపు గూర్చినతత్సూతి • కాగృహంబు, నాగ్రహంబున నేగ్రహం • బావహించు.

మ. పదిరేలుం బదిలంబుగాఁ గడపి యా • బ్రహ్మణ్యుఁ డా బ్రహ్మఁగ
న్నదొరం బుత్రునిగాఁగఁ గంటి ననునా • నందంబు డెందంబునం
బొదల న్వామన సంజ్ఞ నామకరణం • బుం జేసి యచ్చో సభా
సదు లాశీర్వచనంబు లొక్కట స • మంచ ద్రీతిఁ గావింపఁగన్. ౧౨౫.

ఉ. ఆనతిమాళియందుఁ బనుపద్దినయక్షత లీక్షితంబులై
భాసిలె భాసమానగతి వార్షికవారిదమండలాంతరా
వాసములై కరం బచిరభావినవాంకురరేఖఁ దాల్చి యొం
తే సొబ గొందు నమ్మెఱుఁగుఁ దీఁగెలఁ దుంపలనంగ నయ్యెడన్. ౧౨౭.

సీ. నడికట్టు బిగియించిన చెఱంగు పరిక్రొత్త, చీరలో సందిటఁ శిశువుఁ బొదివి
యాపాదమస్తకం బైనక్రొంబసుపుని, గ్గుల పచ్చిమేను సంకోచ పఱచి
యలసాంఘ్రి విన్యాసముల పెద్దలున్నచ, క్కటి కెల్లనల్ల నడచినడచి
మను మని మీచిన్నిమనుమని దీవింపుఁ, డని వారలకు నాత్మతనయుఁ జూపి
తే.గీ. భర్తయనుపదమా సాధ్వి బాలసారెఁ, బండిటఁ జరింప మునులు దేవతల తఱులు
వెతలడఁగనింకననుచు సమ్మతుల నతుల, గతుల మన్నించి రామె సన్నుతులనుతుల.

కం. అందఱి విప్రుల మునిసం, క్రందనుఁ దంపఱను విందుకై పిలిచి తగన్
మందిరమున నా ప్రొద్దెల, మిం దనియఁగఁ జేసె నిష్టమృష్టాన్నములన్. ౧౨౮.

మ. నెలలో నొక్కనువాసరంబునఁ బురంధ్రీశ్రేణి సంప్రీతి పా
టిలఁ బిల్పించి కడంకమై నడితిపట్టిం దొట్లలోఁ బెట్టి జో
లలఁ బాడించి యుదంచద్గ్రహణాలీలాకౌతుకాచారము
ల్వెలయం గప్పుకుమొక్కి వాయనము లిప్పించె న్సమంచద్గతిన్ ౧౨౯.

కం. విప్రమణి నందనున కన్నప్రాశన కేశఖండనముఖసుసంస్కా
రప్రక్రియలను క్రమముగ, న ప్రతిహతవిధి నొనర్చి యలరుచు నుండెన్. ౧౩౦.

చం. ఉపనయనక్రియోచితవయోయుతుఁడై సుతుఁ డొప్పటన్ ద్విజ
త్వపుసిరి సంఘటింపఁ దనపట్టి కిదే తగుప్రాయమంచుఁ గ
శ్యపుఁ డపు డాత్మ నెంచి ప్రణయావహయా సహధర్మచారిణిం
దపసులనుం గనుంగొని మనంబునఁ గల్గుతలంపుఁ దెల్పినన్. ౧౩౧.

కం. వారందఱుఁ దనతో నను, వారం దఱచుగ మనఃప్రియం బని యంగీ
కారము నెఱిఁగించిన నధి, కారమున ముహూర్తనిశ్చయం బొనరించెన్. ౧౩౨.

సీ. ద్రాక్షాఖాతోత్తంభితస్నిగ్ధసరళపూ, గప్రకాండోచ్చప్రకాండజాల
మాకుతంతన్యమానాయతలాంగలీ, పత్రపరిచ్ఛదోపరితలంబు

సహస్రగ్రథితచూత♦సాలజాతాచ్ఛిద్ర, చారుపల్లవజాత♦తోరణంబు
ఝుడితిసంఘటితచం♦చద్దలాంచత్ఫల, స్తబకరంభాప్రతి♦స్తంభమాల

తే.గీ. మగుచు నజ్జన్నిగట్టున్న♦యట్టి నట్టు, సుట్టు దట్టంబుగాఁ గను♦పట్టె వేగ
మానిమాణవకాకల్ప్య♦మానమైన, కాయమానంబు శుభసూచ♦కముగ నపుడు.

సీ. తత్రత్యఘనతపో♦ధనజనాకారణా, కారణవ్యగ్రసం♦చారపరులు
జలసమిత్కుశఫలా♦క్షతవేదిపీఠాది,కద్రవ్యసంధాన♦కరణపరులు
శాకాజ్యదధిపయ♦శ్శర్కరాముఖమహా, నసయోగ్యవస్తుస♦న్నహనపరులు
ప్రాంతాశ్రమాగత♦బ్రాహ్మణౌఘస్వాగ,తప్రశ్నముఖ్యస♦త్కరణపరులు

తే.గీ. నగుచు నమ్ముని రాజశి♦ష్యప్రశిష్య, లఖిలనిర్వాహకులుఁ దార♦యై చరించి
రపుడు గురుకుల మరయ వి♦ద్యార్థికోటి,కాత్మగృహనిర్విశేషభా♦వ్యంబు గాదె.

సీ. శిర సంటె నొకసువా♦సినిని నెన్నుదుట శోభ,నంపుబొట్టిడి దీవ♦నల నొసంగి
నలుఁగిడె నొకవధూ♦తిలకంబు గంధామ,లకముతోఁ బసుపు మే♦ళన మొనర్చి
చిక్కు వాఱక యుండ♦ నొక్కసీమంతిని,యటకలి వెట్టెఁ బా♦యలుగ దువ్వి
జలకంబు లాడించెఁ♦ గలశంబులను ముంచి, యొక్కపురంధ్రిక♦వోష్ణవారి

తే.గీ. నొకకుటుంబిని ప్రాంశుపీ♦ఠికను నిల్పి, వలిపె నీర్కావి మడుఁగు దో♦వతి చెఱంగు
చమిరి మై తడి యొత్తి కై♦శ్యంబుఁ దుడిచి, కొనముడిఘటించె నమ్మౌని♦తనయమణికి

చం. తిలకముఁ దిద్దె నెన్నుదుటఁ♦ దీరిచెఁ గాటుక లోచనంబులన్
లలి నిడెఁ జుక్కఁ జెక్కుటను♦లాక్షఁ బదంబులయందుఁ బూసె మైఁ
గలప మలందెఁ బూసరులఁ♦ గంధర వైచెను బచ్చగోఁచియున్
మొలఁ గదియించె నొక్కసతి♦పొందుగ నమ్మునిపట్టి కంతటన్. ౧౩౭.

ఉ. ఆమునిదంపతుల్దగ న♦హర్ముఖమందుఁ గృతాభిషేకులై
క్షౌమవసానులై ప్రవిల♦సత్తిలకాళికులై సుగంధచ
ర్చామహితాంగులై సుతుక♦రమ్ములఁ దమ్ములము న్ఫలంబులు
న్నేమ మెలర్పఁగా నునిచి♦ నిల్పిరి పందిట వేది ముందటన్. ౧౩౮.

సీ. సఫలతాంబూలహ♦స్తద్వయంబుగ సభా, యైనమ యంచు స♦భ్యానుమతిని
ప్రార్థింపఁగా వార♦యంముహూర్తస్సుము,హూర్తోస్తటంచుఁ బీ♦ఠోపవేశ

మున కియ్యకొనఁగఁ దాంబూలఫలములు బురోధచే నుంచి పుత్రుఁడును బత్ని
వరుస సవ్యంబుగా వసియింపఁ గూర్చుండి, యాచమనత్రయం బాచరించి

తే.గీ. యతఁడువిఘ్నేశపూజపుణ్యాహవాచ,నములఁ గావించియుపనయనక్రియార్థ
మంతసంకల్ప మొనరించియాత్మజునకుఁ,బసుపుఁబాల్నించియుంపించెఁబంచశిఖలు

గీ. అతఁడు పునశ్శుభోదకస్నాతుఁ డైన, సుతుని దగ సంభృతబ్రహ్మసూత్రుఁజేసి
యంకురార్పణ మొనరించి యటుల సకల,నాందిముఖకృత్యసంవిధానములఁదీర్చి

గీ. బ్రహ్మచారులఁ బూజించి స్వసుతువారి, పంక్తిఁ గూర్చుండఁ బెట్టి యవ్వరతపస్వి
యర్థ నిర్వర్తితాభ్యవహారుఁడైన, వానిలేవంగ నెత్తె సత్వరముగాఁగ. ౧౪౭.

మ. ఉచితాచారముగాఁ బురోధయును దానుచ్చావచాశీర్వచో
రచనాసంభ్రములై సదస్యు లగుసర్వబ్రాహ్మణగ్రామణుల్
ప్రచురప్రక్రియనానతీసుతునకున్ బ్రహ్మోపదేశంబు మా
నిచయాధీశుఁ డొనర్చెఁ దజ్జ్ఞ సుమనోనిర్ణీతలగ్నంబునన్. ౧౪౧.

గీ. అంత నాతఁడు మౌంజికృష్ణాజినంబు, పసుపుగోఁచియు దండంబుఁబంచశిఖలుఁ
దనర జనయిత్రియొద్దఁ బ్రాథమికభిక్ష,గొని పిదపఁ గైకొనియె భిక్ష జనకు నొద్ద.

౫౦. మహదాశీర్వచనధ్వని,ముహురు క్తతథాస్తు వాదముగ ముగియ మహా
మహు లగునార్యులకు ద్విజో,ద్వహుఁ డతఁ డప్పుడు ఫలప్రదానములొసఁగెన్.

ఉ. మున్నుగఁ దామె కైకొన సముత్సుకులయ్యును వారిలోన వా
ర్మున్నుగ మీరు కొందు మటిమున్నుగ మీరలె కైకొనుండటం
చు న్నిజము న్వలెం బ్రియముఁజూపుచు సభ్యు లొకింతవంతు పో
కున్న నొసంగి రన్యమునిఁ గొక్కని కగ్రఫలప్రదానమున్. ౧౪౨.

సీ. స్నాతాగతోప విష్టస్వస్తి వాచనో, త్సుకబుభుక్షుద్విజస్తోమపంక్తి
యాస్తీర్యమాణాతివిస్తీర్ణ సాగ్రాంశు, మత్పలాతరు దళామత్ర వటువు
పాత్రాభిఘారాదిపరివేషణనియుక్త, సాత్త్వికాచార విచ్ఛాత్రగణము
తారతమ్యగృహీతతాంబూల దక్షిణా, ప్రతినివృత్తోత్తమబ్రాహ్మణంబు

తే.గీ. నగుచుఁ గనుపట్టె మధ్యాహ్నమందు మౌని,భోజనావాసకాయమానాజిరంబు
బాంధవాతిథివిప్రసంబాధకలన, వలన మిక్కిలి గన్నులపండు వగుచు. ౧౪౫.

సీ. పుచ్చుకొన్నవి తోడిబుడుతల కిడి వెండి, యును దమ కంచుఁగై కొనెడువారు
బాల్యంబునుండి యభ్యాసంబు లేదంచుఁ, గొని వేఁటాకనిచేత నునుచు వారుఁ
గడులేఁత విడి యంచు విడిచి పల్లెరమందు, ముదురు ప్రక్కలకునై వెదకువారుఁ
గనటు పోవంగఁ బోఁకలు సున్న మడికింప, నెనటుఁబోసి రటంచు నెంచు వారు

తే.గీ. నై యనాహూతజానపదాతిపూత, నైష్ఠికశ్రోత్రియబ్రాహ్మణప్రవరులు
వీటి కాదాతల కొకింత విసువుఁ జేసి, రంత నొకకొంతవడిఁ జత్వరాంతరమున.

కం. తద్వాసరాంతమున న, వ్విద్వత్కులశేఖరుండు విశ్రుత శాస్త్రో
క్తద్విధిసంధ్యావందన, సద్విధము నుపక్రమించె స్వతనూజునకున్. ౧౪౭.

చం. ఘనమతి నాతఁ డాభ్యుదయికంబుఁగ మూఁడవనాఁడు కూర్తనం
దనునకుఁ గల్మిమీఱఁగ సదస్యులనెల్లర గారవించి దీ
వన లొనరింపఁజేసి మణివస్త్రసువర్ణవిభూషణాదులం
దనిపెఁ దపోధను ల్దలఁచినం గొదయే వివిధార్థసిద్ధికిన్. ౧౪౮.

కం. ఘనమతి నాలవనాఁ డమ్మునిపతి తనతనయునకును మునుకొని మేధా
జననం బొనరిచి బంధుల, ననిపెఁ దగ బహూకరించి యనుపమ గరిమన్ ౧౪౯.

కం. ఈవడువున నమ్మునిపతి, యావడుగు ద్విజత్వ మొంది యభివృద్ధిఁ గనం
గా విధిగ నుపాకర్మము, గావించెం గోవిదప్రకాండ యుతుండై. ౧౫౦.

కం. ఆవెంట వటువు మదిసం, భావించి గురూపదేశమాత్రసవినయుం
డై వేదశాస్త్రముఖనా, నావిద్యాగ్రహణధారణప్రౌఢిఁ గనెన్. ౧౫౧.

సీ. గురుజనంబులకంటె గుటిగాఁగఁ బూర్వప్ర, బోధుఁడై తత్పదంబులకు మ్రొక్కి
కల్యకాలోచితకరణీయములఁ దీర్చు,కొని పూర్వపాఠచింతన మొనర్చి
పఠనీయపాఠార్థపద్ధతి యోజించు,కొని సహాధ్యాయులఁ గూడి యేగి
ఫలసమిత్కుశజలంబులు దెచ్చి యర్పించి, జపదేవపూజావసరములందుఁ

తే.గీ. దటి నిరీక్షించి యుండి తత్పరిసమాప్తిఁ, గ్రమము మీఱంగఁ బూర్వపాఠములఁ జదివి
నియతి భుజియించి తగుగోష్ఠి నెఱపి పవలు, రేయి గురువులపిదప నిద్రించు నతఁడు.

కం. కలశభవప్రతిపాదిత, కలంబ కార్ముకనిషంగ కరవాలకరా
ఖలదూషణ ఖరముఖదు, ర్దలితగుణాకరనిశాచర ప్రశమకరా. ౧౫౩.

శా. ఛత్రగ్రాహిక దూర్తిశారమణ చంచచ్చామరగ్రాహిక
చ్ఛత్రుధ్వంసక కైకయీతనుభవా ద్వాస్స్థవిదద్వైత్రజి
త్పుత్రా సభ్యదగాటభల్లుకమణీ పౌరాణికత్వావనీ
మిత్రద్రాశకులేశ రాజ్యపదలక్ష్మీధూర్వహాత్మాదుకా. ౧౫౪.

స్రగ్విణి. శ్రీవిదేహాత్మజా భృత్యకుమారీధవా
పావమానిస్రక్ప్రశస్తనామస్తవా
రావణైశ్వర్యని ర్వాపణప్రాభవా
భావనాతీతది వ్యప్రభా గౌరవా. ౧౫౫.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణపరాయణాతిధన్య కౌండిన్యగోత్రపవిత్ర
దేవులపల్లికులపయఃపయోనిధికళానిధిసీతారామశాస్త్రిపౌత్ర వేంకట
కృష్ణశాస్త్రిపుత్ర తమ్మనాభిధానాంతర వేంకటకృష్ణశాస్త్రి
నామాగ్రజన్మ త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బ
రాయ శాస్త్రి నామధేయ ప్రణీతం బైనమహేంద్ర
విజయం బను ప్రబంధంబునందుఁ
జతుర్థాశ్వాసము.

శ్రీసీతారామార్పణమస్తు.

శ్రీ రామ.

శ్రీ మహేంద్ర విజయము.

పంచమాశ్వాసము.

రమ్యవిక్రమక్రమ
కారుణ్యగభీరతాది కల్యాణగుణా
ధార సుధారసధారో
దారవ్యాహార దశశతాంగకుమారా. ౧.

గీ. అవధరింపుము శౌనకాద్యఖిలమౌని, మణులఁ దిలకించి రోమహర్షణసుతుండు
రహి వచింపఁ దొడంగెను రాజభవన, చత్వరస్వనదానక స్వానపటిమ. ౨.

కం. అత్తఱి బలి పలభుక్కుల, సత్తముఁ డుత్తమయశుండు స్వారాజ్యశ్రీ
మత్త తన కడయకుండ న, మత్తత నొక క్రతువుఁ జేయు మతి నతినియతిన్. ౩.

మ. ధరణీమండలి కేగుదెంచి ఖగనాథస్మాధరప్రాంతమం
దగయ న్యోజనయుగ్మదూరమున వింధ్యాద్రిప్రవత్రోత్కటరా
ట్పరిదభ్యర్ణమున న్జగత్త్రితయపూజ్యం బైనబ్రహ్మేశ్వర
స్ఫురితక్షేత్రము చెంత నంతతసువస్తుశ్లాఘ్యదేశంబునన్. ౪.

కం. వాటముగా నాతఁడు క్రతు, వాటముఁ గావింపఁ జేసెఁ బ్రాగ్వంశగయూ
పాట్టీకనవేదీపరి, పాటీకనదనఘగర్భ పదశాలము గాన్. ౫.

కం. ఆతఁడు క్రతువం దీక్ష, ప్రీతిగ భువనైకవినుత రీతిగ విలస
ద్భూతిగ సకలేష్టదవి, ఖ్యాతిగఁ జేయంగఁ బూని యారంభమునన్. ౬.

గీ. సన్నిధికిఁ బిల్చి సేవితోశనుల నర్వ, మునిసముత్కరదుర్దశాశనుల విప్ర
సాధుసజ్జనతాశిరోశనుల బంధు. సచివభటముఖ్య మానుషాశనులఁ జూచి. ౭.

గీ. సాత్వికత మీఱ లోకైకసమ్మతముగఁ, జేయుజన్నంబునకు ఫలసిద్ధి గలుగుఁ
గాన మీ రెల్లఁగను సహకారు లగుట, వలయుఁ గావున నాపల్కు పల్కు వినుఁడు.

కం. దనుజులు మీ రయ్యును భవ,దనుజులు మనుజు లని సత్ప్రియంబునఁ జూడుం
డనిశముఁ దాలిమి గూడుం, డనిశము దాళిమిళితాత్ము లగుచున్నట్టియున్. ౯.

చం. మనుజుల గారవింపుఁడు సమర్చ లొనర్పుఁడు విప్రకోటికిన్
మునులకు భక్తియుక్తిఁ దగు పూజలు సేయుఁ డభీష్టవస్తువు
ల్దనియఁగ యాచకావళి కుదారత మీఱఁగ నిండు నిండుమ
న్నన లొనరింపుఁ డింపు మది నాటఁగ నాటగఁ జూడ కర్మిలిన్. ౧౦.

చం. అని నియమించి మించిన ప్రయత్నమునం గ్రతుయోగ్యవస్తువుల్
ఘనముగఁ గూర్చి ఋత్విజులఁ గావ్యనియుక్తుల భక్తియుక్తిచే
ననుమతుఁడై వరించి యొక యగ్ర్యముహూర్తమునందు దీక్షఁ బూ
ని నియతి మీఱఁగాఁ గడఁగి నిశ్చలనిష్ఠఁ బ్రవిష్టశాలుఁడై. ౧౧.

గీ. నిలిపెఁ బూర్వోత్తరారణులలవరించి, నిర్మథితవహ్ని యగుచు సన్నియతియుక్తిఁ
గని పరిస్తీర్ణ మగు వేది గార్హపత్య, దక్షిణాహవనీయము ల్దగ నతండు. ౧౨.

సీ. బ్రహ్మసమ్యగ్గీతి వహ్నులఁ బ్రణవింపఁ, జేసి క్రియ ల్పరీక్షించుచుండ
నధ్వర్యుఁ డొక్కట నర్హాత మంత్రప్రయోగ సామీచీన్యయుక్తిఁ దనర
నుద్గాత సామగానోద్యత్ప్రగల్భతా, విస్ఫూర్తి నీశ్వరప్రీతిఁ జేయ
హోత సద్వ్యాహృతి ఖ్యాతవైశారద్య, లీలఁ దత్తత్క్రియ ల్దెలుపుచుండ
తే.గీ. మఱియుఁ దక్కినవార లేమఱక తాము, నెఱపు కృత్యంబు లత్యంత నియతి సలుప
సొరిది వింధ్యావళీదేవి సోమిదమ్మ, గొలువ బలి యజ్ఞదీక్షఁ గైకొని చెలంగె.

ఉ. అప్పుడు సర్వదేశసముపాగతులైన మును ల్సదస్యులై
యొప్పఁగ నెప్పు డేక్రియ ప్రయోగము నర్పఁగ నర్థ మప్పు డా
చొప్పున నవ్విధు ల్నడపుచు న్యజమానుని బ్రత్యవాయము
ల్చొప్పడకుండఁగా నరయుచు న్నెఱవేర్చిరి జన్న మెంతయున్. ౧౪.

ఉ. వచ్చినవారి నెల్లను గృపం దనివారఁగ దానవారిగా
నిచ్చను దానవారి కడు హెచ్చఁగ నిచ్చలు మెచ్చి యిచ్చు న
మ్మెచ్చట లచ్చటచ్చట గుబుల్కొన బల్కనియాటమీఱఁగా
దచ్చికడ ల్గడల్కొనియె దాతలచేతలు ఖ్యాతము ల్గదా. ౧౫.

కం. ఆవార్త కశ్యపక్షిత,పావననేదిష్ఠదేశ•మున వ్యాపింపం
గా విని యామునితనయుం,డావామనమూర్తి యిట్టు• లాత్మఁ దలంచెన్. ౧౬.

వామనమూర్తి బలియజ్ఞశాలకుఁ బోవుట

గీ. దానవారి కడు న్మెచ్చఁ•దానవారి, గాఁగ మెచ్చుచు నిచ్చున•ర్ఘణనగన్న
క్షితిజనశ్రుతి నా కుప•శ్రుతిగఁదోఁచెఁ,గాన నిపుడేనచటి కేగ•నౌనటంచు. ౧౭.

ఉ. అచ్చపుబూదిరేకలు మృ•గాజిన మక్షసరంబు మౌంజియుం
బచ్చనిగోఁచియుం గొడుగుఁ•బావలు జందెము గిండి దండము
న్మచ్చికచూపులుం జనుపు•మాటలు గాటపుఁ దేజు నెప్పఁగా
నెచ్చట యజ్ఞవాట మటు•కేగె జను ల్గడువింతఁ జూడఁగన్. ౧౮.

కం. దౌదప్పుల నాతనిఁ గని, యాదిత్యుండ యగు నీతఁ•డని తత్రత్యుల్
సాదరమేదురమోదర,సోదయహృదయులయి చూచు•చుండఁగ నటకున్. ౧౯.

గీ. అరిగి యెఱిఁగినవారి నెట్టెట్టులచటి, వారి నందఱ నందంద• వావివరుస
లానరనొగిఁబల్కరించుచుఁ• గునుకు నడలు, గుజ్జుతనపునొడల్దుద్దు•గులుకనతఁడు

కం. తగ బ్రహ్మఁగాంచెఁ దొలుతొల్తుఁ, తఁ గనుంగొనె నంత సముచి•తగతిగ నుద్గా
తఁ గడున్భక్తి నరసె హోతఁ, గనియె నంతసవిధేయ•తగ నధ్వర్యున్. ౨౧

సీ. చతురత బ్రాహ్మణా•చ్ఛంసిఁ బ్రశంసించి, ప్రస్తోతఁ బ్రస్తుతిఁ• గుస్తరించి
మైత్రావరుణుని న•స్మేక్షిఁ బేర్కొని ప్రతిప్రస్థాతను వినుతించి•పోతఁబొగడి
ప్రతిహర్తఁ గీర్తించి•ప్రౌఢినచ్ఛావాకు, గణుతించి నేష్టను•గారవించి
యాగ్నీధ్రుఁజెల్మిఁగొం•డాడి సుబ్రహ్మణ్యు, మెచ్చిగ్రావస్తుత్తు•హెచ్చరించి
తే.గీ. యొలమిను న్నేతమన్నించి•యింపుసొంపుఁ, జనువునవునుదగ సభా•నదులఁగలసి
తనదుదర్శనమేపుదెప్ప•డనిమనంబు,నందుయజమానుఁడభిలాష•మొందమెలఁగె.

కం. శ్రౌతవిధి సాంప్రదాయము, నీతనికడఁ దెలియవలయు• నెల్లర మనుచున్
బ్రీతిగ నచటినభాప,ద్వ్యాతము హర్షింప నతఁడు• వర్తించునెడన్. ౨౩.

కం. చనవరులు పుణ్యజనవరుఁ, గని యిట్లని తెలిపి రటకు• ఘనుఁడొకఁ డేతెం
చెను వానిఁ జూడఁగాఁ దగు,నన ఘా యబ్బురము లౌర•యాతని చెయ్వుల్. ౨౪.

గీ. వామన యనఁజూచు♦వామనయనఁ జూడఁ, డేమినియతియొకొ♦యామిటారి
వడుగుకడుఁగుయుక్తి♦నడుగుయుక్తులసభ, జడుగుజడుగునడుచు♦నుడుగుననుడు.

ఉ. యాగము బాగుగా నెఱపి ♦ యాజకరాజి కతండు దక్షిణా
భాగములన్ యథార్హముగఁ ♦ బంచి యొసంగి యొసంగుపేర్మి న
భ్యాగతసభ్యరాజుల ను♦దారతఁ దన్పఁ గడంగి మున్నుగా
నీగి కితండె పాత్రమని ♦ యెంచి వటుం దిలకించు వేడుకన్. ౨౬.

కం. అబ్బలి యబ్బలికరుఁడై, యబ్బలి కెదు రరిగి యెఱఁగి ♦ యాస్ఫురణకు లో
నబ్బుర మంది తదర్చల, నబ్బు రమందిరమునం ద♦హర్నిశము సిరుల్. ౨౭.

గీ. అనుచుభావించియమ్మహా♦త్ముని వసించు, దేశనామంబుఁబితృనామ♦ధేయములును
నతనినామంబుఁ దెలియంగ♦మతిఁదలంచి. వినయమెనయంగ నిట్లని♦విన్నవించె.

కం. ఎవ్వసుధ నుండువార్మి, రెవ్వరు మీతల్లిదండ్రు ♦ లెయ్యదినామం
బవ్వామదేవుఁడవో గా, కవ్వారిజభవుఁడవో మ♦హాత్మ! తెలుపవే. ౨౯.

కం. అన ♦ని యెలన వ్వాలయఁగ, నను నను నీవడిగినట్టి♦యర్థమునకు నే
మని చెప్పుదు నుత్తర మ్మై, నను వినుకలయర్థము న్వి♦న న్వలతేనిన్. ౩౦.

గీ. ఇన్ని వసుధలుగలవెయి♦యున్నవసుధ, యెల్లనాయదిగాదె నా♦తల్లిదండ్రు
లెవ్వరంటివి వినుము దే♦వేంద్రముఖుల, కెల్లరకునెవ్వరో నాకు ♦ నెన్నవారె. ౩౧.

గీ. ఆత్మదేహాదులసమష్టి♦యాకృతియగు, నామమనఁగల్పితమగుసం♦జ్ఞకదదాని
కెవ్వరేకతమునసెట్టు ♦ లేర్పరించు, కొనిన నారీతివిఖ్యాతి♦దనరుఁజేరు. ౩౨.

చం. అనవుడుఁ దొంటికంటె విన♦యం బెనయంగఁ దనంతఁ దానె యి
ట్లనియె మదీయయజ్ఞఫల♦మంతయు నెంతయు నీవ యాదు వ
చ్చినపని యాన తిమ్ము కృప♦చే సుపచేళిమ మాను దాన నా
ఘనతరభాగధేయము జ♦గద్వినుతప్రతిభాతిభాసురా. ౩౩.

ఉ. నావిని నావినిశ్చయము ♦ నమ్ము నిజమ్ముగ నీదువట్ల లో
కావళి కావళిం గెడపు ♦ నట్టిఁడ వంచు నిజేష్టదేవతా
భావన భావనవ్రతత సం♦పర్యల నార్యుల కెల్ల నెల్లెడ
న్నీ విల నీవి లక్ష్యము గ♦ణింప కొనర్చెద వంచునుం జుమీ. ౩౪.

కం. నావచ్చినపనిఁ దెలియఁగ, భావించితి దాత కడకుఁ ♦ బ్రత్యర్థులు తృ
ష్ణావశులై భువి నెందుల,కై వత్తురొ యెఱుఁగవే యు ♦ దారవిచారా. ౩౫.

కం. నీవృత్తి యప్రతిగ్రహ,భావము సూచించుఁ బలుకు ♦ వాక్కులను వినం
గా వాంఛఁ దెలుపు ననెదే,మో విను వివరింతుఁ గర్జ ♦ మును దెల్లముగాన్.

కం. ఎన్నేనిదానములు కల, వన్నిట దాతకు ఫలంబు ♦ లబ్బును గొనువా
రన్నింట మేలు వడయరు, కొన్నియ గల వందుభయుల ♦ కును శుభదంబుల్. ౩౭.

కం. బహువిధదానములు ప్రతి,గ్రహమున కర్హములు గదవె ♦ కన్యావిద్యా
మహిదానము లనునివియుఁ, డిహపరసాధనములుం ద్ర ♦ యీనమ్మతముల్. ౩౮.

కం. అమ్మోటిలోనఁ దొలుతటి, దిమ్మేనికి నొదవ దెమ్మె ♦ యి గ్రెండవదా
నమ్ముఁ గృప నొసఁగి రొజ్జలు, నెమ్మి న్మూఁడవది యొదవు ♦ నీవలన నిఁకన్. ౩౯.

గీ. ఉన్నచోటనె కదలక ♦ యున్న నొప్పుఁ, గాని విశ్రాంతికిటునటుఁ ♦ గదలుటకును
బుద్ధిఁ బొడమిన నెక్కింత ♦ భూమియాత్మ,వశమునం దుండవలదె యీ ♦ వ్వానికైన.

చం. మది నటు లూహ చేసి తగు ♦ మాత్రము ధాత్రిని నిన్ను వేఁడ ని
చ్చెద వనునిచ్చ నిచ్చటికిఁ ♦ జెచ్చెర వచ్చితి దానశూర ! నా
కదియును జాలు మూఁడడుగు ♦ లంతియె హెచ్చుకొలంది కోర్కెలే
పొదవిన సంతసం బొదవ ♦ కున్న నొకింతయుఁ జింతిలం జుమీ. ౪౧.

కం. ఉన్నయది చెడిన వగ లే, కున్నది రా ముదము రాక ♦ యున్నను వగ పే
మున్నది వితరణగుణసం,పన్నా ! యెన్నఁగ నయక్ర ♦ మం బిది కదవే. ౪౨.

చం. అన బలి యోసుయోగ్యమహి ♦ మా ! మహి మానుషవేషధారివై
కన నగు నెద్దియో యొక జ ♦ గద్వినుతంబగు దివ్యతేజమా
దని తలఁతు న్నినున్ సఫల ♦ మయ్యెఁ గదయ్య మదీయజన్మ మె
వ్వనికిలభించు నీచరణ ♦ వారి శిరంబునఁ దాల్చు భాగ్యముల్. ౪౩.

గీ. అనిసవినయోపచార ♦ వాక్యములఁ దెలిపి, యేనొసఁగువాఁడఁ గొనువాఁడ ♦ వీవు యజ్ఞ
వాటమిది తటియవభృథా ♦ వసరమువ్వి, దేయమిటుగూడుకొనవల ♦ దేయటంచు.

కం. శృంగారపు మణిపీఠియు, రంగారు మెఱుంగుపళ్లె ♦ రము నుదకములో
బంగారపు భృంగారువు,నుం గొనిరా వంగనం గ ♦ డుంగొని పనుపన్. ౪౫.

బలి శుక్రసంవాదము.

ఉ. ఆరసి భార్గవుండు దను♦జాధిపుతో నను నోబలీంద్ర యా
రా! రసికుండ వౌదు తగు♦నా యిటు చేయఁ బ్రతిశ్రుతంబు నె
వ్వారికి నెద్దియెట్లడుగఁ ♦ బట్టుఁ డటంచు నిడంగఁ జూతువే
కారణ మేమి యీతఁ డడు♦గం గడుకొంచెపు నేల నిన్నిటుల్. ౪౬.

సీ. ఎవ్వసుధ వసింతు♦వీ వంచు నడిగిన, నదియిదియని తెల్పఁ♦డయ్యె నిజము
తలిదండ్రు లెవ్వరో♦ తెలుపుమం చడిగిన, వీరువారని నిరూ♦పింపఁడయ్యె
నెయ్యది నీనామ♦ మెఱిఁగింపవే యన్న, నాకృతియే తెల్పు♦ననుచుఁ బల్కె
నుపచారపద్ధతి♦సోముఁడవా బ్రహ్మవా యన్న నిర్వర♦నగుదు ననియెఁ

తే.గీ. కపటవేషంబుగాఁదోఁచుఁ ♦ గాని నాకు, నిక్కముగ నితండు వ♦నీపకుండు
గాఁడనుచుఁదోఁచెఁ బరికింపఁ♦గారణంబు, లిన్నియే కావుమఱియు నె♦న్నేనిఁగలవు.

కం. దేవతలకుఁ బ్రాపుకదా, గోవిందుం డతఁడు మాయ♦కు న్ముఖ్యంబౌ
తావుకదా ముని శాపముఁ, బో వేఁడిన వ్రజికతని♦ముని తెలిపెఁ గదా. ౪౮.

కం. ఈ వటునకు దానత్రయ, మే వర మఁట యందు విద్య ♦ నిడి రఁట యొజ్జల్
గావలె నఁట భూదాన మ, హా వల దఁట దారసంగ్ర♦హక్రియ తనకున్. ౪౯.

కం. అమ్మహిఁ బదత్రయమాత్ర మ్మఁట కావలయుఁ దనకు ♦ దానివలనఁ గ
జ్జమ్మేమున్నదొ యామాత్రమ్మునకును స్వత్వ మెల్ల♦రకుఁ గలదు కదే. ౫౦.

ఉ. వంచకు లిట్టివారలె ప్ర♦పంచమునందు మదైనకర్జ మొ
క్కించుకయైనఁ బైకి వెలి♦యింపక నిస్పృహవృత్తిఁ జూపుచుం
బొంచి స్వకార్యసిద్ధి తుద ♦ ముట్టెడునంతకు నెంతయైన న
మ్మించి భ్రమింపఁ జూతురు సు♦మీ యడియాసపుటాన గొల్పుచున్. ౫౧.

ఉ. ఎమ్మెయి విశ్వసింపఁ దగ♦ దీతని బ్రాహ్మణు లన్న మాని వ
ర్గమ్మన బ్రహ్మచారులన♦గా విను దేవహితార్థు లౌట వీ
రిమ్ముగ నిమ్ముఁ జేరి మన♦ కెగ్గుఁ దలంపక లగ్గుఁ గూర్తురే
నమ్మఁగ రాదుగా రిపుజ♦నమ్ముల పక్షములో నివారలన్. ౫౨.

గీ. త్రిదివమును బాసినది మొద♦లిదివిజులెల్ల, మందరాద్రిని గొన్నాళ్లు♦మసలి జలధి
తీరమందునఁ గొన్నాళ్లు♦దిరిగి గారు, డాద్రిఁ గొన్నాళ్లు చరియించి♦రనుచు వింటి.

గీ. అందదితితోడ నపుడు కశ్యపుఁడు తపముఁ, జేసెనఁటయామె దేవతాశ్రేణికెల్లఁ
దల్లిగదయంత నెకయువదంపతులకుఁ, బుట్టెనఁటయొక్క మగవాఁడు పొట్టివాఁడు.

కం. అని మనగూఢచరుల్గూడి ననుం గని చెప్పినప్పటికి నేఁటికి నీ
తని కింతవయసు రాఁదగుఁ, గనుఁగొన నీతం డతండుగా నూహింతున్. ౫౫.

కం. ప్రణిధుల వెన రంధ్రాన్వేషణమున కనిచితినిగాని శక్యముగాలే
దణుమాత్రమైన నమ్ముని, మణిరక్షోఘ్నాదిమంత్రమహిమమువలనన్. ౫౬.

గీ. ఆత్మమాతాపితృసమాహ్వయముల నడుగ, నెల్లవేల్పుల తలిదండ్రు లెవరొ వారె
తనకుఁదలిదండ్రులనుట తథ్యముగ నీతఁ, డదితికశ్యపులకు సుతుం డనుచుఁ దోఁచు.

గీ. ధరణియున్నదియంతయుఁ దనదె తాను, వామదేవుండ వారిజభవుఁడ నగుదు
నావినంగను వారిజనాభుఁ డితఁడు, మువ్వురకభేదమని కదా మునిమతంబు ౫౮.

కం. మందరగిరిబృందారకు, లందఱు మంతన మొనర్చి యంబుధితీరం
బందున గోవిందుని శరణొందఁగఁ గ్రందుకొని రంచు నూహింపఁదగున్. ౫౯.

కం. అందున గోవిందుఁడు కృప, కందళితముగాఁగ నదితికశ్యపులకుఁ దా
నందనుఁడై గరుడాచల, మం దుదయము నొందియుండు ననితలఁపనగున్. ౬౦.

కం. యువదంపతులనుటకు హే, తువు వారు పురాణదంపతులెయైన మనో
భవగురుఁ డుదరగుఁ డగుటకు, నవయౌవనలీలఁ దాల్చి నందాల్పనగున్. ౬౧.

మ. అనినన్ దానవచక్రవర్తి నిజవంశాచార్యు నీక్షించి యి
ట్లను నోదైత్యకులావనప్రవణశీలా! మేలు నీప్రజ్ఞ యెం
తని వర్ణింతును నాదు నిశ్చయము సంల్గాఁజుమ్ము నే నిప్పటుం
గనినంత న్వారు నంతవాఁ డనుచు వేడ్కం జెందె నాడెందమున్. ౬౨.

కం. హరునంతవాఁడు హరియగు, హరియంతటివాఁడు హరుఁడు హరిహరతుల్యుం
డరవిందభవుం డీముగ్గు రభిన్నులౌ సములౌ తెలిసికొన నాతరమే. ౬౩.

మం. నరమాత్రుండును నన్ను వేఁడినది యున్నం గ్రన్నన న్మన్ననం
బరితోషించుచు లేదునాకిడుటకై బాల్యంబునందుండి పూ
న్కి రహిం దాల్చిన నాకు నియ్యెడను లక్ష్మీజానియైనట్టి శ్రీ
హరియీతం డగునేని నాదయినభాగ్యం బెన్న నింతంతయే. ౬౪.

కం. పరమాద్భుతగరిమ న్ము,న్నరుకరుణ న్మతిపితామ♦హునిఁ బ్రోచినశ్రీ
నరహరియగుహరి నరుఁడై, యరుదెంచుటకంటె భాగ్య♦మన్యముకలదే. ౬౫.

మ. వరయోగీంద్రహృదంతపర్యటనల♦బ్భ్రాంతి శాంతింప శ్రీ
కరసంవాహనసేవఁ గైకొనినలో♦కస్వామియాశౌరిశ్రీ
చరణంబు ల్గలశోదకంబులను సం♦క్షాళింపఁగాఁ గంటి నె
వ్వరికైనం బరికింప నీదృశమహా♦భాగ్యంబు ప్రాపించునే. ౬౬.

కం. జలనిధికిఁ గలిగె మును నేఁ, డలవడియె న్నాకు శౌరి♦యంఘ్రులఁ గడుగం
గలభాగ్యము సిరి నిడ నది, యిల నిడ నిది హరికిఁ గాంత♦లిర్వురనగుటన్. ౬౭.

కం. అన శుక్రుఁడు నివ్వెఱపడి, తనశిష్యునిచేయి పట్టి ♦ తగదు సుమీ యి
ప్పని నీకుం జెప్పిన విన, వనఘా యిది యేమిపుణ్య♦మయ్య బలీంద్రా. ౬౮.

కం. కాలమునకు వేరువిత్తని, తెలిసియు హరి కిష్ట మొసఁగఁ♦ దివిరెద వయ్యా
తెలిసినవాఁడవొ యేమియుఁ, దెలియనివాఁడవొ యెఱుంగ♦దితిజకులేంద్రా.

కం. తనమేలు నొరునిమేలుం, దనకీడుం బరునికీడుఁ♦దలఁపనినినుఁ బో
లినవాని సిరులు సౌదా,మిని మిసమిస లగుఁ జుమీ య♦మేయచరిత్రా. ౭౦.

కం. డెందమునం దింపొందఁగ, నిందుకిరీటునిఁగఁ దలఁచి♦హితకామునకా
నందము ముందుగఁ గూరిచి, యొందటి కేమిడినఁ బిదప♦నిడఁదగుఁ బలికిన్. ౭౧.

కం. శ్రితుని విడనాడి యభ్యా,గతునకు ముని కిడిన ఫలము ♦ గలదే వలదే
శ్రితహితభుజిష్యజనతా,మతిమద్భటబంధుతాభి♦మానము పతికిన్. ౭౨.

ఉ. వచ్చినవాఁడు పుచ్చికొని ♦ వచ్చినదారినె పోవఁ జూచుఁగా
కిచ్చటి హానివృద్ధులకు♦ నిచ్చఁ గలంగునె లోఁ జెలంగునే
యొచ్చటి ముచ్చట ల్వరుల♦ కిచ్చిన నేమి ఫలంబు నాదు ప
ల్కచ్చపురీతి దీని విను♦మా కనుమా నను మాన్యదృష్టిచేన్. ౭౩.

కం. ఏరూపంబుననైనఁ బు,నా రాజ్యప్రాప్తికలసు♦నాశీరుఁడు దు
ష్ప్రారంభము లొనరించును, మారుతనత్తకజనిక్ర♦మం బెఱుఁగ వొకో. ౭౪.

కం. వారిపయిఁ గరుణ గలఁ డసు,రారి యతం డిప్పు డిట్లు♦హ్రస్వాకృతితోఁ
జేరె నినుఁ గపటవృత్తిం, దా రూఢిగ నమ్ము నమ్ము నమ్ము♦మదుక్తిన్. ౭౫.

కం. పలికె వెలయింప కుండినఁ, గులదేశిక యంతకంటెఁ ♦ గొల దేహి కిలం
గలవే ప్రముక్కుడ నిఁక మా, ర్వలుకంగా వలదు వలదు ♦ వల దించుకయుఁన్. ౭౬.

కం. అనుటయు శుక్రుఁ డొకించుక, యును దాఁజేయునది లేక ♦ యుసుస్సురటంచుం
జనె నచ్చోటు వాసి వసిం, చునె తననుడి సాగనట్టి ♦ చో ఘనుఁడెందున్. ౭౭.

కం. తానెంతటి బలిరైనం, గానీ తన కవిహితోక్తి ♦ గడువందగునే
మానం డపుఁ డాతఁడు తన, పూనిక భవితవ్యతావి ♦ మోహితుఁడగుటన్. ౭౮.

మ. చని వింధ్యావళి యంతలోన మణిభా ♦ స్వత్పీఠిఁ దోయంబు నిం
చిన భృంగారువుఁబళ్లెరంబుఁ గొనిరాఁ ♦ జేఁబూని యాతండు స
య్యనఁ బీఠం బిడి యవ్వటు న్నిలిపి య ♦ ర్ఘ్యాభ్యర్హణం బాచరిం
చి నిజప్రేయసి ధారవోయుటకు నీ ♦ క్షింపం దదాచార్యుఁడున్. ౭౯.

కం. ఎంతతడవైన నంతియ, సంతోషం బడియె చాలు ♦ సమకుఱ రాదే
యంత నెుక యంతరాయము, వింతగ ననియాతఁ డొదిగె ♦ భృంగారువునన్. ౮౦.

కం. బంగారపుభృంగారువు, నంగన వంప నొకబిందు ♦ వైనను బడకు
న్నంగని బలి యిదియేమను, డుం గుశకాండమున నవ్వ ♦ టువు వొడుచుటయున్.

కం. సుడివడి వడి నిలఁ బడె శు, క్రుఁడు కన్గ్రుడ్డునకుఁ గాఁడ ♦ గ్రుచ్చికొనఁగ న
ప్పుడు కాణుండై కడు నె, క్కుడువడిగా లోహనాళ ♦ గోళము వోలెన్. ౮౨.

కం. స్వామిప్రియకాముఁడు తన, బాములు గణుతింప కధిపు ♦ పని చెడకుండం
గా మెలఁగుఁ బతినిరంకుశుఁ, డై మాటలు నరకుసేయఁ ♦ డనుకొనఁడెందున్. ౮౩.

గీ. ఏమి చెప్పవచ్చు ♦ నామెయి శుక్రుండు, సామి హితము గోరి ♦ "చావుఁదప్పి
కన్ను లొట్టయయ్యె" ♦ నన్నసామెతకుఁదా, మూలమగుచు నెుక్క ♦ మూల నొదిగె.

కం. గురువును మంత్రియు స్వప్రియు, నిరతుఁడు నగువాని నిట్లు ♦ నిరసించినచో
నొరుమాట సరకు సేయునె, నిరంకుశు లధీశ్వరు ల్గ ♦ ణింతురె హితులన్. ౮౪.

గీ. అప్పు డందఱు నటు లరు ♦ దందిచూచు, నంతలో నాతఁడిల్లాలి ♦ నరయ నామె
పాణిభృంగారువు నొకింత ♦ వంచునంత, జలజలజలంబుధారగా ♦ జాఱఁగాంచి.

కం. సాక్షితముగ నయ్యుదకము, నక్షయ్యం బగునటంచు ♦ నవ్వటుచేతం
బ్రక్షేపించెను రక్షో, ధ్యక్షుఁడు సద్భక్తి నీశ్వ ♦ రార్పణబుద్ధిన్. ౮౭.

శా. ధారాపూర్వముగా నొసంగినమహీ♦దానంబుఁ బ్రీతి న్బుధా
ధారార్థంబుఁ బ్రతిగ్రహించె వటుమూ♦ర్ధన్యుండు ధన్యుండు వాఁ
డేరూపంబుననైన స్వీయుల భయో♦ద్వృత్తి న్నివారింపఁగా
స్వారబ్ధక్రియ నిర్వహింపఁగ సదా ♦ యత్నించు నేవాఁ డిలన్. ౮౮

కం. ధారంగొని దాతను బహు,ధారంజకఫణితఫణితిఁ ♦ దనియించి మహా
దారంబుగ రూపం బరు,దారం బూనఁగఁ గడంగె♦ నతఁ డపుడు వడిన్. ౮౯

చం. ధర నొగి నుద్గమించి విది♦తంబుగఁ బైపయి వ్యాప్తిఁ జెంది బం
ధురగతి మిన్ను ముట్టెను గ♦నుంగొనుచుండెడు నంతలోన స
త్పురుషునికీర్తివ్రాలె నల♦పొట్టివటుండు పటుప్రభావవి
స్ఫురణము తేటతెల్లముగఁ ♦ జూపఁబు లచ్చెరు వొందునట్లుగన్. ౯౦

మ. తనసార్వత్రికభావముం దెలుప రో♦దఃపూర్ణుఁడై మించువా
మనదేవుం గని దేవదేవ "సకలా♦మర్త్యేష్టసంధాయకా
య! నమస్తే ఖలఘస్మరప్రశమితా♦న్యాయ్యాయ! తుభ్యంనమో"
యని దేవర్షులు మింటఁ బేర్కొనిరి భ♦క్త్యాయత్తులై యత్తఱిన్. ౯౧

శా. శుక్రాదు ల్భయవిహ్వలాత్ము లగుచుం ♦ జూడం ద్వరాడంబరా
వక్రక్రమలీలచేఁ బెరిఁగి వి♦ష్వగ్వ్యాప్తదీప్తాంగుఁడై
శక్రప్రీతిగ విక్రమింపఁ దొడఁగెం♦ జంచద్గతి న్ధారణీ
చక్రం బంబరచక్రముం బదయుగ♦చ్ఛన్నంబుగా నీగతిన్. ౯౨

కం. మన్నొకపదమాత్రమ్మున, మిన్నొకపదమాత్ర నాక్ర♦మించి వటుండా
యున్నపదమాత్రమునకో,యన్నా!యేమందువన్న ♦ నబ్బలి వలికెన్. ౯౩

శా. దేవా! తావకసేవకావళికి నెం♦తేఁ జూడఁగా దుర్లభం
బై వేదాంతశిరఃకిరీటతటవి♦న్యాసక్రియాప్రౌఢిసం
భావింపం దగి తార్క్ష్యమూఁపు పయి మో♦వ న్మించు నీదాపదం
బీవేళం గృప నాదుమస్తకమునం ♦ దిచ్ఛారతి న్నిల్పవే. ౯౪

మ. అనఁ దన్మస్తకదేశమందునఁ దృతీ♦యంబౌపదన్యాసముం
బొనరించె న్దివి దేవదుందుభిరవం♦బు ల్పుష్పవృష్టు ల్మరు

ధ్వనితానర్తనము ల్మునిస్తుతులు గంధర్వాదిగానంబులుం
దనరంగా నతనిప్రసాతలము నొందం జేయుచు న్మెల్లనన్. ౯౫.

కం. ఆహా రవ మెసఁగఁగ మర్త్యాహరవరు ప్రసాతలాంతరమున క
త్యాహితమతిఁ జని గాఢ,త్యాహితమతి హైన్య మిడుఁగఁదా యెవ్వరికిన్. ౯౬.

కం. మూఁడవపద మటు లిడ ముద, మూడ వగ ల్మూఁడనడఁగి యొగిబలితో శ్రీ
రాడవమానితగతిఁ గని, రాఁ డవనికి నెక్కుఁడైన రక్కసుఁడు వెలిన్. ౯౭.

చం. బలి గుణశాలియే నికటవర్తులు దుర్ణయమూర్తు లౌటచే
నలవడె నిట్లు హస్తగతమైనచో కాటపుఁగల్మిఁ బాసి య
గ్గలమగు గాసి నొందఁగ జగంబున నెంతటి దొడ్డవానికిం
గలుగక మాను నే యధికకష్టము దుష్టులఁ జేరఁ దీసినన్. ౯౮.

సీ. వడిశపించుటయొదుర్వాసుండెటేఁగెఁగాని, కృపఁదానెతగఁదొలఁగింపఁడయ్యె
వజ్రిదుర్జయుఁడంచు బలివల్కెనేకాని, కఱవు లిప్పటిరీతిఁ గపువఁడయ్యె
గురునివంచనగశుక్రుఁడు తలంచెనెకాని, యిదియిట్టులౌనంచు నెంచఁడయ్యె
సురలఁదోలుటయె యాశరులు చూచిరికాని, తత్ప్రాపకబలంబుఁ దలఁపరైరి

తే.గీ. భావియీరీతినుండ నెవ్వారు దానిఁ, ద్రిప్పఁగలరప్పుడే చొప్పు దేవతలకుఁ
జొప్పడియెనిప్పుడా చొప్పు సోఁకులకును, గూడెఁ దోడ్తోనతిట్టిన గ్రుద్దినట్లు.

మ. బలిఁ బాతాళముఁ జేర్చి యాతనిగృహద్వారంబునం దాను గా
వలి యుండ న్వర మిచ్చి యచ్చట సదాభాస్వద్గదాపాణియై
నిలిచె న్దాసులపాలిపాలనవిధి న్నీచోచ్చభావంబులం
దలఁపం డాహరి తత్పరస్పరవిరోధం బెన్నఁ డెన్నం డెదన్. ౧౦౦.

కం. దైవతమునిసేవితత, త్రైవిక్రమమూర్తియై యథాస్థితిమరలన్
గోవిందుఁడు వామనుఁడై, కావించె న్మోద మమరఁగా నమరులకున్. ౧౦౧.

కం. ఇంద్రానుజుండ వగుట నుపేంద్రుఁడవై తిపుడు మరల నింద్రునిచేతన్
సాంద్రప్రేమంబునని, స్తంద్రత నేలింపు మయ్య స్వారాజ్యంబున్. ౧౦౨.

కం. అని యనిమిషులు మును ల్వేఁడిన సన్నాహం బొనర్పుఁడీ స్వారాజ్యం
బున నింద్రుని వెస నభిషిక్తుని జేయుట కనుచు నచ్యుతుఁడు వచియింపన్. ౧౦౩.

సీ. మృదుఫేనవిశదబు♦ద్బుదలసద్బిందుబృం,దస్ఫూర్తి నమృతకుం♦డంబు నిండఁ
బీనతరాపీన♦పానవర్ధితతర్ణ,కవినోదమతిఁ గామ♦గవి చరింపఁ
బల్లవకోరక♦ప్రసవఫలవ్యాప్తిఁ, గల్పకద్రుమపంచ♦కము దలిర్ప
ననుకూలగతిఖేల ♦ దనుకూలజలవీచి,కాసమున్నతి నభ్ర♦గంగ వొంగ

తే.గీ. శ్రీహరికృపాకటాక్షవి♦శేషమహిమ, నహిమరుచిరోచిరనుషక్తి♦నంబుజాత
వనమురీతినిరీతిని♦వాసిఁగాంచెఁ, ద్రిదివమెప్పటిగతి శ్రీస♦మృద్ధమగుచు. ౧౦౪.

ఉ. అప్పుడు విస్పుకంటిదార ♦ లందఱును దన వెంటరా గురుం
డప్పురుషోత్తముం దరిసి♦ యస్మదభీప్సితసిద్ధి యయ్యె మా
యప్ప! భవత్కటాక్షమహి♦మాతిశయంబునఁ జేసి యిప్డు మే
మెప్పటిచొప్పు లొప్ప వసి♦యింపగఁ జేయవె స్వస్థలంబునన్. ౧౦౫.

కం. పట్టం బింద్రున కిఁక వెసఁ, గట్టుము స్వఃపట్టనాధి♦కారంబునకుం
బట్టినపట్టొనరఁగఁ దుద, ముట్టినఁ గద పౌరుషంబు♦పురుషున కెందున్. ౧౦౬.

సీ. అదితికశ్యపుల క♦త్యంతంబునియతిరై, నతుఁడౌచు వారియా♦నతిని బడసి
హేరంబునకుమహా♦దారంబుగాననంత, సకలోపచారపూ♦జలనొనర్చి
భక్తిమైఁ దారకే♦శ్వరలింగమూర్తికి, నమృతాభిషేకంబు ♦ లాచరించి
శాశ్వతస్థైర్యభా♦స్వద్వృత్తి నివసింప, శ్రీమహాలక్ష్మిఁ బ్రా♦ర్థించి పొగడి

తే.గీ. యీవుపన్నాహ మొనరింపు♦మీయటన్న, వెంటనేయింద్రుఁడిన్నిగా♦వించుకొనియె
బ్రహ్మబ్రహ్మర్షియుక్తుఁడై♦వచ్చుటయ్యె, నఖిలసంభారములుసిద్ధ♦మయ్యెనయ్య.

గీ అనుడు శ్రీహరి నవ్వుచు ♦ నతనిఁ జూచి, యిట్లనియె నేకతంబున♦నింతపుట్టె
దానినిపుడైనమరలింపఁ♦గానఁడయ్యె,నయ్యమరభర్తదానికే♦మందునయ్య ౧౦౭.

మ. అని యాశ్రీహరి వల్కఁ గీష్పతి మహా♦త్మా! చాలదే మున్ను చే
సినలోపం బిపు డట్టులేల మరలం ♦ జేయుం బిడౌజుండు పే
ర్కొని సద్భక్తిని దారకేశు నభిషి♦క్తుం జేయ సంప్రీతుఁడై
కనుపట్టెం బరమేశ్వరుం డెదుట శ్రీ♦గౌరీ సమేతంబుగాన్. ౧౦౮.

గీ. ప్రేమఁ దనప్రోల సాక్షాత్క♦రించినట్టి, పార్వతీపరమేశుల♦పాదములకు
భక్తిసాష్టాంగముగ మ్రొక్కి♦స్వఃప్రభుండు, స్వాపరాధంబు సైరింపుఁ♦డనుచు వేఁడ.

కం. కరుణామతి నప్పరమే,శ్వరి యప్పరమేశ్వరుండు•సంక్రందనునిం
గరములను బొదివి యెత్తెి, శరణార్థుల నుత్తము ల్వి•స్మింపరుగా. ౧౧౧.

గీ. అనుచు లేవంగ నెత్తి వా• రస్మదీయ,భక్తనిర్మాల్యములగౌర•వం బెఱుంగ
కవమతియొనర్చితివిదాన•ననుభవింపఁ, గలిగె నీకిట్టిఘోరసం•కటము లింద్ర.

గీ. అయినదేమయ్యెనో భక్త•మయ్యెఁగాని, యివ్విధైననుదృశ్యమం•దించుకైన
నీశ్వరునికంటె భేదమం•చెంచఁబోకు, దానశాశ్వతైశ్వర్యమొం•దంగఁగలవు.

గీ. వెసనొనర్పించుకొనుముత్రి•విష్టపాధి,రాజ్యపట్టాభిషేకభ•ద్రప్రయత్న
మచ్యుతానుజ్ఞ మున్నుగా•నంతదనుక, నిందె సాక్షాత్కరించి మే•ముందు మింద్ర.

కం. అని యయ్యాదిమదంపతు, లనుజ్ఞనిడి నిలిచి రయ్య•యచటనె నీవుం
జనుదె మ్మనినఁ ద్రివిక్రముఁ, డనుమోదముతోడ వెడలె•నాకంబునకున్. ౧౧౫.

సీ. ప్రవితతప్రతిచత్వ•రప్రతోళీనద్ధ,కాదంబినీసాంద్ర•కాయమాన
మాబద్ధపారిజా•తాగపల్లవగుచ్ఛ,తోరణాఖిలగృహ•ద్వారముఖము
ప్రోత్తంభితాష్టాప•దోరులాంఛనవైజ,యంతీలసద్ధ్వజ•యంత్రపదము
నిహితాచ్ఛచింతామ•ణీభద్రపీఠని,ర్మలసుధర్మాస్థాన•మండపంబు

తే.గీ. భావుకశ్రీప్రసాధనై•రావతంబు, చారుసమ్యగలంకృతో•చ్చైశ్రవంబు
నగుచునపుడొప్పె•నింద్రపట్టాభిషేక,శుభవిభవసూచకస్ఫూర్తి•సురపురంబు.

కం. శ్రీమించురథము నిల్పెన,చామరమును సధ్వజంబు• నచ్ఛత్రమునుం
గా మెఱయంగ సరయుగతి, శ్రీమాతలి హరులఁ బూని•చి హజారమునన్. ౧౧౮.

సీ. పరమపదోపాత్త•విరజాసరిజ్ఝరీ,శుంభదంభశ్శాత•కుంభకుంభ
మీశకపర్దగం•గాశైవలిన్యంత,రర్ణఃప్రపూర్ణసౌ•వర్ణఘటము
నలినజకరకమం•డులుగర్భతలసంభృ,తాపస్సుఖర్జాత•రూపకలశ
త్రిజగన్నదీనద•తీర్థాంబుపూరిత,స్వచ్ఛజాంబూనద•స్థాలికయును

తే.గీ. సప్తరత్నాకరాంతర•సముపనీత, పరమపావనజీవన•పాత్రికయును
బంచవిధసారతరుపల్ల•వాంచితముగ, నుంచిరాస్థానిగురునిశి•ష్యులు గడంగి.

కం. అమరగవిదధిఘృతక్షీ,రములుం గల్పద్రుసుమమ•రందము నమృతం
బమరఁగఁ బంచామృతముల, సమకూర్చిరిమునులురత్న•చషకంబులలోన్.

చం. వరపుగ నేకనాదమయి • పర్వి యుఖర్వసుపర్వదుందుభు
ల్మొరయఁగ నేకధారమయి • మ్రొగ్గి మరుత్తరుపుష్పవర్షము
ల్గురియఁగ నేకరేఖమయి • కూడి సురీకరవల్లకీశ్రుతు
ల్బెరయఁగ నేకపర్వమయి • బెర్చెఁ ద్రివిష్టప మప్పు డెంతయున్. ౧౨౦.

శా. స్నాతాలంకృతవిగ్రహుండయి శచీ • సంయుక్తుఁడై దిగ్వరా
న్వీతుండై త్రిదివేశ్వరుండు సురమా • నిశ్రేణి దీవింపఁగా
నేతెంచెం బెరిమెన్ జయంతుఁడు కరం • బింపొప్పఁ గైదండ యీ
మాతాపిత్రనువృత్తి నత్తఱి సుధ • ర్మాసంటపాస్థానికిన్. ౧౨౧.

గీ. అపుడు తమతమ వాసగే • హములనుండి, వనజసంభవవామన • వామదేవు
లచటికేతెంచి సమధిష్ఠి • తాహ్వపీఠు, లగుచు నిఁక నేలతడవు సే • యంగ ననిన. ౧౨౨.

గీ. దేవరలయాజ్ఞయనుచు స • ద్ధిషణుఁడైన, ధిషణుఁడు శచీయుతముగ న • ద్దివిజవరుని
భద్రచింతామణీపీఠి • పై వసింపఁ, జేసి విఘ్నాధిపతిని బూ • జింపఁ జేసి. ౧౨౩.

మ. విధిపూర్వంబుగ నర్హకృత్యములఁ గా • వింపించి నానావిధా
మధిసారంబుల సంభృతాఖిలజగ • జ్జాలస్రవంతీపయో
నిధినీరంబుల నించినట్టి కలశా • నీకంబు నర్చించి వా
గధిపశ్రీపతిపార్వతీశ్వరులయా • స్యంబు ల్వలోకించినన్. ౧౨౪.

కం. చూపులు కృపారసమునకుఁ, బ్రాపులుగా నరసి లేచి • వాసవు భద్ర
శ్రీపీఠంబున కెదుట స,మీపంబున నిలిచి వారు • స్మేరాననులై. ౧౨౫.

గీ. ఈవు మున్న గఁ బన్నగా • నిన్నగారి, నెన్నఁగారాని విభవంబు • చెన్ను మీఱ
నాకలోకాధిపత్యాభి • షేకమదితి, కశ్యపులచే నొనర్పింపఁ • గడఁగు మనిన.

మ. గురుఁ డభ్యర్చితశాతకుంభమయస • త్కుంభంబుఁ జేఁ బూని ని
ర్జరలోకేంద్రునకాభిషేచనికమం • త్రగ్రామపూతంబుగా
శిరమం దల్లన పల్లవాగ్రముల ము • న్సించించి తోడ్తోన శ్రీ
కరనీరంబులచే నొనర్చె నభిషే • కం బప్రతీకంబుగాన్. ౧౨౭.

కం. తరువాత నదితికశ్యప, హరిహరచతురాస్యు లతని • కభిషేక మొన
ర్చిరి తిరముగఁ ద్రైలోక్యముఁ, బరిపాలింపుము నిలింప • వల్లభ యనుచున్.

గీ. వరుస నంతట వసుదిగీ♦శ్వరసురర్షి, యోధకన్యాపురంధ్రుల♦త్యుత్సుకత్వ
మునసుగంధిప్రసన్నాంబు♦పూరములను, శక్రునభిషిక్తుఁజేసిరి♦స్వర్గమునకు.

సీ. తుంబురునారదా♦దులు త్రిమూర్తులసభ, నెఱపుపాటవినంగ♦నెగడువారు
గంధర్వులందంద♦ కాన్పించుదశవిధ, రూపకంబులకుఁ బ♦ర్వులిడువారు
నచ్చరల్ దగువారి♦యాస్థానములఁ జేయు, నృత్యంబు వీక్షింప♦నేగువారు
విశ్వకర్మబయళ్లఁ♦జేర్చియేర్చడువింత, బిఱుసులఁదిలకింప♦వెడలువారు
తే.గీ. నగుచుఁదేజోవతీముఖ్య♦నగరవాసు, లమరలోకాధినాథుప♦ట్టాభిషేక
విభవమీక్షింపనేతెంచి♦ వింతలెల్ల, నరసిసంతసమందిర♦య్యవసరమున. ౧౩౦.

సీ. తప్తతైలకటాహ♦తాపంబువిడనాడి, యమలోదకములనో♦లాడుచుండ
నసిపత్రవనహతి♦వ్యసనంబులఁదొలంగి, నిబిడద్రుమంబుల♦నీడనిలువ
నంధకూపావాస♦జాయాసమునుబాసి, వెలుఁగొప్పుతెఱపుల♦విశ్రమింప
ఘనకాలసూత్రబం♦ధనబాధలనువీడి, యిచ్ఛావిహారై♦కవృత్తి మెలఁగఁ
తే.గీ. గలిగెనత్తటిఁగలనార♦కులకునెల్ల, నిరయముననుండిదండిదం♦డితనముడిగి
యార్తరక్షకులైనత్రి♦మూర్తులెలమి, నిడినయానతివేవేగ♦విడిచిపుచ్చ. ౧౩౧.

ఉ. పట్టి జయంతుఁ డయ్యెడ స్వ♦పాణిసుపాణిమెఱుంగుముత్తెపుం
దట్టపుటెల్లిఁ బట్టఁగ ను♦దంచితకాంచనరత్నమండలీ
ఘట్టితదండచామరయు♦గం బాగి నశ్వను లూని వీవఁ జూ
పట్టె మహేంద్రుకొల్వు చెలు♦వంబుగ సర్వసుపర్వపర్వమై. ౧౩౨.

ఉ. అంటఁగరానివేల్పుమొద♦లౌకడలేలుమనీలు కాసవా
ల్దంటలుమింటిద్రిమ్మరుల♦దాఁటులునుం దెఱగంటిపెద్ద ము
క్కంటిని దమ్మికంటిదొరఁ ♦ గన్గొని యొప్పుగ నెప్పుడిట్లు మీ
బంటులబంటు బన్నముల ♦ పొల్పడకుండఁగఁ బ్రోవుఁడీ యనన్. ౧౩౩.

కం. కనకోదరకమలోదరు, లనలాదిదిగీశమునిజ♦నామరవరులం
గని యిట్లని రిట్టల మగు, కనికరమున నట్టివెరవుఁ♦గఱపుతలఁపునన్. ౧౩౪.

గీ. స్థిరతరైశ్వర్యమెవఁడువాం♦ఛించునతఁడు, పరమమాహేశ్వరాచార♦నిరతవృత్తి
నూనవలె నట్టు లూనలే♦కున్నవాఁడు, పృథివిలింగప్రతిష్ఠఁ గా♦వింపవలయు.

కం. కావున నీతఁడు గరుడగ్రావసమీపమున బంధురసరస్తటిని
స్థావాప్తికి మహిని మహాదేవుని లింగాకృతిం బ్రతిష్ఠింపనగున్. ౧౩౬

కం. అని యింద్రుని గరుడాచలమునయం దుక్త ప్రదేశమున శివలింగం
బు నొగిం బ్రతిష్ఠఁ జేయఁగ, ననిచిరి ననిచినదయు క్రమయుంబున నంతన్. ౧౩౭

మ. పురుహూతుం డిల కేగుదెంచి మహిమల్బొల్పొందు సుక్షేత్రమా
గరుడాహార్యము పొంత బంధురమహాకాసార తీరోర్వి శం
కరలింగంబుఁ బ్రతిష్ఠితంబుగఁ దగం గావించె నిష్ఠాప్తి కాం
గిరసుం డుక్తవిధిం గ్రియ ల్నడుప భక్తిశ్రద్ధ లేపారఁగన్. ౧౩౮

గీ. అందు నయ్యిందుమౌళి పెంపందుచుండెఁ, బ్రమథగణయుక్తుఁ డక్షేత్రపాలకుండు
గాఁగ నుత్తరపూర్వదిక్చత్వరమున, సత్వరక్షణదీక్షోల్లసత్వరతిని. ౧౩౯

కం. క్రమ్మఱ నమ్మఘవుఁడు స్వర్గమ్మునకు న్సమ్మదమ్ము గ్రమ్మఁగఁ జని వృ
త్తమ్మవ్విధువిధులకు విశదమ్ముగ నెఱిఁగింప వారుదయ దైవాఱన్. ౧౪౦

కం. నీక్రియ నిఁకముందు త్రిలోకసామ్రాజ్యమహితలుంటాకజయో
ద్రేకస్థితిపూజ్యము నస్తోకధృతిప్రాజ్యమగుచు శోభిలు మఱియున్. ౧౪౧

కం. శత్రుక్షయ మిత్రోచ్ఛ్రయ, పుత్రోదయ నష్టరాజ్యపునరాశ్రయము
ల్పత్రిప గోత్రక్షేత్రప, విత్రస్థలి నీచరిత్ర వినఁ జదువ నగున్. ౧౪౨

మ. వినయం బొప్ప నెవండు నీదయినయావృత్తంబు నెందేనియు
న్వినను విన్పించుఁ బఠించు శ్రీవరకృపావిస్ఫూర్తి దీపింప నె
ట్టన నాతండు జగత్ప్రసిద్ధి గని నష్టద్రవ్యలాభాఢ్యుఁడౌ
నని యమ్మువ్వురు నివ్వరంబు నిడి స్వేచ్ఛాసక్తి విచ్చేసినన్. ౧౪౩

కం. పునరధిగతరాజ్యోన్నతి, ననిమిషనాయకుఁడు స్వస్థుఁడై త్రైలోక్యం
బునునిష్కంటకముగఁ బాలన మొనరించెను త్రిమూర్తులకటాక్షమునన్. ౧౪౪

సీ. తనకార్యసాఫల్యమున కెవ్వ రెట్లెట్లు, శ్రమమొర్చి రటువారి సత్కరించె
నీకల్మి తనశక్తినే కల్గె మఱలనం, చవలేపపడ కడంకువ మెలంగె
గురుమానిముఖపూజ్యు లరుదెంచువార్తలు, దెప్పించుకొని వినీతిని భజించె
నేలోక మేవేళ నేలీలఁ బాలింప, నగునట్టు లప్పట్టు లరసి ప్రోచె

తే.గీ. విజితులగువారు తనుసెంత • వినయవృత్తిఁ, బ్రేమనమ్మించి కొలిచిన • విశ్వసింప
కాప్తబంధుగురూక్తుల • నాదరించె. నతఁడుక్రమ్మఱఁ దనరాజ్య • మధిగమించి ౧౪౫.

కం. శతగుణసంస్థాపితభూ, పతిసులజేగీయమాన • పరమాదార్యాం
చితవితతయశస్స్వామా, శ్రితవసననిబద్ధహేమ • శ్రీరఘురామా. ౧౪౬.

చం. రవికులదీపకా! భువన • రంజక దివ్యకలాకలాపకా!
నవఘనవిగ్రహా! నతజ • నప్రతిపాదితభూర్యనుగ్రహా!
పవనజసేవితా! సకల • పండితపావనభావభావితా!
ప్రవిమలవర్తనా! మునివ • రప్రకరస్తుత పుణ్యకీర్తనా! ౧౪౭.

స్రగ్విణి. భానుమన్నందన • ప్రాజ్యరాజ్యప్రదా!
మానితాగస్త్యసం • పత్కృతశ్రీపదా!
జ్ఞానిచిత్తాబ్జసం • చారకృత్షట్పదా!
జానకీమానసో • త్సాహలీలాస్పదా! ౧౪౮.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణపరాయణాతిధన్య కౌండిన్యగోత్రపవిత్ర
దేవులపల్లికులపయఃపయోనిధికళానిధిసీతారామశాస్త్రిపౌత్ర వేంకట
కృష్ణశాస్త్రిపుత్ర తమ్మనాభిధానాంతర వేంకటకృష్ణశాస్త్రి
నామాగ్రజన్మ త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బ
రాయశాస్త్రి నామధేయ ప్రణీతంబైన
మహేంద్ర విజయంబను ప్రబంధంబునందుఁ
బంచమాశ్వాసము.

శ్రీసీతారామార్పణమస్తు.

శ్రీరామ.

శ్రీమహేంద్రవిజయము.

షష్ఠాశ్వాసము.

శ్రీరమ్యభూరిమహిమో
దార! సదారక్షితాఖి♦లాంఘ్రిప్రణమ
ద్వారా! సజ్జనచిత్తవి
హార! కృపాధార! దశశ♦తాంగకుమారా! ౧.

గీ. అవధరింపుము శౌనకా♦ద్యఖిలమౌని
బృందమున కల బృందార♦కేంద్రుచరిత
సాంగముగఁ బల్కి మరల ని♦ట్లనుచుఁ దెలుపఁ
దొడఁగె నవ్వ్యాలికథను సూ♦తుఁడు గడంగి. ౨.

ఉ. ఇంద్రుని సుస్థిరంబుగ స్వ♦రింద్రునిఁ జేసి యుపేంద్రుఁ డిట్లు ని
స్తంద్రత నుండు మంచుఁ దలి♦వంద్రుల సన్నిధి కేగి యోదయా
సాంద్రమనీషులార! సుర♦సత్తముఁ డుత్తమవైభవంబు గాం
చెం ద్రిదశు ల్మహోచ్ఛ్రదశఁ♦ జెందిరి యుష్మదనుగ్రహోన్నతిన్. ౩.

కం. దితిజప్రతతి రసాతల, గత మయ్యె సుతుండ నైతిఁ♦ గద నేనును మీ
కతులతపోవ్రతులారా! హిత మింతకు వేఱె కలదె♦ యియ్యది గైనన్. ౪.

ఉ. నావిని వార లిట్లనిరి♦ నందను నం దనువొందుకూర్మిచే
నీ విటు మామనోరథము♦లెల్ల ఘటించితి దానఁ జేసి మా
భావము లుల్లసిల్లె నిఁక♦ వాంఛితము ల్మఱి వేఱె యున్నవే
కేవల మిప్పు డేము కృత♦కృత్యుల మైతిమి ఖ్యాతి మీఱఁగాన్. ౫.

కం. ఐనం గల దొరక యీప్సిత, మోనందన! నీవు మాకు ♦ నుదయించినయా
స్థానంబున నర్చాకృతి,వై నిలువఁగ వలయు నెపుడు♦నది యే మనిన౯. ౭.

కం. తనయులు పొడమిన వాసర,మునఁ బంధువు సేఁత సుతులు ♦ పొడమినగేహం
బున శుభవిధులం గూర్చుట, జననీజనకులకుఁ జిత్త♦సమ్మద మొదవు౯. ౮.

కం. తల్లియుఁ దండ్రియునుం దము, యుల్లంబులలోనఁ బిల్ల ♦ లుల్లాసముతోఁ
జల్లగ వర్ధిల్లఁగ భువి, నెల్లప్పుడు దలఁచుచుందు ♦ రిట్టిశుభవిధుల్. ౯.

గీ. కాన నీవు బలిని ♦ గానఁగా నేగిన, నాఁటియాశ్రమంబు♦నను సతంబు
నిలిచియుంట మాదు♦తలఁ పని తెలుపఁ బుత్రుండు కేలుదోయి ♦ దోయిలించి.

చం. అల బలిఁ గానఁగా నరిగి♦నప్పటియాశ్రమ మందు నుండఁగా
వలయు న టన్నమీనుడులు ♦ వ్యర్థము లౌనె తదాశ్రమంబున౯
వలనుగ నెల్లకాలమును ♦ వర్తిలువాఁడ మదీయమాజని
స్థలమును వీడ కచ్చుటనె ♦ సమ్మతి నుండుఁడు మీర లెప్పుడు౯. ౧౦.

గీ. భాద్రపదమందు మజ్జన్మ♦వాసరమున
శక్తికొలఁదిగ భక్తి నుత్సవము లెవరు
సలుపుదురు వారి కోర్కె లొ♦సంగుచుందు
ముఖ్యముగఁ బుత్రవాత్సల్య♦పూర్ణులార!

సీ. మీమాట జవదాఁట ♦ మీ రాన తిచ్చిన, యాశ్రమంబును వీడ♦నని తలంపుఁ
డగ్గరుడాద్రిపై ♦ నఖిలపూజ్యంబైన, యర్చాకృతి వహించి ♦ యధివసింతుఁ
గలికల్మషవినాశ♦కంబై మదర్చావ,తారంబు కడుమహ♦త్త్వంబు గాంచు
వేంకటేశాభిఖ్య ♦ వెలయు నాలుగువుణ్య,దేశంబులందు మ♦దీయమూర్తి

తే.గీ. ధరణిఁ గలివేళ శేషాద్రి ♦ ద్వారకయును, నావురము నుపమాకయు♦నాఁదనర్చు
దివ్యదేశంబు లవి జగ♦త్సేవ్యమాన, భవ్యవిభవమహత్త్వసం♦భావ్యగరిమ. ౧౨.

గీ. కొంతకాలంబు శేషాద్రిఁ♦గోమరసామి, యనుచు భావింపఁగాఁబడి♦యంత నంత
శ్రీనివాససమాఖ్యఁ బ్ర♦సిద్ధమైన, వేంకటేశాఖ్య వెలయుదు ♦ విశ్రుతముగ. ౧౩.

ఉ. అంతట ద్వాపరాంత మగు♦నప్పుడు నారదమౌని మన్నగో
పాంతముఁ జేరు సేతుమధు♦రాదికదక్షిణదేశయాత్ర ల

త్యంతము దీక్షఁ జేసికొని ♦ యందు మదీయనివాసపుణ్యవృ
త్తాంతము నాన తీవలయు♦నంచు ననుం గడువేఁడు వేడుకన్. ౧౪.

మ. అవు డానాలుగుమన్నివాసములమా♦హాత్మ్యంబు సాంతంబుగాఁ
గృప నేఁ దెల్పఁగ దేవమాని యురగా♦ధీశాద్రిపైనుండి య
య్యుపమాకం గన నేగుచు న్నడుమ నెం♦న్నో పుణ్యదేశంబు ల
చ్చపుభక్తిం దిలకించు నంచును భవి♦ష్యద్వృత్త మేఁ దెల్పఁగన్. ౧౫.

కం. అక్కడనె యుంట ముని విని, యక్కడ కేతెంచి మిగుల♦నానందముతో
నక్కటికవడుగుఁ బనివిని, యక్కటిక న్విడిచి రేఁగ ♦ నభిమతగతియై. ౧౬.

సీ. ఏగి యన్నారదుం♦ డెవ్వు డెవ్వు డాద్యావ,రావసానం బని ♦ యాత్మయందుఁ
దలఁచుచునుండంగఁ ద♦త్స్రమయంబురా నంత, దక్షిణదేశయా♦త్రల నొనర్చి
కొని శేషగిరినివా♦సుని శ్రీనివాసుని, వెంకటేశ్వరుని సే♦వించి యుండఁ
గరుణ శ్రీహరియు సా♦క్షాత్కరించి మదీయ, నిలయము లొలువఁగా♦వలెన టన్న

తే.గీ స్వామి! శ్రీమాధవ! మహాప్ర♦సాద మనుచు
వెడలి ప్రథమావసథముగా ♦ వెలయుదాని
మాని శ్రీకాళహస్తినా♦మప్రసిద్ధ
సిద్ధనిలయంబుఁ దొలుత వీ♦క్షించె నెదుట. ౧౭

మ. వినువీథిం జనుదెంచుచుం గనియె న♦వ్వీణామునీంద్రుండు తి
న్నని భక్త్యున్నతిఁ దన్నుఁ గొల్వ మది నా♦నందంబునుం బొంది తి
న్నని లోఁగొన్న సమీరలింగని నిశాం♦తంబైన శ్రీకాళహ
స్తినగస్త్యప్రభవాంతటి న్నతజన♦శ్రీదంబుఁ బ్రాసాదమున్. ౧౮.

చం. ఘనతరభక్తి నమ్ముని శి♦ఖామణి దచ్ఛిఖరత్రిశూలమున్
గనుఁగొనినంతనే మహతి♦కాజపమాలఁ తోడికేలుదో
యిని నిటలంబు నందు ఘటి♦యించి తదంతరమూర్తి నాత్మలోఁ
జొనిపి నమశ్శివాయ యను♦చుం దగ మ్రొక్కె నతోత్తమాంగుఁడై. ౧౯.

సీ. అడ్డదిడ్డంబుగా ♦ నాదల నిడుకొన్న, వలిపంపుమడుఁగుదో♦వతులపిడవ
లశిరప్రదేశాది♦కాంగకంబుల లెన్న, ప్రామినదట్టంపు♦భస్మరేఖ

లెడమమూఁపులయందు♦దృఢముగాఁ గన్పట్టు, స్వచ్ఛప్రభంబులౌ♦జన్నిదములు
గడుశుభ్రముగఁ దోమి♦కుడికేలఁ దాల్చిన, యాత్మ్రమత్మామమ♦యాంబుపాత్ర
తే.గీ. లమరఁ గాంచనముఖరీజ♦లావగాహ, నములఁ గావించి వాయులిం♦గము భజించి
పరశివస్తవముఖు లౌచు♦వచ్చుద్విజులఁ, గాంచి దివిజమహర్షి హ♦ర్షించె మిగుల.

శా. ఏవారిం గనుఁగొన్నఁ బాశుపతదీ♦క్షైకస్ఫురల్లాంఛనం
బేవారిం గనుఁగొన్న నిర్ఝరధునీ♦హృద్యాంబుపూరోపమం
బేవారిం గనుఁగొన్న బద్ధమదమ♦త్తేభేంద్రదానోక్షితం
బేవారింపఁగరానిభాగ్యగతిచే♦ నిచ్చోటి కేతెంచితిన్. ౨౧.

శా. పురి పంచాక్షరి విప్రులెల్ల జితకా♦ము ల్భూపతుల్ రాజశే
ఖరు లూరవ్యులు గిన్నరాపతిస♦ఖ్యప్రఖ్యు లంఘ్రుస్వద్భవుల్
పరమాహీనగుణుల్ సమస్తజను లై♦శ్వర్యాఢ్యులుం గావునం
గర మాక్షేత్రముచూడ దక్షిణదిశా♦కైలాసమై భాసిలున్. ౨౨.

సీ. శ్రీకాళహస్తిపు♦రీనాయకుఁడు సర్వ,మంగళాఢ్యుఁడు రాజ♦మకుటమౌళి
జ్ఞానప్రసూనాంబ ♦ సకలభూభృద్రాజ, మూర్ధావతంసంబు ♦ ముద్దుఁబట్టి
సౌవర్ణముఖరిప్ర♦సన్నపావనమూర్తి, బహుజీవనాధార♦భవ్యకీర్తి
పరివారదేవత ♦ ల్పరశివధర్మప్ర,భూతప్రభూతవి♦భూతిశాలు
తే.గీ. లహహా! దక్షిణకైలాస♦మైయెసంగు, నీమహాక్షేత్రవాసుల ♦ కిహపరములు
కరగతఫలంబులై యుండుఁ♦గాన నిందు, నిలువ నలువయు బలువైన♦నిష్ఠఁగోరు.

గీ. ఇచటఁ గీటసరీసృప♦మృగకిరాతు, లవ్యయానందమును జెంది♦రని యెఱిఁగియు
నేల స్వర్గాదిపదవుల♦నేలఁదివురు, శతమఖముఖాఖిలామర♦సముదయంబు ౨౪.

చం. ఋషి దనియించె స్వర్ణముఖ♦రీసరిదంబుఝురీపరిస్ఫుర
త్పృషతపరంపరాభరధు♦రీణసమీరణపోతజాతము
న్విషదరవిందగంధభృతి ♦ మెల్లన వచ్చుతదీశలింగరో
హిషతురగార్భకానుగతి ♦ నిమ్మడియై యపు డల్ల నల్లనన్. ౨౫.

ఉ. మాని తదీశగేహముఖ♦మంటపసీమను సాఁగిమ్రొక్కి యా
స్థానసభాజిరంబునఁ బ్ర♦దక్షిణకృత్యము దీర్చి నందిరా

జానువతిం దదంతరగృహంబున కల్లన యేగి నమ్రుఁడై
జ్ఞానసుమాంబికాహృదయనాథుఁ గనుంగొని భక్తియుక్తుఁడై. ౨౬.

కం. మందాకినితోయంబులు, మందారప్రసవములును మకుదాకృతి నీ
కుం దానములను బూజలు,నం దనిపి మునీశ్వరుండు నుతియించె నిటుల్. ౨౭.

గీ. దేవతాదేవ! తావకసేవకత్వ,భావుకులకును భవభవద్భవ్యనామ
సంస్మరణశీలురకుఁ గాక సంసరణము, దాఁటఁ దరమె గజక్షణదాటదమన.

కం. బహుగతుల నిటుల శ్రీశా,శహస్తినగరీశువినుతుల నొనర్చి ముహు
ర్ముహురావర్తితకీర్తన, మహతిసహాయముగ గానమాధురిఁ జూపెన్. ౨౯.

ఉ. అచ్చట నుండి వెల్వడి వియచ్చరమాని పినాకినీధుని
ప్రోచ్చలదూర్మిమజ్జనసుపూతతరాకృతులై భజించినన్
గ్రచ్చర లిచ్చు రంగపతిఁ గన్గొన విక్రమసింహపట్టనం
బచ్చపుభక్తి మీఱఁగ విహాయసపద్ధతిఁ జొచ్చెఁ జెచ్చెరన్. ౩౦.

ఉ. శ్రీరమణీయమై కవివరేణ్యనరేంద్రుల కద్ది యాంధ్రభా
షారసికత్వకీర్తి నిడఁజాలి బృహస్పతినైనఁ గేరి యె
య్యూరను ముద్దరాలయిన నుక్తిచమత్కృతిఁ జూపు నట్టి నె
ల్లూరుపురంబుఁ జొచ్చెఁ దనవారలఁ బౌరులు వెంటఁ గొల్చి రాన్. ౩౧.

కం. పెన్నఁ గని మాని నుతి సలి,పె న్నగనిర్ఝరిణి కాదు పిన్నగఁ దగు రూ
పెన్నఁగ నిర్ఝరనది కిది, పెన్నగ నిక్కముగఁ గాశ్యపి కిది యటంచున్. ౩౨.

గీ. లోని కరిగి భుజంగశయానుఁ డగుచు, యోగనిద్రాభిరాముఁడై యొప్పువాని
రంగనాయకు మన మలరంగఁ గాంచి, మాని పులకాంచితాంగుఁడై మహితభక్తి

కం. వలఁగొని సాష్టాంగనతుల్, సలిపి రహిన్ మహతి గానసారామృతమున్
వెలిపి మెల పొలయఁగా మే, ల్కొలిపి ప్రసన్నునిగఁ జేసికొని వెడలి వడిన్.

సీ. మంగళాచలసీమ మంగళామలధామ, వర్తియౌ నరసింహమూర్తి సేవఁ
గావింపఁగా నెంచి భావింపఁగా నంచి,తంబైనభక్తిచేఁ దుంబురేవఁ
ఘనరంగ ఘనలీల దనరంగ దనుకూల, సరణిగా వింతైన కరణి భావ
భవ్యంబుగా శ్రుతిశ్రావ్యంబుగా శ్రుతి,స్వరలయగ్రామభాస్వరతఁ గేవ

తే.గీ. లంబుగను జేతనాచేత♦నంబులుగను, వృత్తి వినిమయమ్మబ ము♦ద్వృత్తిఁ జేయ
వీణ వాయించెఁ గానప్ర♦వీణతైక, సుందరుం డందు మానిపు♦రందరుండు. ౩౫.

గీ. సామిచేఁ గ్రోలఁగాఁబడి ♦ సామిశేష, మైనయాత్మకమండలు♦పానకంబు
నాని యందుండి యమ్మౌని ♦ యరిగి కాంచెఁ, గృష్ణవేణి పయోనిధి♦కృష్ణవేణి.

శా. ఆకృష్ణానది దేవమౌని తడవు♦ద్యద్భక్తిమై స్నాన ని
ష్ఠాకృష్టాశయవృత్తి మీఱ నియతుం♦డై మజ్జనోన్మజ్జన
వ్యాకీర్ణాత్మజటాభరంబుగఁ దదే♦కాసక్తి నుండం బ్రజా
నీకం బాగయుచుండె నెడ్డునఁ ద్రివే♦ణీసంగమభ్రాంతిచేన్. ౩౭.

గీ. ఆతఁ డచ్చోఁ దడవు తీర్థ♦మాడి విహిత, కృత్యములఁ దీర్చికొని లేచి♦ గిరితటమున
దిటముగా భక్తులను బ్రోచు♦దీక్షనున్న, కనకదుర్గామహాదేవిఁ ♦ గాననరిగి. ౩౮.

కం. అంబా త్రయరూపిణి! యో, యంబా! శ్రితవితతిఁ గడు ద♦యం బాలనఁ జే
యం బాపములం బాప భ, యం బాఁపఁగ నోపు దీవ♦యంబా! జగతిన్. ౩౯.

కం. నీపదములఁ జూడంగా, నీపదళస్రగ్విభాసి♦నీ! పదపడి నే
నీపదములఁ బాడంగా, నీపదవి న్వచ్చినాఁడ ♦ నీపదమునకున్. ౪౦.

మ. అన నద్దేవి ప్రసన్నురా లగుచు నా♦హా! దేవమౌనీంద్ర! నీ
ఘనసంగీతకలాకలాపకలనా♦కౌశల్య మెన్నాళ్లకో
వినఁ గల్గెం గద నేఁడు వెండియు మణి♦ద్వీపంబున న్నాఁడు విం
టిని శ్రీరామపదాంకగేయమును దా♦ని న్వీణియం జొన్పితే. ౪౧.

కం. అన విని యనిమిషముని యను, జననీ! శ్రీరామనామ♦సారజ్ఞత్వం
బనఁగా నీవల్లభునిది, యును నీయదియును గదమ్మ! ♦యోహారుకొమ్మా! ౪౨.

కం. నీమణివీణాసన్నిధి, నామహతి యనంగ నెంత ♦ నాగానకళా
సామగ్రి యెంత న న్నీ, వేమేమో పెద్దఁ జేసె ♦ దేటికి దేవీ. ౪౩.

కం. వాయించెద నావీణియ, మ్రోయించెదఁ దంతియులను♦ శ్రుతులకు రక్తిం
జేయఁగ నీదరిఁ జాలుదు, నా! యమ్మా! యెప్పదనుట♦యది నాయమ్మా! ౪౪.

కం. నీ వాన తిచ్చినట్టులు, గావించెద ననుచు లెస్స♦గాన మొనర్చెన్
దేవియు జతగాఁ దనవీ, ణావాదన మాచరింప♦నారదుఁ డెలమిన్. ౪౫.

గీ. ఇట్టులద్దేవిసేవించి ♦ ఋషివరుండు, పనివినెడునప్పుడామె ♦ యిట్లనుచుఁబలికె
మెచ్చితినిగోరుకొనుమయ్య ♦ యిచ్చెదాన, వరముసిద్ధియునైనని ♦ జ్జరమునీంద్ర.

గీ. అనిన విని యామెతోడ ని ♦ ట్లనియె మునియు
నంబ నన్వీతరాగుఁడ ♦ నని యెఱింగి
యును వరముఁ గోరికొను మటం ♦ చును వచించి
తరయ నన్వీతరాగుఁడ ♦ ననియె చెపుమ. ౪౭

కం. ఐన నొక కోర్కి కలద,మ్మా! నామది రామనామ ♦ మంత్రమ్మునకున్
ధ్యానాద్యుపాసనల కే, వైన విశేషంబు లున్న ♦ నవి విన వలఁతున్. ౪౮.

మత్తకోకిలము.— నావుడుం దరహాసముల్ వద ♦ నంబునన్ వెలయించి యా
దేవి యమ్మునిఁ గాంచి యిట్లని ♦ తెల్పెఁ దారకమంత్రమం
దే విశేషము లున్నవో పర ♦ మేశ్వరుండు మదీశ్వరుం
డే వచింప వలంతి గాక ♦ యెవ్వరైన సమర్థులే! ౪౯.

గీ. పరము వేఁడు మనుచు ♦ బలవంత మొనరించి, యడుగనిడఁగఁ జాల ♦ కుడుగ వలసె
నైన నాదునుడువు ♦ వ్యర్థం బొనర్తునే, తగినవెరవుఁ దెల్పు ♦ దానఁ గాక. ౫౦.

గీ. మునిజనవరేణ్య కాశీ ♦ పురమునందు, విశ్వనాథుండు మన్నాథుఁ ♦ డీశ్వరుండు
రామనామప్రబంధకీ ♦ ర్తనము వినినఁ, దన్మహామంత్రరాజత ♦ త్త్వంబుఁ దెలుపు.

తరలము. అనవుడు న్ముని దేవి కిట్లను ♦ నమ్మరో! విను మమ్మ! నా
మనవి నే నిపు డిట్టు లయ్యుప ♦ మాక వేంకటనాథు సే
వన మొనర్చ కడంకమైఁ జను ♦ వాఁడనై నడుద్రోవ నిన్
గని కృతార్థుఁడనైతి మోదము ♦ గంటి ఖేదము గంటివిన్. ౫౧.

ఉ. ఇమ్మహి వేంకటేశ్వరుని ♦ యిమ్ములు నాల్గు చెలంగు దివ్యదే
శమ్ములు సేవలమ్ముఁ గలు ♦ షమ్ములఁ బాపఁగ నోపు నర్థవా
దమ్మిది గాదు శేషగిరి ♦ ద్వారక నాపురి గారుడాద్రి స
త్యమ్ము ప్రసిద్ధసిద్ధనిల ♦ యమ్ము లభీష్టఫలప్రదమ్ములున్. ౫౩.

కం. ఆనాల్గుదివ్యపదముల,లో నెవ్వఁడు తప మొనర్చు ♦ లోకజనిత్రీ!
వానిది యగుఁ దప మల రే,వానదితటిఁ జేయుతపము ♦ వలె నిడు ఫలమున్. ౫౪.

కం. ఆవేంకటవిభునెలవుల, కేవారలు నైన యాత్ర ♦ కేగుదురో వా
రావెనుక నితరయాత్రలు, గావింపఁగ రాదటంచుఁ ♦ గల విలఁ బలుకుల్. ౫౫.

సీ. కావున నిచ్చోటు◆గడచి యెవ్వాలనికిఁ, జనఁజన దని కొంత◆సందియంబు
నచట నమ్మంత్ర మ◆త్యల్పమైన జపింప, నగు సిద్ధి యనుచుఁ గొం◆డంతయాస
కోరికొమ్మని యాస◆గొల్పి లేదన నొప్పు, నే యని యడుగ నీ◆యెడ భయంబు
నీమెకే తెలుపఁ డా◆యీశుండు నాకట్టు, లెఱిఁగించు ననుచు ని◆స్పృహత గొంత

తే.గీ. "పెట్టఁజాలక యుండినఁ◆బెట్టునిల్లు, నైనఁ జూపింప వలయు" న◆న్నట్టు చూపి
తీవటంచు సమాధాన◆వృత్తి కొంత, కలిగి నాడెంద మిప్వోళఁ◆గలఁత నొందె. ౫౬.

మ. అన మందస్మిత మొప్ప దేవి కరుణా◆స్వాంతంబుతో మౌని కి
ట్లనియె న్గమ్యము దక్క నిన్నడుమఁ బు◆ణ్యక్షేత్రముల్ రెం డొగిం
గనుపట్టుం గద ద్వారకాపురియు నా◆కాపల్లియు న్వేంకటే
శనివాసంబులు సిద్ధసేవ్యములు శ◆శ్వద్విశ్వసంభావ్యముల్. ౫౭.

కం. రేవాతీరతపంబును, శ్రీ వేంకటనాథుఁ డుండు◆క్షేత్రంబులలోఁ
గావించుతపంబును సరి, యై వెలయు న టన్ననుడి య◆థార్థము గాఁగన్. ౫౮.

ఉ. గౌతమియొడ్డునం దప మ◆ఖండఫలప్రద మంచుఁ గోవిద
వ్రాతము వల్కుచుంట విన◆వా మన వామనవామదేవు ల
ప్పూతమహాస్రవంతి కిరు◆వొంతల నాజలరాశి గాఁగ నా
త్మేతరదేవత ల్గొలువ◆నిచ్చ వసించిరి పెక్కురూపులన్. ౫౯.

కం. నారద భద్రాద్రిస్థిత, తారకమంత్రాధిదైవ◆తశ్రీరామో
దారపదోదకపావన, యై రాజిలు గౌతమీమ◆హానది యెల్లన్. ౬౦.

గీ. దేవతను బట్టి క్షేత్రంబు◆దివ్యమగును, దీర్థమును క్షేత్రమును బట్టి◆దివ్యమగును
ద్రితయ మొక్కెడఁ గూడిన◆దివ్యదేశ, మిద్ధరిత్రి నిదే కద◆సిద్ధపఏము. ౬౧.

కం. ఆకరణి దివ్యపదమగు, నాకాపలి యందు రామ◆నామజపం బీ
వేకాగ్రవృత్తిఁ జేసినఁ, జేకుఱుఁ దన్మంత్రవిధ మ◆శేషముగ వెసన్. ౬౨.

సుగంధివృత్తము. ఓ తపస్విలోకనాథ◆యుగ్రమాతపంబు నీ
గౌతమీస్రవంతిఁ జేయఁ◆గా దయార్ద్రచిత్తుఁడై
ప్రీతి వేంకటేశ్వరుండు◆పెంపుమైఁ బ్రసన్నతన్
నీతలంపుఁ దల్చు సాధు◆నీవతంస మిట్లనున్. ౬౩.

శా. నాలీరంబున సంవసించి కరుణ ♦ న్నాకావిహారంబుల
న్నాతోయంబుల సంచరించుచు నను♦న్మన్నింపవే యంచు నా
స్రోతస్విన్యవతంస మీప్సితపుఁదీ♦రుం దెల్పనల్పేతర
ప్రీతిం దా నివసించెఁ దత్తటమునన్ ♦ శ్రీవేంకటేశాకృతిన్. ౭౪.

గీ. అట్లు లాతఁడు వసియించి ♦ నట్టిదేశ, మోడపల్లె యనంగఁ బే♦రొంది వెలసె
నందుఁ దపమాచరించిన♦ యట్టివారి, వాంఛ లీడేర నాహరి ♦ వర మొసంగె.

గీ. అందుఁ గొన్నాళ్లు నియతి నీ ♦ వధివసించి
యరుగు మవ్వలి దరికిఁ గా♦ర్యార్థ వగుచు
నచటి కెదుటను దోఁచుఁ బు♦ష్పాద్రిపద్మ
శైలధవళాచలములు ని♦ర్జరమునీంద్ర !

సీ. గోదావరీవారిఁ ♦ గోటిలింగేశ్వరు, భక్తియుక్తిగ నభి♦షిక్తుఁ జేసి
తత్పార్శ్వవర్తిసీ♦తారామమూర్తిఁ ద్వారకానామదివ్యమం♦త్రమునఁ దనిపి
తద్వామ్యభాగసం♦స్థాయిమార్కండేయ, శంభులింగము సమ♦ర్చన మొనర్చి
తద్దక్షిణమ్మున ♦ ధవళాద్రిశ్రీజనార్దనుఁ గొల్చి రామపా♦దముల కెఱఁగి

తే.గీ. యవలఁ దూర్పుదెసకు ♦ నై యోజనత్రయ, దూర మరిగి యచటఁ♦దుల్యదరిని
వెలఁగుచున్నయట్టి♦ శ్రీకుమారారామ,సీమ భీమనాథు ♦ సేవఁజేసి. ౭౭.

కం. అందుండి పీఠపురమున,కుం దరలుము కుక్కుటేశు♦కో వెలనడుదా
రిం దోఁచు గవనిమ్రోలఁ గ,నం దగు నందీశకేత♦నస్తంభముతోన్. ౭౮.

కం. ఆదివ్యక్షేత్రంబున, నీదగుకోరిక లభించు ♦ నిక్కంబుగ నీ
కేఁ దెల్పునుపాయం బది, యోద్దేవతమునివరేణ్య! ♦ యురుతరపుణ్యా! ౭౯.

చం. అది యెటు లన్నచో నొకయు♦పాయముఁ దెల్పెద నంటి మున్నె యా
పదయునివిశ్వనాయకుఁ బ్ర♦సన్నుని జేసికొనంగఁ గాశికై
యది పని గాఁగ నేగవల ♦ దంతట నాతఁడు నిండియుండు నా
రద! జగదంతరాత్మయని ♦ ప్రాజ్ఞులు పల్కఁగ నాలకింపవే. ౮౦.

శా. కైలాసంబునఁ గాశికానగరియుం ♦ గాణాచిగా నాతఁ డే
లీలం దా వసియించియుండు భువి నా♦లీల న్వసించెం గదా

యేలాతీరమునందుఁ బీఠపురి దే♦వేంద్రార్థసిద్ధ్యర్థమై
వాలాయంబుగఁ గుక్కుటాకృతి స్వయం♦వ్యక్తాచ్ఛలింగంబునన్. ౭౧.

శా. ఆకాశీపురి యాదిమం బిది ద్వితీ♦యం బంచు విశ్వేశ్వరుం
డో కంజాతభవాత్మజాత ! సతతం ♦ బుల్లాస మేపారఁగా
శ్రీకైలాసమునందుఁ బోలె నివసిం♦చెం గుక్కుటాకారుఁడై
లోకానుగ్రహకాంక్షఁ బారిషదపా♦ళుల్ సేవింపు ల్గొల్వఁగాన్. ౭౨.

సీ. భాగీరథి యటంచు ♦ వచియింతు రచ్చోట, నేలానది యటంచు ♦ నిచటఁ బేరు
బిందుమాధవుఁ డంచుఁ♦ బేర్కొందు రచ్చోటఁ, గుంతిమాధవుఁ డంచు♦ నెంతురిచట
మణికర్ణిక యటంచు♦ గణుతింతు రచ్చోట, ఖ్యాతి యిచ్చటఁ బాద♦గయ యటంచు
నన్నపూర్ణయటంచు ♦ నెన్నుదు రం దిందు, శ్రీరాజరాజేశ్వ♦రి యని కీర్తి
తే.గీ. యందు విశ్వేశ్వరుం డందు♦ రిందుఁ గుక్కు, టేశ్వరుం డందు రింతె కా♦ శికింతరమైన
భేదమున్న దె కాశికిఁ ♦ బీఠపురికి, సంజ్ఞలే భేదములుగాని ♦ సన్మునీంద్ర. ౭౩.

కం. అది యైదుక్రోశముల నిడుపు, పిది యామడవర్తుల మగు ♦ నెటుఁ జూచిన న
య్యది యిది పరమేశ్వరునకు, సదనంబులు భుక్తిముక్తి♦సంస్థానంబుల్. ౭౪.

శా. మున్నాటర్వది దేవతాయతనము ♦ల్లొప్పెల్లొందు నవ్వీటిలోఁ
గెన్నారు న్నలుతట్ల యూపముల హా♦సిం జెంది యేలాతటిం
గన్నారం గన సౌధయూథము లసం♦ఖ్యాతంబు లవ్వీథులం
దన్నం దన్నగరీప్రభావము దరం♦బే యేరికి న్నారదా ! ౭౫.

ఉ. తారకమంత్రముం గురుఁడు ♦ దా నయి మానుగ నిచ్చుటన్ జనుల్
దారకలంకులై మనఁగఁ ♦ దవ్వక యొప్పుగ నివ్వరంబునం
దారకవిద్విషద్గురుఁడు ♦ దా నుపదేశ మొనర్చు సత్కృపా
దారకటాక్షుఁడై శిశుత♦యాదిగ నైహికసౌఖ్యము ల్గనన్. ౭౬.

ఉ. ఓదివిజర్షివర్య! పురు♦హూతికపేరిటిశక్తిపీఠ మ
ష్టాదశపీఠులం దిది ని♦జంబుగ నెన్నఁ బితౄణముక్తికిం
బాదగయాఖ్యతీర్థము వి♦భాసిలు నిందు గయాత్రయి న్నతి
శ్రీదునిఁ గుంతిమాధవు భ♦జింపఁగ నా నిటఁ బంచమాధవిన్. ౭౭.

కం. గంగానది గోదావరి, యుం గావేరియును గృష్ణయును బోలఁ జే
యంగాఁ దగ వేలేటికి, బంగారమె యందు దానిపూరములన్. ౩౮.

చం. జనములు గుంతిమాధవనిశాంతసుదర్శనదర్శనంబు చే
సిన మును చేసినట్టివి యశేషముగా నఘము ల్నశించు న
వ్వనజదళాయతేక్షణుని పాదసరోరుహదర్శనంబుఁ జే
సినఫల మిట్టిదింత యని చెప్పఁగ శక్యమె నీవెఱుంగవే. ౩౯.

చం. పొరిఁబొరి లేచి ప్రత్యహముఁ బ్రొద్దునఁ బుష్కరిణీజలంబులం
బరువడిఁ దీర్థమాడి జిగిపట్టుమడుంగులు గట్టి యొప్పఁగాఁ
దిరుమణికాపు దీర్చికొని దివ్యతరద్రవిడప్రబంధభా
స్వరనినదాస్యులై తగఁ బ్రపన్నులు గోవెలఁ జొత్తు రేడ్తెఱన్. ౪౦.

శా. సేవాకాలమునందు నందు నలలక్ష్మీజానికైంకర్యముం
గావింపం బఱతెంచి యొక్కమొగి భక్తశ్రేణి నిత్యంబు న
య్యావాసంబున భక్తిచే నుభయవేదాంతజ్ఞు లధ్యాపకు
ల్దేవం జేయు ప్రబంధఘోషముల నాలించుం బ్రమోదంబునన్. ౪౧.

సీ. సిరి యురంబున వసుంధరయు నీలయు నెమ్మి, నిరుప్రక్కలవసించి మురువుఁ జూప
శంఖచక్రగదాసిశార్ఙ్గాయుధంబులు, మూర్తిమంతంబులై ప్రోలఁ దోఁప
వైనతేయుండు విష్వక్సేనుఁడును భక్తిఁ, గేలోయి మొగిచి ముంగిటను గొలువ
వివిధోపచారముల్ సవరించుచును శేషుఁ, డన్నివంకలఁ దానయై భజింప

తే.గీ. సురలు బ్రహ్మేంద్రసహితులై చుట్టునిలువఁ బ్రత్యహముఁ గుంతిమాధవస్వామికెలమిఁ
బార్వతీవరమేశ్వరు లర్చ్చి నెఱవు, రాజభోగంబుఁ గనుట దుర్లభము సుమ్ము.

సీ. మును మున్ను మాధవ పుష్కరిణీవారిఁ, దీరంబు లాడి యద్దేవుఁ గొలిచి
యావెన్కఁ బాదగయాస్నానుఁడై హస్తి, ముఖుఁ గాంచి దక్షిణామూర్తి నరసి
షణ్ముఖు సేవించి చండీశు భావించి, భైరవు భజియించి ధ్వజవితర్ది
కెలన నాత్మప్రదక్షిణముల నొనరించి, నందీశు నానతి నొంది లోని

తే.గీ. కేగి యచ్చట శ్రీకుక్కుటేశుఁ బరమ, భక్తి నభిషిక్తునిగఁ జేసి ప్రస్తుతించి
రాజరాజేశ్వరీదేవిఁ బూజనముల, సలిపి నాఁడందు నివసింపవలె జనుండు

శా. సాయంకాలమునందు నందుఁ బురవా◆స్తవ్యుల్ సురస్తవ్యుఁడౌ
నాయీశానుని సేవనార్థులయి భ◆క్త్యావేశ మేపార యా
తాయాతస్థితిఁ గూర్చు సందడి కమ◆ర్త్యశ్రేణి దౌదవ్వులం
గే యుండుం దమవ్యోమయానములతో◆ నింగి న్నిరీక్షించుచున్. ౮౪.

గీ. ఇతరులగు వేలుపులను బ్ర◆త్యేకముగను, దత్తదాలయములఁ జూడఁ◆దగుఁ గడంగి
యుంగా నున్న నిన్నాళ్ల ప్ర◆త్యహమునందు, నరయవలె రేపు మాపు శ్రీ◆హరినిహరుని.

సీ. వాణి వీణియఁ బూని◆రాణతో వాయింప, నిబుధేంద్రుఁ డింపుగా◆వేణు వూదఁ
గమలజుం డనుకూల◆గతిఁ దాళమును మీట, నాళీకనిలయ గా◆నంబుఁ జేయ
గంభీరముగ మృదం◆గము శౌరి మ్రోయింప, ననిమిషశ్రేణి చు◆ట్టు నివసింప
నచ్చరల్ క్రమలయ◆న్యాసంబుఁ బరికింప, బ్రహ్మర్షు లానంద◆పరత నుండ
తే.గీ. రాజరాజేశ్వరీదేవి◆ రత్నఖచిత, సింహపీఠికఁ గొలువుండి◆ చిత్తగింప
సాంధ్యవేళలఁ గుక్కుటే◆శ్వరుఁ డొనర్చు, తాండవముఁ జూడఁ గన్నుల◆పండువగును

ఉ. ఆనటనావసానసమ◆యంబున నల్లన విశ్రమార్థ మీ
శానుఁడు దేవితోడ వల◆చక్కినిఁ జక్కఁగ నేకపీఠికం
దా నివసించి యుండఁ బ్రమ◆థద్వితయం బిరుతట్లఁ జామరల్
పూని విభూషణంబులకుఁ◆ బొందగు విందుగ వీచుచుండఁగన్. ౮౭.

గీ. పీఠమూలంబున వసించి◆ వినయవృత్తిఁ, దనయులిరువురుఁ బదములొ◆త్తంగ ముదము
గదురఁ గొండొక సేపందుఁ◆ గరుణ నిలచి, కొలువుఁ గావించు నందఱఁ గలయఁగనుచు.

మ. స్మిత మొప్పన్ శశిమౌళి భృంగి దెస వీ◆క్షింపం దదిచ్ఛన్ సభా
గతు లెల్లం గడుఁ బొర్లి నవ్వఁగఁ జమ◆త్కారంబుగా నాతఁడం
చితమౌ హాస్యకళావినోదముఁ బ్రపం◆చింపంగఁ గొండొక్కసే
పు తగన్ లీలఁగఁ జిత్తగించి విలస◆న్మోదాత్ముఁడై పిమ్మటన్. ౮౯.

శా. దేవి న్నవ్వుచుఁ గాంచి యంతటనె నం◆దిం జూడ నాతండునుం
బ్రావీణ్యంబును జూపు వేడుక నుమా◆మాణిక్యవీణాగుణా
రావశ్రీ దన కంఠరాగమునకుం◆ బ్రాపై విజృంభింప భా
షావామాక్షియు మెచ్చఁ బాడి విభునాం◆జ్ఞం జెంది చాలించుచోన్. ౯౦.

చం. అమరమునీంద్ర! మంచిసమ♦యం బని నీ వపు డీవుఁ జక్కఁగా
నమరిచికొన్నవీణియ న♦మంచితరీతి గ్రహించి రామనా
మము స్మరియించుకొంచు సుర♦మస్కరిమండలినుండి మ్రోల నిన్
గ్రమముగఁ గానిపించుకొనఁ♦గా దరహాసముఁ జేయు నీవుఁడుక్.

గీ. అదియయనుమతిగా నెంచి ♦ యంచితముగ, రామనామప్రబంధకీ♦ర్తనముఁ జేయు
మతఁడు నావలె సంతుష్టి ♦ నానతిచ్చు, వరముఁ గోరు మటంచు నో♦వరమునీంద్ర.

ఉ. అందుల కీవు డెందమున♦యందలివాంఛ నివేదితంబుఁ జే
యందగు నందుపై ముదము ♦ నందుచు నందిహాయిం డనంతమా
నందము నీవు చెంద విధి♦నందన! తారకమంత్రతత్త్వపుం
జందము నెల్లఁ దెల్పు నిటు♦సల్పు మటంచును దద్విశేషముల్. ౯౩.

ఉ. ఇంతియ కాదు తన్నగర ♦ కేవరుదెంచితి వన్నవార్త వి
న్నంతనె నిన్నుఁ గాంచు తెపు ♦ డంచుఁ దలంచుచు దేవసేవలం
దెంతయు భక్తి మ్రొక్కలిడు ♦ నెప్పుడు నప్పుర మేలు ధారణీ
కాంతుఁడు వానిదుర్గమున♦కై చని యాతనిఁ బ్రీతుఁ జేయుమా. ౯౪

ఉ. ఆతఁడు నిన్నుఁ దాని క♦మహత్త్వముఁ దెల్పు మటంచు వేఁడినం
జేతము బ్రీతి నొంద శశి♦శేఖరుఁ డేగతి నీకుఁ దెల్పె నా
రీతి సమస్తముం దెలిపి ♦ తృప్తిని జేయఁ దగుం గులక్రమా
యాతముగాఁగఁ దన్నృపతి ♦ నాతనిసంతతి వృద్ధిచెందఁగన్. ౯౫.

ఉ. ఆవిధి లబ్ధవాంఛితుఁడ♦వై యుపమాకకు నేగు మందు న
ద్దేవి యనుగ్రహించినని♦దేశము చొప్పున నప్పు డొప్పఁగా
దైవతమాని వెల్వడి య♦థాక్రమరీతి సమస్తతీర్థసం
సేవల నాచరించుకొని ♦ చెచ్చెర నగ్గిరుడాద్రి కేగుచున్. ౯౬.

కం. పడి నడవిదారిఁ గొని కాల్నడఁ దా జడదారి యొకఁడ♦ నడచెడునెడ నా
క్కడఁ బ్రొద్దు గ్రుంకఁగా నక్కడ నారే యుండఁ గడఁగి ♦ కడ లీక్షింపన్.

సీ. కహకహార్భటిఁ గాక♦కంకగృధ్రోలూక,ములు గూండ్లదరిఁ జేయు♦కలకలంబు
వటుడు మున్నసిపట్టి ♦ వానితెం బొనరింపఁ, గడువడిఁ జేరు న♦క్కలరుతంబుఁ

బొడసూపఁ దఱియంచు ♦ బడిబడి నేతెంచు, నలఁతిభూతములుగొం ♦ డాడురొదయు
పడిగిటి భువిఁ బాఱ ♦ వైచినయస్థికై, కలహించి మొఱుగు కుం ♦ క్కలరవంబుఁ

తే.గీ. గలసి కర్ణకఠోరంబు ♦ గాఁగఁ దోఁప, బ్రహ్మరాక్షసచిరతరా ♦ వాస మగుచు
ననతిదూరంబునం దొక్క ♦ ఘనవిశాల, మైనయశ్వత్థ వృక్షంబు ♦ గాననయ్యె.

క. ఆరావిచెట్టువంకకుఁ, జేరక నొకగున్నమావి ♦ చేరువఁ దోఁప
న్నారదమునివరుఁ డాసహ, కారము క్రింద నివసించెఁ ♦ గడు నెమ్మదిగాన్. ౯౯.

ఉ. అంతటఁ గన్నికం బ్రథమ ♦ యామమునం జలపత్రభూరుహ
ప్రాంతము నుండి, నన్ జెనక ♦ రాకుము రాకు మటంచు బిట్టుగా
నింతియెలుంగు దోఁప నిది ♦ యేమొకొ యంచు మునీంద్రుఁ డక్కజో
ప్రాంతముఁ జేర నేగి యర ♦ యంగ నొకండును గానరానిచోన్. ౧౦౦.

క. ఇది యేమని యబ్బురపడి, మొదలిటి సహకారమూల ♦ మునకుం జనఁగాఁ
బదపడి యప్పటిచొప్పన, ముదితయెలుఁగు వినఁబడంగ ♦ ముని సత్వరుఁడై.

క. అవ్వలనికిఁ జన నచ్చట, నెవ్వండును లేకయున్న ♦ నిది [illegible] మనుచున్
నివ్వెరపడి విడిదికిఁ జనె, నివ్విధమున మూఁడు సారు ♦ లేగుచు రాఁగన్ ౧౦౨.

ఉ. సంధితమైన యంధతమ ♦ సంబున నండియుఁ గూయి దోఁప ద
గ్బంధ మొనర్ప నన్నెలవుఁ ♦ బాయు నుపాయము లేక మేన నే
సంధియునుం జెలింపముఁ బి ♦ శాచనిశాచరముఖ్యమైనక్ర
వ్యాంధసు లున్నచో నిలువ ♦ నచ్చటకేన్ ముని యేగి ముంగిటన్. ౧౦౩.

సీ. పవడపుఁగోళ్ల చం ♦ ప్పరపుమంచముమీఁద, హంసతూలికల శ ♦ య్యాతలమునఁ
గుదిటితోఁ దమలించి ♦ కొని తెచ్చి యుంచిన, పూత కున్ముఖమైన ♦ పూవుఁదీవ
పోలికఁ దముఁ బాసి ♦ పుడమి కేతెంచిన, మెఱుఁగారుక్రొక్కారు ♦ మించుఁ గదసి
కదలకుండఁగఁ బట్టి ♦ కలిసిన మొయిలన, పెన్నెరుల్ మెయి నిండ ♦ విరిసియుండఁ

తే.గీ. జక్కఁదనమునఁ జొక్కపుఁ ♦ జుక్కవోని, దాని నక్కజమైనచం ♦ దమున నచటి
యునికిఁ గలదాని నెలప్రాయ ♦ మునఁ దనర్చి, మించు నొకచిన్నదానిఁ వీ ♦ క్షించి యెదుట.

సీ. కొఱవితో జగడించు ♦ కఱకునల్లని మేను, మిడిగ్రుడ్లు గడితంపు ♦ మిట్టనుదురు
వెడఁద నోరును దుట్ట ♦ పెదవులు గొగ్గికోఱలుఁ బుఱ్ఱముక్కు ♦ నిట్టలవుఁ జెవులు
గుఱువంపుఁ జేతులు ♦ గుంటలౌ మ్మునదొట్టె, కడుపునిడుపుఁ గాళ్లుఁ ♦ బొడుపు మెడయుఁ
బల్లవెంట్రుకలుఁ దో ♦ ల్పచ్చడంబును నల్ల, పుంతగందమ్మును ♦ బుట్టతలయు

తే.గీ. నెమలికోలయుఁ బ్రేలుజం ♦ దెమును బునుక,
చెంబుఁ గలవానిఁ దిండికై ♦ వెంబడించి
యాలఁతి బూచులు గొలువంగ ♦ వలఁతి యగుచు,
గండఁడగు నొక్క బ్రహ్మరా ♦ క్షసునిఁ గాంచి. ౧౦౬.

శా. ఓ హేలా! యాతనికృత్యమా యిది నిజం ♦ బూహింపఁగా నేల త
ద్వ్యాహారంబులచే బయల్పడుఁగదా ♦ యంచుం గృపాయత్తుఁడై
యా హంసీగమనావతంసము భయ ♦ వ్యామోహముల్ వాపి నీ
వాహాకార మొనర్ప నేటి కన న ♦ య్యబ్జాక్షియుం డిగ్గునన్. ౧౦౭.

కం. మంచము డిగి పెన్నెఱుల స, మంచితముగఁ గ్రొమ్ముడిగ న ♦ మర్చికొని సమా
కుంచితవిగ్రహయై ముని, పంచాస్యుని పాదయుగళిఁ ♦ బట్టి వచించెన్. ౧౦౮.

ఉ. ఓ మహితానుకంప! సమ ♦ యోచితదివ్యతరప్రభావశా
లీ! మునివర్య! యేనుక న ♦ రేశ్వరుపట్టిని నన్నుఁ బట్టి పెం
డ్రీమెయి నీమహాటవిని ♦ నిమ్మణిమంచముతోడఁ దెచ్చి రిం
కేమి భయంబు నీపదము ♦ లేఁ గనుఁగొంటిని గంటి సౌఖ్యముల్. ౧౦౯.

చం. అనవుడు బాల! నీ వెవతె ♦ వమ్మ? వసించెడు దేశ మెద్ది? యె
వ్వనిసుత? విన్వనంబునకు ♦ వంచన నిమ్మణిమంచమధ్యశా
యిని నిను మ్రుచ్చిలించుకొని ♦ యీఖలు లంతిపురంబునుండి యే
యనువునఁ దెచ్చి రమ్మ! వని ♦ తా! వచియింపుము మాకు నంతయున్. ౧౧౦.

చం. అన విని నేను కన్యను మ ♦ హామహుఁ డైనకళింగదేశపుం
జనపతిపుత్రికన్ మదను ♦ జన్ముఁడు బాలుఁడు తండ్రి వైరితోఁ
బెనఁకువఁ బోరుచో నొకని ♦ వ్రేటున వేటొకరుండు గా వడం
జనువులు వాసి వీరవిహి ♦ తం బగులోకముఁ జేరి రిర్వురుః. ౧౧౧.

కం. పిమ్మట మాపదవికి మా, యమ్మను రాజ్ఞిగ నమాత్యు లనుమతిఁ జేయన్
నెమ్మిగ నా మెయి రాష్ట్రం, బుమ్మలిక ముఁ బొరయకుండ నోముచు నుండెన్.

గీ. పిన్ననాఁడు తండ్రి నన్నాంధ్రదేశనా, యకున కిచ్చువాఁడ ననుచు ముద్దు
లాడుచుండు నాతఁ డట్లైనఁ దల్లియు, నట్టిపూన్కిఁ దానుఁ బట్టియుండె.

కం. సచివౌఘము సజ్జనకుని, వచనంబులు వినుట నంధ్రవసుధాధీశున్
సుచరిత్రునిగా నెఱుఁగుటఁ, బ్రచురంబుగఁ దలఁపు లతనిపై నిడి యుండన్,

ఉ. నాజనయిత్రి వెంట నరణంబుగ వచ్చినమంత్రి యొక్కఁ డ
య్యాజిని గూలినట్టి యభియాతికుమారుని వంగదేశపుం
రాజవునంచు వాని కిడరాదొకొ నీదు తనూజ నంచు నే
వ్యాజముచేతనైనఁ గొనియాడును వానిని నన్నొసంగఁగాన్. ౧౧౫.

గీ. విని విని యమాత్యులను బిల్వఁ బనిచి యొక్క
నాఁడు తత్తత్క్రియాలోచనముల నెఱపి
యిష్టగోష్ఠీవశంబున నిదియుఁ దలఁప
వార లందఱు నొక్కటఁ బలికి రిట్లు. ౧౧౬.

చం. ఒదవెడు భీతి నీదు తనయుండతిబాలకుఁ డౌటవానిమే
మదయుఁ డటంచుఁ బాపభయ మన్న దెఱుంగఁ డటంచు మాపయిన్
వదలనిమత్సరంబు గలవాఁ డనుచున్ వినుచుండు మట్టిదు
ర్మదుఁ డగువానిబాంధవము మానుటయే సుమి మాకు మన్ననల్. ౧౧౭.

కం. మాయేలిక యీబాలిక, యాయంధ్రనృపాలుదేవి యాఁగడ యనుచున్
మాయందఱి ముందట వా, లాయముఁ బలుమాఱుఁ దన తలం పెఱిఁగించెన్.

కం. ఆతఁడు పుణ్యశ్లోకుఁడు, వీతాఘుఁడు రూపబలవివేకాదులవి
ఖ్యాతుఁడుఁ గావున నాతని, కీతరుణి నొసంగ నిశ్చయింపుము మఱియున్.

చం. బవరపుమాట యమ్మనుజపాలునిబీనుల సోఁకి నంతనే
జవనహయాధిరూఢుఁ డయి సైన్యసమేతముగాఁగ వ్రేల్మిడిం
బవనసమానవేగమునఁ బాపటగా మునవక్షమూని వ
చ్చి వినఁగరానిమాట విని చెచ్చెర నేగ స్వరాజధానికిన్. ౧౨౦.

కం. కావున నాజనపాలున, కీవనిత నొసంగ నిశ్చ యింపుము నీవున్
మా విభుసితలఁపు నట్టిద, నావుడు వారలకు మజ్జ నని యిట్లనియెన్. ౧౬౧.

కం. అనఘా త్వలాగ మీతె, ల్పినచొప్పునఁ గాక యొండు విధమునఁ గావిం
తునె యని తద్బాంధవమున,కు నెదం మజ్జనని యియ్య కొనియున్న యెడన్.

గీ. నేఁటిమధ్యాహ్నమున వంగ నృపునిపట్టి, వంగదేశాధినాథుండు సంగరమునఁ
జీవసంయుక్తునిగఁ బట్టి చెఱను బెట్టె, ననుచు మంత్రుల శోకవార్త వినఁగ వచ్చె.

ఉ. దాన నొకింత సంతసిలు దానను గావున నిర్మలోదక
స్నాన మొనర్చి సౌధమున సంజకడ న్నెఱు లార్చుకొంచు మం
దానిలసేవ్యమాన నయి యల్లన మంచమునన్ వసింపఁగా
నే నిదురించితిం బిదప నిచ్చట మేల్కని కన్ను విచ్చితిన్. ౧౬౪.

కం ఆలో నీలోహాకృతి, యాలోకభయంకరాత్ముఁ డెదుటం దోఁపన్
నాలో నే నొందినవెఱ, పాలోకేశ్వరుఁ డెఱుంగు నంతట వీఁడున్. ౧౬౫.

గీ. నన్ను ద్రిమ్మింగువాఁడ నీమెడయం దున్న, పసిఁడిబిల్ల ద్రెంచి పాఱిపైవ
కున్న ననుచు మిగుల నుగ్రుఁడై జంకింప, నడలు కొంది బొబ్బ లిడితి మిగుల.

కం. అర్చినకొలంది వీఁడును, బేర్చినయాగ్రహముతోడ వెస మంచముతోఁ
జేర్చి నొకకొండమఱుఁగున, కోర్చితిఁ దత్సంకటముల కోపుణ్యనిధీ. ౧౬౭.

గీ. చిన్ననాఁడు తండ్రి శ్రీవేంకటేశ్వర, ప్రతిమ వఱుత నంగ రక్ష గాఁగఁ
గట్టె దానిమహిమ గా నెంచికొండంత, ధృతిని మంచ మేను దిగక యుంటి.

మ. అనఁ గారుణ్యమునన్ మునీంద్రుఁడును బాలా! యింక జంకేల! నీ
జననిం గూర్చెదఁ జేర్చెదన్ వడి మనస్సంప్రార్థితుండైననా
థునితోడ న్నినుఁ గూడ నేఁడె యని యద్దుష్టాత్ముపై దోషనా
శనకృత్పాదగయోదకంబు కలశ స్థం బల్లనం జల్లినన్. ౧౬౮.

కం. వీతాఖిలపాతకుఁడై, యాతఁడు పైశాచకృత్యావిముఖుండై
యాతపసిపదములం బడి, యోతండ్రీ! ప్రోవుమనుచు నొగిఁ బ్రార్థింపన్. ౧౬౯

శా. నీ వెవ్వండవు? నీకు నెప్పుగిది నీ నిర్భాగ్యరూపప్రచా
రావస్థాదులు గల్గె? నీయబల యెట్లాకృష్టయై చిక్కె నీ

చే? పీంద్రుఁడెల్ల నెవండ్రు దెల్పు మీఁద గాంక్షింతున్ సమగ్రానుకం
పావేశంబున పీంద్రుతో నిపుడె నిన్నన్నం బిశాచేంద్రుఁడున్. ౧౩౦.

గీ. పాండ్యదేశాధిపుని ప్రాడ్వివాక వంశ, భవుఁడనగు నొక్క శ్రోత్రియ బ్రాహ్మణుండ
బృథివి ధూర్జటిశర్మాఖ్య వెలయువాఁడ, నెల్లరకుఁ దెల్ల మగుజాడ నెసఁగువాఁడ.

సీ. బాల్యకాలమునందె స్వాధ్యాయమయ్యెను, జవిచూచినాఁడ శాస్త్రములొకింత
నాభిజాత్యము గల దంచు నిక్కుచునుందు, స్వప్రమాణోక్తికింతైన వెఱవఁ
గడువికత్థనతచే మిడిసిపడుచునుందు, నొరులపెంపునకుఁ జూపోవఁ జాల
బ్రహ్మజ్ఞుఁడ నటంచుఁ బగ్గెలు గొట్టుదు, నెఱుఁగనివిద్య నికృష్టమందు
తే.గీ. నొరుని వలన నాకు నుపకృతి యొందఁగ, నొనరుచుందు నంత దనుక మెచ్చి
యేఱుదాటి తెప్ప నేర్చినచందాన, వానిపేరు వినఁగ నైన నొల్ల. ౧౩౨.

కం. అనువర్తన గల యగముని, ఘనుఁడంచును గాక యున్న ఘను నధముఁ డటం
చును విభుసభ నభయుఁడనై, వినని వినకుఁడని చెవింబడ నఱతున్. ౧౩౩.

గీ. చేసినయఘంబు దాఁపక చెప్పికొనినఁ, బోవునందురు గానఁ దెల్పెదు మునీంద్ర
యెన్నియగుణంబులున్నవో యన్నినాదు, సొమ్ముగా ద్రిమ్మరుదుఁ జుమ్ము రిమ్ముకొనుచు.

గీ. చిత్తమెపుడు ధనార్జనాయత్త మగుట, యాగభిక్షామిషంబున నచటికచటి
కేగఁగఁదలంచి కొమరుండు నేనుగూడి, యుత్కలంబులఁ గంటిమూరూరుదిరిగి.

గీ. బ్రహ్మబంధునిఁ గేవల బ్రహ్మయనుచు, నుత్కలంబున జనులకు సత్కరించు
ప్రతినయుండుట నను బ్రహ్మమతిఁ దలంప, వలసినంతధనంబుఁ బడసి నాఁడ.

కం. దాని నొకబండి నిడికొని, నూనుండును నేను శకటచోదకుఁడును దే
శానకును మరలి రా నీస్థానమున దినావసాన సమయం బగుడున్. ౧౩౪.

సీ. ఆనాఁడె గౌతమీస్నానయాత్రార్థమై, నడచి యేతెంచుచు నలుగురైదు
గురు మమ్ముఁ గూడిరాఁ గొన్నిముచ్చటలందుఁ, బరిచయంబయ్యెనప్పరుసవారు
కర్మఠుండని నన్ను గౌరవంబునఁ జూడఁ, గోరియద్దతి నొక్కకుంటజలము
లుంటఁ గన్గొని యేగుచుండుఁడు మాకుట్టి, వాఁడు మీరును సంధ్య వార్చివత్తు
తే.గీ. రనుచు వెనుక మొగంబైతి నరిగె బండి, కొంచెమైనను దడవుగావించి చనఁగ
వలదె యనిడొంకచాటున నిలిచియుండ, వచ్చెనాకస్మికంబుగ వ్యాఘ్ర మొకటి.

కం. అటపై నా కొదవిన ము,చ్చటఁ దల్పఁగ నేల నిప్పిశాచత దానం
ఘుటియిల్లై గావిచె ట్ట,ప్పటినుండియు నిదియె నాకు వసతిగ నమరెన్. ౧౩౮

కం. ఈయున్న పిశాచంబులు, నాయ ట్లపవ్వలిమొగంబునం బడి యుల్లై
నాయంతటి వవి గామి,న్నాయకునిగఁ దలఁచి యెపుడు నను సేవించున్. ౧౩౯.

కం. పిమ్మట సుతుఁ డేమయ్యెనొ, యిమ్మెయిఁ గూర్చినధనంబు లేమయ్యెనొ యం
చుమ్మలిక మందుచుంటిని, జుమ్మీ యని బ్రహ్మరాక్షసుండన మునియున్. ౧౪౦.

కం. చింతింపకు మొక్కింతయు, నంతయు నీకింటిఁ జూమి త్వందాత్మభవుని వృ
త్తాంతముఁ బీతపురి న్నీ,సంతతికిం బాండ్యమధుర సౌఖ్యము సుమ్మీ. ౧౪౧.

మ. పులివాతం బడి నీవు రాకునికి నీ పుత్రుండు దత్సార్థముం
బలుచందంబులఁ జింతచేఁ బొగులఁ దత్ప్రాంతస్థమౌ పల్లియం
గల గోపాలురు వారి డాసి యొక వ్యాఘ్రం బిచ్చటం జేరి పాం
థులఁ బెక్కండ్రను బట్టి మ్రింగె ననినం దోధూయమానాంగులై. ౧౪౨.

కం. గొల్లలు మాపల్లెకు రం,డెల్లి గన వ్వచ్చు మామహీపతి యారే
యొల్ల మృగంబుల వేటం, బల్లార్చి వధింప నిచట వసియించె ననన్. ౧౪౩.

కం. వల్లే యని వారందఱు, నుల్లంబుల నుల్లఁబోయి యుండఁగ నారే
యెల్ల మెకంబులఁ బొరిగొని, యల్లన తద్దేశపతి సమాగతుఁ డయ్యెన్. ౧౪౪.

గీ. వచ్చి యవ్వార్త యచ్చటివారు దెలుపఁ, దాను గూర్చినపులిపొదం దాపునందుఁ
గ్రొత్తనెత్తుటఁ దడిసిన యుత్తరీయ, మందుఁ గల పేరివర్ణంబు లరయఁ జేసి.

కం. దైవగతిఁ గలుగు నాపద, లోవిప్రకుమార! చింత నొందకు మెదలో
నీవిత్తంబును నిను మీ, యావాసపుటూరఁ జేర్తు నయ్య యటంచున్. ౧౪౫.

గీ. తగిన సాహాయ్యమును గూర్చి తద్బలంబుఁ
జేర్చి యేఁటేటఁ గొంతవార్షిక మొసంగు
చుండునఁట నాఁటి యమ్మహీంద్రుండు నేఁటి
కిని దదన్వయయుగ మట్టు లెనయు మైత్రి. ౧౪౬

కం. అని యచటి పౌరవృద్ధులు, ననుఁ గూర్చి తదీశకుల గుణస్తుతి గావిం
చు నెడం దల్పినచరితం,బును నీపల్కినచరిత్రమును సరి గూడెన్. ౧౪౭.

గీ. పద్ధయోదకబిందుసం♦పర్కమునను, దుష్టభావంబు మాత్రంబు ♦ దొలఁగెఁ గాని
విడిచిపోదయ్యెనుపిశాచ♦వృత్తి గాన,దాని నెడఁబాయుచందమం♦దెలువినుండు.

సీ. మీపిశాచత్వంబుఁ ♦ బాపుదు గొందఱి, మ్మంచంబుతోడ నిం♦మ్మించుఁబోఁడి
నీయంధ్రదేశంబు ♦ నేలు శ్రీపీఠికా, పురనాథుసౌధాగ్ర♦మునను డించి
యతనిమేల్కొలిపియా♦యతివవృత్తాంతంబు,నంతయు నెఱిఁగించి♦యరుగుదెంచు
నంతలోఁ గొంద ఱిం♦య్యంతి నంతిపురంబు, నందుఁ గానక చింత♦నడలుచున్న

తే.గీ. యీమెతల్లికి నివ్వార్త♦లెల్లఁ దెలియు, నట్టులాకాశభారతి ♦ యనుకొనంగ
నొరులెవరు మిమ్ముఁ గనకుండ♦నుగ్గడించి, రావలయు నంత దనుక నిం♦దేవసింతు.

కం. అని ముని చెప్పిన చొప్పునఁ, బనివిని యప్పని యొనర్చి ♦ పడి వెల్వడి వ
చ్చిన నందఱు నుపమాకతుఁ, జను దెండని వెంటఁగొని వెం♦పం జని క్రమోలన్.

చం. గిరిఁ దిలకించునంతఁ బుల♦కించెను మానికి మేను దగ్గఱం
గరమెదలోన సమ్మదము ♦ క్రమ్మె గుడిం బొడఁగాంచి నంత నే
పరవశ మయ్యె మానసము ♦ భక్తులు భాగవతైకసేవ చేఁ
బరవశు లౌదు రన్న భగ♦వత్పరిచర్యకుఁ జెప్ప నేటికిన్. ౧౫౭.

కం. అటు లగ్గిరితటిదగ్గఱి, జటి యద్దరివాంద్ర నిలిపి ♦ సాఁగి శిరమునన్
ఘటితాంజలిపుటుఁడై యొ,క్కట నక్కటకమున కెఱఁగి ♦ కాతూహలియై.

కం. పురికిన్ వలగొనియాదట, గిరికిఁ బ్రదక్షిణము దిరిగి ♦ కృతబంధురపు
ష్కరిణీమజ్జనుఁడై యం, తరహీనమజ్జనులఁ గ్రందు♦నన్ మందగతిన్. ౧౫౮.

కం. చనుచుండు నప్పు డాగుం, పునసుండి కనం గ నయ్యె ♦ ముని కనుఁగవకున్
మనసు కరఁగింపఁజాలిన, ఘనమగుజాలి నొదవింపఁ ♦ గల జన మెదుటన్.

సీ. అస్ఫుటస్వరముగా ♦ నటు నిటుఁ గరసంజ్ఞ,గల తలంపేమేమొ ♦ దెలిపికొనుచుఁ
దమప్రశ్నములకును♦త్తర మొసంగినవేళ, వాక్కుగా నెద్దియో♦పలికికొనుచుఁ
బరిగిరి పిఱిఁదిగాఁ♦దిరిగి బయల్ గాంచి,ప్రోవవే హరియంచు♦మ్రొక్కికొంచుఁ
గొండదండకు మమ్ముఁ ♦ గొంపోర నడయాడ, నేర మటం చూఁతఁ♦గోరికొనుచ

తే.గీ. మూకబధిరాంధపంగుల♦మూఁక లెదుట, నున్నఁ గనుఁగొనియ్యా వైజ♦మన్నరుజను
నెన్నఁడొ వరించునో కృప♦నెన్న వెన్నఁ, డనుచుఁదలపోసెనతఁడప్పు♦డనుచుజాలి

కం. కొండదరి కరిగి వారలఁ, గొండొకతడ వూరడించి ♦ గోవింద హరీ
యండజరాజహరీ యని, యెంతుగఁ బేర్కొనుచు మొదటి♦ మెట్టెక్కె తతిన్.

సీ. గొంతెత్తి గోవింద ♦ గోవింద యని సంత, రవ్వగా బిట్టువా ♦ క్రుచ్చువారు
శ్రుతిమాటె మారుతా♦హతి వీణె సారణి, ననువుగా సవంచు ♦ మసెదువారు
ద్వారగోపురదృష♦ద్వారకాసనవర్ణ, సమితి విస్ఫుటముగాఁ ♦ జదువువారు
వడివడి ముందుకై ♦ నడచి శ్రమ్మతి తన, యడుగులఁ బడి మ్రొక్కు♦లిడెడువారు
తే.గీ. నైన వారలఁ దన వెంట ♦ నరుగుదెంచ, వారి నలమూకబధిరాంధ♦పంగుజనులఁ
జూచుచుఁ గపటనాటక♦సూత్రధారు, చిత్రనాటకపటిమ క♦చ్చెరువు చెందె.

కం. అక్కరణి నొక్కచో నడు, చక్కం బెంపెక్క పెక్కు ♦ జక్కరలు దరుల్
జక్కగఁ జూచుచు నక్కడఁ, జుక్కలు చేజిక్కునన్న♦చో నెక్కె యెదన్.

కం. సాలగ్రామశిలాఫల, కాలేఖ్యాకారదర్శి♦తాత్ముని దులసీ
సాలగ్రామమహోన్నత, సాలగ్రామణ్యగార♦సంస్థాయిఁ గనెన్. ౧౬౦

కం. కనుఁగొని సాష్టాంగముగా, వినతులు గావించి లేచి ♦ వినమితతనుఁడై
వినయం బెనయఁగ నమ్ముని, వినతాసుతశైలనిలయు ♦ వినుతించె నిటుల్.

కం. కారుణ్యశరణ్య! నిరా, కారము సాకారముగ స♦కలభువనచయా
కారము నగుభవదీయా, కారముఁ ద్రివిధంబుగాఁగ ♦ గణుతించు శ్రుతుల్.

గీ. బ్రహ్మ నిర్గోచరం బందుఁ ♦ బ్రాథమికము, దెలిసికొందురుబుధులు తా♦ర్తీయమూర్తి
భక్తులకు రెండవది దోఁచు ♦ భావనాను, రూపమగురూపముగ దీని♦రూపణీయ.

కం. పంచాయుధీసమంచిత, మంచుఁ జతుఃపంచశాఖ♦మంచుగ మించున్
మించుజిగిమించి సాల్పుల, దంచున్ వించుందు నీయొ♦య్యారమును హరీ. ౧౬౪

కం. భయ మేది నడిపెద జగ, త్ప్రియ మే దినదిన మొనర్చు ♦ మృదుపదకమల
ద్వయ మేదిని మును నగరా, న్వయ మేదినతోయ మేది ♦ నరహరి చెపుమా.

సీ. పొక్కిటఁ బొందమ్మి♦పువుఁ జూప వేమి య, య్యురంబునఁ గౌస్తుభ♦రత్న మేది
వనమాలఁ గంఠంబు♦నను జూప వేమి నీ, వత్సంబు కెలన శ్రీ♦వత్స మేది
తపనీయమకుట మూ♦ర్ధలఁ జూప వేమి క, ర్ణములందు మకరకుం♦డలము లేవి
సదములం బైనహా♦సముఁ జూపవేమి సత్కారుణ్యకటాక్షవీ♦క్షణము లేవి

తే.గీ. యిరుగెలంకుల వీచోపు • లిడుచుఁ జెలిమి, నోఁపఁ దీపించు నిల నీలఁ • జూపవేమి
యన్నిటికి నేమి సామి బ్రహ్మాంతరాళ, దివ్యమందిరయిందిరా • దేవి యేది! ౧౬౬.

క. మృగయాఖేలనలీలన్, మృగయులు ప్రేరేప నడవిఁ • ద్రిమ్మరఁ జని యా
మృగములఁ దునుమాడుచు నో, మృగధరభావుక! వసించి • తే యందుఁ దమిన్.

క. నీవిందారయఁ బడవిద్య, గోవిందా కలియడంగఁ • గొమ్మని యొవఁడో
నీవిందావలఁ బిలువఁగ, గోవిందా యేగి యచటఁ • గూర్చుండితివో ౧౬౮.

మ. అని యేవం విధమైనరీతి మదిలో • ధ్యానించి ప్రార్థించుచోఁ
గన నయ్యెన్ మునికిన్ ముకుందుఁ డెదుటం • గంజాతముం గౌస్తుభం
బును దోమాలెయు లాంఛనంబు మకుటం • బుం గుండలంబుల్ స్మితం
బు నపాంగంబులు ధాత్రినీళరమయుం • బొల్పొంద బల్పొందుగాన్. ౧౬౯.

క. హరి యెదుట నిటుల సాక్షా, త్కరించిన విరించనసుతుఁడు • గడు వేడుక నీ
చరణములే శరణము లని, పరువడిఁ బరమప్రపత్తిఁ • బ్రణతుం డయ్యెన్. ౧౭౦.

క. మించిన ప్రపత్తి మదిఁ బ్రస, రించిన మస్కరి నమస్క • రించిన నంకూ
రించినకృప శ్రీహరి పరీక్షించి నతుని వినతు లాల • కించినవాఁడై. ౧౭౧.

క. ఆరెండుపనులకై యిరు, సారులు మును విడువవలసె • సదనము మాకున్
నారద మాఁడవపరి నీ, కారణమున మరల నేఁడు • కదలఁగ వలసెన్. ౧౭౨.

క. నావుడు మునిపుంగవుఁ డో, దేవా! మొదలింటిరెంటి • తెఱఁగు లటుండం
గా వినఁగ వలసె వెడలుట, నావలనం గలిగె నేఁడ • నం గరిము నవన్. ౧౭౩.

క. మున్నింటిరెంటి తెఱఁగులె, మున్నుగ వినవలయు వరుస • మూఁడవయది నీ
పన్నినసన్నాహమె నీ, కన్నరపవి మీఁద నున్న • యనమప్రేమన్. ౧౭౪.

గీ. అనిన ముని నతోత్తమాంగుఁడై యిట్లను, నొక్కదాని కంటె • నొకటి వింత
యగుచుఁ దోఁచుచున్న • దడిగిన నిఁక నేమి, వచ్చునో వచింపుఁ • డిచ్చకొలఁది.

మ. అనినన్ నవ్వుచు నవ్విభుం డనె మునీం • ద్రా! వింత కే వింతయున్
మనమం దీవు తలంగినట్టిదియ మ్రై • వం దెల్పెదం బొల్పుగా
వినుమీ వేఁట తొలుతప్పఁగా నడిగియుం • బిందన్న విచ్చేసియున్
మును నే ముంటిమి స్వల్పకాదిశము లీ • పాంతం గరం బొంటిగాన్. ౧౭౬.

సీ. శేషాద్రి మేము వ•సించియుండఁగ మునుల్, కొందఱు మముఁ గూర్చి• ఘోరతపము
సేయఁగాఁ బ్రత్యక్ష•మై యభీష్టం బేమి • యన వారు మోక్షంబు • నభిలషింప
నది తపోధ్వరజప•స్వాధ్యాయముఖసత్క్రి•యాకలాపంబులఁ•బ్రాప్త మగునె
నా చేతహతులకు • జ్ఞానసంగతులకుఁ, గాని కైవల్యంబు • గలుగ దెందు
తే గీ. నాగనాగాశనాగవ•నాగమముల, గము లమర మన మ్మృగమృ•గములమగుచు
సాధులకు బాధఁ గావింప•సాధులగుచు, వారు మొఱలిడఁగ నపరి•వారుఁడగుచు.

చం. గరుడునిమీఁదఁ గూర్చి యధి•కం బగుటం దదహార్యసీమ మం
దిరముగ నున్నయీహరియె • నిక్కముగా మన వాంఛఁ దీర్చునం
చరిగిరి సాహసైకపరు• లాత్మసముద్యమసిద్ధిమాత్రత
త్పరమతి నుంద్రుగాని యిది •తప్పిది యొప్పని కర్జ మెంతురే. ౧౭౮.

కం. తలఁచుకొనినంతపని వా,రలు సేసిరి దాని కేను•బ్రతివిధిఁ జేయక
వలసె నవి యెవ్వియైనను, ఫలియింపకయుండునే త•పస్వులవాంఛల్. ౧౭౯.

కం. ఈవని మొదటిది దీనికి. చాపనిషంగాసిముఖ్య•సన్నాహముతో
మాపని రేపని చూడక, యేపని కేగి నలు లొప్ప • నేగఁగ వలసెన్. ౧౮౦.

చం. వలలును మాట్లు దీమములుఁ• బాదులు జోపులు వేఁపులుక్ మొదల్
గలతగుసాధనంబు లెసఁ•గన్నెఱపోటరి చేఁటకాండ్రు రా
వలదని నిల్పఁగా వలసె • వాని కవే యొదు రేగుదెంచి ని
శ్చలముగ లక్ష్యసీమ వరు•సం గుహనామృగము ల్వసించుటక్. ౧౮౧.

గీ. అప్పు డొకపరి నాలైదు•హర్నిశమ్ము
లుండవలసెను మాయుండు•కొండ విడిచి
మఱియు నొకపరి వెడలుచు • మరలుచుండ
వలసెఁ గొన్నాళ్లు దాని చెప్పెదఁగ వినుము. ౧౮౨.

చం. కలఁ డొకగొల్లఁ డిద్దరి నొ•కానొకపల్లియ నందగోపన
న్దుల్లజుఁడు వాఁడు పుట్టినది•గోలె నొకప్పుడు నూరు నిల్లునం
దలియనివాఁడునా నదవి•దిమ్మరుచుం బసి తోడు వాఁడు గా
మెలఁగుచునుండు నప్పసుల•మేపుల మే పులకింప నెప్పుడున్. ౧౮౩.

కం. అటులుండఁగ వానికి గో,పటలీసేవైక పుణ్యపరిపాకమునన్
ఘటియిల్లెఁ దెలివి మది వి,స్ఫుటతరముగ నిట్లు లోకటఁ జోద్యముగాఁగన్.

సీ. అడవిమ్రాఁకులఁ గాంచి పుడమి నెవ్వఁడు నాటె, వీని నెల్లనటంచు విస్మయపడు
సెలయేళ్లఁ దిలకించి యిల వీని నెవ్వండు, ద్రవ్వించె ననుచు విం తవహియించు
భూధరంబులఁ జూచి ప్రోవువెట్టె నెవఁ డీ,రాతిగుట్టల టంచు భ్రాంతిఁ జెందు
మెకములఁ గని వీని మేపు నీర్వట్టు నె,వ్వఁడు గాంచు నంచున బ్రమువహించు
తేగీ. గొప్పదొరయొక్కఁడెవ్వఁడో తప్పకుండ,నిట్లు గావింపుచనియాన తిచ్చియుండ
వచ్చు లెంకల కాబంటు బలఁగమైనఁ, గానరాదయ్యెఁ జిత్రమి కాననలోన.

చం. అని మఱియుం దలంచు నిటు కార ననుం గనె నాదు తండ్రి యా
తనిఁ గనె వాని తండ్రి యిటు తండ్రుల తండ్రుల నెన్న మున్నుగా
జననము నొందియుండవలెఁ జక్కఁగ నెక్కఁడు వాఁ డెవండొకో
యని తెలియందగుం దెలుపు నాతనిఁ దొల్త నెఱుంగఁ గానగున్ ౧౮౬.

కం. అనుకొనుచుఁ గంటి కెయ్యది, గనిపించిన దాని కెల్లఁ గారణ మొకఁడుం
డును దానిఁ దెలుపు నెవఁడో, యనుకొనుచుండఁగ నొకయహర్ముఖవేళన్.

కం. వాని కొకవిప్రుఁ డెదుటం, గానంబడె కేయిఁ ద్రోవఁ గానక కానన్
దా నొక్కెడ నిలచి యుష,స్స్నానమునకు జలము లుండు చక్కి నెమకుచున్.

శా. ఆవిప్రుం గని డాయఁగా నరిగి యయ్యా! యియ్యరణ్యంబునం
దీవొక్కండవు సంచరింపఁగఁ గతం బే మంచుఁ బల్కంగ నీ
క్రేవన్ గారుడపర్వతంబు గల దగ్గిర్యగ్రభాగంబునం
దేవుండుండుఁ గదా తదంఘ్రియుగ మర్థిం గొల్వఁగా నెంచుచున్. ౧౮౯.

ఉ. ఏనొకరుండ నిన్న నట కేగుచునుండఁగ సంజప్రొద్దునన్
వానమొయిల్ వడిం గవియఁ బై నిరు లేచఁగ దారిదప్పి యి
క్కాననిశన్ వసించితి నొకానొక యూరమునందు పేకువన్
స్నానజలంబు లిం దరయ నాకగపించితి వీవు నాపుడున్. ౧౯౦.

కం. అయ్యా! నాపుణ్యమే, మయ్యా యియ్యెడకు మీర లరుదెంచుటచే
నియ్యెడ దొడ్డది యయ్యెఁ గ, దయ్యా యియ్యడవి మీర లడుగిడుకతనన్.

కం. ఒదవె న్నినుఁ గాంచుట నాఁ,డుఁ దలంచినతీర్థము లెదు•టను దోఁచినటుల్
వెదుకం బోయినతీవియ, పదముల దవిలి నటు లిపుడు•పావనమూర్తీ. ౧౯౨.

కం. పులుఁగులరాయనికొండం, గలఁ డొకదేవుండు వానిఁ• గనఁగాఁ జనఁగా
వలె నంటి వతఁడు బాపఁడొ, పొలుపగునొకకాఁడుకొ గొల్ల•బోయఁడొ చెపుమా.

మ. అనినన్ మువ్వురు గాఁడు మువ్వురుగ సం•ధ్యావేళలం దోఁచె న
య్యనఘుం డందఱి కంటె నాఢ్యుఁడు జగం•బాతండె కల్పించె నా
తనికిం జేయఁగరాని యొక్కటియు నిం•ధాత్రీ తలంబందు లే
దనినం గ్రక్కునఁ దత్పదంబులకు సా•ష్టాంగంబుగా మ్రొక్కుచున్. ౧౯౪.

శా. ఎవ్వా రైనను దెల్పఁగాఁ దగినవా•రే లెంతురో యంచు నే
నువ్విళ్లూరుచునున్న దన్న నిదియే • యొక్కండె కల్పించినాఁ
డెవ్వండో జగ మెల్ల నంచు మదిలో • నే నెంచుకొంచున్న య
ట్లిప్వేళన్ వచియించినాఁడవు గదే • యీ వానుడుల్ నిక్కముల్. ౧౯౫.

కం. అందఱికంటె నతండే, ముందు పొడమి యుంటఁ జేసి• మొదలిటివాఁ డా
చుం దనరు నట్లు నాతల, పుం దోఁచెడి నతని కంటెఁ • బూర్వుఁడు లేమిన్.

కం. నీమాటకుఁ దార్కాణగ, నామదిలోఁ దోఁచె నతఁడు• నా యడిగినయ
ట్లామువ్వురు గాఁడని మఱి,యామువ్వురు నగుదు రంటి• వది యెట్లొక్కో. ౧౯౭.

చం. అన విని బ్రాహ్మణుం డనియె •నాతఁడు బాపఁడు గాఁడు రాజనం
దనుఁ డనరాదు గొల్లఁ డనఁ• దప్పగు నాతఁడు మూఁడుజాతులన్
జననము నొందె రాముఁ డనఁ•సంజ్ఞల మున్ ప్రజఁ గొన్నివేళలన్
ఘనమతిఁ బ్రోవ నట్లగుటఁ• గాఁడని యానని తెల్పఁగాఁ దగెన్. ౧౯౮.

కవిరాజవిరాజితము.—అనినముదంబున•నాతఁడు వొంగుచు•నయ్య వినందగు•నాతని వ
ర్తనములు రాముఁడ•రణ్యమునందు వి•రాధునిఁ గూలిచి•రావణుఁ జం
పిన ఘనుఁడే కద•వీనికతల్ మును•వీనులవిందుగ•వేమఱు విం
టిని జుమియాతఁడు•నిక్కముదేవుఁడు•నీనుడులట్లనె•నిక్కువముల్.

కం. కొయ్యలకును గోఁతికిఁదొలు, దయ్యమునకు దొరతనంబు • దయనొసఁగెఁగదా
నెయ్యమున నతనిఁ గొలిచిన, నెయ్యది సమకూరకుండు•నెవ్వరి కైనన్. ౨౦౦.

క౦. ఆయయ్య రాచకొమరుం, డాయన నని గెలువలేక • యరిగెను శాపం
డీయిరువురుఁ దగుదురు మఱి, నాయింట నొకండు పొడమి • నాఁ డట గాదే.

క౦. నీవంటి యొజ్జ గలనా, కీవిశ్వమునందుఁ గలరె • యెచ్చోనైనం
గావున దేవునిఁ దెలియం, గావలె నతని నెటు గానఁ • గాఁ దగుఁ జెపుమా.

సీ. ఎచట నుండు దేవుఁ • డేతీరుగా నుండు, నేమటంచుఁ బిలువ • నేగుదెంచు
నేవి యారగించు • నెంతద వ్వాతని, యెల్ల యెల్ల నాకు • నెఱుఁగఁ జెపుమ. ౨౦౩.

క౦. అని మూఢభక్తి వేఁడిన, విని విప్రుఁడు వానిభక్తి • విశ్వాసాదుల్
తనకుఁ ముదమిడఁగా నా, తనిదయఁ దరియింపఁ జేయు • తలఁపునఁ బలికెన్.

చ౦. పరమపదంబు వానికి ని • వాసము నల్లని మబ్బుగెబ్బు నం
గరుచిగలాఁడు స్వామి ! మముఁ • గావ మనం బలరించు నెద్ది యె
వ్వరి కిల నొగిరం బదియె • వానికి నింపగు నెంతదవ్వు కు
య్యరయ వినంగ నానొ యతఁ • డంతటి దవ్వున నుండు నంతటన్. ౨౦౫.

శా. నీవా దేవునిఁ జూడఁ గోరితివ యే • నిం దెల్పెదం సర్వాం
భావాప్తిన్ ఘటియించు దాని నొకది • వ్యంబైనమంత్రోత్తమం
బావర్తించుచునుండు మొక్కనెల ని • త్యంబుం గడుం బూన్కి నెం
పైవర్థిల్లఁగ వేయిసారు లటపైఁ • బ్రార్థింపు మీచొప్పునన్. ౨౦౬.

క౦. నల్లని మేన్గలసామీ, తెల్లనిమోరగలపక్కి • తేజిపయిన్ నీ
వల్లన యరుదెంచి కృపం, జల్లనిపాల్కఁగడయును • చవిఁగొని చనుమీ. ౨౦౭.

క౦. అని వేఁడుకొనిన దేవుఁడు, గనికరమున నీవసించు • కడ కేతెంచున్
దినదిన మిటుచేసిన దర్శన మిచ్చుం జనువు లిచ్చు • రమ్మన వచ్చున్. ౨౦౮.

క౦. అని తెలిపిన నమ్మంత్రము, ననుగ్రహింపవలెనని య • నాపై మఱియున్
దనబందుగులకుఁ గూడం, గనుపట్టెడు వెరవుఁ జూపఁ • గావలె ననియెన్. ౨౦౯.

క౦. ఒనరఁగ విప్రుని పదయుగ, మున దనమూర్ధంబు సోఁక • మ్రొక్కిన నతఁ డా
య్యన లేవనెత్తి యొక రుచిర, మున స్నాతునిఁ జేసెదాను • మున్నుగ వానిన్.

క౦. పిమ్మటఁ దారక మనుశ్రే, ద మ్మగుచతురక్షరిన్ య • థావిధి నుపదే
శమ్మొనరఁజేసి యిమ్మం, త్రమ్మేమఱకుండు మనుచుఁ • గ్రమ్మఱఁ బలికెన్. ౨౧౦.

ఉ. అల్లదె నల్లనై పొడవునై మన మిప్పుడు చెప్పుకొన్న శ్రీ
వల్లభుఁ డిల్లుగాఁగ నిలువం జెలువం బుగమించునీద భూ
తల్లజకొండదాని కొకదండనె పంగు సరోవరంబు సం
ఫుల్లపయోజహల్లకసముల్లసితంబయి బంధురాఖ్యచేన్. ౨౧౧.

కం. నీవారి దాని వారిన్, నేనేగం దానమాడ నియమింపుము నీ
వావేళ నివాసగుహా, గ్రావఁగఁ జనుదెంచి మీకు దర్శన మిచ్చున్. ౨౧౨.

కం. అప్పగిదిఁ జెప్పి విప్రుం, డప్పుడె తన దారివట్టి యరిగిన నాతం
డొప్పఁగ నుపదేశోక్తుల, చొప్పున మంత్రము జపించి శుద్ధాత్ముఁడై. ౨౧౩.

గీ. కాంచిచల్లార్చిపాలుమీఁగడనమర్చి, బిగ్గరగఁ జేర్చిననుఁ గూర్చి పిలువఁదొడఁగ
నల్లనగుసామిచిల్వబోనపుహుమాయి, నెక్కరావయ్యయిపుడునా చక్కఁగనుచు.

మ. త్వరతో నన్నుఁ బ్రసన్నుఁడై దరికి నాహ్వానంబు గావింప నే
డ్క రహింపం దరియం గృతప్రణుఁడనాటం జేసి తద్ధ్యానపై
ఖరిఁ బక్షీంద్రహయుండనై యచట సాక్షాత్కారముం జేయఁగా
నరుగంగా వల సెం జుమీ యపుడ భక్తాధీనతం దెల్పుచున్. ౨౧౫.

కం. ఆనాఁ డటు నేనరుగఁగ, నానాఁటికి నతఁడు నెమ్మినమ్మికయుఁ దగం
గా నటు పిల్వఁ దొడంగుట, నేనేగుట నాకు నిత్యకృత్యం బయ్యెన్. ౨౧౬.

గీ. అటులు కొన్నాళ్లు గడపి యంతట నతండు, బంధుగుల కెల్ల నిప్పని బయలుపఱుప
వార లబ్బురపడి మమ్ముఁ జూరుఁ గూడఁ, జూడఁ గోరినఁ గొలనఁ నీగాడఁ జేయ.

ఉ. వారికి నెల్లదర్శన మవారితలీల నొసంగి యీతఁడీ
తీరున జేయుచుండఁ బని తీరదె మాకని వానిఁ బిల్చి యా
భీరహితంబు లేదు మన భీరహితాత్మత నన్ను నెప్డు మా
చేరువ నుండఁ గోర మముఁ జేరు వరం బిడి నారమర్త్యలిన్. ౨౧౮.

గీ. అతఁడు చతురక్షరీజపవ్రతనిరూఢ, బుద్ధిఫలసిద్ధిఁ బడసిన యద్ధరిత్రిఁ
జెందె నిల సర్వసిద్ధిప్రసిద్ధి బంధు,రంజకసరస్సునకు బంధుర మను పేరు.

కం. తొలుత నెతగొన్నిప్రొద్దుల, కొలఁదిగ నొకకొన్నియేళ్లు కొలఁదిగ నేఁడుం
దలఁగిరి మిటుపైఁ దలఁగన్, వలయుం గద వేల కొలఁది వర్షంబులుగాన్. ౨౨౦.

ఉ. నావుడు నన్నుఁ గూర్చి పదనంబును మూఁడవసారి చెల్వడం
గావలె నంటి రీ రిపుడు గాఘున నట్లననేమి కారణం
బో వినఁగన్న నందియము పోవునె నాదు మనంబు తొట్రుపా
టావహిలం దలంకెఁ జెపు మా కృప నాయపరాధముల్ హరీ. ౨౨౧.

కం. అనవుడు నీ వపరాధం, బనుకొని యొనరింపకున్న నది యపరాధం
బును గాక యున్న యమ్యోన్, మునివర మాచలనమునకు మూల మె టన్నన్.

ఉ. కుక్కుటలింగమూర్తి గదుఁ గూరిమిఁ దెల్పినతారకక్రమం
బక్కడి రాజశేఖరున కంతయుఁ దెల్లముఁ జేసి పచ్చితీ
విక్కడి కాతఁ డంత జపియించెను దస్మహిమం బెఱుంగ నం
దొక్కవిధంబుఁ బూని విధియుక్తిగ నొక్కదినంబె పేర్మితోన్. ౨౨౩.

కం. తావన్మాత్రజపంబున, నే వానికి వరము లొసఁగ నేగి తదీయం
బౌవాంఛ యేమి యని నం, భావింపఁగవలసెఁ దత్స్వభావము వలనన్.

సీ. అతఁ డా జపమునకై దీక్షఁ బూని సంకల్పించు నపుడు సాంగపరివార
ముగ నమ్ముఁ బ్రత్యక్ష మగుఁడటంచుఁ దలంప, నచ్చటికప్పుడె యరుగుచుండ
నంతఁ బ్రదోషనాట్యావసరంబునఁ, గుక్కుటేశ్వరు గొల్వఁ గోరి వేడ్క
గుంపులైవచ్చు నిలింపు లంతంతనె, మమ్మంతరిక్షమార్గమ్మునందుఁ

తే.గీ. గాంచియెదురేగుదెంచి సమంచితముగ, నక్కడకు మమ్ముఁ గూడఁగమ్మనుచు వేఁడ
నింత కన్నను మే లున్నదే యటంచుఁ, జెలఁగి మేమందఱముఁ బ్రవేశించున పుడు.

ఉ. మాపటివిష్ణురూపమును మాన గొగిం బవలింపఁ జేయనో
తేపకుఁ దేపకుం బ్రబలు తేజపువేఁడిమి మగ్నమూర్తియై
పాపికొనంగనో గగనవర్తపరిభ్రమణప్రభూతసం
తాపము దీఱ మజ్జన మొనర్పనొ భానుఁడు ప్రాలె వార్ధికై. ౨౨౬.

గీ. కాలసభికాగ్రగణ్యుండు కాలగళుని, నటనపటిమావలోకనానంతరమునఁ
బారితోషిక మిడఁగ నంబరము కొసను, బసుపానంగించె ననసంజపసఁబొసంగె

కం. జగ మంధకారితను జెం, దఁ గదా యని తోడుతోన దీపకలాపం
బొగిఁ దోఁచెను ఘసితద్యుతి, యుఁ గడుం జొప్పడియె నప్పుడొప్పుగఁ బాదన్.

గీ. అంతట నిశాసుధాకర వ్యతికరమునఁ
గడలుకొనురాగ మన సముగ్ర మగురీతిఁ

బొటువుఁగెంజాయ రంజిల్లు ◆ పొలుపుఁ గాంచెఁ
ప్రాక్పటంబున కొకవింత ◆ వన్నె యిడుచు. ౨౨౯.

మ. బలభిత్ప్రోన్నతరత్నసౌధవలభి ◆ వ్యాలంబిరక్తచ్ఛదో
జ్జ్వలశారీకలధౌతపంజరము లే ◆ వం దూరుపుంగొండపైఁ
బొలిచెన్ సోదయరాగలాంఛనపరి ◆ స్ఫూర్తిం దుషారాంశుమం
డల మూర్ధప్రతిపాదిరశ్మిగణసం ◆ ధానస్ఫురన్మూర్తియై. ౨౩౦.

శా. ఆరేయెల్లను మున్ను శంకరుని నా ◆ ట్యం బంత భృంగీశుహా
స్యోగ్రప్రౌఢిమ మంత నందికృతసం ◆ యోపార్జ్య గానక్రియా
పారస్యంబును బిమ్మట న్నృపతప ◆ స్సంరంభకుంభప్రసం
సారూఢోక్తులు గాలయాపనము సే ◆ య స్మిమ్మమై నుండఁగాన్. ౨౩౧.

సీ. తొలికోడి తానయ్యె ◆ మొలుఁగత్తి నూఁడు భం ◆ గులఁ గుక్కుటేశుండు ◆ కొసరి కూసె
నాలమందల కెల్ల ◆ నధినేత తానయ్యె, బొంకంబుగా నంది ◆ యంకె వైచెఁ
దీర్ఘంబుఁ దెచ్చుహా ◆ స్తికిఁ బెద్ద తానయ్యె, లంబోదరుఁడు బృంహి ◆ తం బొనర్చె
విహగంబులకు నెల్లఁ ◆ బెద్ద దానై కుమారుని కేకి పెలుచ ని ◆ స్స్వన మొనర్చెఁ

తే.గీ. దానె లింగార్చకులకుఁ బ్రా ◆ ధముఁ డగుచుఁ బ్రాతరనిలుండు గేతనా ◆ గ్రమున నున్న
ఘంటఁ మ్రోయించె వందిమా ◆ గధులు తామె, యగుచు భక్తులు పేర్కొని ◆ ర పుడు మమ్ము.

ఉ. అంతట భానుమంతుఁ డుద ◆ యాచలరంగము నందుఁ దోఁచె న
త్యంతము రమ్యమైన యరు ◆ ణాంగమునుం జతురాస్యవిభ్రమం
బెంతయు నొప్పఁగా భువన ◆ సృష్టికి నన్నతి మించు భారతీ
కాంతుని వేషమొప్పఁగ జ ◆ గజ్జనసభ్యుల మ్రోల నొప్పఁగాన్. ౨౩౩.

కం. అంతటను గుక్కుటేశుఁడు, సంతసమున సముచితోప ◆ చారమ్ముల మ
మ్మెంతయును గారవించి యొ, కింతయు భేదమ్ము లేని ◆ హితము దలిర్పన్. ౨౩౪.

గీ. మమ్ములను బంపు నపు డయ్యు ◆ మాధవుండు, కొమరసామిని రావించి ◆ కొంత దవ్వు
సాగనంపించు మని పంప ◆ నా గుహుండు, దోడరా నేగితిమి రాజ ◆ దుర్గమునకు.

కం. అపు డా నృపుఁ డాయం జని, చెపుమా యుపమాకనుండ ◆ శీఘ్రము గాఁగన్.
జపముం దపముం మనుఁ గూర్చ పరంతప! రాఁ దలంచి ◆ చేసితి నాఁడే. ౨౩౬.

కం. వచ్చితి మదుగుము వరయుల, నిచ్చద ముమ్మంత్రమహిమ ◆ మిడి తెలిసెఁ గదా

సచ్చరిత యనిన నమ్మహి, భృచ్చంద్రుఁడు మూకు మ్రొక్కి వివరించె నిటుల్.

శా. దేవా! తారకమంత్రతత్త్వము ప్రసాదించెన్ మదున్మాని నా
కీవే వేలుపుసైనఁ గోర్కె లిడ రావేయంచుఁ బ్రార్థించినన్
వేవేగం జనుదెంచి నీ దగుమనోభీష్టం బమోఘంబుగాఁ
గావించుం జుమి యంచుఁ దెల్పి మఱియుం గారుణ్యచిత్తంబునన్. ౨౭౯.

కం. కలి శ్రీవేంకటరమణుఁడె, కలఁపఁగఁ బ్రత్యక్షదైవతం బటు గానం
దొలుత జప మితనిఁ గూర్చియె, సలుపుము నీవాంఛితము లొసఁగ నేతెంచున్. ౨౮౦.

కం. కావున వేంకటరమణుఁడె, తావకవంశంబునందుఁ దరతరములుగా
భూవరులఁ బ్రోచుచుండెడి, నావన మొనరింపు మనుచుఁ బ్రార్థింపు మనెన్. ౨౮౧.

గీ. తన్మహామంత్రమున కధిదైవతంబు, రాముఁ డీతండు వేంకటరమణుఁ డనుచు
భేద మెంచకు మాతఁడు విభవమూర్తి, దలఁపఁగా నీతఁ డర్చావతారమూర్తి.

కం. నారదముని చెప్పిన యా, తీరున ధ్యానం బొనర్చితిని నే సాక్షా
త్కారం బొనరించితి వీ, వారీతిన్ భక్తవరద యవితద్వరదా. ౨౮౨.

కం. కావున నలమేల్మంగా దేవియు నీవలమితో మదీయాన్వయముం
బ్రోవఁగ నిందు వసింపుఁడు, దేవా ప్రతినృపతిచెంతఁ దేజ మెలర్పన్. ౨౮౩.

కం. అటు లైదువేలవర్షము, లటుపై నాచంద్రతారకార్కంబుగ స
ప్పటుబలుఁడు కుమారుఁడె, ప్పటి కప్పుడు నృపులఁ బ్రోవ వర మీవలయున్.

చం. అని యిటు లానృపాలమణి ప్రార్థనఁ జేయఁగ వాని నీవు కో
రినవరమిచ్చినార మని ప్రీతునిఁ జేసి కుమారు నింటికిన్
బనిచి సతీసమేతముగ వచ్చితి మిచ్చటి కేము నీతలం
చినగతి నయ్యెఁ గాద మునిశేఖరయంచు వచించె వెండియున్. ౨౮౪.

శా. నీ వారాజకులావతంసమునకుం డెందంబునం బ్రీతిగా
శ్రీవంశప్రతిభాప్రతాపజయసౌశీల్యాదు లెంతేనిఁ బెం
పై వర్ధిల్లఁగఁ దారకంబు భవఘోరాంభోధినిస్తారకం
బో వాచంయమివర్య తెల్పితిఁ గదే యూహించి యుక్తంబుగాన్. ౨౮౫.

కం. అందుల కేమున మోదముఁ, జెందితి మిఁక నేమి కోర్కు లున్నవొ చెపుమా
డెందంబున సందేహముఁ, జొందక యని శౌరి వల్కె మునిముదితుండై. ౨౮౬.

కం. స్వామీ! నిష్కాముఁడనగు, నే మిము నేమనుచుఁ గోర్కు లివి యని యడుగం
గా మదిఁ దలంతు నైనను, మీమాటకు మేరమీఱ మియము నుచితమగుక్. ౨౪౮.

కం. కావున నీయిరుతెఱఁగుల, నీ నేళ నొనర్పఁ దగిన దద్దియొ యనుచుక్
భావమునందు వితర్కము, గావించుచునుందు భక్త కల్యాణకరా. ౨౪౯.

గీ. అనిన నిష్కాము లగుతపోధనులు మున్ను
గడఁగువనులును లోకోపకారమునకుఁ
గాదె యలవడె నీవు నక్కజకణిఁ జేయ
రాదె యన నాతఁడు మహాప్రసాద మనుచు. ౨౫౦.

కం. జగములకుఁ బ్రీతిఁ జేయుట, జగన్నివాసునకుఁ బ్రీతిఁ గలుపుట యనుచుక్
దగ మున్నిటిమునిగణ మ, ప్పగిదిం గావించుచుండ వచ్చు నటంచుక్. ౨౫౧.

సీ. దేవసేవనముఁ దైర్థికుఁడు గావింపఁగా, నగుచుఁ జో స్మృతినొకింతైనఁ దడువ
వలెనంచు నెఱిఁగినవాఁడు గావున మాని, సేవన దీక్ష నెంతేవనమునఁ
జనుచుండఁ బ్రొద్దుగ్రుంకెననాఁటిరాతిరి, నడవి దా నివసించు టాదిగాఁగ
స్వామి కంతయును విజ్ఞాపనంబొనరించి, తత్పిశాచత్వంబు తలఁగఁ జేయు
తే.గీ. టొకటియుఁ గళిఁగరాజకన్యక ద్రిలింగ, విభునిపట్టపుదేవిఁ గావించు టొకటి
యును మనంబునఁ గోరుకలై యున్న వెన్న, విన్నవించితి భక్తప్రసన్నహృదయ.

మ. అన శ్రీవేంకటనాయకుండు దరహాసాంకూరరమ్యాస్యుఁడై
యను నప్పండితమాని వ్యాఘ్రమహాతుఁడై యట్లయ్యెనే నాఁడు యా
చనకై వచ్చుచువచ్చునప్పు డొగి మాసంసేవనం బాచరిం
తు నటం చీగుడిఁ గాంచి మ్రొక్కి చనె నీత్రోవక్ సుతాన్వితుఁడై. ౨౫౩.

గీ. మరల వచ్చునాఁడు మముఁ గొల్వ లేదు మా, కొండవంకఁ జూడకుండ బండి
మైన డిగ్గఁదయ్యె నూనుండు తెలిపిన, వినియు వినని యట్లు వెడలు మనియె.

ఉ. వాని తనూజు పౌత్రుఁడు స్వవార్షికలబ్ధికిఁ బీఠికాపురా
స్థానికి వచ్చి నిన్నఁ దగు సత్కృతులం గని యింటి కేగువాఁ
డై నియమంబునం బదగయాజలమజ్జన మాచరించి య
చ్చోనిడెఁ బిండదానము విశుద్ధమతిక్ స్వపితృప్రియంబుగాక్. ౨౫౪.

ఉ. దానం జేసియు నీవుఁ జేసిన తదుద్యద్వాఃప్లుతిం జేసియుఁ
బానిం బాసి తొలంగెఁ గ్రూరత యిఁకం బైశాచకవ్యక్తి యీ
ద్దానిం బాయు నటన్న బంధురనరోంతర్వారిపూరంబులం
దానం బాడిన వీఁడు వీనిసఖులుం ధన్యాత్ములౌదు ర్వడిన్. ౨౪౮.

గీ. అనిన నిపుడయే వచ్చెదం ననుచు మౌని, వర్యుఁడగ్గిరివరబహిర్వాసులైన
వాంఛ్ర నందఱ బంధురవారి ముంప, నంద ఱందుండి వెల్వడు నంతలోన,

కం. ఇంగాలము లగ్నిశిఖా, సంగంబున దీప్తి వడసి క్షణమాత్రములో
నంగారములయినట్టుల, పొంగారు మనోజ్ఞరూపములఁ గని వారల్. ౨౪౯.

కం. మునుపటి కొలంది ప్రాయము, మునుపటి కొలఁది యగురూపమును గని వారల్
మునుపటిగొన మొక్కుటిఁ గన, రనఘంబగుతత్సరోమహత్త్వంబనదే. ౨౫౦.

కం. నారదుఁ డచటనె యున్నటు, లారక్షకుఁడైనశౌరిఁ నరసి తదాజ్ఞన్
వారికి నందఱ కపుడా, నారాయణుపాదపద్మనంబు ఘటించెన్. ౨౫౧.

గీ. దయనుగతపాపులయినయందఱను గాంచి, శౌరికరుణించి మీకల్మషములు వాసెఁ
బావనాకృతులైతిరి భవ్యులార, యనుచుఁ గ్రమ్మఱనమ్మౌని సరసి పలికె.

కం. కరుణం దారకమున ద్వ్యక్షరి నుపదేశింపు మీ ప్రజకు వెస వారుం
దురు సాంతానికలోకము, లిరవులుగా నిర్విచారవృత్తి దలిర్పన్. ౨౫౨.

మ. ఇఁక నక్కన్నె త్రిలింగదేశధరణీభృన్మౌళిదేవేరియై
నాకొ కాకుండునొకో యటంచు మదిలో నొక్కింతసందేహ మూ
నకు మా రాజు నిజానురక్తను గుణజ్ఞుండౌటచేఁ బెండ్లి యా
డక వర్జించునె యిట్టిచుట్టముల వీడం జూచునే యెయ్యెడన్. ౨౫౩.

కం. ఎల్లియె యయ్యిరువురకును, దెల్లంబుగఁ బెండ్లియగు నందే పయనంబై
తల్లి దనపరిజనములతో, నల్లునిపురిఁ జేర నరుగు నారయ మొదుటన్. ౨౫౪.

సీ. ఈముద్దుఁగొమ్మ మూఁడేండ్లప్రాయంబున, నుండ నికొండపైఁ నున్నయమ్మఁ
గొలువంగఁ బరిజనంబులతోడఁ దలిదండ్రు, లేతెంచి మాకు సంప్రీతిఁ జేయ
నంధ్రదేశేంద్రుపురంధ్రియౌ నిది యంచు, వరము మే మొసఁగంగఁ బడసి యొగు
నపు డంగరక్షకై యస్మదాకృతితోడి, కనకప్రతిమ దీనికంఠసీమ

తే.గీ. హారతరళంబుగాఁ గూర్చి• యరుగునంత, వత్సరంబున నగ్గజ•ధ్వజవిభుండు
వినయవతియందుఁ గలభాంకుఁ•డనెడివిభునిఁ, గనియెనీభద్రమతియను•కన్నె వెనుక

గీ. స్వాప మెప్పుడు నొప్పదు•సాంధ్యవేళ, ముక్తమూర్ధజులై నిద్ర•పోవఁ గూడ
దనుచు నిమ్ముద్దియ యెఱుంగ•కట్లొనర్చు, నంతనంతర మొదవె భూ•తాళిగవియ.

చం. అది యటు లుండ నిమ్ము సము•దారుఁ డమానుషబాహుశౌర్యుఁ డు
న్మదరిపుహారి పీఠపుర•నాథుఁడు పుణ్యయశోభిధానుఁ డొ
ప్పిద ముగ నెల్లి భద్రమతిఁ • బెండిలి యా నిఁక వత్సరంబులో
హృదయ మెలర్ప మేము వసి•యింపఁగ నచ్చటి కేఁగఁగా వలెన్. ౨౬౭.

ఉ. తద్దయు నీవు లోకహిత•తత్పరతన్ మముఁ గొన్ని కోరి తిం
కద్దియు నేనిఁ గోర్కి గల • దేని ఘటింతుము నేఁడు మంచునా
నద్దివిజేంద్రవందితు ద•యారసమానసు వేంకటేశ్వరుం
బెద్దయుఁ బ్రొద్దు కోర్కు లిడఁ • బేర్కొని యమ్ముని వల్కె నిమ్మెయిన్. ౨౬౮.

సీ. సుకవిసారస్వత•స్ఫురణంబు రసికాంత,రంగరంజకమై యొ•నంగవలయు
నృపనయవ్యాపార • మేపార దాక్షిణ్య,మున జనావనవృత్తిఁ• బూనవలయుఁ
బర్జన్యుఁ డనుకూల • వర్షియై కృషక,హర్షకరోత్కర్ష • నలర వలయు
జనపదంబులు సుభి•క్షంబులై తృణకాష్ఠ, జలసమృద్ధములుగాఁ• జెలఁగ వలయుఁ

తే.గీ. ప్రకృతిజనసంచయంబుఁ బ•రస్పరంబు, జెలిమి వాటించి పాడిమై•నెలమిగాంచి
కలిమిని వహించి పాఁడిపం•టల రహించి, రాజవిశ్వాసపరత చేఁ•బ్రబల వలయు.

కం. అని ముని యాశాస్యము చె,ల్పిన విని గరుడాద్రివాసి • వేంకటరమణుం
డనుమోదంబున నిప్పని, కనుమతి గావింతు ననుచు • ననియెం గరుణన్.

సీ. బ్రహ్మవిద్యామహా • ప్రజ్ఞానిధిత్వంబు, దివిజేంద్రసదృశవై•భవసమృద్ధి
యదితికశ్యపసమా•నాపత్యయోగంబు, నంద్రనాయకకౌతు•కానువృత్తిఁ
నారదప్రతిమాన•తారకజపసిద్ధి, ధూర్జటినిభధూత•దోషవృత్తి
హీనభూతాభసాం•తానికలోకాప్తి, వల్లవతుల్యకై•వల్యపదవి

తే.గీ. యేతదస్మత్ప్రపూతవి•ఖ్యాతమహిమ, సహితమహితకథావిన•శ్రవణపఠన
నిరతనిరతుల కొదవు మూ•నివర! వార,లున్నెడల నీతలంచి న•ట్లుండుఁ జుమ్ము.

గీ. అడరు మునివాస మొంటి•మామిడి యనంగ, విప్రరాక్షసురావి రా•వికముపాడు
ద్విజుఁడు వార్చెద ననుగుంట•శేటగుంట, వల్లవులపల్లె గోపాల•పట్టణంబు.

శా. లోకానుగ్రహకాంక్ష నీగతిఁ గృపాళుండై మరుస్సానికా
శ్రీకాంతుఁడు వరంబు లిచ్చి దని యించెం దాక్ష్యభూమీధరం
స్తోత్రశ్రీమహిమంబు శౌనకముఖర్షుల్ ప్రీతిఁ బొందంగ వి
ద్యాకల్పుం డగుసూతుఁడుం దెలిపె నిట్లత్యంతమోదంబునన్. ౨౬౩.

మ. శుభసంధాయక శాలివాహనశకేషుశ్రోత్రహస్తేందు (౧౮౨౫) స
చ్ఛుభకృద్వత్సరచైత్రశుద్ధనవమీశుభ్రాంశుజాహంబునం
దు భవద్భావుక పాదమూలమున నెంతో భక్తి నర్పించితిం
బ్రభుతంగైకొని రామ యీకృతిఁ గృపం బ్రఖ్యాతి నొందింపను. ౨౬౪.

కం. శ్రీరమ్యగుణస్తోమా! రారాజత్కీర్తికామ! రాజలలామా!
గౌరీసన్నుతనామా! తారకమంత్రార్థతత్త్వధామా! రామా. ౨౬౫.

శా. లంకారాజ్యనివేశితారిసహజశ్లాఘార్హబాహానిరా
తంకప్రౌఢబలాబలా! హితహితార్థప్రేషితస్వర్ణస
త్పంకేరుట్సరపారితోషికనితాంతప్రీతరత్నాంగదా
లంకారద్వయదానమోదపరఖేలద్వాయుజాతాంగదా. ౨౬౬.

మానిని. శ్రీవిభవాస్పదశంఖరథాంగకచిహ్నమనోహరమంజుసదా
భావుకదేవులపల్లికులప్రభవద్విజపూజితభవ్యపదా!
రావుకులోత్తమరాజశిఖామణిరామధరావరనందనస
ద్భావకుమారమహీపతిసూర్యనృపాలముహుఃపరిపాలనధీ. ౨౬౭.

గద్యము.

ఇది శ్రీమద్రామనామపారాయణపరాయణాతిధన్య కౌండిన్యగోత్రపవిత్ర
దేవులపల్లికులపయఃపయోనిధికళానిధిసీతారామశాస్త్రిపౌత్ర వేంకట
కృష్ణశాస్త్రిపుత్ర తమ్మనాభిధానాంతర వేంకటకృష్ణశాస్త్రి
నామాగ్రజన్మ త్రిలింగదేశాగ్రజన్మ సుధీవిధేయ సుబ్బ
రాయ నామధేయ ప్రణీతం బైన మహేంద్ర
విజయం బను ప్రబంధంబు నందు
సర్వంబు
షష్ఠాశ్వాసము.

శ్రీరామార్పణమస్తు.